సోమనాథరావు, ఆదిపూడి, 1872-1941

ఆంధ్రరఘువంశము

కాకినాడ, 1913

Record no. 328

Sōmanātharāvu, Ādipūḍi, 1872-1941

Āṃdhraraghuvaṃśamu

Kākināḍa, 1913

Record no. 328

Bibliographic Record Target

సోమనాథరావు, ఆదిపూడి, 1872-1941.

ఆంధ్రరఘువంశము / ఆదిపూడి సోమనాథరాయ ప్రణీతము, సంపూర్ణ సంస్కృత రఘువంశసమేతము.- 1. కూర్పు.- కాకినాడ : స్కేప్ అండ్ కంపెని, 1913.

(Various pagination) :port. ;21 cm.

Record no. 328

Sōmanātharāvu, Ādipūḍi, 1872-1941.

Āṃdhraraghuvaṃśamu / Ādipūḍi Sōmanātharāya praṇītamu, sampūrṇa Saṃskṛta Raghuvaṃśasamētamu.- 1. kūrpu.- Kākināḍa : Skēp aṃḍ Kampeni, 1913.

(Various pagination) :port. ;21 cm.

Record no. 328

శ్రీ

ఆంధ్రరఘువంశము

గ్రంథకర్త:

ఆదిపూడి సోమనాథరావు,
పిఠాపురం, గోదావరిజిల్లా.

శ్రీ

ఆంధ్రరఘువంశము.

ఆదిపూడి సోమనాథరాయ

ప్రణీతము

పద్యకావ్యము

సంపూర్ణ సంస్కృత రఘువంశసమేతము

మొదటికూర్పు.

కాకినాడ:

స్క్రాప్ అండ్ కంపెనియందు

ముద్రితము.

౧౯౧౩

అంచెకూలికాక] కాపీరైటు రిజిష్టర్డు. [దీనివెల రు ౧-౦-

పీఠిక

నిర్గతాసు నవా కస్య కాళిదాసస్య సూక్తిషు
ప్రీతిర్మధురసార్ద్రాసు మంజరీష్వివ జాయతే। † (బాణకవి.)

మహోన్నతదశ ననుభవించిన ప్రతిదేశమునకును లలామభూతుఁడైన యొక కవి యుండును. ఇతరకవులను గుఱించి దేశస్థు లెట్టియభిప్రాయభేదములు కలవారైనను ఆ కవిశేఖరుని యెడమాత్ర మనన్యసామాన్యగౌరవము కలవారలై యుందురు. ఆకవిపుంగవుని దివ్యవాణియే యాదేశమందలి వాఙ్మయవృక్షమునకు నాలవాలంబు. జనుల యున్నతభావాభివృద్ధికి నదియే ముఖ్యాధారంబు. ఇంతయేల? ఆదేశమందలి జనుల నిత్యకృత్యములందును ఆకవిసార్వభౌముని ప్రతిభయే ప్రతిబింబితంబగుచుండును. గ్రీసుదేశపు హోమరు, ఇటలీవాఁడగు డ్యాంటి, ఇంగ్లీషువారి షేక్స్పియర్, మన కాళిదాసుఁడు మొదలగు మహనీయు లాయాదేశపుఁ గవిపుంగవులకుఁ గులగురువులై యున్నవారు. హోమర్ కవినిగూర్చి గ్రీకువా రపరిమితభక్తిప్రేరితులై ఏడు పట్టణములవారు 'అతఁడు మాపట్టణముననే పుట్టె' నని హోరాహోరిగ వాదాడుచుండిరి. డ్యాంటే కవినిగుఱించి యిటాలియనులకు నభిమానము మెండు. షేక్స్పియరు విషయమై యింగ్లీషువారికిఁ గలభక్తి 'హిందూదేశమునైన వదులుకొందుముగాని షేక్స్పియరును వదల' మని యొకానొక పండితుఁడు చెప్పినమాటవలననే స్పష్టమగుచున్నది! మన దేశమగు భరతఖండంబునందంతటను వేలకొలఁది సంవత్సరములనుండియుఁ 'గవి కులగురుం' డనియుఁ, 'గవితాదేవికి విలాసం' బనియు * నసమానయశంబువడసినవాఁడు కాళిదాసుఁడు. ఈతఁడీఖండంబునఁగాక ఖండాంతరంబులయందును రసికులచేఁ గవిశ్రేష్ఠుండని పొగడ్తగన్నవాఁడు ‡ కావున హిందూదేశముయొక్క జాతీయకవి కాళిదాసుఁడనియే చెప్పవలసియున్నది.

ఇట్లు కవిసార్వభౌముఁడైన కాళిదాసునికీర్తిదుందుభి యీదేశమునందు వేలకొలఁది సంవత్సరములనుండియు నెడతెగక మ్రోగుచున్నను మనవారికిఁగల చరిత్రవిషయకమైన యౌదాసీన్యమువలన, మనము నీకవిశ్రేష్ఠుని గుఱించి యేమియుఁ దెలియము. అతఁ

---

† తేనెతోమాగి యార్ద్రతఁజెందినమంజరిఁ జూచిన నెట్టియానందముకలుగునో, కాళిదాసుని చక్కని కవిత్వము వినిన నట్టియానంద మేరికిఁగలుగకుండును?

* 'కవి కులగురుః కాళిదాసోవిలాసః' అను జయదేవునివాక్యము సుప్రసిద్ధమే.

‡ శాకుంతలనాటకముఁజూచి యానందముఁ బట్టలేక శార్మణ్యపండితుండగు గెటి నృత్యముచేసెనన్న జనవార్త యింగ్లీషుభాషాజ్ఞానము గలవారందఱు నెఱింగినదియే.

డేజాతివాఁడు? ఎచ్చటివాఁడు? ఏకాలపువాఁడు? అతని తలిదండ్రులెవ్వరు? అను ప్రశ్నములకు నిశ్చయాత్మకంబులయిన ప్రత్యుత్తరంబు లిచ్చుటకు నేమియు సాధనములు లేవు. పౌరస్త్యపాశ్చాత్యపండితులుకొందఱు దీనినుగుఱించి యిదమిత్థమని తేల్చుటకు వాఙ్మయంబునంతయుఁ బెక్కుతెఱంగులఁ బరిశోధించి చూచిరి. కాని యేదియు నిశ్చయముగఁ జెప్పఁజాలరైరి. కాళిదాసుఁడు సారస్వతుఁడని యొక్కఁడును, ఆంధ్రుఁడని మఱియొక్కఁడును; కాశ్మీరజుఁడని యొక్కఁడును, ఉజ్జయినీ నివాసుఁడని మఱియొక్కఁడును; విక్రమార్కుని కాలమువాఁడని యొక్కఁడును, భోజరాజ సమకాలికుఁడని మఱియొక్కఁడును, చెప్పుచుఁ బండితులు పలుపోకలఁ బోవుచున్నారు!

వేర్వేఱు వాదములన్నియుఁ జూడ శాకుంతల రఘువంశాది కావ్యకర్తయగు కాళిదాసుఁడు గౌడబ్రాహ్మణుఁడనియు, ఉజ్జయినీ నివాసుఁడనియు, ఆఱవ శతాబ్దమునందుండినవాఁడనియుఁ బెక్కుపండితుల యభిప్రాయమైయున్నట్లు కానవచ్చుచున్నది.

కాళిదాసునిచే రచింపఁబడిన కావ్యములు నాలుగు: రఘువంశము, కుమారసంభవము, మేఘసందేశము, ఋతుసంహారము; నాటకములు మూఁడు: శాకుంతలము, విక్రమోర్వశీయము, మాళవికాగ్నిమిత్రము. ఇవన్నియు గుమ్మడికాయయంతేసి ముత్యములే. కాని యించుక భేదము చేయవలయునన్న కావ్యములలో రఘువంశమును, నాటకములలో శాకుంతలమును ననుపమేయకావ్యసృష్టియని చెప్పవలసియున్నది.

ప్రస్తుతవిషయము రఘువంశము, దాని యాంధ్రీకరణము. ఇది గీర్వాణప్రౌఢప్రబంధములకు శిరోభూషణము. 'తేనెసోఁక నోరు తియ్యనయగురీతి' సాధారణవ్యుత్పత్తిజ్ఞానముగలవారికిని జక్కఁగనర్థమిచ్చు ద్రాక్షాపాకంబునకు సొగసైన తార్కాణంబు. ఇందు సూర్యవంశపు రాజపుంగవులవంశము పందొమ్మిది సర్గములలో వర్ణింపఁబడియున్నది. మొదటి పదునేడుసర్గములలో దిలీపుఁడు, రఘువు, అజుఁడు, దశరథుఁడు, రాముఁడు, కుశుఁడు, అతిథి యను రాజులవర్ణనంబును, పదునెనిమిదవసర్గమునందు నతిథివంశజులవర్ణనంబును, పందొమ్మిదవసర్గమునందుఁ జివరవాఁడైన యగ్నివర్ణుని శృంగారచేష్టావర్ణనంబును గలవు.

ఈమహాకావ్యమును ఇదివఱకుఁ దెనుఁగుచేసిన పూర్వకవి అవుసూరి కిచ్చయ్య కాని యీతని భాషాంతరమునకును, శ్రీ సోమనాథరావుగారి యాంధ్రీకరణమునకును భేదముకలదు. కిచ్చయ మూలమును శబ్దశః తెలిఁగింపలేదు. మూలమందలి భావమును మనస్సునందిడుకొని దానిని దన యిష్టము వచ్చినశబ్దముల వర్ణించెను. శ్రీయుత సోమనాథరావుగారు, మూలమందలి శబ్దముతోడను, అర్థముతోడను భాషాంతరము తులఁదూఁగినట్లుండవలయు నన్నయుద్దేశముతోఁ దెలిఁగించియున్నవారు. అందుచే మూలమునందు లేని పదముగాని, భావముగాని వీరిభాషాంతరమునందుండదు. ఇట్లు భాషాంతరముచేయు

టలో ఈయుభయకవులును వేఱుత్రోవలఁబోయిరి. సంస్కృతగ్రంథములను తెలిఁగించిన నన్నయ తిక్కనాది పూర్వకవులందఱును కిచ్చయ మార్గమునే యవలంబించియున్నారు. అనఁగా వారు మూలమునందలి కథను మాత్రము గైకొని స్వతంత్రకావ్యములను రచించిరి. వారియుద్దేశము స్వతంత్రకావ్యములను వ్రాయుట. ఇప్పుడు సోమనాథరావుగారు త్రొక్కినది నూతనమార్గము. ఇట్లు చేయుట ప్రతిపదార్థము చెప్పుటయే. గద్యమునందుఁ బ్రతిపదార్థము చెప్పుట సులభము గాని భావయుక్తమైన యర్థమునిచ్చునట్లు పద్యమునందుఁ జెప్పుట మిక్కిలి కష్టసాధ్యము. శ్రీ సోమనాథరావుగారు మూలమునందలి యొక్కొకపద్యములోని యర్థము తెలుఁగున నొక్కొకపద్యమునందు వర్ణించిరి. కిచ్చయ కవిత్వమునకును సోమనాథరావుగారి కవిత్వమునకును గలభేదము తెల్పుటకై యీక్రింది యుదాహరణముల నిచ్చుచున్నాఁడను:—

మూలము. సర్గ. ౧. శ్లో. ౩.

మందఃకవియశః ప్రార్థీ గమిష్యామ్యుపహాస్యతాం
ప్రాంశులభ్యే ఫలే లోభా దుద్బాహురివ వామనః॥

కిచ్చయ్య

ఉ॥ ఉన్నతమర్త్యలభ్యపద ♦ మొందెడునన్ స్మృతి నూర్ధ్వబాహుఁడై
యున్న సగర్వఖర్వమను ♦ జోత్తముకైవడి మందబుద్ధినై
కొన్ననరుండు సాధుకవి ♦ కుంజరకీర్తిఁ హింపనెంచినన్
సన్నుతిచేయఁబోవుదురొ ♦ సత్కవులైన సమస్తభూజనుల్॥

సోమనాథరావుగారు

మందుఁడను నేను గవియశ ♦ మందఁగోరి । పరమపరిహాసమునఁ గిలఁ ♦ బాత్రుఁడగుదుఁ
బొడుగువానికినందంగ ♦ బోలుఫలముఁ । బడయఁగేలెత్తు సప్పొట్టి ♦ వానికరణి॥

మూలము. సర్గ. ౬. శ్లో. ౨౮.

అనేనపర్యాసయతాశ్రుబిందూన్ । ముక్తాఫలస్థూలతమాన్ స్తనేషు
ప్రత్యర్పితాః శత్రువిలాసినీనా । మున్ముచ్యసూత్రేణవినైవహారాః॥

కిచ్చయ్య

చ॥ పొలఁతిరో! విన్ము మత్తియపుఁ ♦ బూసలఁబోలెడు బాష్పవారిబిం
దులఁ బరిపంథి ధాత్రిపవ ♦ ధూస్తనపాళిని బ్రస్తరించు నీ
కవితమహారాజుఁడైన మహీ ♦ కాంతునిచేత సమర్పితంబులై
యలరె గృహీతసూత్రకము ♦ లై తరుమౌక్తికతారహారముల్॥

సోమనాథరావుగారు

అశ్రుబిందులు ముత్తెమ్ములంతకేసి । వైరికాంతలచనులపైఁ బ్రస్తరించి
యఱేఁడు మున్గొన్నసరులకుఁ బ్రతిగనిడిన । దారములులేనిదండల తీరుగాలిపె॥

మహానదీప్రవాహం బెచ్చటఁజూచినను కనులకు మనోహరంబుగఁ గానఁబడునట్లు ఈకావ్యమందలి ప్రతిసర్గము, ప్రతిశ్లోకము కవియొక్క యపూర్వప్రతిభను వెల్లడి చేయుచుఁ, జదువరులచిత్తవృత్తిని ఆకర్షించుకొనును. కావున నీకావ్యమునం దీభాగము బాగున్నది. ఈభాగము బాగులేదు, అని చెప్పుట యసాధ్యము. అయినను ౨ వ సర్గములోని సింహదిలీపుల సంవాదము. ౩ వ సర్గములోని ఇంద్రరఘువుల సంవాదము. ౬ వ సర్గములోని ఇందుమతీస్వయంవరము. ౭ వ సర్గములోని యుద్ధవర్ణనము. ౮ వ సర్గములోని అజునిశోకము. ౯ వ సర్గములోని వసంతఋతువర్ణనము. ౧౩ వ సర్గములోని పుష్పకారూఢుఁడైన రామునిచేఁ జేయఁబడిన భూస్థలాదివర్ణనము. ౧౬ వ సర్గములోని స్త్రీరూపధారిణియైన అయోధ్యాపురికిని కుశునకును జరగిన సంవాదము. చివరసర్గమునందలి శృంగారవర్ణనము. అనునవి ఈకావ్యమను రత్నరాశిలోని కించిత్ స్థూలరత్నములు. ఈకథాభాగముల నెన్నిసారులు చదివినను తనివితీరదనియే నాయభిప్రాయము. కావున రఘువంశమును ఆంధ్రీకరించినకవి యీఘట్టముల నెట్లు తెనిఁగించెనో చూచినఁజాలును ఈవర్ణనములు రసవంతములుగనున్న కావ్యమంతయు రసవంతముగ నున్నదనియే యర్థము.

పైనివర్ణింపఁబడిన ప్రకరణములన్నియు శ్రీసోమనాథరావుగారి రఘువంశమునందు రసవంతములుగ వర్ణింపఁబడుటయె గాక జనసామాన్యమునకుఁగూడ సహజముగ నర్థమగునట్లు సులభశైలిని వ్రాయఁబడినవి.

ఇట్లు శ్రీయుతసోమనాథరావుగారు ఈమహాకవియొక్క మహాకావ్యమందలి యర్థమంతయు గీర్వాణభాష నెఱుఁగనివారుకూడ సులభముగఁ దెలిసికొనునట్లు తెనిఁగించి యాంధ్రలోకముయొక్క కృతజ్ఞతకుఁ బాత్రులైరని చూచుటకు వారిమిత్రుఁడ నగు నేనెంతయు సంతసించుచున్నాఁడను.

కె. వి. లక్ష్మణరావు.

ఉపోద్ఘాతము.

మత్పుత్రికారత్నంబగు శ్రీమతి మండువ శకుంతలాదేవి ౧౮౯౬ వ సం॥రము మే ౮ వ తేదీకి సరియగు దుర్ముఖినామసంవత్సర వైశాఖ బహుళ ౧౧ శుక్రవారమున నుదయించెను. అంత విద్యావంతురాలు కాకపోయినను సుగుణసంపదలో మాత్ర మేస్త్రీరత్నమునకును దీసిపోక కనికరము, అడఁకువ, యోర్పు, పరిశుద్ధమైన ఋజువర్తన, దైవభక్తి మొదలగు సుగుణములచే నొప్పారుచుండెను. ఈ సుగుణసౌందర్యరాశిని ౧౬ వ యేఁట అనఁగా ౧౯౧౧ వ సం॥రం జూన్ ౧౧ వ తేదీకి సరియయిన విరోధికృన్నామసంవత్సర జ్యేష్ఠ శుద్ధపూర్ణిమా భానువాసరమున హైదరాబాదు బాకారములోని మన్మిత్రులగు మ॥ శ్రీ దిట్టకవి లక్ష్మీనారాయణరావు పంతులుగారి తోఁటలోఁ జిత్రకళావిశారదులగు మ॥ శ్రీ మండువ వేంకటరావు పంతులుగారికిచ్చి మత్పోషకులగు పిఠాపురమున గాలభూపతుల సహాయంబున యథావిధిగ వివాహంబు జరగింపఁ గలిగితిని. బంధువులయొక్కయుఁ గొందఱు మిత్రులయొక్కయు నాదరణకు దూరముగావలసివచ్చినను సరకుగొనక కేవలము సుగుణసంపదనే వరియించి బీదరాలైన నాకుమార్తెను వివాహముచేసికొన్నందులకై మ॥ శ్రీ వేంకటరావు పంతులుగారికి నేనెంతయుఁ గృతజ్ఞుఁడను.

వివాహానంతరము కొన్నిమాసములకు శకుంతలాదేవి జబ్బుపడినందున భార్యాభర్తలిరువురును పిఠాపురమునకు వచ్చి దసరా దీపావళులు దీరిన తరువాత వేంకటరావుగారు బొంబాయికి వెళ్లి ౪౦ రూపాయల వేతనముమీఁద నొక ఫోటోగ్రాఫిక్ కంపెనీలోఁ గుదురుకొని శకుంతలమ్మను బంపుమని వ్రాసిరి. ౧౯౧౨ వ సం॥ర ఫిబ్రవరి ౯ వ తేదీని స్వయముగా నేనే మాయమ్మాయిని దీసికొనివెళ్లి ౧౧ వ తేదీని బొంబాయిలో నామె భర్తగారి స్వాధీనముచేసి వచ్చితిని. అదే మార్చి ౧౦ వ తేది సాయంకాలము గదిలోఁ గూర్చుండి శ్రీమద్భాగవతములోని ప్రహ్లాదచరిత్రను జదువుచుండఁగాఁ బై వెలుఁగుచున్న దీపముయొక్క గాజుకుప్పె పగిలి యొకముక్క శకుంతలమ్మపైఁ బడెను. భయపడి తటాలున నెగురఁగా దీపము తలకుఁదగిలి యొడలిమీఁద నూనెతోఁగూడఁ బడి చీరయంతయు నొక్కసారిగ నంటుకొని భగ్గున మండఁజొచ్చెను. ఇంతలో వెలుపలనున్న భర్త పరువెత్తుకొనివచ్చి చేయిమూఁతులఁ గాల్చుకొని యెన్నియోవిధముల నార్పఁ బ్రయత్నించినను గార్యములేకపోయెను. శకుంతల తత్సమయమున భర్తనుగూర్చి మీరు చేతులను గాల్చుకొనకుఁడని యెన్నియోవిధముల వేఁడికొనెనఁట. ఇంతలో నిరుగుపొరుగులవారు వచ్చి కాలియున్న శకుంతల దేహముపై నీరుదెచ్చి వైచిరి. దానితో శరీరమంతయు నిముసములో నుబ్బిపోయెను. తత్క్షణమే సమీపమందున్న తేజపాల్ వైద్యశాలకుఁ గొంపోవఁ

బడెను. పోవునపుడు పరమేశ్వరునిగూర్చి 'పరమాత్మా! నాకెవ్వరున లేరు. నీవె తల్లివి. నీవె తండ్రివి' అని బిగ్గఱగా విలపించెనఁట.

ఇట్లు నాప్రియపుత్రిక బొంబాయి వైద్యశాలలో ౧౯౧౨ వ సం॥ మార్చి ౧౧ వ తేదీకి సరియగు విరోధికృన్నామసంవత్సర ఫాల్గుణ బహుళ అష్టమీ సోమవారము రాత్రి రా॥ ౯ గంటలకుఁ బరమేశ్వరుని పాదారవిందములఁ జేరికొనియెను. నేనును నాధర్మపత్నియు నపారమైన దుఃఖసాగరములో మునిఁగిపోయితిమి.

నన్నోదార్చుటకై యొకనాఁడు వసిష్ఠులవంటి బ్ర॥ శ్రీ పురాణపండ మల్లయ్యశాస్త్రిగారు నాయింటికి విజయముచేసి పైనుండి పుష్పహారముపడి మృతినొందిన రఘువంశములోని యిందుమతీదేవియొక్క చరిత్రను దెలిపి నన్నూరడించిరి. అప్పుడే నాచేతనైనట్లు రఘువంశమును దెనిఁగించి మాయమ్మాయికి నంకితమొనర్పవలెననెడికోరిక నాకు జనియించెను. ఏప్రల్ ౧౦ వ తేదీనాఁడు ప్రారంభించి మధ్య నెన్నియంతరాయములు తటస్థించినను బరమేశ్వరుని సంపూర్ణానుగ్రహముచే అక్టోబరు 26 వ తేదీనాటికి ముగింపఁగలిగితిని. నాకుఁ గలిగిన కొన్నిసందేహములనుగూడ బ్ర॥ శ్రీ మల్లయ్యశాస్త్రిగారే నివారించుచు వచ్చిరి. బ్ర॥ శ్రీ పేరి వేరయ్యశాస్త్రిగారు మిక్కిలి యోపికతో ౧౦ సర్గలను బరిశీలించిరి. బ్ర॥ శ్రీ శృంగారకవి సర్వారాయఁడుగారు దీనిని అవ్యాజవాత్సల్యముతో నామూలాగ్రముగఁ బరికించి యచ్చుతప్పులనుగూడ దిద్ది నాకు మహోపకారమొనర్చిరి. నాశ్రేయస్సునే యెప్పుడునుగోరు మన్మిత్రులగు మ॥ శ్రీ కే. వి. లక్ష్మణరావు పంతులు ఎం. ఏ. గారు ఎన్నియో గొప్పకార్యములుండినను గూడఁ దీరికచేసికొని దీనికిఁ బీఠికను వ్రాసిరి. శోకసమయమున నన్నెందఱో మిత్రులు పరామర్శించిరి. ఎందఱో స్నేహితులు నేను 'దేహి' యని చేయిచాపఁగానే ధనమునొసంగి యీపుస్తకము వెలువడునట్లు చేసిరి. స్క్రిప్ అండ్ కంపెనీవారు తమచేతనైనంత చవుకగను చక్కఁగను శీఘ్రముగను దీని నచ్చొత్తించిరి. వీరి కందఱికిని నాకృతజ్ఞతాపూర్వక వందనముల హృదయపూర్వకముగా సమర్పించుచున్నాఁడను. మా శకుంతలమ్మను ఈపుస్తకరూపముగాఁ జిరకాలము జీవింపఁజేయుటకుఁ బరమకరుణాళువగు పరమేశ్వరునిం బ్రార్థించుచు నింతటితో విరమించుచున్నాఁడను.

ఇట్లు విన్నవించు

సజ్జనసేవకుఁడు,

ఆదిపూడి సోమనాధరావు.

పిఠాపురము,
౨౦ మార్చి ౧౯౧౩



శ్రీమతి మండువ శకుంతలాదేవి.

అంకితము.

గీ. శ్రీకరుని దుఃఖహారుని లో ♦ కైకగురునిఁ
గవివరమనోంబుజాతభా ♦ స్కరునిఁ గొలిచి
కాళిదాసుని రఘువంశ ♦ కావ్యమునకుఁ
దెనుఁగుఁగావించి నానేర్చు ♦ తీరునందు. ౧

గీ. ఇందుమతివలె మరణము ♦ నందినట్టి
విమలగుణమణిఖని యయి ♦ వెలిఁగినట్టి
సుతశకుంతలకిడితి నం ♦ కితముగాఁగఁ
దనరుగాకిది యాచంద్ర ♦ తారకముగ. ౨

శ్రీ

రఘువంశమ్

ప్రథమః సర్గః.

—:o:—

వాగర్థావివసంపృక్తౌ । వాగర్థప్రతిపత్తయే
జగతః పితరౌవందే । పార్వతీ పరమేశ్వరౌ॥ ౧

క్వసూర్యప్రభవో వంశః । క్వచాల్ప విషయామతిః
తితీర్షుర్దుస్తరంమోహా । దుడుపేనాస్మిసాగరం॥ ౨

మందఃకవియశఃప్రార్థీ । గమిష్యామ్యుపహాస్యతాం
ప్రాంశులభ్యేఫలేలోభా । దుద్బాహురివవామనః॥ ౩

అథవాకృతవాగ్ద్వారే । వంశేస్మిన్ పూర్వసూరిభిః
మణౌవజ్రసముత్కీర్ణే । సూత్రస్యేవాస్తి మేగతిః॥ ౪

సోహమాజన్మశుద్ధానా । మాఫలోదయకర్మణాం
ఆసముద్రక్షితీశానా । మానాకరథవర్త్మనాం॥ ౫

యథావిధిహుతాగ్నీనాం । యథాకామార్చితార్థినాం
యథాపరాధదండానాం । యథాకాలప్రబోధినాం॥ ౬

త్యాగాయసంభృతార్థానాం । సత్యాయమితభాషిణాం
యశసేవిజిగీషూణాం । ప్రజాయైగృహమేధినాం॥ ౭

శైశవేభ్యస్త విద్యానాం । యౌవనే విషయైషిణాం
వార్ధకేమునివృత్తీనాం । యోగేనాంతేతనుత్యజాం॥ ౮

రఘూణామన్వయంవక్ష్యే । తనువాగ్విభవోపిసన్
తద్గుణైః కర్ణమాగత్య । చాపలాయప్రచోదితః॥ ౯

శ్రీ

రఘువంశము.

ప్రథమాశ్వాసము.

—:o:—

గీతములు.

వాక్కు నర్థంబు గలసిన ♦ పగిదిఁ గలసి । యఖిలజగములతలిదండ్రు ♦ లయినయట్టి
పార్వతీపరమేశుల ♦ భక్తిఁ గొలుతు । నమలవాగర్థ విజ్ఞాన ♦ మమరుకొఱకు. ౧

అల్పమౌ నాదుమతి యేడ ♦ యతులమైన । సూర్యవంశచరిత్రంపు ♦ సుద్ది యేడ
తెలివితక్కువచేఁ జిన్న ♦ తెప్పనెక్కి । దాఁటఁగోరితి నౌర దు ♦ స్తరపుజలధి॥ ౨

మందుఁడను నేను గవియశ ♦ మందఁగోరి । పరమపరిహాసమున కిలఁ ♦ బాత్రుఁడగుదుఁ
బొడుగువానికి నందంగఁ ♦ బోలుఫలము । బడయఁ గేలెత్తు నప్పొట్టి ♦ వానికరణి॥ ౩

కాని యీవంశమునఁ బూర్వ ♦ కవివిచిత్ర ♦ వాగ్విచితమైన ద్వారంబు ♦ వఱలుఁగాదె
వజ్రకృతరత్నరంధ్రంబుఁ ♦ బట్టిపోవు । దారమునుబోలెఁ బోయెద ♦ దానిఁబట్టి॥ ౪

జన్మమాదిగ శుద్ధులై ♦ చనుచునుండ్రు । ఫలములగుదాఁకఁ గార్యముల్ ♦ సలుపుచుండ్రు
జలధివఱకున్న ధర నేలి ♦ చెలఁగుచుండ్రు । నాకపర్యంతరథమార్గ ♦ మమరియుండ్రు॥

విధివిహితమైనయట్టి స ♦ ద్విధిని వేల్చి । తగిన కామితములనర్థి ♦ తతులఁ దనిపి
తప్పులకునెల్ల సరియైన ♦ దండ మొసఁగి । సమయవిస్ఫూర్తి సతతంబు ♦ సంచరింత్రు॥

కడుధనమ్ము గడింత్రు త్యా ♦ గమ్ముకొఱకు । నతిమితమ్ము వచింత్రు స ♦ త్యమ్ముకొఱకు
గెల్వఁగోరుచునుందురు ♦ కీర్తికొఱకుఁ । గాంతురు గృహస్థధర్మమ్ము ♦ సంతుకొఱకు॥ ౭

అఖిలవిద్యలు బాల్యాన ♦ నభ్యసించి । యౌవనంబున విషయసౌ ♦ ఖ్యములఁ గాంచి
ముదిమిగదిసిన మునివృత్తిఁ ♦ బొదలుచుండి । యంతమున యోగులగుచు దే ♦ హముత్యజింత్రు॥

ఇట్టి రఘువంశవీరుల ♦ యుద్ధచరిత । నుడివెదను వాక్చమత్కృతి ♦ న్యూనమైనఁ
గర్ణములఁజేరి తద్గుణ ♦ గణము నాకు । గొప్పచాపల్యమును బురి ♦ కొల్పెఁగాన॥ ౯

తంసంతః శ్రోతుమర్హంతి । సదసద్వ్యక్తిహేతవః
హేమ్నః సంలక్ష్యతే హ్యగ్నౌ । విశుద్ధిః శ్యామికాపివా॥ ౧౦

వైవస్వతో మనుర్నామ । మాననీయోమనీషిణాం
ఆసీన్మహీక్షితామాద్యః । ప్రణవశ్ఛందసామివ॥ ౧౧

తదన్వయే శుద్ధిమతి । ప్రసూతే శుద్ధిమత్తరః
దిలీపఇతిరాజేందు । రిందుః క్షీరనిధావివ॥ ౧౨

వ్యూఢోరస్కోవృషస్కంధః । సాలప్రాంశుర్మహాభుజః
ఆత్మకర్మక్షమం దేహం । క్షాత్రోధర్మ ఇవాశ్రితః॥ ౧౩

సర్వాతిరిక్తసారేణ । సర్వతేజోభిభావినా
స్థితః సర్వోన్నతేనోర్వీం । క్రాంత్వామేరురివాత్మనా॥ ౧౪

ఆకార సదృశప్రజ్ఞః । ప్రజ్ఞయాసదృశాగమః
ఆగమైః సదృశారంభ । ఆరంభ సదృశోదయః॥ ౧౫

భీమకాంతైర్నృపగుణైః । స్సబభూవోపజీవినాం
అధృష్యశ్చాభిగమ్యశ్చ । యాదోరత్నైరివార్ణవః॥ ౧౬

రేఖామాత్రమపిక్షుణ్ణా । దామనోర్వర్త్మనః పరం
నవ్యతీయుః ప్రజాస్తస్య । నియంతుర్నేమివృత్తయః॥ ౧౭

ప్రజానామేవ భూత్యర్థం । సతాభ్యోబలిమగ్రహీత్
సహస్రగుణముత్స్రష్టు । మాదత్తే హిరసంరవిః॥ ౧౮

సేనాపరిచ్ఛదస్తస్య । ద్వయమేవార్థసాధనం
శాస్త్రేష్వకుంఠితాబుద్ధి । ర్మౌర్వీధనుషిచాతతా॥ ౧౯

తస్యసంవృతమంత్రస్య । గూఢాకారేంగితస్యచ
ఫలానుమేయాః ప్రారంభాః । సంస్కారాః ప్రాక్తనాఇవ॥ ౨౦

జుగోపాత్మానమత్రస్తో । భేజేధర్మమనాతురః
అగృధ్నురాదదేసోర్థ । మసక్తః సుఖమన్వభూత్॥ ౨౧

జ్ఞానేమౌనం క్షమాశక్తౌ । త్యాగేశ్లాఘావిపర్యయః
గుణాగుణానుబంధిత్వా । త్తస్యసప్రసవాఇవ॥ ౨౨

పైఁడినిర్మలమో కాదో ♦ వహ్నియందె । యరయఁదగి యుండునట్టులే ♦ యార్యులెన్నఁ
దప్పులొప్పుల నరయఁగాఁ ♦ దగినవారు । గాన వారలె పరికింతురు ♦ గాకదీని॥ ౧౦

వేదములకెట్టు లోంకార ♦ మాదియగునో । యట్లె ధరణీశులకునెల్ల ♦ నాదియగుచుఁ
దనరె వైవస్వతుండను ♦ మనువుపుట్టి । బుధజనావళికెల్లను ♦ బూజ్యుఁడగుచు॥ ౧౧

అతనిపరిశుద్ధవంశాన ♦ నవతరించెఁ । బరమపావనుఁడగు దిలీ♦ప ప్రభుండు
రాజచంద్రుండు చంద్రుండు ♦ తేజమొప్ప । క్షీరవార్నిధిఁబుట్టిన ♦ చెన్నుసొంప॥ ౧౨

ఆవృషస్కంధు నురమెన్న ♦ నతివిశాల । మమ్మహాభుజుదీర్ఘ దే♦హమ్ముచూడ
సాలవృక్షాభ మాతఁడో ♦ స్వక్రియార్హ । తనువుఁదాలిచిపొల్చు క్షా♦త్రముదలంప॥ ౧౩

సర్వమునుమించి శక్తి తే♦జములచేత । విక్రమంబున నుర్వర ♦ నాక్రమించి
మించెనాన్నృపు దేహంబు ♦ మేరువట్టు । లుర్వి సర్వోన్నతంబయి ♦ యొప్పుచుండి॥ ౧౪

అతని మూర్తికిఁదగియుండు ♦ నతనిప్రజ్ఞ । యతని ప్రజ్ఞకుఁదగియుండు ♦ నతనివిద్య
యతని విద్యకుఁదగియుండు ♦ నతనిపనులు । అతనిపనులకు ఫలములు ♦ నట్లెయుండు॥ ౧౫

గమ్యుఁడు నగమ్యుఁడైయొప్పె ♦ సౌమ్యభీమ । రాజగుణముల నాశ్రిత♦రాజి కతఁడు
రత్నములఁ గ్రూరజలచర ♦ వ్రాతములను । రాజిలుచునుండు నామహా♦ర్ణవముకరణి॥ ౧౬

మనువునుండియు నరిగిన ♦ మార్గమందు । నొక్కగీఁతయు దాఁటక ♦ యుర్విపాలు
ప్రజలు నడచుచునుందురు ♦ రథనియంత । నేర్పుమీఱఁగ నడపిన ♦ నేమిగతిని॥ ౧౭

ప్రజలయభివృద్ధియే దృష్టి ♦ పథమునందు । నునిచి యారాజు పన్నులఁ ♦ గొనుచునుండు
వేయి మడుఁగుల నియ్యఁగా ♦ వేఁడివెలుఁగు । కోరియే కాదె రసమును ♦ గొనుచునుండు॥

అతని పరికరమెన్నఁగా ♦ నతని బలమె । యర్థసాధకములు రెండె ♦ యతని కవని
శాస్త్రములఁజొచ్చి చెదరని ♦ సారబుద్ధి । యతులమైవింట నొప్పెడు ♦ నల్లెత్రాడు॥

గుప్తమైన విచారమ్ము ♦ గూఢమైన । హావభావముఁగల యట్టి ♦ యానృపాలు
కార్యజాతమ్ము పూర్వ సం♦స్కారమట్లు । ఫలముచేతనె యూహింప ♦ వలసియుండు॥

భయములేకయె తన్నుఁ గా♦పాడికొనియె । నాతురములేకయే ధర్మ ♦ మాచరించె
నాసలేకయె గ్రహియించె ♦ నర్థములను । సక్తిలేకయె భోగించె ♦ సౌఖ్యములను॥ ౨౧

జ్ఞానమం దొప్పెమౌనంబు ♦ శక్తియందు । క్షమయుఁ ద్యాగంబునందు శ్లా♦ఘావిరక్తి
యతనిలోఁగలనిట్లు గు♦ణాళి గలసి । తనరుచుండెను మిగుల సో♦దరులవగిది॥ ౨౨

అనాకృష్టస్యవిషయై । ర్విద్యానాం పారదృశ్వనః
తస్యధర్మరతేరాసీ । ద్వృద్ధత్వంజరసావినా॥ ౨౩

ప్రజానాం వినయాధానా । ద్రక్షణాద్భరణాదపి
సపితాపితరస్తాసాం । కేవలం జన్మహేతవః॥ ౨౪

స్థిత్యైదండయతోదండ్యా । పరిణేతుః ప్రసూతయే
అప్యర్థకామౌతస్యాస్తాం । ధర్మఏవమనీషిణః॥ ౨౫

దుదోహగాం సయజ్ఞాయ । సస్యాయమఘవాదివం
సంపద్వినిమయేనోభౌ । దధతుర్భువనద్వయం॥ ౨౬

నకిలానుయయుస్తస్య । రాజానోరక్షితుర్యశః
వ్యావృత్తాయత్పరస్వేభ్యః । శ్రుతౌతస్కరతాస్థితా॥ ౨౭

ద్వేష్యోపిసంమతఃశిష్ట । స్తస్యార్తస్యయథౌషధం
త్యాజ్యోదుష్టః ప్రియోప్యాసీ । దంగులీవోరగక్షతా॥ ౨౮

తంవేధావిదధేనూనం । మహాభూతసమాధినా
తథాహిసర్వేతస్యాస । న్పరార్థైకఫలాగుణాః॥ ౨౯

సవేలావప్రవలయాం । పరిఖీకృతసాగరాం
అనన్యశాసనాముర్వీం । శశాసైకపురీమివ॥ ౩౦

తస్యదాక్షిణ్యరూఢేన । నామ్నామగధవంశజా
పత్నీసుదక్షిణేత్యాసీ । దధ్వరస్యేవదక్షిణా॥ ౩౧

కళత్రవంతమాత్మాన । మవరోధేమహత్యపి
తయామేనేమనస్విన్యా । లక్ష్మ్యాచవసుధాధిపః॥ ౩౨

తస్యామాత్మానురూపాయా । మాత్మజన్మసముత్సుకః
విలంబితఫలైఃకాలం । సనినాయమనోరథైః॥ ౩౩

సంతానార్థాయవిధయే । స్వభుజాదవతారితా
తేనధూర్జగతోగుర్వీ । సచివేషునిచిక్షిపే॥ ౩౪

అథాభ్యర్చ్యవిధాతారం । ప్రయతౌపుత్రకామ్యయా
తౌదంపతీవశిష్ఠస్య । గురోర్జగ్మతురాశ్రమం॥ ౩౫

ఇంద్రియమ్ముల నానృపుఁ ♦ డీడ్వఁబడక । యతుల విద్యావిశారదుఁ ♦ డగుచుఁ వెలఁగి
ధర్మరతుఁడౌట నతని వృ♦ద్ధత్వమొందె । జరనుగల్గెడు వికృతి లే♦శమ్ములేక॥ ౨౩

జనులరక్షించి పోషించి ♦ సంస్కరించి । యెంతయునుదయ నాధరా ♦ కాంతుఁడేలి
వాస్తవంబగు తండ్రిగాఁ ♦ బరిణమింప । జన్మమునకును మాత్రమే ♦ జనకులైరి॥ ౨౪

అమలశీలుఁడు విద్వాంసుఁ ♦ డవ్విభుండు । స్థితికి శిక్షార్హులౌవారి ♦ శిక్ష సేయ
బిడ్డలను గాంచఁగాఁ గోరి ♦ పెండ్లియాడ । నర్థకామమ్ములతని ధ♦ర్మార్థమ్ముఁజేసె॥ ౨౫

అవనిపతియజ్ఞమునకయి ♦ యవనిఁ బిదికె । దేవపతి సస్యములకయి ♦ దివిని బిదికె
నిరువురిట్టులు తమతమ ♦ సిరులమార్చి । పోషణమొనర్చుచుండిరి భువిని ♦ దివిని. ౨౬

ప్రజలరక్షించునాయేని ♦ భవ్యయశముఁ । బరధరాధిపు లనుకరిం♦పంగఁగలరె
పరధనమునుండి విడిపడి ♦ సరగవచ్చి । తస్కరత్వంబుశ్రుతిలోనె ♦ తగులువడియె॥ ౨౭

ఆర్తునకు నౌషధంబట్టు ♦ లతనికెప్పుడు । శత్రువైనను శిష్టుండు ♦ సమ్మతుండు
పాముకఱచిన వ్రేలట్లు ♦ పరమమిత్రుఁ । డైనఁద్యాజ్యుండుదుష్టుఁడౌ ♦ మానవుండు॥ ౨౮

ఆమహాభూతములదేన ♦ నావిధాత । చేసెనో దానిచేతనే ♦ చేసెనతనిఁ
గాకయుండిన నాపరా♦ర్థైకఫలమె । యతని సర్వగుణమ్ముల ♦ నట్టులున్నె॥ ౨౯

ప్రబలమౌ వార్థి పరిఖయై ♦ పరిఢవిల్ల । వేలచుట్టును బరిధియై ♦ వేడ్కనింప
నన్యశాసనమింతయు ♦ నందనట్టి । ధరణి నేలెను దానొక్క ♦ పురముఁబోలె॥ ౩౦

శుద్ధదాక్షిణ్య సుగుణ ప్ర♦సిద్ధురాలు । మగధవంశానఁ బుట్టిన ♦ మాన్యురాలు
యజ్ఞదక్షిణకరణి వి♦ఖ్యాతురాలు । వరసుదక్షిణ యాతని♦పత్నియయ్యె॥ ౩౧

అంతిపురమున నెందఱో ♦ యతివలున్న । నామనస్విని తనపత్ని ♦ యగుటవలనఁ
గోరి సామ్రాజ్యలక్ష్మిఁ గై♦కొనుటవలనఁ । దన్ను సుకళత్రవంతుఁగఁ♦దలఁచెనతఁడు॥ ౩౨

ఆమెలోఁ దన్నుఁబోలిన ♦ యాత్మజన్ముఁ । బడయఁగాఁగోరి వాంఛిత ♦ ఫలముగనక
దీర్ఘమౌ కాలమునుబుచ్చె ♦ దేవియిపుడో । యపుడో గర్భిణియగునను♦నాసతోడ॥ ౩౩

సంతతికినైన విధులను ♦ సలుపు కొఱకుఁ । దన భుజమ్ములనుండిన ♦ ధరణిభార
మెల్లమెల్లన డించియా ♦ నృపవరుండు । చక్కఁగానుంచె నారసి♦సచివులందు॥ ౩౪

ఆపవిత్రులు దంపతు ♦ లంతభక్తి । బ్రహ్మనర్చించి పుత్త్రునిఁ ♦ బడయనెంచి
గురుఁడగువసిష్ఠుఁజూచెడు ♦ కోర్కిమీఱ । నతని యాశ్రమమునుగూర్చి ♦ యరిగిరపుడు॥

స్నిగ్ధగంభీరనిర్ఘోష । మేకంస్యందనమాస్థితౌ
ప్రావృషేణ్యంపయోవాహం । విద్యుదైరావతావివ॥ ౩౬

మాభూదాశ్రమపీడేతి । పరిమేయపురస్సరౌ
అనుభావవిశేషాత్తు । సేనాపరివృతావివ॥ ౩౭

సేవ్యమానౌసుఖస్పర్శైః । సాలనిర్యాసగంధిభిః
పుష్పరేణూత్కిరైర్వాతై । రాధూతవనరాజిభిః॥ ౩౮

మనోభిరామాః శృణ్వంతౌ । రథనేమిస్వనోన్ముఖైః
షడ్జసంవాదినీఃకేకా । ద్విధాభిన్నాః శిఖండిభిః॥ ౩౯

పరస్పరాక్షిసాదృశ్య । మదూరోజ్ఝితవర్త్మసు
మృగద్వంద్వేషుపశ్యంతౌ । స్యందనాబద్ధదృష్టిషు॥ ౪౦

శ్రేణీబంధాద్వితన్వద్భి । రస్తంభాంతోరణస్రజం
సారసైఃకలనిర్హ్రాదైః । క్వచిదున్నమితాననౌ॥ ౪౧

పవనస్యానుకూలత్వాత్ । ప్రార్థనాసిద్ధిశంసినః
రజోభిస్తురగోత్కీర్ణై । రస్పృష్టాలకవేష్టనౌ॥ ౪౨

సరసీష్వరవిందానాం । వీచివిక్షోభశీతలం
ఆమోదముపజిఘ్రంతౌ । స్వనిఃశ్వాసానుకారిణం॥ ౪౩

గ్రామేష్వాత్మవిసృష్టేషు । యూపచిహ్నేషుయజ్వనాం
అమోఘాః ప్రతిగృహ్ణంతా । వర్ఘ్యానుపదమాశిషః॥ ౪౪

హైయంగవీనమాదాయ । ఘోషవృద్ధానుపస్థితాన్॥
నామధేయానిపృచ్ఛంతౌ । వన్యానాం మార్గశాఖినాం॥ ౪౫

కాప్యభిఖ్యాతయోరాసీ । ద్వ్రజతోఃశుద్ధవేషయోః
హిమనిర్ముక్తయోర్యోగే । చిత్రాచంద్రమసోరివ॥ ౪౬

తత్తద్భూమిపతిఃపత్న్యై । దర్శయన్ప్రియదర్శనః
అపిలంఘితమధ్వానం । బుబుధేనబుధోపమః॥ ౪౭

సదుష్ప్రాపయశాఃప్రాప । దాశ్రమంశ్రాంతవాహనః
సాయంసంయమినస్తస్య । మహర్షేర్మహిషీసఖః॥ ౪౮

మధురగంభీరనినదస♦మ్మానితంబు । స్యందనంబెక్కి వారున్న ♦ యప్పుడుచూడ
వర్షమేఘముమీఁదను ♦ వఱలుచుండు । విద్యుదైరావతమ్ముల ♦ విధముదోఁచె॥ ౩౬

పీడ యాశ్రమములకిడఁ ♦ గూడదనుచు । నుచితపరివారమే వెంట ♦ నునిచికొనిన
వారి మహనీయతరనుప్ర♦భావగరిమ । నెంతయోసేన యున్నట్లు ♦ లింపునింపె॥ ౩౭

సాలవృక్షాళిలోపలి ♦ సౌరభమును । దాల్చివనరాజి నిటునటు ♦ వాల్చివాల్చి
పుష్పాడినిగూడి చల్లఁగాఁ♦బొదలి మెదలు । మందమారుతమున సేవ్య ♦ మానులైరి॥ ౩౮

నేమిశబ్దోన్ముఖంబులై ♦ నెమ్మలంత । స్వాంతముప్పొంగు షడ్జము ♦ స్వరముచేత
రెండువిధములఁ గూయఁగా ♦ నిండువేడ్క । వినిరివారలు వీనుల ♦ విందు గాఁగ॥ ౩౯

దృష్టిసారించి సారించి ♦ తేఱివంకఁ । గొంతదూరమ్మునందుండి ♦ వింతవింత
చూచు మృగమిథునమ్ముల ♦ చూడ్కులందు । నంచితాన్యోన్యదృష్టి సా♦మ్యంబుఁగనిరి॥

స్తంభములులేని తోరణ ♦ స్రజమువోలెఁ । జాలుగాఁదీఱి మధుర ని♦స్వనముఁ జేసి
పొదలు సారసపక్షుల ♦ పోల్కివారు । మోము లఱయెత్తిచూచి స♦మ్మదముఁగనిరి॥

కోర్కి సిద్ధించుననియెడు ♦ గురుతుగాఁగఁ । బవనుఁడనుకూలముగ వీచి ♦ పరఁగుకతన
నశ్వరింఖాసముద్భూత ♦ మైనరజము । ముంగురుల వేష్టనమ్మును ♦ ముట్టదయ్యె॥ ౪౨

అలలచేఁ గల్గుశైత్యమ్ము ♦ నలవరించి । వారియాత్మనిశ్వాస ♦ మనుకరించు
సరసిలోపలి యరవింద ♦ సౌరభమును । నాసికానందముగఁ గ్రోలి ♦ రాసతీశు॥ ౪౩

అమలమగు యూపచిహ్నాళి ♦ నలరుచుండి । మున్నుఁ దమచేతనీఁబడి ♦ చెన్నుమీఱు
గ్రామముల యాజికులువచ్చి ♦ ప్రేమనిచ్చు । నర్ఘ్యములతోడి దీవెన ♦ లందికొనిరి॥

అపుడుకాచిన కమ్మని ♦ యావునెయ్యి । గోపవృద్ధులు గొనిరాఁగఁ ♦ గూర్మినెఱపి
మార్గముననున్న తరుల నా♦మములనెల్ల । నడిగి తెలియుచు నరిగె నా ♦ యవనివిభుఁడు॥ ౪౫

శిశిరమునుదాఁటి చంద్రుండు ♦ చిత్తతోడ । వెలుఁగుకీవిని వెలిఁగిరి ♦ విమలధౌత
వస్త్రములఁదాల్చి వా రని♦ర్వాచ్యమైన ♦ దివ్యసౌందర్య విభవసం♦దీప్తులగుచు॥ ౪౬

ధరణిపతియగు నాప్రియ♦దర్శనుండు । బుధసముఁడు ధర్మపత్నికిఁ ♦ బుణ్యవతికి
నదియునిదియునుజూపుచు ♦ నరుగుకతన । నెంతమార్గముగడచెనో ♦ యెఱుఁగఁడయ్యె॥

సంజయొడమెడుసరికి దు♦ష్ప్రాపయశుఁడు । పట్టమహిషీసఖుండగు ♦ ప్రభువరుండు
సంయమి ఋషీంద్రునాశ్ర♦మస్థలము సేరె । హయములెంతయుఁబరుగిడి ♦ యలసియుండ॥

వనాంతరాదుపావృత్తైః । సమిత్కుశఫలాహరైః
పూర్యమాణమదృశ్యాగ్ని । ప్రత్యుద్యాతైస్తపస్విభిః॥ ౪౯

ఆకీర్ణమృషిపత్నీనా । ముటజద్వారరోధిభిః
అపత్యైరివనీవార । భాగధేయోచితైర్మృగైః॥ ౫౦

సేకాంతేమునికన్యాభి । స్తత్క్షణోజ్ఝితవృక్షకం
విశ్వాసాయవిహంగానా । మాలవాలాంబుపాయినాం॥ ౫౧

ఆతపాత్యయసంక్షిప్త । నీవారాసునిషాదిభిః
మృగైర్వర్తితరోమంథ । ముటజాంగణభూమిషు॥ ౫౨

అభ్యుత్థితాగ్నిపిశునై । రతిథీనాశ్రమోన్ముఖాన్
పునానంపవనోద్ధూతై । ర్ధూమైరాహుతిగంధిభిః॥ ౫౩

అథయంతారమాదిశ్య । ధుర్యాన్విశ్రామయేతిసః
తామవారోహయత్పత్నీం । రథాదవతతారచ॥ ౫౪

తస్మైసభ్యాఃసభార్యాయ । గోప్త్రేగుప్తతమేంద్రియాః
అర్హణామర్హతేచక్రు । ర్మునయోనయచక్షుషే॥ ౫౫

విధేఃసాయంతనస్యాంతే । సదదర్శతపోనిధిం
అన్వాసితమరుంధత్యా । స్వాహయేవహవిర్భుజం॥ ౫౬

తయోర్జగృహతుఃపాదా । న్రాజారాజ్ఞీచమాగధీ
తౌగురుర్గురుపత్నీచ । ప్రీత్యాప్రతిననందతుః॥ ౫౭

తమాతిథ్యక్రియాశాంత । రథక్షోభపరిశ్రమం
పప్రచ్ఛకుశలంరాజ్యే । రాజ్యాశ్రమమునింమునిః॥ ౫౮

అథాథర్వనిధేస్తస్య । విజితారిపురఃపురః
అర్థ్యామర్థపతిర్వాచ । మాదదేవదతాంవరః॥ ౫౯

ఉపపన్నంననుశివం । సప్తస్వంగేషుయస్యమే
దైవీనాంమానుషీణాంచ । ప్రతిహర్తాత్వమాపదాం॥ ౬౦

తవమంత్రకృతోమంత్రై । ర్దూరాత్ప్రశమితారిభిః
ప్రత్యాదిశ్యంతఇవమే । దృష్టలక్ష్యభిదఃశరాః॥ ౬౧

అంతఁ బరిసరవనముల ♦ యందునుండి । ఫలసమిత్కుశలను దాల్చి ♦ వారలందుఁ
దాపసులువచ్చి నిండిరి ♦ తద్వనమునఁ । బొదలి తమ్ము నదృశ్యాగ్ని ♦ యెదురుకొనఁగ॥

ద్వారమునకడ్డముగనిల్చి ♦ తమకుఁ గాఁగఁ । బెట్టు నివ్వరిధాన్యంబుఁ ♦ బ్రీతిఁ దినుచు
మిగుల మచ్చికఁ జెలఁగిన ♦ మృగచయంబు । మునిసతుల బిడ్డలట్టివి ♦ మూఁగియుండె॥ ౫౦

తరులకు జలంబు వోసిన ♦ తత్క్షణంబ । తలఁగుచుండిరి మునికన్య ♦ లెలమితోడఁ
బాదులను నీరములు ద్రాగు ♦ పక్షులకును । బూర్ణవిశ్వాస మెదలోనఁ ♦ బుట్టుకొఱకు॥

ఆరఁబోసిన నివ్వరి ♦ నాతపాంత । మందునొకమూల పఱచ ♦ లాంగణమునఁ
గుప్పవోసిన నటవచ్చి గుంపుగూడి । నెమరువేసెను మృగములు ♦ నెమ్మిమీఱ॥ ౫౨

ప్రజ్వలితమైన వహ్నిని ♦ బ్రకటపఱచి । యాహుతి సుగంధయుక్తమై ♦ యనిలధూత
మైన ధూమమ్ముచేత నా♦యతిథివరులు । పూతులై పొల్చి రాశ్రమో♦న్ముఖులు సుఖులు॥

అంత సారథిఁ జూచి య♦య్యశ్వములకుఁ । దగినవిశ్రాంతి యీఁ దెల్పి ♦ తానురథము
డిగ్గి మెల్లఁగఁ దనపత్ని ♦ డించుకొనియె । నా దిలీపనృపాలుఁ డా♦హ్లాదకరుఁడు॥ ౫౪

అర్హుఁడు సభార్యుఁడును మఱి ♦ న్యాయచక్షుఁ । డైన యారక్షకుని సభ్యు♦లైన మునులు
మించి యింద్రియచయము ని♦ర్జించినట్టి । వారు పూజించి రఖిలోప♦చారములను॥ ౫౫

'స్వాహ'తోఁ గూడియొప్పెడు ♦ వహ్నివోలె । నయ్యరుంధతి తోఁ బొల్చు♦నావసిష్ఠ
మునితపోనిధిఁ గాంచిరి ♦ యుచితవిధుల । నాచరించినవిూఁద సం♦ధ్యాంతమందు॥ ౫౬

మగధవంశజయగు పట్ట♦మహిషితోడ । వారిపాదాబ్జములనంటె ♦ వసుమతీశుఁ
డంతగురుఁడును గురుపత్ని ♦ యమితదయను । వారిదీవించిచేసిరి ♦ గారవమును॥ ౫౭

రథగమనవేగకల్పిత ♦ శ్రమమునెల్ల । నతిథిసత్కారములఁ బాసి ♦ యలరుచుండు
రాజ్యమను నాశ్రమము నేలు ♦ రాజఋషిని । ఋషియడిగె రాజ్యకుశలాది♦విషయములను॥

అంత నరిపురములనోర్చి ♦ యశముగన్న । ధనపతి దిలీపనృపతి య♦థర్వనిధిని
నవ్వసిష్ఠునిగూర్చి స♦ముచితార్థ । భరిత గంభీరవాక్కులఁ ♦ బలికెనిట్లు॥ ౫౯

నాకుఁ గల్గెడు దైవమా♦నవములైన । యాపదల హరియింపంగ ♦ నర్హుఁ డగుచు
మీరలుండఁగ మానీంద్ర ♦ మేలెకాక । యన్యమెటుకల్గు నాదు స♦ప్తాంగమందు. ౬౦

దూరమందుండి వైరులఁ ♦ దుంచునట్టి । తావక సుమంత్రి రచితమం♦త్రములచేత
దృష్టిపథలక్ష్యములనె ఛే♦దించునట్టి । మామకశరాళియున్నది ♦ మళ్ళినట్లు॥ ౬౧

హవిరావర్జితంహోత । స్త్వయావిధివదగ్నిషు
వృష్టిర్భవతిసస్యానా । మవగ్రహవిశోషిణాం॥ ౬౨

పురుషాయుషజీవిన్యో । నిరాతంకానిరీతయః
యన్మదీయాః ప్రజాస్తస్య । హేతుస్త్వద్బ్రహ్మవర్చసం॥ ౬౩

త్వయైవంచింత్యమానస్య । గురుణాబ్రహ్మయోనినా
సానుబంధాఃకథంనస్యుః । సంపదోమేనిరాపదః॥ ౬౪

కింతువధ్వాంతవైతస్యా । మదృష్టసదృశప్రజం
నమామవతిసద్వీపా । రత్నసూరపిమేదినీ॥ ౬౫

నూనంమత్తః పరంవంశ్యాః । పిండవిచ్ఛేదదర్శినః
నప్రకామభుజఃశ్రాద్ధే । స్వధాసంగ్రహతత్పరాః॥ ౬౬

మత్పరందుర్లభంమత్వా । నూనమావర్జితంమయా
పయఃపూర్వైఃస్వనిఃశ్వాసైః । కవోష్ణముపభుజ్యతే॥ ౬౭

సోహమిజ్యావిశుద్ధాత్మా । ప్రజాలోపనిమీలితః
ప్రకాశశ్చాప్రకాశశ్చ । లోకాలోకఇవాచలః॥ ౬౮

లోకాంతరసుఖంపుణ్యం । తపోదానసముద్భవం
సంతతిఃశుద్ధవంశ్యాతు । పరత్రేహచశర్మణే॥ ౬౯

తయాహీనంవిధాతర్మాం । కథంపశ్యన్నదూయసే
సిక్తంస్వయమివస్నేహా । ద్వంధ్యమాశ్రమవృక్షకం॥ ౭౦

అసహ్యపీడంభగవన్ । ఋణమంత్యమవేహిమే
అరుంతుదమివాలాన । మనిర్వాణస్యదంతినః॥ ౭౧

తస్మాన్ముచ్యేయథాతాత । సంవిధాతుంతథార్హసి
ఇక్ష్వాకూణాందురాపేర్థే । త్వదధీనాహిసిద్ధయః॥ ౭౨

ఇతివిజ్ఞాపితోరాజ్ఞా । ధ్యానస్తిమితలోచనః
క్షణమాత్రమృషిస్తస్థౌ । సుప్తమీనఇవహ్రదః॥ ౭౩

సోపశ్యత్ప్రణిధానేన । సంతతేః స్తంభకారణం
భావితాత్మాభువోభర్తు । రథైనంప్రత్యబోధయత్॥ ౭౪

విధివిహితమైనవిధమున ♦ వీతిహోత్రు । నందునీవిడునట్టి హ♦వ్యమ్ము వోయి
యయ్యవగ్రహశుష్కస ♦ స్యములఁ బోచు । వర్షముగ మాఱివచ్చు బ్ర♦హ్మర్షివర్య॥ ౬౨

ఈతిబాధలు లేక ని♦ర్భీతులగుచుఁ । బూర్ణమైనట్టి యాయువుఁ ♦ బొందినాదు
ప్రజలు వర్ధిల్లుటెల్ల నీ ♦ ప్రబలమైన । బ్రహ్మవర్చసమునఁగాదె ♦ భవ్యమూర్తి॥ ౬౩

గురువులును బ్రహ్మపుత్రులై ♦ పరఁగుమీరు । నాకు మేలొడఁగూర్ప ను♦న్నారుగాన
నాపదకునన్నుఁజేరఁగా ♦ నలవియగునె । సంపదనిరంతరాయమై ♦ సాగకున్నె॥ ౬౪

కాని సంతానరత్నంబు ♦ గాంచకుండు । నట్టి నాకోడలినిగాంచు ♦ నట్టినాకు
ద్వీపములతోడిమణులీను ♦ పృథ్వియిడదు । హర్షమింతయువినుము మ♦హర్షితిలక॥ ౬౫

నాదుపిమ్మటఁ బిండవి♦చ్ఛేదమగుటఁ । గాంచిముందుగ స్వధ సంగ్ర♦హించుతమిని
దినదినగాఁబోలు పితరులు ♦ తృప్తిగాను । శ్రాద్ధములయందునిప్పుడు ♦ సిద్ధవర్య॥ ౬౬

నాయనంతర మివిలభ్య♦మా యటంచు । వేఁడియూర్పులఁ బితరులు ♦ వెచ్చఁజేసి
నేనొసంగెడు తర్పణ♦నీరములను । ద్రాగుచుండుదురని తోఁచుఁ ♦ దాపసేంద్ర॥ ౬౭

యజ్ఞములఁజేసినే విశు♦ద్ధాత్ముఁడయ్యు । సంతులేనికొంతఁ దే♦జమ్ముమాసి
చీఁకటియువెల్తురునుగూడఁ ♦ జెందియున్న । చక్రవాళంబుఁబోలితి♦సంయమీంద్ర॥ ౬౮

దానతపములనుద్భవ ♦ మైనయట్టి । పరసుకృతమిచ్చు సౌఖ్యంబు ♦ పరమునందు
ధన్యసద్వంశజన్యసం♦తానమెన్నఁ । బరమసౌఖ్యంబులిడు నిహ♦పరములందు॥ ౬౯

స్వయముగానీరువోసి యా♦శ్రమమునందుఁ । బ్రేమతోఁ బెంపవంధ్యమౌ ♦ వృక్షమునకు
వగచువిధమున నాత్మసం♦భవవిహీనుఁ । డైననాకేలవగవవు ♦ హావిధాత॥ ౭౦

అంతిమఋణమ్ముదీర్పని ♦ యట్టిచింత । నొర్వఁగాఁజాలకున్నాఁడ ♦ నోమహాత్మ
జలక మొదవక గొలుసుచేఁ ♦ గలుగుమర్మ । భేదమగు బాధకోర్వని ♦ ద్విపమువోలె॥ ౭౧

తండ్రి! నాచింతదీర్పఁగాఁ ♦ దగుదువీవె । యెందునిక్ష్వాకుకులులకు ♦ నందరాని
యర్థములయందుఁ దచ్ఛిద్ధి ♦ యార్యవినుత । నీయధీనంబెయగునుగా ♦ నిర్మలాత్మ॥ ౭౨

పృథ్విపతి యివ్విధంబున ♦ విన్నవింప । మౌనిచంద్రుఁడు నేత్రప♦ద్మములుమోడ్చి
క్షణముధ్యానస్థితుండయి ♦ కదలకుండె । మత్స్యములునిద్రవోయిన ♦ మడుఁగుమాడ్కి॥ ౭౩

అట్లుప్రణిధానమునఁజూచి ♦ యమ్మహర్షి । సంతతిస్తంభకారణ ♦ మంతఁదెలిసి
భవ్యమహిమ విభూతిసం♦భరితుఁడతఁడు । భూపతికి నివ్విధంబున ♦ బోధపఱిచె॥ ౭౪

ప్రథమః సర్గః.

పురాశక్రముపస్థాయ । తవోర్వీం ప్రతియాస్యతః
ఆసీత్కల్పతరుచ్ఛాయా । మాశ్రితా సురభిః పథి॥ ౭౫

ధర్మలోపభయా ద్రాజ్ఞీ । మృతుస్నాతామిమాం స్మరన్
ప్రదక్షిణక్రియార్హాయాం । తస్యాం త్వం సాధు నాచరః॥ ౭౬

అవజానాసి మాం యస్మా । దతస్తే న భవిష్యతి
మత్ప్రసూతిమనారాధ్య । ప్రజేతి త్వాం శశాప సా॥ ౭౭

స శాపో న త్వయా రాజన్ । న చ సారథినా శ్రుతః
నదత్యాకాశగంగాయాః । స్రోతస్యుద్దామదిగ్గజే॥ ౭౮

ఈప్సితం తదవజ్ఞానా । ద్విద్ధి సార్గళమాత్మనః
ప్రతిబధ్నాతి హి శ్రేయః । పూజ్యపూజావ్యతిక్రమః॥ ౭౯

హవిషే దీర్ఘసత్రస్య । సా చేదానీం ప్రచేతసః
భుజంగపిహితద్వారం । పాతాళమధితిష్ఠతి॥ ౮౦

సుతాం తదీయాం సురభేః । కృత్వా ప్రతినిధిం శుచిః
* ఆరాధయ సపత్నీకః । ప్రీతా కామదుఘా హి సా॥ ౮౧

ఇతి వాదిన ఏవాస్య । హోతురాహుతిసాధనం
అనింద్యా నందినీ నామ । ధేనురావవృతే వనాత్॥ ౮౨

లలాటోదయమాభుగ్నం । పల్లవస్నిగ్ధపాటలా
బిభ్రతీ శ్వేతరోమాంకం । సంధ్యేవ శశినం నవం॥ ౮౩

భువం కోష్ణేన కుండోధ్నీ । మేధ్యేనావభృథాదపి
ప్రస్రవేణాభివర్షంతీ । వత్సాలోకప్రవర్తినా॥ ౮౪

రజఃకణైః ఖురోద్ధూతైః । స్పృశద్భిర్గాత్రమంతికాత్
తీర్థాభిషేకజాం శుద్ధి । మాదధానా మహీక్షితః॥ ౮౫

తాం పుణ్యదర్శనాం దృష్ట్వా । నిమిత్తజ్ఞస్తపోనిధిః
యాజ్యమాశంసితావంధ్య । ప్రార్థనం పునరబ్రవీత్॥ ౮౬

అదూరవర్తినీం సిద్ధిం । రాజన్విగణయాత్మనః
ఉపస్థితేయం కల్యాణీ । నామ్ని కీర్తిత ఏవ యత్॥ ౮౭

ప్రథమాశ్వాసము.

మున్నొకప్పుడు నీవు ప్ర♦మోదమతిని । సురపతిని గొల్చి యుర్వికి ♦ మరలు తఱిని,
గల్పకము నీడ దారిలోఁ ♦ గామధేను । వెంతయును శాంతితోడ వి♦శ్రాంతి నుండె॥ ౭౫

నీ బుతుస్నాతయౌ రాణి ♦ నీవు దలఁచి । ధర్మలోపభయంబునఁ ♦ దరలివచ్చు,
నప్పు డు ప్రదక్షిణక్రియ ♦ కర్హమైన । యా సురభి లెక్కగొనవైతి ♦ వవనిపాల॥ ౭౬

నన్ను నవమాన మొనరించి ♦ నావు గాన । నోరి ! నా బిడ్డ నర్చింప ♦ కుండ నీకు,
సంతుగల్గదు పొమ్మంచు ♦ శాపమిచ్చెఁ । గోపభరమున నగ్గోవు ♦ భూపతిలక॥ ౭౭

తన ప్రవాహములోన ను♦ద్దామగరిమ । దిగ్గజంబులు క్రీడింప ♦ దివిజగంగ,
మ్రోయుచుండెను గాన నా ♦ మ్రోఁతలోన । నీకు సారథికది చెవి♦ సోఁకదయ్యె॥ ౭౮

ఆయవజ్ఞయె నీ వాంఛి ♦ తార్థములకు । నడ్డమయ్యెనఁ దెలియుమో ♦ యార్యవర్య,
పూజ్యపూజావ్యతిక్రమం♦బులు సలంపఁ । బ్రబలప్రతిబంధకములు శు♦భంబులకును॥ ౭౯

ప్రేతిఁ బాతాళమందుఁ బ్ర♦చేతసుండు । దీర్ఘసత్రము సల్పుచు ♦ దివ్యసురభి,
హవికిఁ గొంపోయెనది యిప్పు♦డచట నుండు । భుజగములు ద్వారములు మూసి♦ పొదలుచుండు॥ ౮౦

దాని బిడ్డను బ్రతినిధి♦గాను జేసి । బద్ధకము మాని త్రికరణ ♦ శుద్ధితోడఁ
బూజసల్పుము పత్నితో ♦ భూమిపాల । మెచ్చెనే నా మితమ్ముల ♦ నిచ్చు నదియు॥ ౮౧

ఇట్లు పలుకుచునుండ ము♦నీంద్రమౌళి । యడవియందుండి యేతెంచె ♦ నతిప్రశస్త
యాశనియాహుతిసాధన ♦ మైనయట్టి । నందినీధేను వంద ఱా♦నందమొంద॥ ౮౨

క్రొంజిగురుచాయ నును మేను ♦ కొమరుమిగుల । నుదుటన వంకరగ నుండి♦ పొదలుచుండు
శ్వేతరోమాంక మెంతయుఁ ♦ జెన్ను మీఱ । రంజిలెను నూత్నశశితోడి ♦ సంజవోలె॥ ౮౩

అంతఁ గుండంత పొదుగుతో ♦ నలరు ధేను । వవభృథ జలమ్ములను మించి ♦ యమలమగుచుఁ
గ్రేపుఁ జూచినయంతనె ♦ చేఁపి పాలు । వెచ్చనౌ క్షీరధారలఁ ♦ బృథివిఁ దడిపె॥ ౮౪

గొరిసెలను బుట్టు దుమ్ముతోఁ ♦ దటిసి నృపతి । నంగమును దాఁకి సకలతీ♦ర్థాభిషేక
ముల జనించెడు శుద్ధిని ♦ గలుగఁ జేసె । నవ్వసిష్ఠుని పూజార్హ ♦ మైన గోవు॥ ౮౫

కాంచువారికిఁ బుణ్యమ్ము ♦ నించునట్టి । ధేనువును జూచి శకునజ్ఞుఁ♦ డైన మౌని
యత్తపోనిధి ప్రార్థనల్ ♦ రిత్తవోని । యాజ్యునకు రాజునకు మఱి ♦ యనియె నిట్లు॥ ౮౬

దివ్యమంగళమూర్తి యీ ♦ ధేను పిటకుఁ । దడవినంతనె యరుదెంచెఁ ♦ దడవు లేదు
వినుము నీ వాంఛితము నెఱ♦వేఱఁగలదు । సంశయము లేదు సకలరా♦జన్యవినుత॥ ౮౭

వన్యవృత్తిరిమాం శశ్వ । దాత్మానుగమనేన గాం
విద్యామభ్యసనేనేవ । ప్రసాదయితుమర్హసి॥ ౮౮

ప్రస్థితాయాం ప్రతిష్ఠేథాః । స్థితాయాం స్థితిమాచరేః
నిషణ్ణాయాం నిషీదాస్యాం । పీతాంభసి పిబేరపః॥ ౮౯

వధూర్భక్తిమతీ చైనా । మర్చితామాతపోవనాత్
ప్రయతా ప్రాతరన్వేతు । సాయం ప్రత్యుద్వ్రజేదపి॥ ౯౦

ఇత్యాప్రసాదాదస్యాస్త్వం । పరిచర్యాపరో భవ
అవిఘ్నమస్తు తే స్థేయాః । పితేవ ధురి పుత్రిణాం॥ ౯౧

తథేతి ప్రతిజగ్రాహ । ప్రీతిమాన్ సపరిగ్రహః
ఆదేశం దేశకాలజ్ఞః । శిష్యః శాసితురానతః॥ ౯౨

అథ ప్రదోషే దోషజ్ఞః । సంవేశాయ విశాంపతిం
సూనుః సూనృతవాక్స్రష్టు । ర్విససర్జోర్జితశ్రియం॥ ౯౩

సత్యామపి తపఃసిద్ధౌ । నియమాపేక్షయా మునిః
కల్పవిత్కల్పయామాస । వన్యామేవాస్య సంవిధాం॥ ౯౪

నిర్దిష్టాం కులపతినా స పర్ణశాలా । మధ్యాస్య ప్రయతపరిగ్రహద్వితీయః
తచ్ఛిష్యాధ్యయననివేదితావసానాం । సంవిష్టః కుశశయనే నిశాం నినాయ॥ ౯౫

ఇతి శ్రీరఘువంశే మహాకావ్యే కవిశ్రీకాళిదాసకృతౌ వసిష్ఠాశ్రమాభిగమనో నామ ప్రథమః సర్గః॥

కందమూలఫలాలు నీ ♦ కడుపునించి । యనుదినము దీని విడువక ♦ యనుసరించి
కడఁగి యభ్యాసమున విద్యఁ ♦ గాంచునట్లు । గనుము దీని యనుగ్రహం ♦ బనఘ నీవు॥ ౮౮

వెడలినప్పుడు దీనితో ♦ వెడలవలయు । నిలిచినప్పుడు దీనితో ♦ నిలువవలయుఁ
గూరుచుండిన నీవును ♦ గూరుచుండి । త్రాగ జలమును నీవును ♦ ద్రాగవలయు॥ ౮౯

భక్తి నీదేవి దీని ప్ర♦భాతవేళఁ । బూజ సేసి తపోవన ♦ భూమి దాఁటి
నంతకును వెంబడించి సా♦యంతనమున । నెదురుకొని తెచ్చుఁగాక పృ♦థ్వీశచంద్ర॥ ౯౦

ఇప్పగిది నీవు నందిని ♦ మెప్పునడయు । వఱకుఁ బరిచర్యలందుఁ ద♦త్పరుఁడవగుము
జయమగుచుగాక నీకు నీ ♦ జనకునట్లు । పుత్త్రవంతుల కగ్రణిఁ ♦ బొల్తుగాక॥ ౯౧

అనిన నాదేశకాలజ్ఞుఁ ♦ డైననృపుఁడు । చిత్తమున భార్యతోఁగూడ ♦ శిరము వంచి
గురువొసంగిన యాజ్ఞలఁ ♦ గూర్మితోడ । స్వీకరించెను లోకసం ♦ ప్రీతికరుఁడు॥ ౯౨

రాత్రి దరిసిన నంత నా♦బ్రహ్మసుతుఁడు । దోషవిదుఁడును మఱి సత్య ♦ భాషణుండు
నెలవొసంగెను నిద్రింప ♦ లలితమతికి । నెన్నరా నన్ని సిరులను ♦ గన్నపతికి॥ ౯౩

తాఁ దపస్సిద్ధుఁడై యుంట ♦ తథ్యమయ్యు । నవ్వసిష్ఠుఁడు రాజేంద్రు ♦ నంతనుండి
వ్రతినిగాఁ జేయుకోర్కెతో ♦ వన్యమైన । తల్పసామగ్రి యొదిగించెఁ ♦ గల్పమెఱిఁగి॥ ౯౪

చంపకము.

కులపతియైన వసిష్ఠముని ♦ కూర్మిని జూపిన పర్ణశాలలో
పలఁ గుశశయ్యపై నృపుఁడు ♦ పత్నియుతోడుగ రాత్రిఁ బుచ్చి తాఁ
దెలిసె నిశాంతమంచు ముని♦శిఖామణిశిష్యులు సేయుచుండు నా
సలలితవేదపాఠములు ♦ శ్రావ్యముగాఁ జెవిసోఁకుచుండుటన్॥ ౯౫

గద్య.

ఇది శ్రీ పరమేశ్వర కరుణాకలిత లలితకవితాకలిత శ్రీరామలక్ష్మాంబాబుచ్చి
వేంకయామాత్యతనూజాత సకలసజ్జనవిధేయ ఆదిపూడి సోమనాథ
నామధేయప్రణీతంబైన యాంధ్రరఘువంశమ్మునందు వసి
ష్ఠాశ్రమాభిగమనమ్మను ప్రథమాశ్వాసము
సంపూర్ణము.

శ్రీ

రఘువంశమ్

ద్వితీయః సర్గః

—:౦:—

అథప్రజానామధిపః ప్రభాతే । జాయాప్రతిగ్రాహితగంధమాల్యాం
వనాయపీతప్రతిబద్ధవత్సాం । యశోధనో ధేనుమృషేర్ముమోచ॥ ౧

తస్యాఃఖురన్యాస పవిత్రపాంసు । మపాంసులానాంధురికీర్తనీయా
మార్గంమనుష్యేశ్వర ధర్మపత్నీ । శ్రుతేరివార్థం స్మృతిరన్వగచ్ఛత్॥ ౨

నివర్త్యరాజాదయితాందయాళు । స్తాంసౌరభేయీంసురభిర్యశోభిః
పయోధరీభూతచతుస్సముద్రాం । జుగోపగోరూపధరామివోర్వీం॥ ౩

వ్రతాయ తేనానుచరేణధేనో । ర్న్యషేధి శేషో ప్యనుయాయివర్గః
నచాన్యతస్తస్యశరీరరక్షా । స్వవీర్యగుప్తాహిమనోః ప్రసూతిః॥ ౪

ఆస్వాదవద్భిఃకబళైస్తృణానాం । కండూయనైర్దంశనివారణైశ్చ
అవ్యాహతైఃస్వైరగతైఃసతస్యాః । సమ్రాట్ సమారాధనతత్పరోభూత్॥ ౫

స్థితఃస్థితాముచ్చలితఃప్రయాతాం । నిషేదుషీమాసనబంధధీరః
జలాభిలాషీజలమాదదానాం । ఛాయేవతాంభూపతి రన్వగచ్ఛత్॥ ౬

సన్యస్తచిహ్నమపి రాజ్యలక్ష్మీం । తేజోవిశేషానుమితాందధానః
ఆసీదనావిష్కృతదానరాజి । రంతర్మదావస్థ ఇవద్విపేంద్రః॥ ౭

లతాప్రతానోద్గ్రథితైఃసకేశై । రధిజ్యధన్వావిచచారదావం
రక్షాపదేశాన్మునిహోమధేనో । ర్వన్యాన్వినేష్యన్నివదుష్టసత్త్వాన్॥ ౮

విసృష్టపార్శ్వానుచరస్యతస్య । పార్శ్వద్రుమాః పాశభృతా సమస్య
ఉదీరయామాసు రివోన్మదానా । మాలోకశబ్దంవయసాంవిరావైః॥ ౯

శ్రీ

రఘువంశము.

ద్వితీయాశ్వాసము.

—:౦:—

గీతములు.

అంతఁ దనపత్ని గంధమా ♦ ల్యాదికములఁ । బూజసేసినమునిధేను ♦ వును విభుండు
వనమునకుఁ గదలెఁ బ్ర ♦ భాతవేళఁ । బాలుద్రాగినదూడను ♦ బట్టి కట్టి॥ ౧

శ్రుతిననుసరించు స్మృతివోలె ♦ సురభిపుత్రి । యడుగుఁదమ్ములఁబావన ♦ మైనపథము
సతులలోనగ్రగణ్యయై ♦ చన్నయట్టి । యాయశోధను సుకళత్ర ♦ మనుగమించె॥ ౨

సంద్రములునాలుగును దన ♦ చనులు గాఁగ । నవనిగోరూపముధరించె ♦ ననఁగనొప్పు
నావు రక్షింపవెడలె భా ♦ ర్యనుమరల్చి । పరమకరుణాళువైన యా ♦ భవ్యయశుఁడు॥ ౩

అంత వ్రతమతిగోవుతో ♦ నరుగునృపతి । యనుచరులడించి చనెఁ దపో ♦ వనమునందె
యాత్మతేజంబెప్రాపు గా ♦ నలరుచుండు । మనుకులజుఁ డంగరక్షకై ♦ కొను నెవరుల॥ ౪

మంచిపచ్చికదినిపించి ♦ మించు ప్రేమ । వాలుదోమలనీఁగలఁ ♦ దోలిదువ్వి
యిచ్చవచ్చినగతి నేగ ♦ నిచ్చదాని । సేవఁజేయుచునుండెఁ బృ ♦ థ్వీశ్వరుఁడు॥ ౫

ఏగ నేగును నిల్చిన ♦ నెలమినిల్చుఁ । గూరుచుండినఁగుదిపడి ♦ కూరుచుండు
జలములనఁగ్రోలుచుండఁగా ♦ జలముఁగ్రోలు । ఛాయవలె దానివెంబడి ♦ సంచరించు॥ ౬

దానరేఖలు వెలుపల ♦ దాల్పకుండ । లోనమదమునఁబొదలెడు ♦ నేనుఁగట్లు
చిహ్నవర్జితరాజ్యల ♦ క్ష్మిఁ ధరించి । మించుతేజాన నృపుఁ డను ♦ మేయుఁడయ్యె॥ ౭

తీఁగెపోఁగులఁ గేశముల్ ♦ తీర్చికట్టి । యెక్కిడినచాపమును ధరి ♦ యించిచేతఁ
గానఁదిరిగెను మునిగోవుఁ ♦ గాచుమిషను । గ్రూరమృగములకును శిక్షఁ ♦ గూర్పనట్లు॥ ౮

అనుచరులవీడి యడవిలో ♦ నరుగునతని । వరుణసదృశునినిరుగడ ♦ వఱలుతరులు
ఖగకులము లేచి చేసెడు ♦ కలరవముల ♦ జయజయనినాదములుసల్పు ♦ సరణిఁదోఁచె॥ ౯

మరుత్ప్రయుక్తాశ్చ మరుత్సఖాభం । తమర్చ్యమారాదభివర్తమానమ్
అవాకిరన్బాలలతాః ప్రసూనై । రాచారలాజైరివ పౌరకన్యాః॥ ౧౦

ధనుర్భృతోఽప్యస్య దయార్ద్రభావ । మాఖ్యాతమంతఃకరణైర్విశంకైః
విలోకయంత్యో వపురాపురక్ష్ణాం । ప్రకామవిస్తారఫలం హరిణ్యః॥ ౧౧

సకీచకైర్మారుతపూర్ణరంధ్రైః । కూజద్భిరాపాదితవంశకృత్యమ్
శుశ్రావ కుంజేషు యశః స్వముచ్చై । రుద్గీయమానం వనదేవతాభిః॥ ౧౨

పృక్తస్తుషారైర్గిరినిర్ఝరాణా । మనోకహాకంపితపుష్పగంధీ
తమాతపక్లాంతమనాతపత్ర । మాచారపూతం పవనః సిషేవే॥ ౧౩

శశామ వృష్ట్యాపి వినా దవాగ్ని । రాసీద్విశేషా ఫలపుష్పవృద్ధిః
ఊనం న సత్త్వేష్వధికో బబాధే । తస్మిన్వనం గోప్తరి గాహమానే॥ ౧౪

సంచారపూతాని దిగంతరాణి । కృత్వా దినాంతే నిలయాయ గంతుమ్
ప్రచక్రమే పల్లవరాగతామ్రా । ప్రభా పతంగస్య మునేశ్చ ధేనుః॥ ౧౫

తాం దేవతాపిత్రతిథిక్రియార్థా । మన్వగ్యయౌ మధ్యమలోకపాలః
బభౌ చ సా తేన సతాం మతేన । శ్రద్ధేవ సాక్షాద్విధినోపపన్నా॥ ౧౬

సపల్వలోత్తీర్ణవరాహయూథా । న్యావాసవృక్షోన్ముఖబర్హిణాని
యయౌ మృగాధ్యాసితశాద్వలాని । శ్యామాయమానాని వనాని పశ్యన్॥ ౧౭

ఆపీనభారోద్వహనప్రయత్నా । ద్గృష్టిర్గురుత్వాద్వపుషో నరేంద్రః
ఉభావలంచక్రతురంచితాభ్యాం । తపోవనావృత్తిపథం గతాభ్యామ్॥ ౧౮

వసిష్ఠధేనోరనుయాయినం త । మావర్తమానం వనితా వనాంతాత్
పపౌ నిమేషాలసపక్ష్మపంక్తి । రుపోషితాభ్యామివ లోచనాభ్యామ్॥ ౧౯

పురస్కృతా వర్త్మని పార్థివేన । ప్రత్యుద్గతా పార్థివధర్మపత్న్యా
తదంతరే సా విరరాజ ధేను । ర్దినక్షపామధ్యగతేవ సంధ్యా॥ ౨౦

ప్రదక్షిణీకృత్య పయస్వినీం తాం । సుదక్షిణా సాక్షతపాత్రహస్తా
ప్రణమ్య చానర్చ విశాలమస్యాః । శృంగాంతరం ద్వారమివార్థసిద్ధేః॥ ౨౧

వత్సోత్సుకాపి స్తిమితా సపర్యాం । ప్రత్యగ్రహీత్సేతి ననందతుస్తౌ
భక్త్యోపపన్నేషు హి తద్విధానాం । ప్రసాదచిహ్నాని పురఃఫలాని॥ ౨౨

అగ్నితేజంబుతోఁ బోల్చు ♦ నానృపాలు । కెలనగాలిని జిన్నతీఁ♦గెలనువీడి
రాలుపూలెన్న నిజ్జన♦పాలుమీఁద । బాలికలు పురిఁ జల్లు పే♦లాలఁ బోలె॥ ౧౦

చేతధనువున్నఁ గరుణార్ద్ర♦చిత్తుఁడంచు । నంతరాత్మ నెఱింగింప ♦ నానృపేంద్రుఁ
జూచె నిశ్శంకతో హరి♦ణీచయంబు । వెడఁదకన్నులు సఫలతఁ ♦ బడయునట్లు॥ ౧౧

వెదురులంగలరంధ్రాల ♦ వీచుగాలి । వేణుమధురనినాదమై ♦ వేడ్కఁ గొలుప
దానికనువుగ వనదేవ♦తాచయంబు । తనయశముఁ గుంజములఁ బాడ ♦ వినెనతండు॥ ౧౨

అతఁ డాచారపూతుఁడై ♦ యాతపత్ర । మును ధరింపమి నెండచేఁ ♦ దనువువాడ
గిరిఝరతుషారచయముతోఁ ♦ దరులఁగల్గు । నలరుగంధముతో గాలి ♦ సలిపెసేవ॥ ౧౩

పాలకుఁడతండు వనములోఁ ♦ గాలువెట్ట । జల్లులేకయె దావాగ్ని ♦ చల్లనయ్యె
వృక్షములఁ బుష్పఫలములు ♦ వృద్ధియయ్యె । నధికసత్త్వాళిబాధ దీ♦నాళికుడిగె॥ ౧౪

అమలసంచారములను ది♦గంతములను । నెంతయును శుద్ధిపఱిచి ది ♦ నాంతమందుఁ
దలిరుకెంజాయతోడను ♦ ధనువులలర । నినుఁడు గోవును మళ్ళిరి ♦ యింటివంక॥ ౧౫

పితృతిథిదేవతార్చన ♦ విధులయందు । నిధిగనుండెడు నందిని ♦ నృపవరేణ్యుఁ
డనుగమింపంగ నతనితో ♦ నలరుగోవు । ధర్మవిధితోడి శ్రద్ధనాఁ ♦ దనరుచుండె॥ ౧౬

అడుసు నెల్వడు వనవరా♦హములదానిఁ । దమతరులఁ జేరఁ జను మయూ♦రములదాని
లేళ్ళుఁ బచ్చికయొప్పు బ♦యళ్ళదాని । శ్యామలవనమ్ముఁ జూచుచుఁ ♦ జనియె రేఁడు॥ ౧౭

లేఁతప్రాయమునొక్కటే ♦ యీఁతగల్గి । పొదుగుభారము నోర్వక ♦ పొదలునావు
బలిసినశరీరమొప్పెడు ♦ పార్థివుండు । మార్గము నలంకరించిరి ♦ మరలిసుగతి॥ ౧౮

మునివసిష్ఠుని గోవుతో ♦ ననుసరించి । వనమునందుండి మరలిన ♦ భర్తనపుడు
ఱెప్పవేయక పతిభక్తి ♦ నొప్పమీఱఁ । గాంచెఁ దత్పత్ని కన్నుల ♦ కఱవుదీఱ॥ ౧౯

వెనుక నారాజశేఖరుఁ ♦ డనుగమింప । రాజ్ఞి ముందు నెదుర్కొని ♦ రాఁగ నడుమఁ
బగటికిని రాత్రికిని మధ్యఁ ♦ బరఁగుచుండు । సంధ్యకైవడిఁ జెలువొందె ♦ సౌరభేయి॥ ౨౦

గోవుచుట్టు సుదక్షిణఁ ♦ గూర్మిఁ దిరిగి । పాణితలమున నక్షత♦పాత్రిఁ దాల్చి
యర్థసిద్ధి మహాద్వార ♦ మనఁగ నొప్పు । శృంగమధ్యంబుఁ బూజించెఁ ♦ జేరి మ్రొక్కి॥ ౨౧

వత్సమును జూచు కుతుకమ్ము ♦ ప్రబలమైన । శాంతితోఁ బూజఁ గొనెనని ♦ సంతసిల్లిరి
భక్తులందు మహాత్ములు ♦ ప్రకటపఱచు । నెవ్వియు సూచించు ఫలము స♦న్నిహితమంచు॥ ౨౨

గురోః సదారస్య నిపీడ్య పాదౌ । సమాప్య సాంధ్యం చ విధిం దిలీపః
దోహావసానే పునరేవ దోగ్ధ్రీం । భేజే భుజోచ్ఛిన్నరిపుర్నిషణ్ణామ్॥ ౨౩

తామంతికన్యస్తబలిప్రదీపా । మన్వాస్య గోప్తా గృహిణీసహాయః
క్రమేణ సుప్తామను సంవివేశ । సుప్తోత్థితాం ప్రాతరనూదతిష్ఠత్॥ ౨౪

ఇత్థం వ్రతం ధారయతః ప్రజార్థం । సమం మహిష్యా మహనీయకీర్తేః
సప్త వ్యతీయుస్త్రిగుణాని తస్య । దినాని దీనోద్ధరణోచితస్య॥ ౨౫

అన్యేద్యురాత్మానుచరస్య భావం । జిజ్ఞాసమానా మునిహోమధేనుః
గంగాప్రపాతాంతవిరూఢశష్పం । గౌరీగురోర్గహ్వరమావివేశ॥ ౨౬

సా దుష్ప్రధర్షా మనసాపి హింస్రై । రిత్యద్రిశోభాప్రహితేక్షణేన
అలక్షితాభ్యుత్పతనో నృపేణ । ప్రసహ్య సింహః కిల తాం చకర్ష॥ ౨౭

తదీయమాక్రందితమార్తసాధో । ర్గుహానిబద్ధప్రతిశబ్దదీర్ఘం
రశ్మిష్వివాదాయ నగేంద్రసక్తాం । నివర్తయామాస నృపస్య దృష్టిమ్॥ ౨౮

స పాటలాయాం గవి తస్థివాంసం । ధనుర్ధరః కేసరిణం దదర్శ
అధిత్యకాయామివ ధాతుమయ్యాం । లోధ్రద్రుమం సానుమతః ప్రఫుల్లమ్॥ ౨౯

తతో మృగేంద్రస్య మృగేంద్రగామీ । వధాయ వధ్యస్య శరం శరణ్యః
జాతాభిషంగో నృపతిర్నిషంగా । దుద్ధర్తుమైచ్ఛత్ప్రసభోద్ధృతారిః॥ ౩౦

వామేతరస్తస్య కరః ప్రహర్తు । ర్నఖప్రభాభూషితకంకపత్రే
సక్తాంగులిః సాయకపుంఖ ఏవ । చిత్రార్పితారంభ ఇవావతస్థే॥ ౩౧

బాహుప్రతిష్టంభవివృద్ధమన్యు । రభ్యర్ణమాగస్కృతమస్పృశద్భిః
రాజా స్వతేజోభిరదహ్యతాంత । ర్భోగీవ మంత్రౌషధిరుద్ధవీర్యః॥ ౩౨

తమార్యగృహ్యం నిగృహీతధేను । ర్మనుష్యవాచా మనువంశకేతుం
విస్మాయయన్విస్మితమాత్మవృత్తౌ । సింహోరుసత్త్వం నిజగాద సింహః॥ ౩౩

అలం మహీపాల తవ శ్రమేణ । ప్రయుక్తమప్యస్త్రమితో వృథా స్యాత్
న పాదపోన్మూలనశక్తి రంహః । శిలోచ్చయే మూర్ఛతి మారుతస్య॥ ౩౪

కైలాసగౌరం వృషమారురుక్షోః । పాదార్పణానుగ్రహపూతపృష్ఠం
అవేహి మాం కింకరమష్టమూర్తేః । కుంభోదరం నామ నికుంభమిత్రమ్॥ ౩౫

గురువునకు గురుపత్నికిఁ ♦ గూర్మిమ్రొక్కి । సాంధ్యవిధిఁదీర్చి భుజజిత♦శత్రుఁడంత
క్షీరములనిచ్చి తిన్నగాఁ ♦ గూరుచున్న । ధేనువునుగొల్వవచ్చెఁ బృ♦థ్వీధవుండు॥ ౨౩

దీపమును మేఁతవెట్టి నం♦దినికిముందు । రాణితోఁగూడఁగూర్చుండి ♦ రక్షకుండు
క్రమముగానది నిద్రింపఁ ♦ గనులుమూసి । రేపకడనది లేచిన ♦ నృపుఁడులేచె॥ ౨౪

ఘనతరకీర్తి దీనసం ♦ త్రాణమూర్తి । పార్థివేంద్రుండు సంతతిఁ ♦ బడయనెంచి
రాణితోనివ్విధంబున ♦ వ్రతమొనర్ప । దినములిరువదియొక్కటి ♦ చనియెనంత॥ ౨౫

మఱుదినమ్మున నృపచంద్రు♦మనము సరయు । కాంక్షఁ జేరెనుగోవు గం♦గాప్రపాత
పగిసరప్రాంతజనితశా♦ద్వలము చేత । సుందరంబగు హిమగిరి ♦ కందరంబు॥ ౨౬

క్రూరమృగతతులీగోవుఁ ♦ జేరఁదలఁచి । బ్రదుకనీయని శైలప్ర♦భావములను
దృష్టిపఱపిననరపతి ♦ యెఱుఁగకుండ । నొక్కసింహంబు దానిపై ♦ కుతికిపట్టె॥ ౨౭

గుహలుమార్మ్రోయునట్లుగా ♦ గోవుసేయు । దీర్ఘమాక్రందనధ్వని ♦ దీనబంధుఁ
డైన యాతనిగిరిసక్త ♦ మైనదృష్టి । లాగెనై చెను దా్రటిచే ♦ లాగినట్లు॥ ౨౮

ధాతుమయమయియొప్పు నె♦త్తమ్ముమీఁదఁ । బూచి పొలుపొందులొధ్రంపు♦భూజమట్లు
క్రొంజిగురుచాయగల్గిన ♦ గోవుమీఁద । నున్నమృగనాథుఁగనియె నా♦యోధుఁడపుడు॥ ౨౯

సింహగమనుండు నరపాల♦సింహుఁ డార్త । రక్షణచణుండు శౌర్యవి♦చక్షణుండు
పరిభవముడింప వధ్యమౌ ♦ హరినిద్రుంపఁ । దీవ్రశరమును బొదినుండి ♦ తీయఁదొడఁగె॥ ౩౦

గోళ్ళగరులకుఁ గ్రొంజిగిఁ ♦ గొల్పుచుండ । వ్రేళ్ళు శరపుంఖమునఁజిక్కి ♦ వెడలకుండఁ
జిత్తరువునందువలె నిల్చెఁ ♦ జితరిఘణితి । క్షణములోఁగొట్టనున్న ద♦క్షిణకరంబు॥ ౩౧

బద్ధభుజుఁడౌట నారాజు ♦ క్రుద్ధుఁడగుచు । సిద్ధమంత్రౌషధంబుల ♦ రుద్ధవీర్య
మైన యహివలెమండె లో♦లోననప్పు । డట్లుడాసిన యపరాధి ♦ నంటఁగామి॥ ౩౨

కేసరిబలుండు మనువంశ♦కేతు విట్టు । లాత్మచరితకు వెఱగంద ♦ నతనిఁగూర్చి
యావుఁ బట్టినహర్యక్ష ♦ మంతకంటె । నచ్చెరువుగూర్చు మనుజవా♦క్యములననియె॥

చాలుఁ జాలును భూపాల ♦ శ్రమమదేల । బాణమేసిన నదియును ♦ భగ్నమగును
దరులఁ బెకలించు నేకాని ♦ గిరులఁగూల్పఁ । జాలునే గాలి యెంతటి ♦ శక్తియున్న॥ ౩౪

వెండిమలవలె వెల్లనౌ ♦ వృషభమెక్కు ' నపుడు నాపృష్ఠమందు నా ♦ యష్టమూర్తి
పాదములమెట్టి నన్నుఁ బా♦వనముసేయుఁ । గూర్మిఁగుంభోదరుండ ని♦కుంభిసఖుఁడ॥

అముంపురః పశ్యసిదేవదారుం । పుత్రీకృతోసౌవృషభధ్వజేన
యోహేమకుంభస్తననిఃసృతానాం । స్కందస్యమాతుః పయసాంరసజ్ఞః॥ ౩౬

కండూయమానేన కటంకదాచి । ద్వన్యద్విపేనోన్మథితాత్వగస్య
అథైనమద్రేస్తనయాశుశోచ । సేనాన్యమాలీఢమివాసురాస్త్రైః॥ ౩౭

తదాప్రభృత్యేవవనద్విపానాం । త్రాసార్థమస్మిన్నహమద్రికుక్షౌ
వ్యాపారితః శూలభృతావిధాయ । సింహత్వమంకాగతసత్త్వవృత్తి॥ ౩౮

తస్యాలమేషాక్షుధితస్యతృప్త్యై । ప్రదిష్టకాలాపరమేశ్వరేణ
ఉపస్థితాశోణితపారణామే । సురద్విషశ్చాంద్రమసీసుధేవ॥ ౩౯

సత్వంనివర్తస్వ విహాయలజ్జాం । గురోర్భవాన్దర్శితశిష్యభక్తిః
శస్త్రేణరక్ష్యం యదశక్యరక్షం । నతద్యశః శస్త్రభృతాంక్షిణోతి॥ ౪౦

ఇతిప్రగల్భంపురుషాధిరాజో । మృగాధిరాజస్యవచోనిశమ్య
ప్రత్యాహతాస్త్రోగిరిశప్రభావా । దాత్మన్యవజ్ఞాంశిథిలీచకార॥ ౪౧

ప్రత్యబ్రవీచ్చైన మిషుప్రయోగే । తత్పూర్వసంగేవితథప్రయత్నః
జడీకృతస్త్ర్యంబక వీక్షితేన । వజ్రంముముక్షన్నివవజ్రపాణిః॥ ౪౨

సంరుద్ధచేష్టస్యమృగేంద్రకామం । హాస్యంవచస్తద్యదహంవివక్షుః
అంతర్గతంప్రాణభృతాంహివేద । సర్వంభవాన్భావమతోభిధాస్యే॥ ౪౩

మాన్యఃసమేస్థావరజంగమానాం । సర్గస్థితిప్రత్యవహారహేతుః
గురోరపీదంధనమాహితాగ్నే । ర్నశ్యత్పురస్తాదనుపేక్షణీయం॥ ౪౪

సత్వంమదీయేన శరీరవృత్తిం । దేహేననిర్వర్తయితుంప్రసీద
దినావసానోత్సుకబాలవత్సా । విసృజ్యతాంధేనురియంమహర్షేః॥ ౪౫

అథాంధకారంగిరిగహ్వరాణాం । దంష్ట్రామయూఖైః శకలానికుర్వన్
భూయఃసభూతేశ్వరపార్శ్వవర్తీ । కించిద్విహస్యార్థపతింబభాషే॥ ౪౬

ఏకాతపత్రంజగతః ప్రభుత్వం । నవంవయఃకాంతమిదంవపుశ్చ
అల్పస్యహేతోర్బహుహాతుమిచ్ఛన్ । విచారమూఢః ప్రతిభాసిమేత్వం॥ ౪౭

భూతానుకంపాతవచేదియంగౌ । రేకాభవేత్స్వస్తిమతీత్వదంతే
జీవన్పునఃశశ్వదుపప్లవేభ్యః । ప్రజాఃప్రజానాథ పితేవపాసి॥ ౪౮

అదిగో యాదేవదారువు ♦ నావృషాంకుఁ । డాత్మపుత్రునిలీలఁ దా ♦ నరయుచుండు
వినుకుమారునితల్లిదౌ ♦ కనకకుంభ । కుచపయోధారరుచిఁ గాంచి ♦ కొమరుమిగులు॥

వనగజంబొండు తీఁటవో ♦ వఁగను దీనిఁ । జెక్కులను బెట్టిరాయఁగాఁ ♦ జెక్కలెత్తె
నసురశరముల సేనాని ♦ కయిన గాయ । ములకుఁ బొక్కినయట్టులు ♦ పొక్కెగౌరి॥ ౩౭

అదిమొదలు నాకు శూలి సిం ♦ హత్వమిచ్చి । యంకగతసత్వములఁదిన ♦ నాజ్ఞయొసఁగి
కాననంబునఁ దిరిగెడు ♦ కరులకెల్లఁ । ద్రాసమిడనుంచె నీ గుహాం ♦ తరమునందు॥ ౩౮

ఈశ్వరునిచేత నిర్వధి ♦ నిప్పుడొదవె ! క్షుధితుఁడైనట్టి నాతృప్తి ♦ కొఱకుఁ గాను
రక్తమయభోజనం బిది ♦ రాహువునకుఁ । జంద్రసుధవోలె నిదిచాలు ♦ సార్వభౌమ॥

వీడు లజ్జను దీనిని ♦ విడిచినీవు । శిష్యభక్తిని గురుని ద ♦ ర్శింపఁ బొమ్ము
శస్త్రముల రక్ష్యరక్షు య ♦ శక్యమేని । కలదె యపకీర్తి శస్త్రధా ♦ రులకు జగతి॥ ౪౦

ప్రౌఢముగనిట్లు మృగరాజు ♦ పల్కుటయును । రాజువినఁగానె తనయస్త్ర ♦ రాజమునతి
భవునిచేఁ గల్గినట్టియా ♦ భంగపాటు । వలనఁబొడమిన యాచింత ♦ తొలఁగఁగొంత॥ ౪౧

వజ్రమును వైవనుండఁగా ♦ ఫాలనేత్రు । వాడిచూపుల జడుఁడైన ♦ వజ్రివోలె
నెన్నఁడు శరప్రయోగమం ♦ దింతముందు । భంగమెఱుఁగని యాఱేఁడు ♦ పలికెనిట్లు॥ ౪౨

కట్టువడినట్టి నాదువా ♦ క్యమ్ము నీకు । నోమృగేంద్రమ పరిహాస ♦ యోగ్యమైనఁ
బ్రాణులమనంబులందుండు ♦ భావములను । దెలియువాఁడవుగావునఁ ♦ బలుకువాఁడ॥ ౪౩

జంగమస్థావరమ్ముల ♦ జననభరణ । నాశకారణునకు వంద ♦ నంబొనర్తు
నాహితాగ్నియు గురువగు ♦ నతనిధనము । నాశమగుటోర్వ నీలీల ♦ నాదుమ్రోల॥ ౪౪

ఆఁకలినిదీర్చుకొనుము నా ♦ యంగమునను । సంజఁదల్లిని జూచెడు ♦ సంభ్రమమున
నుండు దూడకు సంతోష ♦ మొదవునట్లు । విడువుము ఋషీంద్రు ధేనువు ♦ వేఁడికొనెద॥

అనిన గిరిగహ్వరంబుల ♦ యంధకార । మంతయును గోరపన్నుల ♦ కాంతిఁదొలఁగఁ
జిన్నినగవునవ్వి వీ ♦ క్షించినృపునిఁ । బలికెఁ దానిట్టులీశ్వర ♦ పార్శ్వవర్తి॥ ౪౬

అవనికిని నీప్రభుత్వ మే ♦ కాతపత్రి । మంగమో కాంతిమంతము ♦ యౌవనంబు
నందునున్నాఁడ విఁకయొల్ల ♦ నల్పమునకు । వీడు నీవెన్న మఱలేని ♦ వాఁడు ఱేఁడ॥ ౪౭

దయదలఁచితేని నీకు నఁ ♦ తఁబుగలిగి । ధేనువొ[illegible] సేమంబుఁ ♦ బూనఁగలదు
నీవు గలిగిన నరపాల ♦ నిఖిలజనుల । యాపదలువాపి తండ్రిగా ♦ నరయఁగలవు॥ ౪౮

అథైకధేనోరపరాధచండా । ద్గురోఃకృశానుప్రతిమాద్బిభేషి
శక్యోఽస్యమన్యుర్భవతా వినేతుం । గాఃకోటిశఃస్పర్శయతాఘటోధ్నీః॥ ౪౯

తద్రక్షకల్యాణపరంపరాణాం । భోక్తారమూర్జస్వలమాత్మదేహం
మహీతలస్పర్శనమాత్రభిన్న । మృద్ధంహి రాజ్యంపదమైంద్రమాహుః॥ ౫౦

ఏతావదుక్త్వావిరతే మృగేంద్రే । ప్రతిస్వనేనాస్యగుహాగతేన
శిలోచ్చయోఽపిక్షితిపాలముచ్చైః । ప్రీత్యాతమేవార్థమభాషతేవ॥ ౫౧

నిశమ్యదేవానుచరస్యవాచం । మనుష్యదేవః పునరప్యువాచ
ధేన్వాతదధ్యాసితకాతరాక్ష్యా । నిరీక్ష్యమాణఃసుతరాందయాలుః॥ ౫౨

క్షతాత్కిలత్రాయత ఇత్యుదగ్రః । క్షత్రస్యశబ్దోభువనేషురూఢః
రాజ్యేనకింతద్విపరీతవృత్తేః । ప్రాణైరుపక్రోశమలీమసైర్వా॥ ౫౩

కథంనుశక్యోఽనునయోమహర్షే । ర్విశ్రాణనాచ్చాన్య పయస్వినీనాం
ఇమామనూనాంసురభేరవేహి । రుద్రౌజసాతుప్రహృతంత్వయాస్యాం॥ ౫౪

సేయంస్వదేహార్పణనిష్క్రయేణ । న్యాయ్యామయామోచయితుంభవత్తః
నపారణాస్యాద్విహతాతవైవం । భవేదలుప్తశ్చమునేఃక్రియార్థః॥ ౫౫

భవానపీదంపరవానవైతి । మహాన్హియత్నస్తవ దేవదారౌ
స్థాతుంనియోక్తుర్నహిశక్యమగ్రే । వినాశ్యరక్ష్యం స్వయమక్షతేన॥ ౫౬

కిమప్యహింస్యస్తవ చేన్మతోఽహం । యశఃశరీరేభవమేదయాలుః
ఏకాంతవిధ్వంసిషుమద్విధానాం । పిండేష్వనాస్థాఖలుభౌతికేషు॥ ౫౭

సంబంధమాభాషణపూర్వమాహు । ర్వృత్తఃసనౌసంగతయోర్వనాంతే
తద్భూతనాథానుగ నార్హసిత్వం । సంబంధినోమేప్రణయంవిహంతుం॥ ౫౮

తథేతిగాముక్తవతేదిలీపః । సద్యఃప్రతిష్టంభవిముక్తబాహుః
సన్యస్తశస్త్రోహరయేస్వదేహ । ముపానయత్పిండమివామిషస్య॥ ౫౯

తస్మిన్క్షణేపాలయితుఃప్రజానా । ముత్పశ్యతఃసింహనిపాతముగ్రం
అవాఙ్ముఖస్యోపరిపుష్పవృష్టిః । పపాతవిద్యాధరహస్తముక్తా॥ ౬౦

ఉత్తిష్ఠవత్సేత్యమృతాయమానం । వచోనిశమ్యోత్థితముత్థితఃసన్
దదర్శరాజాజననీమివస్వాం । గామగ్రతఃప్రస్రవిణీంనసింహం॥ ౬౧

ధేనువొక్కటి; గురువా కృ♦శానుమూర్తి । దండియపరాధమునినీవు ♦ తలఁకఁబోకు
కోపమును బాప నీవీటఁ ♦ గోట్లకొలఁది । మొదవులుండవె కుండంత♦పొదుగుగలవి॥ ౪౯

అమల సౌఖ్యపరంపర ♦ లనుభవింప । బలముగలనీదు తనువుఁ గా♦పాడికొనుము
ప్రబలు రాజ్యంబు దేవేంద్ర ♦ పదవి గాదె । యొక్కభూస్పర్శమునఁ భేద♦ముండుఁ గాని॥ ౫౦

అని మృగేంద్రుఁడు విరమింప ♦ నానగేంద్రుఁ । డంతయును దానియర్థమీ ♦ పృథ్విపతికిఁ
దనగుహలఁగల్గు నాప్రతి ♦ ధ్వనులచేతఁ । గంఠమెత్తి వచించిన ♦ కరణిఁదోఁచె॥ ౫౧

అంతయును విని యాధరా♦కాంతుఁడంత । ఘోరసింహంబుచేఁబడ్డ ♦ గోవుభీతిఁ
బఱపు దైన్యంపుఁజూపులఁ ♦ గరఁగిపోయి । మానసంబున నిట్టులు ♦ మాఱువలికె॥ ౫౨

నాశమందుండి కాచునట్ ♦ ఖ్యాతమైన । యర్థ మాక్షత్రపథమున ♦ నమరియుండ
దానికి విరోధవృత్తిచే ♦ నైనయట్టి । రాజ్యమేల నికృష్టమౌ ♦ ప్రాణమేల॥ ౫౩

అన్యగోవుల మౌనీంద్రు ♦ ననునయింప । శక్యమా! యీపయస్విని ♦ స్వర్గధేను
వగు సురభితోడఁ దులఁదూగు ♦ హరునిమహిమఁ । గొట్టితివిగాని పశువను ♦ముట్టనగునె॥

కాన నాకాయమనియెడు ♦ క్రయమొసంగి । దీని నీనుండి కొనుట న్యా♦యమనుమతము
దీనిచే నీదుపారణ ♦ హానికాని । మౌనికార్యార్థలోపమ్ము ♦ కాని కాదు॥ ౫౫

భూరియత్నమ్ముచే దేవ ♦ దారువరయు । నీవు పరతంత్రుఁడగుట న♦న్నెఱుఁగఁగలవు
స్వామిముందట నిల్వంగ ♦ శక్తుఁడగునె । రక్ష్యము నశింపఁజూచు ని♦రక్షతుండు॥ ౫౬

నన్ను హింసింపరాదని ♦ యెన్నుదేని । కరుణచూపుము నాయశః ♦ కాయమందు
భౌతికానిత్యపిండ సం♦జాతమందు । వాంఛగల్గునె నాబోటి ♦ వారికెందు॥ ౫౭

ధాత్రి సంభాషణంబున ♦ మైత్రిగల్గు । నంద్రు మనకది గల్గె వ♦నాంతరమున
దివ్యసఖుఁడవు నాకోర్కి ♦ దీర్పకుంట । యర్హమే స్వామి భూతనా♦థానుగామి॥ ౫౮

అనిననౌఁగాకయని సింహ ♦ మావదలెఁ । దద్దిలీపుని బాహుబం♦ధమ్ము వీడె
నతఁడు శస్త్రంబుపడవైచి ♦ హరికిముందుఁ । బెట్టె దేహమ్ము మాంసంపుఁ♦బిండమట్లు॥ ౫౯

ధరణిఁజూచుచుఁగూర్చుండె ♦ ధారుణీంద్రుఁ । డుగ్రసింహంబు దనమీఁది♦కుఱుకునంచు
నప్పు డవనతముఖుఁడగు ♦ నతనిమీఁదఁ । గురిసె విద్యాధరులచేతి ♦ కుసుమవృష్టి॥ ౬౦

వత్స లెమ్మను నమృతంపు ♦ వచనమొండు । వినఁబడిన లేచి నరపతి ♦ వేడ్కఁజూడఁ
దనయెదుటఁ బాలఁజేపుచు ♦ జననివోలె । ధేనువుండెను సింహం బ♦దృశ్యమయ్యె॥ ౬౧

తంవిస్మితంధేనురువాచసాధో । మాయాంమయోద్భావ్యపరీక్షితోఽసి
ఋషిప్రభావాన్మయి నాంతకోఽపి । ప్రభుఃప్రహర్తుంకిముతాన్యహింస్రాః॥ ౬౨

భక్త్యాగురౌమయ్యనుకంపయాచ । ప్రీతాస్మితేపుత్రవరంవృణీష్వ
నకేవలానాంపయసాంప్రసూతి । మవేహిమాంకామదుఘాంప్రసన్నాం॥ ౬౩

తతఃసమానీయసమానితార్థీ । హస్తౌస్వహస్తార్జితవీరశబ్దః
వంశస్యకర్తారమనంతకీర్తిం । సుదక్షిణాయాంతనయంయయాచే॥ ౬౪

సంతానకామాయతథేతికామం । రాజ్ఞేప్రతిశ్రుత్యపయస్వినీసా
దుగ్ధ్వాపయఃపత్త్రపుటేమదీయం । పుత్రోపభుంక్ష్వేతితమాదిదేశ॥ ౬౫

వత్సస్యహోమార్థవిధేశ్చశేష । మృషేరనుజ్ఞామధిగమ్యమాతః
ఊధస్యమిచ్ఛామితవోపభోక్తుం । షష్ఠాంశముర్వ్యాఇవరక్షితాయాః॥ ౬౬

ఇత్థంక్షితీశేనవసిష్ఠధేను । ర్విజ్ఞాపితాప్రీతతరాబభూవ
తదన్వితాహైమవతాచ్చకుక్షేః । ప్రత్యాయయావాశ్రమమశ్రమేణ॥ ౬౭

తస్యాఃప్రసన్నేందుముఖఃప్రసాదం । గురుర్నృపాణాంగురవేనివేద్య
ప్రహర్షచిహ్నానుమితంప్రియాయై । శశంసవాచాపునరుక్తయేవ॥ ౬౮

సనందినీస్తన్యమనిందితాత్మా । సద్వత్సలోవత్సహుతావశేషం
పపౌవసిష్ఠేనకృతాభ్యనుజ్ఞః । శుభ్రంయశోమూర్తమివాతితృష్ణః॥ ౬౯

ప్రాతర్యథోక్తవ్రతపారణాంతే । ప్రాస్థానికంస్వస్త్యయనంప్రయుజ్య
తౌదంపతీస్వాంప్రతిరాజధానీం । ప్రస్థాపయామాసవశీవసిష్ఠః॥ ౭౦

ప్రదక్షిణీకృత్యహుతంహుతాశ । మనంతరంభర్తురరుంధతీంచ
ధేనుంసవత్సాంచనృపఃప్రతస్థే । సన్మంగళోదగ్రతరప్రభావః॥ ౭౧

శ్రోత్రాభిరామధ్వనినారథేన । సధర్మపత్నీసహితఃసహిష్ణుః
యయావనుద్ఘాతసుఖేనమార్గం । స్వేనేవపూర్ణేనమనోరథేన॥ ౭౨

తమాహితౌత్సుక్యమదర్శనేన । ప్రజాఃప్రజార్థవ్రతకర్శితాంగం
నేత్రైఃపపుస్తృప్తిమనాప్నువద్భి । ర్నవోదయంనాథమివౌషధీనాం॥ ౭౩

పురందరశ్రీఃపురముత్పతాకం । ప్రవిశ్యపౌరైరభినంద్యమానః
భుజేభుజంగేంద్రసమానసారే । భూయఃసభూమేర్ధురమాససంజ॥ ౭౪

అచ్చెరువుగన్న యతనితో ♦ ననియె నావు । పన్నితి నిమాయ యోవత్స ♦ నిన్ను నరయ
మునిమహిమ నన్నుయముఁడైనఁ ♦ జెనకలేఁడు । తక్కు క్రూరమృగమ్ములఁ ♦ దడవనేల॥ ౬౨

పరమదయచేత నన్నుస♦ద్భక్తిచేత । గురుని మెప్పించితివి పుత్ర ♦ కోరువరము
మెచ్చినను బాలెగాక యే ♦ యిచ్చనైనఁ । దీర్పఁగల వేఁడుమనియె నా♦ధేనువంత॥ ౬౩

స్వబలమునఁగన్న వీరశ♦బ్దంబువాఁడు । పాలితార్థి మహీపతి ♦ కేలుమోడ్చి
వంశకర్తయు సత్కీర్తి ♦ వంతుఁడగుసు । నలరు సుతు నాసుదక్షిణ ♦ యందుఁగోరె॥ ౬౪

సంతతినిగోరు నారాజ ♦ చంద్రమునకు । నట్లెయగుఁగాక యనిపల్కి ♦ యతనిహూర్చి
పత్రపాత్రంబులోఁ దన ♦ పాలునిచి । క్రోలుమని యానతియొసంగె ♦ గోమతల్లి॥ ౬౫

హోమవత్సంబులకుఁబోఁగ ♦ నుండునీదు । పాలుత్రాగెద ఋషియాజ్ఞ ♦ వడసిమాత
నేను బాలించు నుర్వర ♦ లోననుండి । యొలమి షష్ఠాంశమునె గ్రహిం♦చుమనట్లు॥ ౬౬

ఋషివసిష్ఠునిధేను వా♦నృపతివాక్య । ములకుఁ దానుమతింత స♦మ్మోదమంది
వీడి యగ్గుహనాతని ♦ తోడఁగూడి । యశ్రమంబుగఁ జేరె నా♦యాశ్రమంబు॥ ౬౭

అలరు చంద్రునివలెముఖ ♦ మమరునృపతి । నందినిప్రసన్నురాలైన ♦ చందమతని
హర్షమే తెల్పఁబునరుక్తి ♦ యట్లు మునికి । విన్నవించెను దరువాత ♦ వినిచె సతికి॥ ౬౮

క్రోలె నతికుతుకంబున ♦ గురునియాజ్ఞ । వత్సహోమావశిష్టంబు ♦ పావనంబు
కీర్తిమూర్తీభవించిన ♦ క్రియను గ్రాలు । నందినీస్తన్య మానర♦నాథమౌళి॥ ౬౯

అంత నుదయాన వ్రతపార ♦ ణాంతమందు । సమయసముచిత శుభకార్య♦చయము దీర్చి
రాజదంపతులను దమ ♦ రాజధానిఁ । జేర నియమించె జ్ఞాని వ♦సిష్ఠమౌని॥ ౭౦

హోమవహ్నికి గురునకు ♦ నామహర్షి । సతికరుంధతికిని మాతృ♦సరణినొప్పు
సురభిసుతకును దూడకుఁ ♦ జుట్టుఁదిరిగి । తరలెజనపతి మంగళో♦దగ్రమూర్తి॥ ౭౧

శ్రావ్యనినదాభిరామమౌ ♦ రథమునందు । నాత్మపూర్ణమనోరథ ♦ మందుఁబోలె
సౌఖ్యముగసాగె మార్గంబు ♦ సహనశీలుఁ । డైన నృపతికిఁ బత్నితో ♦ నలరుపతికి॥ ౭౨

కనఁబడక దీర్ఘకాల ము♦త్కంఠఁగొలిపె । శిశువుఁగాంక్షించి వ్రతములఁ ♦ జిక్కియున్న
విభునిఁ బ్రజతృప్తిదీఱని ♦ వేడ్కఁగాంచె । బాలుఁడైనట్టియోషధీ ♦ పతిని బోలె॥ ౭౩

పౌరులలరఁ బురందర ♦ వైభవుండు । భూమిభుజగేంద్రబలుఁడునా ♦ భూభుజుండు
వరపతాకాభిశోభిత ♦ పురముఁజొచ్చి । బాహువునఁదాల్చె మరలభూ♦భారమెల్ల॥ ౭౪

అథనయనసముత్థం జ్యోతిరత్రేరివద్యౌః । సురసరిదివతేజోవహ్నినిష్ఠ్యూతమైశం
నరపతికులభూత్యైగర్భమాధత్త రాజ్ఞీ । గురుభిరభినివిష్టం లోకపాలానుభావైః॥ ౭౫

గద్యం.

ఇతి శ్రీరఘువంశే మహాకావ్యే కవి శ్రీకాళిదాసకృతౌ నందినీవర
ప్రదానో నామ ద్వితీయఃసర్గః

చంపకమాల.

దివి తనయందు నత్రిముని ♦ దృక్కులఁగల్గినచంద్రుఁబోలె జా
హ్నవి తనయందు వహ్నియిడి ♦ నట్టి శివాంశముఁబోలె రాణియుఁ
బ్రవిమలగర్భమందు నృప♦వంశవిభూతికి లోకపాలకుల్
దివిభువిమెచ్చఁగా నిడిన ♦ తేజముఁదాల్చి వెలింగె నెంతయున్॥ ౭౫

గద్యం.

ఇది శ్రీపరమేశ్వరకరుణాఫలిత లలితకవితాకలిత శ్రీరావలక్ష్మాంబా
బుచ్చివేంకయామాత్యతనూజాత సకలసజ్జనవిధేయ ఆదిపూడి
సోమనాథనామధేయప్రణీతంబయిన యాంధ్రరఘువం
శంబునందు నందినీవరప్రదానంబను ద్వితీయా
శ్వాసము సంపూర్ణము.

శ్రీ

రఘువంశమ్

తృతీయః సర్గః

—:o:—

అథేప్సితం భర్తు రుపస్థితోదయం । సఖీజనోద్వీక్షణ కౌముదీముఖం
నిదాన మిక్ష్వాకుకులస్య సంతతేః । సుదక్షిణా దౌహృదలక్షణం దధౌ॥ ౧

శరీరసాదా దసమగ్రభూషణా । ముఖేన సాలక్ష్యత లోధ్రపాండునా
తనుప్రకాశేన విచేయతారకా । ప్రభాతకల్పా శశినేవ శర్వరీ॥ ౨

తదాననం మృత్సురభి క్షితీశ్వరో । రహస్యుపాఘ్రాయ న తృప్తిమాయయౌ
కరీవ సిక్తం పృషతైః పయోముచాం । శుచివ్యపాయే వనరాజిపల్వలం॥ ౩

దివం మరుత్వానివ భోక్ష్యతే భువం । దిగంతవిశ్రాంతరథో హి తత్సుతః
అతోభిలాషే ప్రథమం తథావిధే । మనో బబంధాన్యరసాన్విలంఘ్య సా॥ ౪

న మే హ్రియా శంసతి కించి దీప్సితం । స్పృహావతీ వస్తుషు కేషు మాగధీ
ఇతి స్మ పృచ్ఛత్యనువేలమాదృతః । ప్రియాసఖీరుత్తరకోసలేశ్వరః॥ ౫

ఉపేత్య సా దోహదదుఃఖశీలతాం । యదేవ వవ్రే తదపశ్యదాహృతం
న హీష్ట మస్య త్రిదివేఽపి భూపతే । రభూదనాసాద్య మధిజ్యధన్వనః॥ ౬

క్రమేణ నిస్తీర్య చ దోహదవ్యథాం । ప్రచీయమానావయవా రరాజ సా
పురాణపత్రాపగమా దనంతరం । లతేవ సన్నద్ధ మనోజ్ఞపల్లవా॥ ౭

దినేషు గచ్ఛత్సు నితాంతపీవరం । తదీయమానీల ముఖం స్తనద్వయం
తిరశ్చకార భ్రమ రాభిలీనయోః । సుజాతయోః పంకజకోశయోః శ్రియం॥ ౮

నిధానగర్భామివ సాగరాంబరాం । శమీమివాభ్యంతరలీనపావకాం
నదీమివాంతస్సలిలాం సరస్వతీం । నృపః ససత్త్వాం మహిషీమమన్యత॥ ౯

శ్రీ

రఘువంశము.

తృతీయాశ్వాసము.

—:o:—

గీతములు.

పతిమనోరథమునకుఁ బ్ర♦భాత మగుచు । వరసఖీదృష్టికౌముదీ♦పర్వ మగుచు
మానితేక్ష్వాకువంశని♦దాన మగుచు । సతిసుదక్షిణగర్భల♦క్షణము దనరె॥ ౧

తనువుకృశమౌట మితభూష♦లనుధరించి । లొద్దుగట్టులువెల్లనౌ ♦ ముద్దుమోము
గలుగునక్కాంత చంద్రుని♦కాంతి దలఁగఁ । దారకలుజారుప్రాభాత ♦ తమిని బోలె॥ ౨

మృత్సురభి నొప్పుసతిమోము ♦ నృపతితిలక । మెంతలోలోనమూర్కొన్నఁ ♦ దృప్తిగనఁడు
వేసవికిఁ దుదఁజినుకుల ♦ విపినరాజిఁ । దడిసియుపడియలఘ్రాణించు ♦ దంతిమాడ్కి॥ ౩

స్వప్రసూతిదిగంత వి♦శ్రాంతరథుఁడు । దివినినింద్రుండువోలెఁ దా♦భువిభుజించు
నంచు మదినెంచికాఁబోలు ♦ నప్పడామె । యన్నిరుచులనుమాని తా ♦ మన్నుదినుట॥ ౪

సిగ్గుచేనాకుఁజెప్ప దీ♦ప్సితమొకింత । మాగధికిఁ గోర్కి దేనిలో ♦ మగువలార
యనుచు నుత్తరకోసలా♦వనిపుఁ డడుగుఁ । బల్మఱును సాదరమునఁ ద♦త్ప్రాణసఖుల॥ ౫

ఆమె వేవిళ్ళఁబడుచు నే♦మేమిగోరు । నన్నియును దత్క్షణంబున ♦ నచటఁజూచు
నృపశిరోమణి యతఁడు వి♦ల్లెక్కువెట్ట । నందరానిది త్రిదివము ♦ నందునున్నె॥ ౬

వేవిళులఁబాసి క్రమముగా ♦ వెలఁదిదేహ । మంతకంతకుఁ బొదలంగ ♦ నపుడు కాంత
పండుటాకులురాలిపోఁ ♦ బల్లవముల । తోడఁ జెలువొందు తీఁగెనాఁ ♦ దోఁచి మెఱసె॥ ౭

ఇట్లు దినములుగడవంగ ♦ వృద్ధినొంది । యింతినీలముఖంపుఁబా ♦ లిండ్లురెండు
నింపుగాభృంగతతి నావ♦రింపఁబడిన । తమ్మిమొగ్గలసిరుల న♦దల్చుచుండె॥ ౮

వరనిధులుదాల్చు సాగరాం♦బరవిధాన । దహనుధరియించు నాశమీ ♦ తరువుమాడ్కి
నంతరుదకసరస్వతి ♦ యట్లు లామె । గర్భవతియని యద్ధరా ♦ కాంతుఁ డెఱిఁగె॥ ౯

ప్రియానురాగస్య మనస్సమున్నతే । ర్భుజార్జితానాంచ దిగంతసంపదాం
యథాక్రమం పుంసవనాదికాః క్రియా । ధృతేశ్చధీరః సదృశీర్వ్యధత్త సః॥ ౧౦

సురేంద్రమాత్రాశ్రిత గర్భగౌరవాత్ । ప్రయత్నముక్తాసనయా గృహాగతః
తయోపచారాంజలి ఖిన్నహస్తయా । ననంద పారిప్లవనేత్రయా నృపః॥ ౧౧

కుమారభృత్యా కుశలైరనుష్ఠితే । భిషగ్భిరాప్తై రథగర్భభర్మణి
పతిః ప్రతీతః ప్రసవోన్ముఖీం ప్రియాం । దదర్శకాలే దివమభ్రితామివ॥ ౧౨

గ్రహైస్తతః పంచభిరుచ్చ సంశ్రయై । రసూర్యగైః సూచిత భాగ్యసంపదం
అసూతపుత్రం సమయే శచీసమా । త్రిసాధనాశక్తి రివార్థ మక్షయం॥ ౧౩

దిశః ప్రసేదుర్మరుతో వవుః సుఖాః । ప్రదక్షిణార్చి ర్హవిరగ్ని రాదదే
బభూవసర్వం శుభశంసితత్క్షణం । భవోహి లోకాభ్యుదయాయ తాదృశాం॥ ౧౪

అరిష్టశయ్యాం పరితో విసారిణా । సుజన్మన స్తస్యనిజేన తేజసా
నిశీథదీపాః సహసాహతత్విషో । బభూవురాలేఖ్య సమర్పితా ఇవ॥ ౧౫

జనాయ శుద్ధాంత చరాయ శంసతే । కుమార జన్మామృత సమ్మితాక్షరం
అదేయమాసీత్త్రయమేవ భూపతేః । శశిప్రభంఛత్రముభేచచామరే॥ ౧౬

నివాతపద్మస్తిమితేనచక్షుషా । నృపస్యకాంతంపిబతః సుతాననం
మహోదధేః పూరఇవేందుదర్శనా । ద్గురుఃప్రహర్షః ప్రబభూవనాత్మని॥ ౧౭

సజాతకర్మణ్యఖిలేతపస్వినా । తపోవనాదేత్య పురోధసాకృతే
దిలీపసూనుర్మణిరాకరోద్భవః । ప్రయుక్తసంస్కారఇవాధికంబభౌ॥ ౧౮

సుఖశ్రవామంగళతూర్యనిస్వనాః । ప్రమోదనృత్యైఃసహవారయోషితాం
నకేవలంసద్మనిమాగధీపతేః । పథివ్యజృంభంత దివౌకసామపి॥ ౧౯

నసంయతస్తస్యబభూవరక్షితు । ర్విసర్జయేద్యం సుతజన్మహర్షితః
ఋణాభిధానాత్స్వయమేవకేవలం । తదాపితౄణాం ముముచేసబంధనాత్ ౨౦

శ్రుతస్యయాయాదయమంతమర్భక । స్తథాపరేషాంయుధిచేతిపార్థివః
అవేక్ష్యధాతోర్గమనార్థమర్థవి । చ్చకారనామ్నారఘుమాత్మసంభవం॥ ౨౧

పితుఃప్రయత్నాత్ససమగ్రసంపదః । శుభైఃశరీరావయవైర్దినేదినే
పుపోషవృద్ధిం హరిదశ్వదీధితే । రనుప్రవేశాదివబాలచంద్రమాః॥ ౨౨

రాణియందలి తన యను ♦ రాగమునకు । నాత్మయందలి యౌదార్య ♦ హర్షమునకు
నిజభుజార్జిత సంపదా ♦ నీకమునకు । సదృశవిధిసల్పెఁ బుంసవ ♦ నాదిక్రియలు॥ ౧౦

రాణివాసముఁ బతిచేర ♦ రాణి యపుడు । దివ్యగర్భభరమ్మునఁ ♦ దివిరిలేచి
ధైర్యపూర్వతో నంజలులఁ గూర్చి ♦ యుపచరించి । తరలవీక్షణములఁ జూచి ♦ తనిపె విభుని॥ ౧౧

శిశుచికిత్సాదివిద్యలఁ ♦ గుశలులైన । బుధులచే గర్భరక్షణ ♦ విధి నొనర్చ
ప్రియను బ్రసవోన్ముఖిని జూచెఁ ♦ బ్రీతి నృపతి । కాలమున మబ్బుగొను దివిం ♦ గాంచునట్లు॥ ౧౨

భాగ్యసూచకమై గ్రహ ♦ పంచకంబు । రవినిగూడక యుచ్చమై ♦ కాఁగ దటిని
నక్షయధనంబు మువ్విధ ♦ మైనశక్తి । వడయుగతిఁ బుత్రుఁ గనె శచి ♦ వంటిగరిత॥ ౧౩

వీచె గాలి సుఖమ్ముగ ♦ వెలిఁగె దిశలు । అగ్ని కుడివైపు దిరుగుచు ♦ హవిని గొనియె
నన్ని శుభమునె సూచించె ♦ నాక్షణమున । నభ్యుదయకారి గాదె మ ♦ హాత్మభవము॥ ౧౪

పురిటిపరుపునఁ బన్నుండి ♦ పూతజాతుఁ । డా శిశువుచుట్టుఁ బఱపిన ♦ యమలతేజ
మునను నడురేయి దీపము ♦ లినుకులెడలి । చిత్తరువులోని దీపాల ♦ చెన్నుఁ గనియె॥

పుత్రజన్మసుధాక్షర ♦ ములను దెచ్చి । చెవిని జేర్చు శుద్ధాంత ♦ సేవకులకు
నియ్యనివి మూఁడె భూపతి ♦ యిందుఁ బోలు । ఛత్ర మొక్కటి మఱి రెండు ♦ చామరములు॥ ౧౬

గాలిలేమిని గదలని ♦ కమలములను । బోలు కన్నులఁ బుత్రుని ♦ ముద్దుమోము
లీలఁ గని హర్షమును బట్టఁ ♦ జాలకుండెఁ । జందురుఁ గని వార్ధి పొంగాపఁ ♦ జాలనట్లు॥ ౧౭

తపసియగు నవ్వసిష్ఠుఁడు ♦ దరలివచ్చి । జాతకర్మాదులొనరింప ♦ జనపసుతుఁడు
గనిని బుట్టిన మణికి సం ♦ స్కారమిడిన । వెలుఁగనట్టులు మిక్కిలి ♦ వెలుఁగఁ జొచ్చె॥ ౧౮

శ్రావ్యమంగళతూర్య సం ♦ రావములును । హృద్యతరవారకామినీ ♦ నృత్యములును
జెలఁగె నా మాగధీశుని ♦ నిలయమందె । గాక దివిజులు చనెడు మా ♦ ర్గమునఁ గూడ॥ ౧౯

కొడుకుపుట్టిన హర్షాన ♦ విడిచిపుచ్చ । బద్ధుఁ డెవ్వఁడు లేమి నృ ♦ పాలకుండు
దాను బితరుల ఋణమను ♦ తథ్యమైన । బంధనమునుండి తనుఁ దానె ♦ పాసికొనియెఁ॥ ౨౦

శాస్త్రపారంగతుండయి ♦ శత్రుతతుల । నాలమున మించిపోవు నీ ♦ యర్భకుండు
తథ్యము గనంచు గమనార్థ ♦ ధాతువరసి । యర్థవిదుఁ డిడె రఘునామ ♦ మాత్మజునకు॥ ౨౧

భానుకిరణాళి తనలోనఁ ♦ బ్రతిఫలింప । బాలచంద్రుఁడు నానాఁటఁ ♦ బ్రబలునట్లు
వైభవసమగ్రుఁ డౌ తండ్రి ♦ భవ్యయత్న । మునను బాలుఁడు వర్ధిల్లెఁ ♦ బుష్టిఁ బుష్టి॥ ౨౨

ఉమావృషాంకౌశరజన్మనాయథా । యథాజయంతేన శచీపురందరౌ
తథానృపఃసాచసుతేనమాగధీ । ననందతుస్తత్సదృశేనతత్సమౌ॥ ౨౩

రథాంగనామ్నోరివభావబంధనం । బభూవయత్ప్రేమపరస్పరాశ్రయం
విభక్తమప్యేకసుతేనతత్తయోః । పరస్పరస్యోపరిపర్యచీయత॥ ౨౪

ఉవాచధాత్ర్యాప్రథమోదితంవచో । యయౌతదీయామవలంబ్యచాంగులిం
అభూచ్చనమ్రః ప్రణిపాతశిక్షయా । పితుర్ముదంతేనతతానసోర్భకః॥ ౨౫

తమంకమారోప్యశరీరయోగజైః । సుఖైర్నిషించంతమివామృతంత్వచి
ఉపాంతసంమీలితలోచనోనృప । శ్చిరాత్సుతస్పర్శరసజ్ఞతాంయయౌ॥ ౨౬

అమంస్తచానేనపరార్ధ్యజన్మనా । స్థితేరభేత్తాస్థితిమంతమన్వయం
స్వమూర్తిభేదేనగుణాగ్ర్యవర్తినా । పతిఃప్రజానామివసర్గమాత్మనః॥ ౨౭

సవృత్తచూలశ్చలకాకపక్షకై । రమాత్యపుత్రైః సవయోభిరన్వితః
లిపేర్యథావద్గ్రహణేనవాఙ్మయం । నదీముఖేనేవసముద్రమావిశత్॥ ౨౮

అథోపనీతం విధివద్విపశ్చితో । వినిన్యురేనం గురవోగురుప్రియం
అవంధ్యయత్నాశ్చబభూవురత్రతే । క్రియాహివస్తూపహితాప్రసీదతి॥ ౨౯

ధియఃసమగ్రైఃసగుణైరుదారధీః । క్రమాచ్చతస్రశ్చతురర్ణవోపమాః
తతారవిద్యాఃపవనాతిపాతిభి । ర్దిశోహరిద్భిర్హరితామివేశ్వరః॥ ౩౦

త్వచంసమేధ్యాం పరిధాయరౌరవీ । మశిక్షతాస్త్రంపితురేవమంత్రవత్
నకేవలంతద్గురురేకపార్థివః । క్షితావభూదేకధనుర్ధరోపిసః॥ ౩౧

మహోక్షతాంవత్సతరఃస్పృశన్నివ । ద్విపేంద్రభావంకలభఃశ్రయన్నివ
రఘుఃక్రమాద్యౌవనభిన్నశైశవః । పుపోషగాంభీర్యమనోహరంవపుః॥ ౩౨

అథాస్యగోదానవిధేరనంతరం । వివాహదీక్షాంనిరవర్తయద్గురుః
నరేంద్రకన్యాస్తమవాప్యసత్పతిం । తమోనుదందక్షసుతాఇవాబభుః॥ ౩౩

యువాయుగవ్యాయతబాహురంసలః । కవాటవక్షాః పరిణద్ధకంధరః
వపుఃప్రకర్షాదజయద్గురుంరఘు । స్తథాపినీచైర్వినయాదదృశ్యత॥ ౩౪

తతఃప్రజానాం చిరమాత్మనాధృతాం । నితాంతగుర్వీంలఘయిష్యతాధురం
నిసర్గసంస్కారవినీతఇత్యసౌ । నృపేణచక్రేయువరాజశబ్దభాక్॥ ౩౫

శైలజాశివులెట్టులా ♦ స్కందుతోడ । నాశచీశక్రులెట్లు జ♦యంతుతోడఁ
దత్సములు రాణిరాజులు ♦ దత్సమానుఁ । డైన తనయునితోఁగూడి ♦ యలరిరట్లు॥ ౨౩

వారినిర్వ్యాజ బంధించి ♦ వఱలుప్రేమ । యాత్మజునిచేత విభజిత ♦ మయ్యుఁ గూడ
నంతకంతకువర్ధిల్లె ♦ నద్భుతముగఁ । జక్రవాకంబులందలి ♦ చందమునను॥ ౨౪

దాదిచెప్పినమాటలె ♦ తానుసుడివి । దానివ్రేల్పట్టుకొని ముందుఁ ♦ దరలుచుండి
తెలిపిచూపినవారికిఁ ♦ దలనువంచి । తండ్రికానందమును బెంచెఁ ♦ దనయుఁడపుడు॥ ౨౫

బాలునంటుటచేఁగన్ను ♦ పరమసౌఖ్య । మంగమునకు సుధాసేక ♦ మగుడుసుతుని
జనకుఁడంకానఁజేర్చి క♦న్గొనలమోడ్చి । తనయసంస్పర్శరుచి చిర ♦ మనుభవించె॥ ౨౬

సృష్టితనసృష్టితనదగు ♦ సత్వగుణపు । టమలమూర్తులరక్షిత ♦ మంచునెంచె
క్షితిపతిప్రశస్తుఁడౌ యాత్మ ♦ సుతునివలన । నన్వయంబుసురక్షిత ♦ మంచునెంచె॥ ౨౭

చౌలమునుగాంచి తనయుఁడు ♦ సచివసుతులఁ । గాకపక్షముగలవారిఁ ♦ గలసిరఘువు
మొదటివర్ణాళియను నదీ♦ముఖమువలన । వాఙ్మయంబనువార్ధిలో♦పలికిఁ జొచ్చె॥ ౨౮

అంతనుపనీతుఁడైనయా ♦ యధిపుసుతుఁడు । గురులకుఁబ్రియుండుబుధులచేఁ♦గఱచెశిక్ష
గొడ్డువోలేదుయత్నమ్ము ♦ గురులకచటఁ । గ్రియఫలింపజపాత్రమౌ ♦ క్షేత్రమందు॥ ౨౯

ధీసమగ్రుఁడుదారుఁ డౌ♦దివ్యగుణుఁడు । నాల్గుసంద్రమ్ములనుబోలు ♦ నాల్గువిద్య
లధిగమించెను సూర్యుఁడ ♦ య్యనిలగతిని । మించునశ్వాళిదిశల లం♦ఘించునట్లు॥ ౩౦

అమలమైనట్టిరురుచర్మ ♦ మతఁడుదాల్చి । యేకపార్థివుఁడుసుమతి ♦ యేకధన్వి
జనకుఁడౌటను శస్త్రాస్త్ర ♦ శాస్త్రమెల్ల । మంత్రయుతముగఁబడసె నా♦మాన్యువలన॥

వత్సము మహార్షభత్వంబుఁ ♦ బడసినట్లు । కలభము ద్విపేంద్రభావంబుఁ ♦ గాంచినట్లు
శైశవముమీఱియౌవనా ♦ శ్రియము జెంది । యతఁడుగంభీరచారుదే♦హముభరించె॥ ౩౨

అంత గోదానవిధిఁజేసి ♦ యలరుచుండు । తనయునకుఁబెండ్లిగావించె ♦ జనవిభుండు
రాజకన్యలు తత్పతి ♦ రఘునిగూడి । యబ్జుతోనున్నదక్షసు ♦ తాళిఁబోల॥ ౩౩

పొడువుగాఁ గాడివలెనుండు ♦ భుజయుగమ్ము । పటుతరగ్రీవ మురము క♦వాటసమము
గలిగితనువునఁదండ్రిని ♦ గెలిచియున్నఁ । దనదువినయమ్ముచేఁజాలఁ ♦ దగ్గియుండె॥ ౩౪

తండ్రిచిరకాలముగను దాఁ♦దాల్చియున్న । పాలనాభారమునుగొంత ♦ వఱకుడింప
సహజసంస్కారవినయ వి♦స్తారుఁడైన । తనయు యువరాజపదమునఁ ♦ దనరఁజేసె॥ ౩౫

నరేంద్రమూలాయతనాదనంతరం । తదాస్పదం శ్రీర్యువరాజసంజ్ఞితం
అగచ్ఛదంశేనగుణాభిలాషిణీ । నవావతారంకమలాదివోత్పలం॥ ౩౬

విభావసుస్సారథినేవ వాయునా । ఘనవ్యపాయేనగభస్తిమానివ
బభూవ తేనాతితరాంసుదుస్సహః । కటప్రభేదేనకరీవపార్థివః॥ ౩౭

నియుజ్యతంహోమతురంగరక్షణే । ధనుర్ధరంరాజసుతైరనుద్రుతం
అపూర్ణమేకేనశతక్రతూపమః । శతంక్రతూనామవిఘ్నమాపసః॥ ౩౮

తతఃపరంతేనమఖాయయజ్వనా । తురంగముత్సృష్టమనర్గళంపునః
ధనుర్భృతామగ్రతఏవరక్షిణాం । జహారశక్రఃకిలగూఢవిగ్రహః॥ ౩౯

విషాదలుప్తప్రతిపత్తివిస్మితం । కుమారసైన్యంసపదిస్థితంచతత్
వసిష్ఠధేనుశ్చయదృచ్ఛయాగతా । శ్రుతప్రభావాదదృశేథనందినీ॥ ౪౦

తదంగనిస్యందజలేనలోచనే । ప్రమృజ్యపుణ్యేనపురస్కృతఃసతాం
అతీంద్రియేష్వప్యుపపన్నదర్శనో । బభూవభావేషు దిలీపనందనః॥ ౪౧

సపూర్వతః పర్వతపక్షశాతనం । దదర్శదేవం నరదేవసంభవః
పునఃపునః సూతనిషిద్ధచాపలం । హరంతమశ్వంరథరశ్మిసంయతం॥ ౪౨

శతైస్తమక్ష్ణామనిమేషవృత్తిభిః । హరింవిదిత్వాహరిభిశ్చవాజిభిః
అవోచదేనంగగనస్పృశారఘుః । స్వరేణధీరేణనివర్తయన్నివ॥ ౪౩

మఖాంశభాజాంప్రథమోమనీషిభిః । త్వమేవదేవేంద్రసదానిగద్యతే
అజస్రదీక్షాప్రయతస్యమద్గురోః । క్రియావిఘాతాయకథంప్రవర్తసే॥ ౪౪

త్రిలోకనాథేనసదామఖద్విషః । త్వయానియమ్యాననుదివ్యచక్షుషా
సచేత్స్వయంకర్మసుధర్మచారిణాం । త్వమంతరాయోభవసిచ్యుతోవిధిః॥ ౪౫

తదంగమగ్ర్యంమఘవన్ మహాక్రతో । రముంతురంగంప్రతిమోక్తుమర్హసి
పథఃశ్రుతేర్దర్శయితారఈశ్వరా । మలీమసామాదదతేనపద్ధతిం॥ ౪౬

ఇతిప్రగల్భంరఘుణాసమీరితం । వచోనిశమ్యాధిపతిర్దివౌకసాం
నివర్తయామాసరథంసవిస్మయః । ప్రచక్రమేచప్రతివక్తుముత్తరం॥ ౪౭

యదాత్థరాజన్యకుమారతత్తథా । యశస్తురక్ష్యం పరతోయశోధనైః
జగత్ప్రకాశంతదశేషమిజ్యయా । భవద్గురుర్లంఘయితుం మమోద్యతః॥ ౪౮

అపుడు నృపుఁడనుమూలాల ♦ యంబునుండి । వచ్చియువరాజసంజ్ఞచేఁ ♦ బ్రక్కనొప్పు
రఘువులోనంశముననుఁగోరి ♦ రమవసించె । విడితమ్మిని జెంగల్వఁ ♦ జేరునట్లు॥ ౩౬

వాయుసారథ్యమున విభా ♦ వసుఁడువోలె । ధూతమేఘాళిచేఁగనే ♦ ద్యుమణివోలె
గండభేదమ్ముచేతను ♦ గజమువోలె । రాజు దుస్సహుఁడయ్యె నా ♦ రఘువుచేత॥ ౩౭

హోమతురగంబురక్షింప ♦ నామధవరుని । రఘుని నియమించి వెనువెంట ♦ రాజసుతుల
నుంచి నిర్విఘ్నముగఁజేసె ♦ నొక్కతక్క । క్రతువులొకనూఱింటిచ్ఛత ♦ క్రతుసముండు॥ ౩౮

మరలఁ దురగంబువిడిచెను ♦ మఖమునకతఁ । డమలగుణరాజయాయాజి ♦ విచ్చలవిడి
యానిచాపమ్మురక్షకు ♦ లుండఁగానె । గూఢమగుశక్రుఁడశ్వంబుఁ ♦ గొంచుపరిగె॥ ౩౯

ఆకుమారుని సైన్య మాత్మజ్ఞత మైన । విస్మయవిచారములచేత ♦ నెరవుదక్క ౪౦
యుండవ వచ్చెవసిష్ఠుని ♦ హోమధేను । వైనదానిని మహిమాఢ్య ♦ యాటకుస్వేచ్ఛ॥

ఆదిలీపునినందనుఁ ♦ డమలమూర్తి । దానియంగోదకంబులందురంది ♦ తరరంపుణ్య
తోయములచేత నేత్రములఁ ♦ దుడిచికొనుచు । నిరతీంద్రియాతీతములఁజూచు ♦ దృష్టియమరె॥

యజ్ఞతురగంబురథమున ♦ కట్టఁగట్టి । దానియుద్ధతిసారథి ♦ తలఁచుచుండఁ
నేగుగిరిపక్షవిచ్ఛేది ♦ నింద్రుఁజూచె । నపుడు తూర్పున నన్నరేం ♦ ద్రాత్మజుండు॥ ౪౨

రెప్పవేయనికనులు వే ♦ యింటిచేనంటు । హయలు హరివర్ణముననుంటు ♦ హరిగఁదెలిసి
యతని శోధమునకపరోధ ♦ హతఁగ రఘువు । ధీరవాక్కులనిట్లనె ♦ దివినిముట్ట॥ ౪౩

యాగభాగముభుజియించు ♦ నమరులందు । నెప్పుడును నీవు నాద్యుఁగా ♦ నెంత్రుబుధులు
అవిరతయజ్ఞదీక్షచే ♦ నలరునాదు । జనకుకార్యవిఘాతంబు ♦ సలుపుదేల॥ ౪౪

యజ్ఞవైరుల నోత్రిలో ♦ కాధినాథ । దివ్యచక్షుండవౌటను ♦ దెలిసినొంపఁ
దగిననీవె స్వయమ్ముగా ♦ ధర్మచరుల । కడ్డమైతేని విధులెల్ల ♦ నడఁగిపోవె॥ ౪౫

యజ్ఞముఖ్యాంగమైన యీ ♦ హయము నిపుడె । విడిచిపుచ్చుటయోగ్యంబు ♦ విబుధవర్య
శ్రుతిపథముఁజూపునట్టి యీ ♦ శుద్ధమూర్తు । లెందు మలినంపుపద్ధతి ♦ నరుగఁగలరె॥ ౪౬

ప్రౌఢముగనిట్లు రఘువు ప ♦ దాఁబలుక్కటంచును । విని సురేంద్రుఁడు విస్మయా ♦ వివశుఁడగుచు
రథమునుమరల్చి కాంచి తా ♦ రాజసుతుని । మాఱుపల్కెను విభునితో ♦ దారుఁడపుడు॥ ౪౭

నృపతిసుత నీదువచనమ్ము ♦ నిజమెకాని । కీర్తిరక్షింపవలయుగారె ♦ కీర్తిధనులు
కంటునీఖండిలోకవి ♦ ఖ్యాతమైన । మద్యశంబెల్లమఖముచే ♦ మాపనెంచె॥ ౪౮

హరిర్యథైకఃపురుషోత్తమస్స్మృతో । మహేశ్వరస్త్ర్యంబకఏవనాపరః
తథావిదుర్మాంమునయఃశతక్రతుం । ద్వితీయగామీనహిశబ్దఏషనః॥ ౪౯

అతోఽయమశ్వఃకపిలానుసారిణా । పితుస్త్వదీయస్యమదాపహారితః
అలంప్రయత్నేనతవాత్రమానిధాః । పదంపదవ్యాంసగరస్యసంతతేః॥ ౫౦

తతఃప్రహస్యాపభయఃపురందరం । పునర్బభాషేతురగస్యరక్షితా
గృహాణశస్త్రంయదిసర్గఏషతే । నఖల్వనిర్జిత్యరఘుంకృతీభవాన్॥ ౫౧

సఏవముక్త్వామఘవంతమున్ముఖః । కరిష్యమాణఃసశరంశరాసనం
అతిష్ఠదాలీఢవిశేషశోభినా । వపుఃప్రకర్షేణవిడంబితేశ్వరః॥ ౫౨

రఘోరవష్టంభమయేనపత్త్రిణా । హృదిక్షతోగోత్రభిదప్యమర్షణః
నవాంబుదానీకముహూర్తలాంఛనే । ధనుష్యమోఘంసమధత్తసాయకం॥ ౫౩

దిలీపసూనోఃసబృహద్భుజాంతరం । ప్రవిశ్యభీమాసురశోణితోచితః
పపావనాస్వాదితపూర్వమాశుగః । కుతూహలేనేవమనుష్యశోణితం॥ ౫౪

హరేఃకుమారోఽపికుమారవిక్రమః । సురద్విపాస్ఫాలనకర్కశాంగుళౌ
భుజేశచీపత్త్రవిశేషకాంకితే । స్వనామచిహ్నంనిచఖానసాయకం॥ ౫౫

జహారచాన్యేనమయూరపత్త్రిణా । శరేణశక్రస్యమహాశనిధ్వజం
చుకోపతస్మైసభృశంసురశ్రియః । ప్రసహ్యకేశవ్యపరోపణాదివ॥ ౫౬

తయోరుపాంతస్థితసిద్ధసైనికం । గరుత్మదాశీవిషభీమదర్శనైః
బభూవయుద్ధంతుములంజయైషిణో । రధోముఖైరూర్ధ్వముఖైశ్చపత్త్రిభిః॥ ౫౭

అతిప్రబంధప్రహితాస్త్రవృష్టిభి । స్తమాశ్రయందుష్ప్రసహస్యతేజసః
శశాకనిర్వాపయితుంనవాసవః । స్వతశ్చ్యుతంవహ్నిమివాద్భిరంబుదః॥ ౫౮

తతఃప్రకోష్ఠేహరిచందనాంకితే । ప్రమథ్యమానార్ణవధీరనాదినీం
రఘుఃశశాంకార్ధముఖేనపత్త్రిణా । శరాసనజ్యామలునాద్బిడౌజసః॥ ౫౯

సచాపముత్సృజ్యవివృద్ధమత్సరః । ప్రణాశనాయప్రబలస్యవిద్విషః
మహీధ్రపక్షవ్యపరోపణోచితం । స్ఫురత్ప్రభామండలమస్త్రమాదదే॥ ౬౦

రఘుర్భృశంవక్షసితేనతాడితః । పపాతభూమౌసహసైనికాశ్రుభిః
నిమేషమాత్రాదవధూయతద్వ్యథాం । సహోత్థితఃసైనికహర్షనిస్వనైః॥ ౬౧

హరికెపురుషోత్తమపదంబు ♦ త్ర్యంబకునకె । యట్లుమహేశ్వరపదమొప్పు ♦ నట్లువరుస
మునులునన్నుశతక్రతుఁ ♦ డనుచుఁబిల్తు । రింగునిది నాకెచెల్లును ♦ రెండవకొలదు॥ ౪౯

కాన నీతండ్రిదగు తురంగంబుదీని । నపహరించితి నేఁ గపిలానుసరణి
వినుప్రయత్నమిఁకఁ జాలు ♦ నెచటనిలిపోకుమ్ము । సగరసుతులపథంబునఁ ♦ జనకుమనిన॥ ౫౦

వాజిరక్షాపరుండు నిర్భయుఁడు రఘుఁడు । నవలనిట్లనె నాపురందరునకు ప్రభుఁడు
ఇదియె నిజమేని శస్త్రంబు ♦ నింద్రగొనుము । కృతివి కావెన్న రఘుని ని ♦ ర్జించకున్న॥ ౫౧

ఇట్లుపల్కుచు శక్రున ♦ కెదురుదిరిగి । వింటఁ బాణంబు సంధించి ♦ వీరమూర్తి
ధరణినాలీఢగతినిల్చి ♦ తనువుఁ బెంప । నొప్పె రెండవయీశ్వరుఁ ♦ డో యనంగ॥ ౫౨

సంభ్రమోద్దామరఘుని నిశాతశరము । హృత్తువను గాయపఱచిన ♦ వజ్రి కెరలి
క్షణము నవమేఘచయముపై ♦ కమ్రగ మెఱయు । చాపమునఁ గూర్చె నతి వాఁడి ♦ సాయకంబు॥ ౫౩

దనుజరక్తమ్ము నెకాని ♦ మనుజశోణి । తమ్ముఁ జవిగాంచియెఱుఁగని ♦ తమకమునను
దూరివెనోయనఁ గోరిలేజా ♦ రాజసుతుని । యురమునను జొచ్చి నెత్తురు ♦ ద్రావె నుగ్రశరము॥ ౫౪

అమరకరిదట్టికఅకులౌ ♦ నంగుళులును । శచియిడిపత్త్రచిహ్నములు ♦ రచితములగు
నమరదేవేంద్రుభుజమున ♦ నక్కుమార । విక్రముఁడు నాటెఁ దనపేర ♦ బాణములను॥ ౫౫

మఱి మయూరపుఁగఱులొప్పు ♦ శరము చేత । నింద్రుని మహాశనిధ్వజ ♦ మిలఁ గూలఁద్రోసె
నమరలక్ష్మి శిరోజము ♦ లట్టె యూడ్చి । నట్టు కోఁచి రఘుని పైని ♦ నలిగె వజ్రి॥ ౫౬

అప్పుడిరువురదరినున్న ♦ యసురదనుజ । సైనికులు పక్షుసంయుక్త ♦ సర్పములను
బోలి భయపెట్టెడు నధోర్ధ్వ ♦ ముఖశరముల । సంకులంబుగఁ బోరిరి ♦ జయముగోరి॥ ౫౭

ఎడతెగక యెంతగురిసిన ♦ నిషుచయంబుఁ । బ్రబలతేజోనివాసమౌ ♦ రఘుని నార్పఁ
జాలకుండెను శక్రుండు ♦ జలదమాత్ర । జనితమౌ నగ్నిఁ జల్లార్పఁ ♦ జాలనట్లు॥ ౫౮

చందనాంకితమణిబంధ ♦ మందుఁ గ్రాలి । నిర్మథనసింధుగంభీర ♦ నినద మొప్పు
నర్ధచంద్రాస్త్రమును రఘు ♦ వడరఁ జేసి । యా పురందరు శింజిని ♦ నట్టె త్రుంచె॥ ౫౯

చాపమటనుంచి శక్రుండు ♦ కోపగించి । ప్రబలుఁడౌ రిపుఁ ద్రుంప ♦ భావమున నెంచి
గిరులఱెక్కలఖండించు ♦ క్రీడమించు । చిత్రకళనిండు కైదువఁ ♦ జేతఁబట్టె॥ ౬౦

వక్షమది దాఁకి రఘువంత ♦ వసుధమీఁద । సైనికాశ్రులతోఁ బాటు ♦ దానుబడియె
నొక్కనిముసానదానిని ♦ లెక్కగొనక । సైనికులహర్షశబ్దంబు ♦ తో నెలేచె॥ ౬౧

తథాపి శస్త్రవ్యవహారనిష్ఠురే । విపక్షభావే చిరమస్య తస్థుషః
తుతోష వీర్యాతిశయేన వృత్రహా । పదం హి సర్వత్ర గుణైర్నిధీయతే॥ ౬౨

అసంగమద్రిష్వపి సారవత్తయా । న మే త్వదన్యేన విసోఢమాయుధం
అవేహి మాం ప్రీతమృతే తురంగమాత్ । కిమిచ్ఛసీతి స్ఫుటమాహ వాసవః॥ ౬౩

తతో నిషంగాదసమగ్రముద్ధృతం । సువర్ణపుంఖద్యుతిరంజితాంగులిం
నరేంద్రసూనుః ప్రతిసంహరన్నిషుం । ప్రియంవదః ప్రత్యవదత్సురేశ్వరం॥ ౬౪

అమోచ్యమశ్వం యది మన్యసే ప్రభో । తతః సమాప్తే విధినైవ కర్మణి
అజస్రదీక్షాప్రయతః స మద్గురుః । క్రతోరశేషేణ ఫలేన యుజ్యతాం॥ ౬౫

యథా చ వృత్తాంతమిమం సదోగతః । త్రిలోచనైకాంశతయా దురాసదః
తవైవ సందేశహరాద్విశాంపతిః । శృణోతి లోకేశ తథా విధీయతాం॥ ౬౬

తథేతి కామం ప్రతిశుశ్రువాన్రఘో । ర్యథాగతం మాతలిసారథిర్యయౌ
నృపస్య నాతిప్రమనాః సదోగృహం । సుదక్షిణాసూనురపి న్యవర్తత॥ ౬౭

తమభ్యనందత్ప్రథమం ప్రబోధితః । ప్రజేశ్వరః శాసనహారిణా హరేః
పరామృశన్హర్షజడేన పాణినా । తదీయమంగం కులిశవ్రణాంకితం॥ ౬౮

ఇతి క్షితీశో నవతిం నవాధికం । మహాక్రతూనాం మహనీయశాసనః
సమారురుక్షుర్దివమాయుషః క్షయే । తతాన సోపానపరంపరామివ॥ ౬౯

అథ స విషయవ్యావృత్తాత్మా యథావిధి సూనవే
　నృపతికకుదం దత్త్వా యూనే సితాతపవారణం
మునివనతరుచ్ఛాయాం దేవ్యా తయా సహ శిశ్రియే
　గలితవయసామిక్ష్వాకూణామిదం హి కులవ్రతం॥ ౭౦

ఇతి శ్రీరఘువంశే మహాకావ్యే కాళిదాసకృతౌ రఘురాజ్యాభిషేకో నామ తృతీయః సర్గః.

క్రూరశస్త్రాస్త్రములు మీఁదఁ ♦ గురిసికురిసి । పరుషతనుజూపి వైరియై ♦ పరఁగుచున్న
నా రఘుని తేజమునకు వృ♦త్రారి మెచ్చె । భవ్యగుణమండలికిఁ బూజ్య ♦ పదముగాదె॥ ౬౨

నిల్వలేదెవ్వరును దీన ♦ నీవు దక్క । నద్రులందును జెడదు నా ♦ యాయుధంబు
తురగమును గాక కోరు మే♦వరము నైన । నంచు స్పష్టము గాఁ బల్కె ♦ నమరవిభుఁడు॥ ౬౩

హేమపుంఖద్యుతులు వేళ్ల ♦ కింపు నింపఁ । దనదు పొదినుండి తీయఁ జూ♦డిన శరంబు
మరలిచి నరేంద్రపుత్రుఁడు ♦ మహితయశుఁడు । ప్రియము పల్కెడు వజ్రికి ♦ వినిచె నిట్లు॥ ౬౪

హయము వదలంగఁ గాదేని ♦ యమరవర్య । నిత్యదీక్షాపరుఁడను ♦ నిర్మలాత్ముఁ
డైన మద్గురునకు నిమ్మ ♦ యాగమెల్లఁ । బూర్ణవిధిఁ జేసినట్టియా ♦ పుణ్యఫలము॥ ౬౫

సదసి గృహవర్తి నృపతి యీ♦శానమూర్తి । యతనిఁ జేరంగ నొరుల శ♦క్యంబు గాదు
ఈ సువార్తను బంపు లో♦కేశ నీవె । దూతచే నాతఁ డాలించు ♦ రీతి ననిన॥ ౬౬

దానికొని వచ్చిన ♦ దారిఁబట్టి । మాతలిని సారథిఁ గొన్న ♦ మాన్యుఁ డరిగె
మరలెను సుదక్షిణాసుతుఁ♦డాత్మజనకు । యజ్ఞశాలను గూర్చి ప్ర♦హర్ష విరతి॥ ౬౭

ముందె యింద్రునిదూతచేఁ ♦ జందమెల్ల । నెఱిఁగియుంటను నందను ♦ నెలమిఁ జూచి
జడిమ హర్షానఁ గొన్న హ♦స్తంబుచేత । తనయుకులిశవ్రణాంకిత ♦ తనువు నిమిరె॥ ౬౮

ఆయువంతంబు నొందిన ♦ యపుడు తనకు । స్వర్గమెక్కఁగ సోపాన ♦ పంక్తిగాఁగఁ
తొంబదికిమీఁదఁ దొమ్మిది ♦ తురగమేధ । ములను మహనీయశాసనుఁ♦డిలనొనర్చె॥ ౬౯

శార్దూలము.

ఆతం డంత జితాత్ముఁడై తనయు న♦త్యానందసంవర్ధనున్
శ్వేతచ్ఛత్రముతోడ రాజ్యరమకున్ ♦ జెల్వొందఁ గాఁగూర్చి సు
ప్రీతిన్ బత్ని సుదక్షిణం గలసి సే♦వించెన్ వనిన్ వృద్ధుఁడై
యాతీరే గద రాజులెల్లరకు నీ♦యిక్ష్వాకువంశంబునన్॥ ౭౦

గద్య.

ఇది శ్రీపరమేశ్వరకరుణాకలిత లలితకవితాకలిత శ్రీరామలక్ష్మాంబా
బుచ్చివేంకయామాత్యతనూజాత సకలసజ్జనవిధేయ ఆదిపూడి
సోమనాధనామధేయప్రణీతంబయిన యాంధ్రరఘువం
శంబునందు రఘురాజ్యాభిషేకమను తృతీయా
శ్వాసము సంపూర్ణము.

శ్రీ

రఘువంశమ్

చతుర్థః సర్గః

సరాజ్యం గురుణాదత్తం । ప్రతిపద్యాధికం బభౌ
దినాంతేనిహితం తేజః । సవిత్రేవ హుతాశనః ॥ ౧

దిలీపానంతరం రాజ్యే । తం నిశమ్య ప్రతిష్ఠితమ్
పూర్వం ప్రధూమితో రాజ్ఞాం । హృదయేగ్నిరివోత్థితః ॥ ౨

పురుహూత ధ్వజస్యేవ । తస్యోన్నయన పంక్తయః
నవాభ్యుత్థాన దర్శిన్యో । ననందుః సప్రజాః ప్రజాః ॥ ౩

సమమేవ సమాక్రాంతం । ద్వయం ద్విరదగామినా
తేనసింహాసనం పిత్ర్య । మఖిలం చారిమండలం ॥ ౪

ఛాయామండల లక్ష్యేణ । తమదృశ్యాకిల స్వయం
పద్మా పద్మాతపత్రేణ । భేజేసామ్రాజ్య దీక్షితం ॥ ౫

పరికల్పిత సాన్నిధ్యా । కాలే కాలేచవందిషు
స్తుత్యం స్తుతిభిరర్థ్యాభి । రుపతస్థే సరస్వతీ ॥ ౬

మనుప్రభృతిభిర్మాన్యై । ర్భుక్తా యద్యపిరాజభిః
తథాప్యనన్యపూర్వేవ । తస్మిన్నాసీ ద్వసుంధరా ॥ ౭

సహిసర్వస్య లోకస్య । యుక్తదండతయా మనః
ఆదదేనాతి శీతోష్ణో । నభస్వానివ దక్షిణః ॥ ౮

మందోత్కంఠాః కృతాస్తేన । గుణాధికతయా గురౌ
ఫలేన సహకారస్య । పుష్పోద్గమ ఇవప్రజాః ॥ ౯

శ్రీ

రఘువంశము.

చతుర్థాశ్వాసము.

అగ్ని రవిదీప్తిఁ బడసి ది♦నాంతమందు । నంతకంతకుఁ బ్రబలమై ♦ యలరునట్లు
జనకుఁ డొసఁగినపూర్వరా♦జ్యంబుదాల్చి । యంతకంతకుఁ బ్రబలుఁడై ♦ యలరెరఘువు ॥ ౧

ఆదిలీపు ననంతర ♦ మాప్రభుత్వ । మందు రఘువు ప్రతిష్ఠితుఁ ♦ డగుటఁ దెలిసి
రాజులమనంబులను మున్నె ♦ రాజుచున్న । మత్సరాగ్ని మహోద్ధతి ♦ మండఁ జొచ్చె ॥ ౨

ఇంద్రకేతూదయంబున ♦ కట్లు ప్రజలు । దృష్టిపఱతురో యట్టులే ♦ యెల్లవారు
భూమిపతి రఘు నూతనా♦భ్యుదయమునకు । దృష్టిపఱచుచునుండిరి ♦ హృష్టమతిని ॥ ౩

ఏకసమయాన నాతఁ డి♦భేంద్రగామి । యాక్రమించెను రెండు మ♦హాద్భుతముగ
నందొకటి పైతృకంబు సిం♦హాసనంబు । మఱియొకటిచూడ నఖిలారి ♦ మండలంబు ॥ ౪

అమలసామ్రాజ్యదీక్షితుఁ ♦ డైన రఘుని ♦ నెవరుగానని తెఱఁగున ♦ నెలమిఁ దానె
పద్మపద్మాతపత్రంబుఁ ♦ బట్టి కొలిచె ♦ నతనిఛాయయె సాక్షి యీ♦యంశమునకు ॥ ౫

ఆసర్వతివందుల ♦ యందు నిలిచి । సార్థకములైననుతులను ♦ సలుపుచుండి
స్తోత్రముల కర్హుఁడైన యా ♦ సుగుణనిధిని । మించుభక్తిని నెప్డుసే♦వించుచుండె ॥ ౬

మనువు మొదలుగ నెందఱో ♦ మానధనులు । మనుజనాథులు మున్ను ద♦న్ననుభవించి
చనినవసుమతి రఘుని రా♦జ్యంబునందుఁ । బరులఁ దన్నంటియెఱుఁగని ♦ పగిది మెఱసె ॥ ౭

ఉచితదండనమొసఁగు నా♦యుర్విధవుఁడు । యుక్తశీతోష్ణములచేత ♦ నొప్పుమీఱి
దక్షిణమునుండి వీచు వా♦తమ్ముకరణి । నెల్లవారికి నెంతయు ♦ హృద్యుఁడయ్యె ॥ ౮

తనయుఁడు రఘుండు గుణములఁ ♦ దండ్రిమీఱఁ । దగ్గెఁగుతుకంబు ప్రజలకుఁ ♦ దండ్రియందు
మావిపండును గాంచిన ♦ మావిపూఁత।లోని యుత్కంఠ తఱుగదే ♦ లోకులకును ॥ ౯

నయవిద్భిర్నవే రాజ్ఞి । సదసచ్చోపదర్శితం
పూర్వ ఏవాభవత్పక్ష । స్తస్మిన్నాభవదుత్తరః॥ ౧౦

పంచానామపి భూతానా । ముత్కర్షం పుపుషుర్గుణాః
నవే తస్మిన్ మహీపాలే । సర్వం నవమివాభవత్॥ ౧౧

యథా ప్రహ్లాదనాచ్చంద్రః । ప్రతాపా త్తపనో యథా
తథైవ సోఽభూదన్వర్థో । రాజా ప్రకృతి రంజనాత్॥ ౧౨

కామం కర్ణాంత విశ్రాంతే । విశాలే తస్య లోచనే
చక్షుష్మత్తాతు శాస్త్రేణ । సూక్ష్మకార్యార్థ దర్శినా॥ ౧౩

లబ్ధప్రశమనస్వస్థ । మథైనం సముపస్థితా
పార్థివ శ్రీర్ద్వితీయేవ । శరత్పంకజలక్షణా॥ ౧౪

నిర్వృష్టి లఘుభిర్మేఘై । ర్ముక్త వర్త్మా సుదుఃసహః
ప్రతాపస్తస్య భానోశ్చ । యుగపద్వ్యానశే దిశః॥ ౧౫

వార్షికం సంజహారేంద్రో । ధనుర్జైత్రం రఘుర్దధౌ
ప్రజార్థ సాధనే తౌ హి । పర్యాయోద్యత కార్ముకౌ॥ ౧౬

పుండరీకాతపత్రస్తం । వికసత్కాశ చామరః
ఋతుర్విడంబయామాస । నపునః ప్రాపతచ్ఛ్రియం॥ ౧౭

ప్రసాదసుముఖే తస్మిం । శ్చంద్రే చ విశదప్రభే
తదా చక్షుష్మతాం ప్రీతి । రాసీత్సమరసా ద్వయోః॥ ౧౮

హంస శ్రేణిషు తారాసు । కుముద్వత్సుచ వారిషు
విభూతయ స్తదీయానాం । పర్యస్తా యశసామివ॥ ౧౯

ఇక్షుచ్ఛాయ నిషాదిన్య । స్తస్య గోప్తు ర్గుణోదయం
ఆకుమారకథోద్ఘాతం । శాలిగోప్యో జగుర్యశః॥ ౨౦

ప్రససాదో దయాదంభః । కుంభయోనే ర్మహౌజసః
రఘో రభిభవాశంకి । చక్షుభే ద్విషతాం మనః॥ ౨౧

మదోదగ్రాః కకుద్మంతః । సరితాం కూలముద్రుజాః
లీలాఖేల మనుప్రాపు । ర్మహోక్షా స్తస్య విక్రమం॥ ౨౨

నీతికోవిదులా నూత్న ♦ నృపునియెడను । సదసదాత్మక యొద్దప్ర♦శంస సేయఁ
బ్రథమము గ్రహించె సత్పక్ష ♦ రాజమంచు । రెండవది వీడె నతఁడు ని♦కృష్టమంచు॥ ౧౦

భూవిభుఁడు క్రొత్తవాఁడౌట ♦ భూమియందు । నన్నియును గ్రొత్తభావంబె ♦ యావహించె
భూమి మొదలగు నా పంచ♦భూతములకు । నతిశయంబగు గంధాదు ♦ లమరఁ జొచ్చె॥

చంద్రుఁ డాహ్లాదకరుఁడౌటఁ ♦ జంద్రపదము । తపనుఁడు ప్రతాపియౌటను ♦ దపనపదము
సార్థమాగతిఁ బ్రకృతిరం♦జనము వలన । రఘునికిన్ సార్థకంబయ్యె ♦ రాజపదము॥ ౧౨

అతఁడు కర్ణాంత విశ్రాంత ♦ మై చెలంగు । వెడఁద కన్నులు గల భూమి♦విభుఁ డయ్యు
సూక్ష్మకార్యార్థములనెల్లఁ ♦ జూపునట్టి । శాస్త్రమను కన్నుచేతనే ♦ సతముఁ జూచు॥

సర్వము సురక్షితము సేసి ♦ జనవిభుండు । నెమ్మదిగనుండ నరుదెంచె ♦ నృపుని రాజ్య
రమకుఁ దోడుగ వచ్చిన ♦ రమయనంగ ♦ సరసిజానందమగు శర♦త్సమయ మపుడు॥ ౧౪

నీరములు వోయి తేలెడు ♦ నీరదములు । తొలఁగఁగా దుస్సహుండయి ♦ తోఁచు నినుని
ధరణీంద్రుని రఘుని ప్ర♦తాపమున్ను । నొక్కమాఱుగ వ్యాపించె ♦ దిక్కులందు॥ ౧౫

వానకై కొన్న ధనువును ♦ వజ్రివీడ । గెలుపుకై చాపమును బట్టెఁ ♦ గేల నృపతి
ప్రజల కర్థంబు గూర్చెడు ♦ పనులకొఱకె । క్రమముగా వారు దాల్చిరి ♦ కార్ముకముల॥

పుండరీకాతపత్రింపుఁ ♦ బోలుపుఁ గన్నఁ । గాశచామరముల నువి♦కాస మున్న
యానృపుని బోల నెంత యా♦యత్తమైన । నాప్రకాశంబు నాఋతు ♦ వందదయ్యె॥ ౧౭

అపుడు కనులున్నవారల ♦ కందఱకును । సమముగా హర్షమిడినవి ♦ జగతి రెండె
యతిప్రసన్నత నొప్పెడు ♦ నతని మోము । చారుచంద్రికలను జల్లు ♦ చందమామ॥ ౧౮

పరమరాళ మనోహర ♦ పంక్తులందుఁ । దారలందుఁ గుముద్వతీ♦వారియందుఁ
బ్రభువతంసుని సత్కీర్తి ♦ వైభవములు । భవ్యముగఁ బ్రసరించిన ♦ పగిదిఁ దోఁచె॥ ౧౯

శాలిసస్యమ్ములను గాచు ♦ సతులు గూడి । చెఱకుఁదోఁటల నీడల ♦ దరిని నిలిచి
బాల్యమున నుండి పరఁగిన ♦ భవ్యయశుని । గురుగుణోదయమును బాడి ♦ కొనిరి చెలఁగి॥ ౨౦

అయ్యగస్త్యోదయంబున ♦ నన్ని కడల । సలిలములు శుభ్రతరములై ♦ చెలఁగఁ జొచ్చె
నురుపరాక్రముఁడా రఘు ♦ వుదయమంద । ఖలరిపుల చిత్తములు భీతిఁ♦గలఁగఁ జొచ్చె॥ ౨౧

గొప్పమూపురములతోడ ♦ నొప్పమీఱి । మదముచే మించు వృషభముల్ ♦ నదుల దరుల
సలుపు తమ కేళియందు నా ♦ సార్వభౌము । ననుపమపరాక్రమక్రమ ♦ మనుకరించె॥ ౨౨

ప్రసవైః సప్తపర్ణానాం । మదగంధిభిరాహతాః
అసూయయేవ తన్నాగాః । సప్తధైవ ప్రసుస్రువుః॥ ౨౩

సరితః కుర్వతీ గాధాః । పథశ్చాశ్యానకర్దమాన్
యాత్రాయై చోదయామాస । తం శక్తేః ప్రథమం శరత్॥ ౨౪

తస్మై సమ్యగ్ఘుతో వహ్ని । ర్వాజినీరాజనావిధౌ
ప్రదక్షిణార్చి ర్వ్యాజేన । హస్తేనేవ జయం దదౌ॥ ౨౫

స గుప్తమూలప్రత్యంతః । శుద్ధపార్ష్ణి రయాన్వితః
షడ్విధం బలమాదాయ । ప్రతస్థే దిగ్జిగీషయా॥ ౨౬

అవాకిరన్ వయోవృద్ధా । స్తం లాజైః పౌరయోషితః
పృషతైర్మందరోద్ధూతైః । క్షీరోర్మయ ఇవాచ్యుతం॥ ౨౭

స యయౌ ప్రథమం ప్రాచీం । తుల్యః ప్రాచీనబర్హిషా
అహితా ననిలోద్ధూతై । స్తర్జయన్నివ కేతుభిః॥ ౨౮

రజోభిః స్యందనోద్ధూతై । ర్గజైశ్చ ఘనసన్నిభైః
భువస్తల మివ వ్యోమ । కుర్వన్ వ్యోమేవ భూతలం॥ ౨౯

ప్రతాపో౽గ్రే తతః శబ్దః । పరాగ స్తదనంతరం
యయౌ పశ్చాద్రథాదీతి । చతుఃస్కంధేవ సా చమూః॥ ౩౦

మరుపృష్ఠా న్యుదంభాంసి । నావ్యాః సుప్రతరా నదీః
విపినాని ప్రకాశాని । శక్తిమత్త్వాచ్చకార సః॥ ౩౧

స సేనాం మహతీం కర్షన్ । పూర్వసాగరగామినీం
బభౌ హరజటాభ్రష్టాం । గంగామివ భగీరథః॥ ౩౨

త్యాజితైః ఫలముత్ఖాతై । ర్భగ్నైశ్చ బహుధా నృపైః
తస్యాసీ దుల్బణో మార్గః । పాదపైరివ దంతినః॥ ౩౩

పౌరస్త్యా నేవమాక్రామం । స్తాం స్తాంజనపదాన్ జయీ
ప్రాప తాలీవనశ్యామ । ముపకంఠం మహోదధేః॥ ౩౪

అనమ్రాణాం సముద్ధర్తు । స్తస్మా త్సింధురయాదివ
ఆత్మా సంరక్షితః సుహ్మై । ర్వృత్తి మాశ్రిత్య వైతసీం॥ ౩౫

చారుమదగంధమీనెడు ♦ సప్తపర్ణ । పాదపసుమాళి కోర్వని ♦ పగిదిఁ దోఁప
నా మహీధవు సమదగజాళి గార్చె । దానధారలు సప్త రంధ్రములనుండి॥ ౨౩

దాఁటుటకునర్హముగ నదుల ♦ దనరఁజేసి । యడుసు లేనట్లు పథముల ♦ నలరఁజేసి
తచ్ఛరత్కాలమాతని ♦ దండయాత్ర । కరుగఁ బురికొల్పె నతఁ డుత్సహించునట్లు॥ ౨౪

వాజి నీరాజనంబని ♦ పరఁగువిధిని । వహ్ని వేల్పంగఁబడి కుడివైపు దిరిగి
హస్తమనఁ నొప్పు జ్వాలతో ♦ నవనిపతికి । సకల సద్గుణజలధికి ♦ జయము నొసంగె॥ ౨౫

ప్రాంతదుర్గమ్ములను బురి ♦ భద్రపఱచి । వెన్ను గాపాడనిడి షడ్విధబలమ్ము
నెమ్మిఁ గొల్వంగ దిగ్విజ ♦ యమ్ము వెడలె । మంగళోదగ్రుఁడా నృప ♦ పుంగవుండు॥ ౨౬

కన్యపుం గొండచేతఁ బాల్ కడలిఁ జిలుకఁ । బాలతుంపర హరి కప్పఁ ♦ బడిన యట్లు
పౌరవృద్ధాంగనలు చల్లు ♦ భవ్యలాజ । తతులచేఁ గప్పఁబడియె నా ♦ క్షితిపమౌళి॥ ౨౭

ఇంద్రసముఁడగు నాధర ♦ ణీశ్వరుండు । దరలెఁ దొలుదొల్తఁ దూర్పుకై ♦ ధ్వజపటమ్ము
లఖిలశత్రుకోటులకు గుండె ♦ లదరునట్లు । లనిలనిర్ధూతమై యల్ల ♦ లాడుచుండ॥ ౨౮

రథగమనవేగమున లేచు ♦ రజముచేత । వ్యోమతలమును మార్చెను ♦ భూమిగాను
గాఢమేఘమ్ములను బోలు ♦ కరులచేత । భూమితలమును మార్చెను ♦ వ్యోమముగను॥

విక్రమము దారిచూపఁగా ♦ వెంటనరిగె । శబ్దములు వానివెంటను ♦ జనె పరాగ
మంత్య జతురంగబలము వెన్నంటి వెడలె । నాల్గు వ్యూహమ్ములనుబోలి ♦ నడిచె నిట్లు॥ ౩౦

నీరపూరముఁ గొల్పె నెడారులందు । వరపథమ్ములు వెలయించె ♦ వనములందు
నావలను దాఁట యోగ్యమౌ ♦ నదులయందు । సులభసాధనములఁ గూర్చె ♦ సుబలుఁడతఁడు॥

పూర్వసాగరమును గూర్చి ♦ పోవుచుండు । నమ్మహాసేన వడిపెద్ద ♦ నారఘుండు
హరజటాజూటమును వీడి ♦ యరుగుచుండు । గంగనడుపు భగీరథు ♦ కరణి నుండె॥ ౩౨

భగ్ననిర్మూలగతఫల ♦ బహునృపాల । వితతియుక్తమైన యాత్రని ♦ విశదపథము
భగ్ననిర్మూల గతఫల ♦ పాదపముల । గములు గలిగిన దంతిమా ♦ ర్గమును బోలె॥ ౩౩

విజయశీలుఁడు పూర్వ ది ♦ గ్విజయయాత్ర । వెడలి యయ్యయి దేశముల్ ♦ గడచి యిట్లు
చాపతాళీవనాళిచే ♦ శ్యామలమయి । కాంచెడు మహార్ణవంబు తీ ♦ రమ్మునందేరె॥ ౩౪

నమ్రతను జూపకుండెడు ♦ నరపతులను । జేరి నిర్మూలమొనరించు ♦ నారఘునక
సింధువేగమునఁ బ్రబ్బలి ♦ శిరము వాల్చు । పగిది నతులయి సుంహులు ♦ బ్రదికిరనిరి॥

వంగానుత్ఖాయ తరసా । నేతా నౌసాధనోద్యతాన్
నిచఖాన జయస్తంభాన్ । గంగాస్రోతోంతరేషు సః॥ ౩౬

ఆపాదపద్మప్రణతాః । కలమా ఇవ తే రఘుం
ఫలైః సంవర్ధయామాసు । రుత్ఖాతప్రతిరోపితాః॥ ౩౭

స తీర్త్వా కపిశాం సైన్యై । ర్బద్ధద్విరదసేతుభిః
ఉత్కలాదర్శితపథః । కలింగాభిముఖో యయౌ॥ ౩౮

స ప్రతాపం మహేంద్రస్య । మూర్ధ్ని తీక్ష్ణం న్యవేశయత్
అంకుశం ద్విరదస్యేవ । యంతా గంభీరవేదినః॥ ౩౯

ప్రతిజగ్రాహ కాలింగ । స్తమస్త్రై ర్గజసాధనః
పక్షచ్ఛేదోద్యతం శక్రం । శిలావర్షీవ పర్వతః॥ ౪౦

ద్విషాం విషహ్య కాకుత్స్థ । స్తత్ర నారాచదుర్దినం
సన్మంగళస్నాత ఇవ । ప్రతిపేదే జయశ్రియం॥ ౪౧

తాంబూలీనాం దళై స్తత్ర । రచితాపానభూమయః
నారికేళాసవం యోధాః । శాత్రవం చ పపుర్యశః॥ ౪౨

గృహీతప్రతిముక్తస్య । స ధర్మవిజయీ నృపః
శ్రియం మహేంద్రనాథస్య । జహార న తు మేదినీం॥ ౪౩

తతో వేలాతటేనైవ । ఫలవత్పూగమాలినా
అగస్త్యాచరితామాశా । మనాశాస్యజయో యయౌ॥ ౪౪

స సైన్యపరిభోగేన । గజదానసుగంధినా
కావేరీం సరితాంపత్యుః । శంకనీయామివాకరోత్॥ ౪౫

బలై రధ్యుషితా స్తస్య । విజిగీషో ర్గతాధ్వనః
మారీచోద్భ్రాంతహారీతా । మలయాద్రే రుపత్యకాః॥ ౪౬

ససంజురశ్వక్షుణ్ణానా । మేలానా ముత్పతిష్ణవః
తుల్యగంధిషు మత్తేభ । కటేషు ఫలరేణవః॥ ౪౭

భోగివేష్టనమార్గేషు । చందనానాం సమర్పితం
నాస్రసత్కరిణాం గ్రైవం । త్రిపదీచ్ఛేదినామపి॥ ౪౮

నావలనుగూర్చి తాఁకి స♦న్నద్ధులైన । వంగదేశస్థులను గెల్చి ♦ తుంగశక్తి
నతఁడు గంగామహాప్రవా♦హాంతరమున । నొప్పభువిని జయస్తంభ ♦ మొకటినాటె॥ ౩౬

పాతులగలింపఁబడి మఱి ♦ పాతఁబడినఁ । గలమసస్యంబు ఫలమిచ్చు ♦ కరణిమరలఁ
దమ యథాస్థానముల నిల్పఁ ♦ దనరునృపులు । ప్రభుని కాళ్ళకు మ్రొక్కి క♦ప్పములనిడిరి॥ ౩౭

ద్విరదతతినైన వింతవం♦తెనల మీఁదఁ । గపిశయనునది దాఁటి యు♦త్కలులు చూపు
మార్గమున నాకళింగ భూ♦మండలమును । గూర్చి సేనలతోఁ జనెఁ ♦ జేర్చి రఘువు॥ ౩౮

అమ్మహేంద్రుని యుత్త♦మాంగమ్మునందుఁ । దనదు దుస్సహమైన ప్ర♦తాపముని చె
వెరవరి నియంతగంభీర ♦ వేదియగుడు । నిభముతలమీఁద నంకుశం ♦ బిడెడుమాడ్కి॥ ౩౯

తుంగగజసైన్యయుతుఁడు క♦ళింగవిభుఁడు । ప్రతిఘటించుచు నిలిచె న♦స్త్రములచేత
బక్షములఁ గొట్టవచ్చిన ♦ వజ్రిమీఁద । శిలలఁగురియుచు నిలుచునా ♦ శిఖరివోలె॥ ౪౦

శత్రు నారాచవర్షంబు ♦ శాంతినోర్చి । యక్కకుత్స్థకులుండు మ♦హాద్రిధీరుఁ
డంతఁ జయలక్ష్మిఁ జేకొనె ♦ నంతమందు । మంగళస్నాతవలె నృప♦పుంగవుండు॥ ౪౧

తమతమకుఁ గల్పితములైన ♦ స్థలములందుఁ । దమలపాకులనైన పా♦త్రములయందు
నారికేళాసవముదాల్చి ♦ వీరులెల్ల । దాయల యశంబుతోఁబాటు ♦ ద్రావిరపుడు॥ ౪౨

ధర్మమునెగోరి జయమున ♦ దాల్చునృపతి । యంతఁ దాఁబట్టివిడిచిన ♦ యమ్మహేంద్ర
నాథునుండి కరమ్ము ధ♦నమ్ముగొనియెఁ । గాని మేదిని నావంత ♦ యేని గొనఁడు॥ ౪౩

అంత ఫలయుత పూగవృ♦క్షాళితోడఁ । గ్రాలు వేలాతటంబున ♦ క్ష్మావరుండు
దరలె నాకుంభజన్ముని ♦ దారివట్టి । యంతరాయంబు జయపథ ♦ మంటనట్లు॥ ౪౪

రఘువు నదులకుఁ బతియయి ♦ క్రాలునట్టి । వారిధికిఁ గొల్పెశంక కా♦వేరియందు
మించిసేనలు దానిభో♦గించునపుడు । దానగంధంబు దానిని ♦ దాఁకుకతన॥ ౪౫

అతఁడు దిగ్విజయముగోరి ♦ యతులసేన । గొని చనుచునిట్లు మిరియంపు ♦ వనులనెగయు
పనుపుపిట్టల చేతను ♦ భవ్యమైన । మలయగిరిచెంత విడిసె ను♦త్కలికతోడ॥ ౪౬

అశ్వరింఖాసముద్ధూత ♦ మగుచు లేచి । యలరుచుండెడు నేలాఫ♦లాళిరజము
తనసుగంధాన కెనయయి ♦ తనరుచుండు । గంధగజమదగండ భా♦గములనంటె॥ ౪౭

ద్విరదములు కాళ్ళసంకెళ్లఁ♦ద్రెంచుకొనియు । సర్పములు చుట్టుకొనుటచేఁ♦జందనంపుఁ
జెట్టులను గల్గు జాడలఁ ♦ గట్టఁబడిన । కంఠబంధమ్ము జాఱిపోలేఁ ♦ గాంచనయ్యె॥ ౪౮

దిశిమందాయతే తేజో । దక్షిణస్యాం రవేరపి
తస్యామేవరఘోః పాండ్యాః । ప్రతాపం నవిషేహిరే। ౪౯

తామ్రపర్ణీ సమేతస్య । । ముక్తాసారం మహోదధేః
తేనిపత్య దదుస్తస్మై । యశః స్వమివ సంచితం॥ ౫౦

సనిర్విశ్య యథాకామం । తటేష్వాలీనచందనౌ
స్తనావివదిశస్తస్యాః । శైలౌ మలయదుర్దురౌ॥ ౫౧

అసహ్య విక్రమః సహ్యం । దూరాన్ముక్త ముదన్వతా
నితంబమివ మేదిన్యాః । స్రస్తాం శుకమలంఘయత్॥ ౫౨

తస్యానీకైర్విసర్పద్భి । రపరాంత జయోద్యతైః
రామాస్త్రోత్సారితోప్యాసీత్ । సహ్యలగ్న ఇవార్ణవః॥ ౫౩

భయోత్సృష్ట విభూషాణాం । తేనకేరళ యోషితాం
అలకేషుచమూరేణు । శ్చూర్ణ ప్రతినిధీ కృతః॥ ౫౪

మురలామారుతోద్ధూత । మగమత్కైతకం రజః
తద్యోధవారబాణానా । మయత్న పటవాసతాం॥ ౫౫

అభ్యభూయత వాహానాం । చరతాంగాత్రశింజితైః
వర్మభిః పవనోద్ధూత । రాజతాళీ వనధ్వనిః॥ ౫౬

ఖర్జూరీ స్కంధనద్ధానాం । మదోద్గార సుగంధిషు
కటేషు కరిణాంపేతుః । పున్నాగేభ్యః శిలీముఖాః॥ ౫౭

అవకాశం కిలోదన్వాన్ । రామాయాభ్యర్థితో దదౌ
అపరాంత మహీపాల । వ్యాజేన రఘవేకరం॥ ౫౮

మత్తేభ రదనోత్కీర్ణ । వ్యక్త విక్రమ లక్షణం
త్రికూటమేవ తత్రోచ్చై । ర్జయస్తంభం చకారసః॥ ౫౯

పారసీకాంస్తతోజేతుం । ప్రతస్థే స్థలవర్త్మనా
ఇంద్రియాఖ్యానివరిపూన్ । స్తత్త్వజ్ఞానేన సంయమీ॥ ౬౦

యవనీముఖ పద్మానాం । సేహే మధుమదం నసః
బాలాతపమివాబ్జానా । మకాల జలదోదయః॥ ౬౧

తెల్లమేగద దక్షిణ ♦ దిక్కునరిదుఁ । దరణికినిగూడఁ దేజంబు ♦ తగ్గుమంట
కాని యచ్చటిపాండ్యులు ♦ ఘనుని రఘుని । యుగ్రతేజంబు నోర్వఁగా ♦ నోపరైరి॥

వారలాతామ్రపర్ణితో ♦ వఱలుచుండు । సాగరమునుండి కొన్నట్టి ♦ సారచారు
మౌక్తికావళి రఘునృప ♦ మౌళికిడిరి । సంచితంబైన కీర్తి నొ♦సంగినట్లు॥ ౫౦

అతఁ డాదిశయను కాంత ♦ కందమగుచుఁ । దటులఁ జందనమునుగూడి ♦ స్తనములట్లు
వరలుచుండెడు మలయదు♦ర్దురము లనెడు । గిరులఁదగు సౌఖ్యములఁదేలి ♦ తరలితరలి॥

సాగరమునుండి దూరమై ♦ క్ష్మారమణికిఁ । జీరతొలఁగిన యక్కటి ♦ సీమయనఁగఁ
గ్రాలుచుండెడు సహ్యప♦ర్వతముదాఁటె । వినుతశీలుఁడు దుస్సహ ♦ విక్రముండు॥ ౫౨

అపర దిగ్జయమునుగోరి ♦ యరుగునతని । వెంటఁజనుసేన సహ్యాద్రి ♦ నంటియుండఁ
బరశురాముని శరహతిఁ ♦ బాటికూడ । నగ్గిరిని నద్ధియంటి యు♦న్నట్లతోఁచె॥ ౫౩

భయముచే భూషణమ్ములఁ ♦ బాఱవైచి । నట్టి కేరళయువతుల ♦ యలకలందుఁ
జౌరు కుంకుమచూర్ణ ప్ర♦చారమునకు । మాఱుసైనిక రేణు సం♦హార మొదవె॥ ౫౪

అతనిభటకంచుకాళి క♦యత్నముగను । బరిమళముగొల్పుభటుఁడయ్యె ♦ మరుళయనెడు
నదినిబుట్టెడుగాలిచేఁ ♦ బొదలుచుండి । మోదమిడునట్టి కేతకీ ♦ పుష్పరజము॥ ౫౫

వర్మములుదాల్చివఱలెడు ♦ వాహనముల । గాత్రములనుండి వెడలు వి♦చిత్రరవము
గాలిచేరాజతాళీ వ♦నాళినుండి । వచ్చుశబ్దమ్మునకుఁ దల♦వంపుఁగొలిపె॥ ౫౬

కరులుఖర్జూరతరులకుఁ ♦ గట్టియుండ । మానిపున్నాగసుమముల ♦ మధుపచయము
కరముమదసౌరభంబునఁ ♦ గ్రాలుచుండు । వానిగండస్థలంబుల ♦ వ్రాలెఁదమిని॥ ౫౭

తన్నుయాచింపయాచింప ♦ దయఁదలంచి । జామదగ్న్యకి నొకయింత ♦ స్థలమొసంగెఁ
బడమటినృపాలురనుమిషఁ ♦ బరమభక్తిఁ । గప్పమొసఁగెను రఘునకు ♦ నప్పయోధి॥ ౫౮

మదగజేంద్రాళికొమ్ముల ♦ మలిచినట్టి । విక్రమక్రమచిహ్నాలు ♦ వెలయుకతనఁ
దత్త్రికూటంబె తనజయ ♦ స్తంభముగను । వఱలఁజేసెను రఘు ధరా♦వల్లభుండు॥ ౫౯

పారసీకులనోర్వంగఁ ♦ బార్థివుండు । వెడలెభూమార్గమునవంత ♦ శక్రమించి
సంయమీంద్రుఁడు తత్త్వ వి♦జ్ఞానమునను । విషయరిపులను నిర్జింప ♦ వెడలునట్లు॥ ౬౦

యవనకాంతాముఖాబ్జము ♦ లందుఁగలుగు । మధుమదముఁజూడనోర్వఁడా♦మనుజవిభుఁడు
అయ్యకాలపునీరద ♦ మింటిబాల । తపదయమునూర్యాతపముగాంచ ♦ నోర్వనట్లు॥ ౬౧

సంగ్రామ స్తుములస్తస్య । పాశ్చాత్త్యైరశ్వ సాధనైః
శార్ఙ్గకూజిత విజ్ఞేయ । ప్రతియోధే రజస్యభూత్॥ ౬౨

భల్లాప వర్జితైస్తేషాం । శిరోభిః శ్మశ్రులైర్మహీం
తస్తార సరఘావ్యాప్తైః । సక్షౌద్ర పటలైరివ॥ ౬౩

అపనీత శిరస్త్రాణాః । శేషాస్తం శరణం యయుః
ప్రణిపాత ప్రతీకారః । సంరంభోహి మహాత్మనాం॥ ౬౪

వినయంతే స్మతద్యోధా । మధుభిర్విజయ శ్రమం
ఆస్తీర్ణజిన రత్నాసు । ద్రాక్షావలయ భూమిషు॥ ౬౫

తతః ప్రతస్థే కౌబేరీం । భాస్వానివ రఘుర్దిశం
శరైరుస్రైరివోదీచ్యా । నుద్ధరిష్యన్ రసానివ॥ ౬౬

వినీతాధ్వశ్రమాస్తస్య । సింధుతీర విచేష్టనైః
దుధువుర్వాజినః స్కంధాం । ల్లగ్న కుంకుమ కేసరాన్॥ ౬౭

తత్రహూణావరోధానాం । భర్తృషు వ్యక్తవిక్రమం
కపోలపాటలాదేశి । బభూవ రఘుచేష్టితం॥ ౬౮

కాంభోజాః సమరే సోఢుం । తస్యవీర్య మనీశ్వరాః
గజాలాన పరిక్లిష్టైః । రక్షోటైః సార్థమానతాః॥ ౬౯

తేషాంసదశ్వ భూయిష్ఠా । స్తుంగద్రవిణ రాశయః
ఉపదావివిశుః శశ్వ । న్నోత్సేకాః కోసలేశ్వరం॥ ౭౦

తతో గౌరీగురుం శైల । మారురోహాశ్వసాధనః
వర్ధయన్నివతత్కూటా । నుద్ధూతైర్ధాతు రేణుభిః॥ ౭౧

శశంస తుల్య సత్త్వానాం । సైన్యఘోషేప్య సంభ్రమం
గుహాశయానాం సింహానాం । పరివృత్త్యావ లోకితం॥ ౭౨

భూర్జేషుమర్మరీ భూతాః । కీచకధ్వని హేతవః
గంగా శీకరిణోమార్గే । మరుతస్తం నిషేవిరే॥ ౭౩

విశశ్రముర్నమేరూణాం । ఛాయాస్వధ్యాస్య సైనికాః
దృషదో వాసితోత్సంగా । నిషణ్ణ మృగనాభిభిః॥ ౭౪

వాజియుతమైనపాశ్చాత్త్య ♦ బలముతోడ । రఘునకొదవెను ఘోర సం♦గ్రామమపుడు
భటులుటంకారములఁ బర♦స్పరముఁ దెలిసి । పోరిరి రజమ్ముదట్టమై ♦ పొలుచుకతన॥ ౬౨

అతఁడు శరముల రిపులపై ♦ నడరఁజేయఁ । దునిసి భువిఁబడ్డగడ్డాల ♦ తోడి తలలు
తేనెటీఁగెలుమూఁగిన ♦ తెట్టెలట్లు । గనఁబడుచునుండె సంగరాం ♦ గణమునందు॥ ౬౩

అంతఁ దలపాగలనువీడి ♦ యవనివిభుని । యంఘ్రి ప్రాలిరి హతశేషు ♦ లైనవారు
ఘనులకోపమ్మనకుఁ బ్రతీ♦కారమరయ । వచ్చి వారలశరణంబు ♦ చొచ్చుటొకటె॥ ౬౪

విపులద్రాక్షావనమ్ముల ♦ వీరులెల్లఁ । జేరిమృగచర్మములమీఁదఁ ♦ గూరుచుండ
జయముగాంచుటలోఁబడ్డ ♦ శ్రమముదీఱ । మధువు నానుచు సంతోష ♦ మగ్నులైరి॥ ౬౫

కిరణములరసముంబీల్చు ♦ తరణి కరణిఁ । గఱకుటమ్ముల శత్రుల ♦ గర్వమెల్లఁ
బీల్చుచుం జనె నంతఁ బృ♦థ్వీవరుండు । రఘుఁడు కౌబేరదిశకు సం♦భ్రమముమీఱ॥ ౬౬

దారినడచిన బడలిక ♦ దీఱునట్లు । హయలు సింధుతటంబునఁ ♦ దిరుగుచుండి
జూలు నంటినకుంకుమ ♦ రాలునట్లు । తలచుఁ దమయంగములను గ♦ దల్చుచుండె॥ ౬౭

అచటి హూణాంగనలశుద్ధాంత ♦ నిచయమునకు । నెఱుపుచెక్కిళ్ళమీఁదను ♦ నెఱపసేర్చె
వారిభర్తలయందు సు♦వ్యక్తమైన । విక్రమంబను రఘుని చే♦ష్టాక్రమంబు॥ ౬౮

అతని తేజంబునకుముందు ♦ నాలమందు । నిలువఁజాలక కాంభోజ ♦ నృపులువచ్చి
కరులకట్టులచేతను ♦ గరమువంగు । నచటియంకోలతరులతో ♦ నట్టెవ్రాలి॥ ౬౯

పయిఁబయిని గాన్కలొసఁగిన ♦ వారలిచ్చు । స్వర్ణరాసులు వాజిరా♦జములగములు
పొందనేకాని గర్వంబు ♦ పొందలేదు । కొంచెమేనియుఁగూడ నా ♦ కోసలేంద్రు॥ ౭౦

అశ్వసేనాళితోఁగూడి ♦ యాతఁడంత । గౌరిగురుఁడని ప్రఖ్యాతిఁ ♦ గన్నయట్టి
హిమశిఖరినెక్కె శృంగాల ♦ నెగయునట్టి । ధాతురేణులతోఁబెంపఁ ♦ దలఁచినట్లు॥ ౭౧

సమబలముఁగాంచి గుహల వి♦శ్రాంతిమించి । యఱుతలనుద్రిప్పి పఱపు హ♦ర్యక్షతతుల
వీక్షణమ్ములు సేనల ♦ విపుల ఘోష । ములకు వెఱవనిభావంబుఁ ♦ దెలియఁబఱచె॥ ౭౨

భూర్జపత్రాళి గలగల ♦ పొదలఁజేసి । యంచితధ్వని వెదురుల♦యందు నించి
గాంగశీకరములఁదాల్చి ♦ క్రాలువాత । మతనిసేవించె మార్గ మ♦ధ్యమ్మునందు॥ ౭౩

ఆరఘుని యోధవరులు ని♦మేరుతరుల । నీడఁ గస్తూరిమృగముల ♦ క్రీడచేతఁ
బరిమళముగన్నయఱురశిలా ♦ ఫలకములను । హాయిగా విశ్రమించి రా ♦ యాసమెడల॥

సరళాసక్తమాతంగ । గ్రైవేయస్ఫురితత్విషః
ఆసన్నోషధయో నేతు । ర్నక్తమస్నేహదీపికాః॥ ౭౫

తస్యోత్సృష్టనివాసేషు । కంఠరజ్జుక్షతత్వచః
గజవర్ష్మ కిరాతేభ్యః । శశంసుర్దేవదారవః॥ ౭౬

తత్రజన్యం రఘోర్ఘోరం । పర్వతీయైర్గణైరభూత్
నారాచక్షేపణీయాశ్మ । నిష్పేషోత్పతితానలం॥ ౭౭

శరైరుత్సవసంకేతాన్ । సకృత్వా విరతోత్సవాన్
జయోదాహరణం బాహ్వో । ర్గాపయామాస కిన్నరాన్॥ ౭౮

పరస్పరేణ విజ్ఞాత । స్తేషూపాయనపాణిషు
రాజ్ఞా హిమవతః సారో । రాజ్ఞః సారో హిమాద్రిణా॥ ౭౯

తత్రాక్షోభ్యం యశోరాశిం । నివేశ్యావరురోహ సః
పౌలస్త్యతులితస్యాద్రే । రాదధాన ఇవ హ్రియం॥ ౮౦

చకంపే తీర్ణలౌహిత్యే । తస్మిన్ ప్రాగ్జ్యోతిషేశ్వరః
తద్గజాలానతాం ప్రాప్తైః । సహకాలాగురుద్రుమైః॥ ౮౧

నప్రసేహే స రుద్ధార్క । మధారావర్షదుర్దినం
రథవర్త్మరజోప్యస్య । కుతఏవ పతాకినీం॥ ౮౨

తమీశః కామరూపాణా । మత్యాఖండలవిక్రమం
భేజే భిన్నకటైర్నాగై । రన్యానుపరురోధయైః॥ ౮౩

కామరూపేశ్వరస్తస్య । హేమపీఠాధిదేవతాం
రత్నపుష్పోపహారేణ । ఛాయామానర్చ పాదయోః॥ ౮౪

ఇతిజిత్వా దిశోజిష్ణు । ర్న్యవర్తత రథోద్ధతం
రజో విశ్రామయన్ రాజ్ఞాం । ఛత్రశూన్యేషు మౌలిషు॥ ౮౫

సవిశ్వజితమారేభే । యజ్ఞం సర్వస్వదక్షిణం
ఆదానం హి విసర్గాయ । సతాం వారిముచామివ॥ ౮౬

సత్రాంతే సచివసఖః పురస్క్రియాభి
ర్గుర్వీభిః శమితపరాజయవ్యలీకాన్

సరళతరువులఁగట్టిన ♦ కరులమెడలఁ । గ్రాలుగ్రైవేయకమ్ములఁ ♦ బ్రతిఫలించు
నోషధులకాంతులయ్యె నా ♦ యుర్విపతికిఁ । జమురులేకయె వెల్గు దీ ♦ పములురాత్రి॥ ౭౫

కంఠరజ్జుక్షతంబయి ♦ క్రాలుచుండు । దేవదారువులే చెప్పు ♦ దేవసముని
రఘుని కరులప్రమాణ మ్మ ♦ రణ్యచరుల । కతఁడు విడిసిననెలవుల ♦ యందునచట॥ ౭౬

ఉర్విపతికిని బర్వతీ ♦ యులకు నంతఁ । బ్రాప్తమయ్యెను ఘోరసం ♦ గ్రామమచట
భీమనారాచ పాషాణ ♦ భిండివాల । గణము నిప్పుల నుమిసె సం ♦ ఘట్టనమున॥ ౭౭

అంతనుత్సవసంకేతు ♦ లనెడిరిపుల । నోర్చి శరముల నుత్సవ ♦ మార్చిరఘువు
నిజభుజార్జిత జయగీత ♦ నిచయములను । గిన్నరులచేతఁబాడించెఁ ♦ గీర్తిఁబెంచె॥ ౭౮

పర్వతీయులు తమతమ ♦ పాణులందుఁ । గానుకలనుబట్టి భూవరు ♦ కడకురాఁగ
నృపుఁడెఱింగెనుహిమవంతుఁ ♦ డెట్టివాఁడొ। యెఱిఁగెహిమవంతుఁడునునృపుఁ ♦ డెట్టివాఁడొ ౭౯

ఆఘనగిరీంద్రుమీఁద న ♦ మోఘమైన । కీర్తిరాశినిగూర్చి స ♦ త్కీర్తిరఘువు
తత్పులస్త్యసుతుండు క ♦ దల్చినట్టి । యద్రికిని లజ్జఁగొల్పనో ♦ యనఁగ దిగియె॥ ౮౦

అంత లౌహిత్యనదిదాఁటి ♦ యచటనృపతి । హస్తితతిఁ గట్టివైచిన ♦ నగురుతరుల
నాప్రదేశపుఁబ్రాగ్జ్యోతి ♦ షాధిపతియు । నొక్కమాఱుగఁ గంపంబు ♦ నొందిరపుడు॥ ౮౧

ఆకసమునందు నర్కుని ♦ కడ్డమగుచు । వృష్టిలేనట్టి మబ్బుగా ♦ విస్తరిలిన
రఘువు రథరాజిలేచిన ♦ రజమెయోర్వ । లేనియావైరి నిలుమనే ♦ సేనయెదుట॥ ౮౨

అన్యుల జయింప సాయమై ♦ యధికమదము । చేతఁ గటములు పగిలిన ♦ సింధురముల
నిందవిక్రముఁడైన న ♦ రేంద్రమణికిఁ । గామరూపాధిపతియిచ్చెఁ ♦ గానుకగను॥ ౮౩

హేమపీఠాధిదేవత ♦ నామహీంద్రుఁ । గామరూపేశ్వరుఁడు చేరి ♦ కాంతుతోడ
నతని పాదాబ్జములఛాయ ♦ కర్చసల్పె । రత్నపుష్పోపహార మ ♦ ర్పణము సేసి॥ ౮౪

దిగ్విజయమిట్టు లొనరించి ♦ దీప్తిమించి । ఛత్రశూన్యుల రిపుల శీ ♦ ర్షములమీఁద
రథరయోద్ధూతమైనట్టి ♦ రజముఁగొలిపి । రాజధానికి మరలె నా ♦ రాజమౌళి॥ ౮౫

సర్వమును దక్షిణగఁబెట్టి ♦ సల్పునట్టి । విశ్వజిద్యాగ మొనరించె ♦ విమలకీర్తి
జలదములకెట్టులో సజ్జ ♦ నులకు నట్లె । యార్జనంబెల్లఁ ద్యాగార్థ ♦ మానుగాదె॥ ౮౬

చ॥ నృపతి కకుస్థవంశమణి ♦ నీతివిదుండు మఖాంతమందుఁ దా
స్వపతులఁబాసి గాసిలెడు ♦ సాధ్వులకెంతయు సంతసంబుగా

కాకుత్స్థ శ్చిరవిరహోత్సుకావరోధాన్
రాజన్యా న్స్వపుర నివృత్తయేను మేనే॥ ౮౭

తే రేఖాధ్వజ కులిశాతపత్ర చిహ్నం
సమ్రాజశ్చరణయుగం ప్రసాదలభ్యం
ప్రస్థాన ప్రణతిభిరంగులీషు చక్రు
ర్మౌళి స్రక్చ్యుతమకరంద రేణుగౌరం॥ ౮౮

గద్య.

ఇతి శ్రీరఘువంశే మహాకావ్యే కవి శ్రీకాళిదాసకృతౌ రఘుదిగ్విజ
యోనామ చతుర్థఃసర్గః

నపజయచింతఁ బోఁదోలఁచి ♦ యంచిత సత్కృతులన్ గృపామతిన్
స్వపురము లేగ నాజ్ఞయిడె ♦ సర్వమహీధవపాళి కంతటన్॥ ౮౭

చ॥ నిజనగరమ్ము లేగుధర♦ణీపతులెల్లఁ బ్రసాదలభ్యమా
ధ్వజకులిశాదిరేఖలను ♦ భాసిలుచుండు నరేంద్రు నంఘ్రులన్
ఋజుమతి వ్రాలి రంగుళుల ♦ కెఱ్ఱనికాంతులు మౌళిబద్ధమా
సరిజములనుండి జారెడు మ♦రందరజమ్ములచేత నించుచున్॥ ౮౮

గద్య.

ఇది శ్రీ పరమేశ్వర కరుణాకలిత కవితాకలిత శ్రీరామలక్ష్మాంబా బుచ్చి
వేంకయామాత్య తనూజాత సకలసజ్జనవిధేయ అదివూడి సోమనాథ
నామధేయ ప్రణీతంబయిన యాంధ్రరఘువంశంబునందు రఘు
దిగ్విజయంబను చతుర్థాశ్వాసము
సంపూర్ణము.

శ్రీ

రఘువంశమ్

పంచమః సర్గః

—:o:—

తమధ్వరే విశ్వజితి క్షితీశం । నిఃశేషవిశ్రాణితకోశజాతం
ఉపాత్తవిద్యో గురుదక్షిణార్థీ । కౌత్సః ప్రపేదే వరతంతుశిష్యః॥ ౧

స మృణ్మయే వీతహిరణ్మయత్వాత్ । పాత్రే నిధాయార్ఘ్యమనర్ఘశీలః
శ్రుతప్రకాశం యశసా ప్రకాశః । ప్రత్యుజ్జగామాతిథిమాతిథేయః॥ ౨

తమర్చయిత్వా విధివద్విధిజ్ఞ । స్తపోధనం మానధనాగ్రయాయీ
విశాంపతిర్విష్టరభాజమారాత్ । కృతాంజలిః కృత్యవిదిత్యువాచ॥ ౩

అప్యగ్రణీర్మంత్రకృతామృషీణాం । కుశాగ్రబుద్ధే కుశలీ గురుస్తే
యతస్త్వయా జ్ఞానమశేషమాప్తం । లోకేన చైతన్యమివోష్ణరశ్మేః॥ ౪

కాయేన వాచా మనసాపి శశ్వ । ద్యత్సంభృతం వాసవధైర్యలోపి
ఆపాద్యతే న వ్యయమంతరాయైః । కచ్చిన్మహర్షేస్త్రివిధం తపస్తత్॥ ౫

ఆధారబంధప్రముఖైః ప్రయత్నైః । సంవర్ధితానాం సుతనిర్విశేషం
కచ్చిన్న వాయ్వాదిరుపప్లవో వః । శ్రమచ్ఛిదామాశ్రమపాదపానాం॥ ౬

క్రియానిమిత్తేష్వపి వత్సలత్వా । దభగ్నకామా మునిభిః కుశేషు
తదంకశయ్యాచ్యుతనాభినాలా । కచ్చిన్మృగీణామనఘా ప్రసూతిః॥ ౭

నిర్వర్త్యతే యైర్నియమాభిషేకో । యేభ్యో నివాపాంజలయః పితౄణాం
తాన్యుంఛషష్ఠాంకితసైకతాని । శివాని వస్తీర్థజలాని కచ్చిత్॥ ౮

నీవారపాకాది కడంగరీయై । రామృశ్యతే జానపదైర్న కచ్చిత్
కాలోపపన్నాతిథికల్ప్యభాగం । వన్యం శరీరస్థితిసాధనం వః॥ ౯

శ్రీ

రఘువంశము.

పంచమాశ్వాసము.

—:o:—

గీతములు.

విశ్వజిద్యాగ మొనరించి ♦ విత్తమెల్ల । వెచ్చపెట్టిన రఘుఁజేర ♦ వచ్చెఁ గౌత్సుఁ
డమలవరతంతు శిష్యుఁడా ♦ గమములెల్ల । నేర్చి గురుదక్షిణార్థంబు ♦ గూర్చుకొఱకు॥ ౧

స్వర్ణపాత్రము లేమి మృ♦త్పాత్రయందు । నఖిల పూజార్థసామగ్రి ♦ నమరుపఱచి
బ్రహ్మతేజాన కతిథికి ♦ భవ్యకీర్తి । యెదురుగాఁజనె నతిథుల ♦ నేలునృపతి॥ ౨

అత్తపోధను నుపవిష్టు ♦ నర్చఁజేసి । ధర్మకార్యజ్ఞుఁడును మాన♦ధనుఁడు రఘువు
దత్సమీపాసనంబునఁ ♦ దనరుచుండి । యంజలియొనర్చి యతనితో ♦ ననియె నిట్లు॥ ౩

ఇనుఁడు జగతికిఁ జైతన్య ♦ మిడెడునట్లు । లఖిల విద్యలమీకిడి ♦ నట్టివాఁడు
మంత్రకర్తయౌ ఋషులలో ♦ మాన్యతముఁడు । నైనగురుఁడు సుఖుండె కు♦శాగ్రబుద్ధి॥ ౪

శక్రు మనమున ధైర్యంబు ♦ సడలఁజేసి । వాఙ్మనః కాయకర్మముల్ ♦ వదలకుండి
వర్థిలు ఋషీంద్రు త్రివిధ త♦పమ్మునందుఁ । గొఱఁత పడలేదుగా విఘ్న♦కోటివలన॥ ౫

పోదివెట్టుట నీరిడు ♦ టాదిక్రియల । సుతుని బ్రోచుటకంటెను ♦ నతిశయముగఁ
బెంపఁ శ్రమదీర్చునాశ్రమ ♦ వృక్షములకుఁ । గీడు మూడదుగా గాలిఁ ♦ గీలివలన॥ ౬

తమ యనుష్ఠానములకు సా♦ధనములైన । కుశలుదినినను నోర్తురు ♦ కూర్మిమునులు
ఒడకతోడనుండెడు బొడ్డులు ♦ వీడుదాఁక । యట్టిలేడిఁకలకు నిర్భ♦యంబెయచట॥ ౭

నిత్యవిధులగు స్నానాది ♦ కృత్యములకు । దోయిటనొసఁగు పితరుల ♦ తోయములకు
మునివిరచితోంఛషష్ఠాంక ♦ పులినములకు । సెలవులౌ పుణ్యతీర్థమ్ము ♦ లలరుచున్నె॥ ౮

తనువులను బెంచుకొనుటకుఁ ♦ దఱినివచ్చు । నతిథులను బ్రోచుకొఱకు మీ ♦ రనువుపఱచు
వన్యఫలముల నీవార ♦ ధాన్యములను । బొట్టుదిన గ్రామ పశువులు ♦ బొక్కవుగద॥ ౯

అపిప్రసన్నేనమహర్షిణాత్వం । సమ్యగ్వినీయానుమతోగృహాయ
కాలోహ్యయంసంక్రమితుంద్వితీయం । సర్వోపకారక్షమమాశ్రమంతే॥ ౧౦

తవార్హతోనాభిగమేనతృప్తం । మనోనియోగక్రియయోత్సుకంమే
అప్యాజ్ఞయాశాసితురాత్మనావా । ప్రాప్తోసిసంభావయితుంవనాన్మామ్॥ ౧౧

ఇత్యర్ఘ్యపాత్రానుమితవ్యయస్య । రఘోరుదారామపిగాంనిశమ్య
స్వార్థోపపత్తింప్రతిదుర్బలాశ । స్తమిత్యవోచద్వరతంతుశిష్యః॥ ౧౨

సర్వత్రనోవార్తమవేహిరాజన్ । నాథేకుతస్త్వయ్యశుభంప్రజానాం
సూర్యేతపత్యావరణాయదృష్టేః । కల్పేతలోకస్యకథంతమిస్రా॥ ౧౩

భక్తిఃప్రతీక్ష్యేషుకులోచితాతే । పూర్వాన్మహాభాగతయాతిశేషే
వ్యతీతకాలస్త్వహమభ్యుపేత । స్త్వామర్థిభావాదితిమేవిషాదః॥ ౧౪

శరీరమాత్రేణనరేంద్రతిష్ఠ । న్నాభాసితీర్థప్రతిపాదితర్ద్ధిః
ఆరణ్యకోపాత్తఫలప్రసూతిః । స్తంబేననీవారఇవావశిష్టః॥ ౧౫

స్థానేభవానేకనరాధిపఃసన్ । నకించనత్వంమఖజంవ్యనక్తి
పర్యాయపీతస్యసురైర్హిమాంశోః । కలాక్షయఃశ్లాఘ్యతరోహివృద్ధేః॥ ౧౬

తదన్యతస్తావదనన్యకార్యో । గుర్వర్థమాహర్తుమహంయతిష్యే
స్వస్త్యస్తుతేనిర్గలితాంబుగర్భం । శరద్ఘనంనార్దతిచాతకోఽపి॥ ౧౭

ఏతావదుక్త్వాప్రతియాతుకామం । శిష్యంమహర్షేర్నృపతిర్నిషిధ్య
కింవస్తువిద్వన్గురవేప్రదేయం । త్వయాకియద్వేతితమన్వయుంక్త॥ ౧౮

తతోయథావద్విహితాధ్వరాయ । తస్మైస్మయావేశవివర్జితాయ
వర్ణాశ్రమాణాంగురవేసవర్ణీ । విచక్షణఃప్రస్తుతమాచచక్షే॥ ౧౯

సమాప్తవిద్యేనమయామహర్షి । ర్విజ్ఞాపితోభూద్గురుదక్షిణాయై
సమేచిరాయాస్ఖలితోపచారాం । తాంభక్తిమేవాగణయత్పురస్తాత్॥ ౨౦

నిర్బంధసంజాతరుషార్థకార్శ్య । మచింతయిత్వాగురుణాహముక్తః
విత్తస్యవిద్యాపరిసంఖ్యయామే । కోటీశ్చతస్రోదశచాహరేతి॥ ౨౧

సోహంసపర్యావిధిభాజనేన । మత్వాభవంతంప్రభుశబ్దశేషం
అభ్యుత్సహేసంప్రతినోపరోద్ధు । మల్పేతరత్వాచ్ఛ్రుతనిష్క్రయస్య॥ ౨౨

విద్దెలు నేర్చి గార్హస్థ్య ♦ విధికి మీరు । నాజ్ఞయిడినాఁడె ప్రీతితో ♦ నమ్మహర్షి
యఖిలలోకోపకారక ♦ మనఁగనొప్పు । తద్ద్వితీయాశ్రమమునకుఁ ♦ దగుదురిపుడు॥ ౧౦

అర్హులౌ మీరు రాఁగానె ♦ యగునె తృప్తి । మీనియుక్తంబు నెఱవేర్చ ♦ మించిగాక
నన్ను మాన్యుని జేయ వ♦నమ్ము నుండి । స్వయముగనొ లేక గురునాజ్ఞ ♦ వచ్చినారొ॥ ౧౧

అఘు నుదారవాక్యమ్ము ♦ లాలకించి । యర్ఘ్యపాత్రింబె యతని వ్య♦యమ్ము దెల్ప
స్వార్థలాభంబునందు ని♦రాశఁ జెంది । పలికె వరతంతు శిష్యుండు ♦ ప్రభునకిట్లు॥ ౧౨

అన్నిటను మాకు సేమంబె ♦ యవనిపాల । పతివి నీవుండఁ బ్రజ కశు♦భంబు గలదె
చిత్రభానుఁడు వెలుఁగఁగాఁ ♦ జీఁకటియెటు । జనుల మాపులఁ గ్రమ్మంగఁ ♦ జాలుఁ జెపుమ॥

యోగ్యసత్కృతి నీకుఁ గు♦లోచితంబు । మించుమహిమను బూర్వుల ♦ మించినావు
కాలము నతిక్రమించి నీ♦కడకు నిట్టు । లర్థిగా వచ్చినందుల ♦ కాత్మ నగతు॥ ౧౪

పాత్రులకు నున్న దంతయుఁ ♦ బంచిపెట్టి । దేహమాత్రావశిష్టుఁడౌ ♦ దేవ నీవు
ఫలమునంతయు వనజన ♦ పాళికొసఁగి । క్రాలు నీవారకాండంబుఁ ♦ బోలినావు॥ ౧౫

సార్వభౌముఁడవయ్యును ♦ సవనమునను । ధనవిహీనుఁడవౌట యెం♦తయు నుదగును
గ్రమముగా దేవతల చేతఁ ♦ ద్రాఁగఁబడెను । క్షీణచంద్రుండె శ్లాఘ్యుఁడై ♦ చెలఁగుఁ గాదె॥ ౧౬

గురువు గోరిన దక్షిణ ♦ గూర్చుటకును । వేఱు పని సేయ ధనమన్య ♦ వేఁడఁబోదు
నీకుఁ గల్గుత శుభములు ♦ నీరు లేని । శారదఘనంబుఁ గోరునే ♦ చాతకంబు॥ ౧౭

అనుమఁ బోవఁగనున్న మ♦హర్షి శిష్యు । నాపి నరపతి యిట్లనె ♦ నతని తోడ
నెద్ది మఱి యెంత గురునకు ♦ నీయవలెనొ । తెల్ప వేఁడెద సచ్ఛీల ♦ ధీవిశాల॥ ౧౮

అనిన విధి విహితంబుగా ♦ నధ్వరంబు । సలిపి గర్వంబు నొందక ♦ శాంతమతిని
సర్వవర్ణాశ్రమంబుల ♦ నిర్వహించు । రఘునకిట్లని తెల్పె నా ♦ బ్రహ్మచారి॥ ౧౯

విద్యముగించి గురునకు ♦ వినతి సల్పి । దక్షిణను గోరుమని వేఁడ ♦ దనకు భక్తి
సేవొనర్చిన సేవల ♦ నెల్ల నప్పు । డెన్నె మొదలిడె మాని ప్ర♦పన్నమతిని॥ ౨౦

ఒత్తివేసిన నాగ్రహ ♦ యత్తుఁ గురుఁడు । ధనవిహీనుఁడ నేనౌటఁ ♦ దలఁపకుండ
విద్యకనురూపసంఖ్యయౌ ♦ విత్తమిమ్ము । పదియు నాలుగుకోట్లనెఁ ♦ బార్థివేంద్ర॥ ౨౧

అర్ఘ్యపాత్రంబుఁ జూచిన ♦ యంతలోనె । యీవు ప్రభుపదశేషుఁడం ♦ చెఱిఁగి నేను
బ్రస్తుతము నిన్ను నిర్బంధ ♦ పఱుపనైతి । విద్య వెలకొద్దిగా దని ♦ వేద్యమగుట॥ ౨౨

ఇత్థం ద్విజేన ద్విజరాజకాంతి । రావేదితో వేదవిదాం వరేణ
ఏనోనివృత్తేంద్రియవృత్తి రేనం । జగాద భూయో జగదేకనాథః॥ ౨౩

గుర్వర్థమర్థీ శ్రుతపారదృశ్వా । రఘోః సకాశాదనవాప్య కామం
గతో వదాన్యాంతరమిత్యయం మే । మా భూత్పరీవాదనవావతారః॥ ౨౪

స త్వం ప్రశస్తే మహితే మదీయే । వసంశ్చతుర్థోఽగ్నిరివాగ్న్యగారే
ద్విత్రాణ్యహాన్యర్హసి సోఢుమర్హ । న్యావద్యతే సాధయితుం త్వదర్థం॥ ౨౫

తథేతి తస్యావితథం ప్రతీతః । ప్రత్యగ్రహీత్సంగరమగ్రజన్మా
గామాత్తసారాం రఘురప్యవేక్ష్య । నిష్క్రష్టుమర్థం చకమే కుబేరాత్॥ ౨౬

వసిష్ఠమంత్రోక్షణజాత్ప్రభావా । దుదన్వదాకాశమహీధరేషు
మరుత్సఖస్యేవ బలాహకస్య । గతిర్విజఘ్నే న హి తద్రథస్య॥ ౨౭

అథాధిశిశ్యే ప్రయతః ప్రదోషే । రథం రఘుః కల్పితశస్త్రగర్భం
సామంతసంభావనయైవ ధీరః । కైలాసనాథం తరసా జిగీషుః॥ ౨౮

ప్రాతః ప్రయాణాభిముఖాయ తస్మై । సవిస్మయాః కోశగృహే నియుక్తాః
హిరణ్మయీం కోశగృహస్య మధ్యే । వృష్టిం శశంసుః పతితాం నభస్తః॥ ౨౯

తం భూపతిర్భాసురహేమరాశిం । లబ్ధం కుబేరాదభియాస్యమానాత్
దిదేశ కౌత్సాయ సమస్తమేవ । పాదం సుమేరోరివ వజ్రభిన్నం॥ ౩౦

జనస్య సాకేతనివాసినస్తౌ । ద్వావప్యభూతామభినంద్యసత్త్వౌ
గురుప్రదేయాధికనిఃస్పృహోఽర్థీ । నృపోఽర్థికామాదధికప్రదశ్చ॥ ౩౧

అథోష్ట్రివామీశతవాహితార్థం । ప్రజేశ్వరం ప్రీతమనా మహర్షిః
స్పృశన్కరేణానతపూర్వకాయం । సంప్రస్థితో వాచమువాచ కౌత్సః॥ ౩౨

కిమత్ర చిత్రం యది కామసూర్భూ । ర్వృత్తే స్థితస్యాధిపతేః ప్రజానాం
అచింతనీయస్తు తవ ప్రభావో । మనీషితం ద్యౌరపి యేన దుగ్ధా॥ ౩౩

ఆశాస్యమన్యత్పునరుక్తభూతం । శ్రేయాంసి సర్వాణ్యధిజగ్ముషస్తే
పుత్రం లభస్వాత్మగుణానురూపం । భవంతమీడ్యం భవతః పితేవ॥ ౩౪

ఇత్థం ప్రయుజ్యాశిషమగ్రజన్మా । రాజ్ఞే ప్రతీయాయ గురోః సకాశం
రాజాపి లేభే సుతమాశు తస్మా । దాలోకమర్కాదివ జీవలోకః॥ ౩౫

అనుచు వేదవిదగ్రణి ♦ తనకుఁ దెలుపఁ । బాపములు వాయ నింద్రియ ♦ పాళి నోర్చి
యిందుకాంతి నివెల్గు లో♦కైకవిభుఁడు । మాఱు పల్కెను దద్విప్ర♦మణికి నిట్లు॥ ౨౩

వేదపారంగతుండగు ♦ ద్విజుఁడు రఘుని । గురునిదక్షిణ కై డాసి ♦ కోర్కెఁ గనమిఁ
గోరఁ జనె నన్యు నని యెడి ♦ క్రొత్తనింద । యుర్విలో నన్ను నంటక ♦ యుండుఁ గాక॥ ౨౪

ప్రాజ్యపూజ్యమదీయాగ్ని ♦ భవనమందు । నధివసింపుఁడు నాల్గవ ♦ యగ్నివోలె
రెండుమూఁడుదినంబులు ♦ నిండుమదిని । జతనమొనరింతు మీ యభీ♦ప్సితము దీర్ప॥ ౨౫

అనిన నౌఁగాక యని యుండె ♦ నచటమౌని । యతని ప్రతిన యమోఘమం♦చని యెఱింగి
భూమి నిస్సారమగుటను ♦ భూవిభుండు । గోరె ధనమును లాగఁ గు♦బేరునుండి॥ ౨౬

అతని రథము వసిష్ఠుని ♦ యమలమంత్ర । ములను బ్రోక్షింపఁబడియుంట ♦ జలధి శైల
గగనముల దానికడ్డంబు ♦ గలుగ దెపుడు । గాలిఁ గూడిన మేఘంబు ♦ గతికిఁ బోలె॥ ౨౭

మహితుఁ గైలాసనాథు సా♦మంతుఁ గాఁగ । నెంచి బలమున నతని జ♦యింపఁ గోరి
రఘుఁడు ధీరుఁడు శస్త్రముల్ ♦ రథమునందుఁ । బెట్టి శయనించెను ప్రదోష♦వేళయందు॥ ౨౮

తెల్లవాఱిన రఘుఁడంత ♦ నుల్లసిల్లి । వెడలనుండెడు సమయాన ♦ విస్మయంబు
మీఱ రక్షకులరుదెంచి ♦ మింటనుండి । కోశమున స్వర్ణవర్షంబు ♦ గురిసె ననిరి॥ ౨౯

అంతఁ దాఁ గెల్వఁబోనున్న ♦ యాకుబేరు । వలన లభియించి దేవేంద్రు ♦ వజ్రహతిని
బడిన మేరువు పాదంబు ♦ పగిది నొప్పు । స్వర్ణరాశిని మునికిచ్చెఁ ♦ బూర్ణముగను॥ ౩౦

గురుని కోర్కికి నెక్కువ ♦ గొనఁడు ద్విజుఁడు । గోర్కెకెక్కువ యర్థికిఁ ♦ గూర్చె నృపుఁడు
వీరియిర్వుర నిస్పృహ ♦ వృత్తి కలరి । పొగిడి రెంతయు సాకేత ♦ పురము ప్రజలు॥ ౩౧

వందలకొలంది నొంటెల ♦ వారువముల । ధనముఁ గొనిపోవ నిచ్చి య♦త్యంతభక్తి
వాల్చి తన పూర్వకాయమ్ము ♦ నిల్చినట్టి । యా రఘుని మౌని కరముల ♦ నంటి పలికె॥ ౩౨

రాజవృత్తస్థిరుండయి ♦ ప్రజల నేలు । స్వామి కోర్కెల భూమి యిచ్చు ♦ టేమి వింత?
కామితమ్ముల దివి పితు ♦ కంగఁ జేయు । నీ మహిమ నెన్న శక్యమే ♦ నృపవరేణ్య॥ ౩౩

అన్ని శుభములఁ బడసిన ♦ యధిప నీకు । వేఱు దీవెన పునరుక్తి ♦ విధము గానఁ
బూజ్యుఁడౌ నీవు తండ్రికిఁ ♦ బొడమినట్లు । పొడముఁ గావుత నీకు నీ♦బోటి సుతుఁడు॥ ౩౪

అనుచు రాజును దీవించి ♦ యగ్రజన్ముఁ । డాత్మగురువును జేరఁగా ♦ నరిగె నంతఁ
దద్వరంబున సుతుఁ గాంచె ♦ ధరణిధవుఁడు । గాంతి రవినుండి జీవులు ♦ గాంచునట్లు॥ ౩౫

బ్రాహ్మేముహూర్తేకిలతస్యదేవీ । కుమారకల్పంసుషువేకుమారం
అతఃపితాబ్రహ్మణఏవనామ్నా । తమాత్మజన్మానమజంచకార॥ ౩౬

రూపంతదోజస్వితదేవవీర్యం । తదేవనైసర్గికమున్నతత్వం
నకారణాత్స్వాద్బిభిదేకుమారః । ప్రవర్తితోదీపఇవప్రదీపాత్॥ ౩౭

ఉపాత్తవిద్యంవిధివద్గురుభ్య । స్తంయౌవనోద్భేదవిశేషకాంతం
శ్రీఃసాభిలాషాపిగురోరనుజ్ఞాం । ధీరేవకన్యాపితురాచకాంక్షే॥ ౩౮

అథేశ్వరేణక్రథకైశికానాం । స్వయంవరార్థంస్వసురిందుమత్యాః
ఆప్తఃకుమారానయనోత్సుకేన । భోజేనదూతోరఘవేవిసృష్టః॥ ౩౯

తంశ్లాఘ్యసంబంధమసౌవిచింత్య । దారక్రియాయోగ్యదశంచపుత్రం
ప్రస్థాపయామాసససైన్యమేన । మృద్ధాంవిదర్భాధిపరాజధానీం॥ ౪౦

తస్యోపకార్యారచితోపచారా । వన్యేతరాజానపదోపదాభిః
మార్గేనివాసామనుజేంద్రసూనో । ర్బభూవురుద్యానవిహారకల్పాః॥ ౪౧

సనర్మదారోధసిసీకరార్ద్రై । ర్మరుద్భిరానర్తితనక్తమాలే
నివేశయామాసవిలంఘితాధ్వా । క్లాంతంరజోధూసరకేతుసైన్యం॥ ౪౨

అథోపరిష్టాద్భ్రమరైర్భ్రమద్భిః । ప్రాక్సూచితాంతఃసలిలప్రవేశః
నిర్ధౌతదానామలగండభిత్తి । ర్వన్యస్సరిత్తోగజఉన్మమజ్జ॥ ౪౩

నిఃశేషవిక్షాళితధాతునాపి । వప్రక్రియామృక్షవతస్తటేషు
నీలోర్ధ్వరేఖాశబలేనశంసన్ । దంతద్వయేనాశ్మవికుంఠితేన॥ ౪౪

సంహారవిక్షేపలఘుక్రియేణ । హస్తేనతీరాభిముఖఃసశబ్దం
బభౌసభిందన్బృహతస్తరంగాన్ । వార్యర్గళాభంగఇవప్రవృత్తః॥ ౪౫

శైలోపమఃశైవలమంజరీణాం । జాలానికర్షన్నురసాసపశ్చాత్
పూర్వంతదుత్పీడితవారిరాశిః । సరిత్ప్రవాహస్తటముత్ససర్ప॥ ౪౬

తస్యైకనాగస్యకపోలభిత్త్యో । ర్జలావగాహక్షణమాత్రశాంతా
వన్యేతరానేకపదర్శనేన । పునర్దిదీపేమదదుర్దినశ్రీః॥ ౪౭

సప్తచ్ఛదక్షీరకటుప్రవాహ । మసహ్యమాఘ్రాయమదంతదీయం
విలంఘితాధోరణతీవ్రయత్నాః । సేనాగజేంద్రావిముఖాబభూవుః॥ ౪౮

అక్కుమారునిబోలిన ♦ యక్కుమారు । నమలబ్రాహ్మముహూర్తాన ♦ నతనిదేవి
గనెనుగావున బ్రహ్మకుఁ ♦ గ్రాలునట్టి । యజుఁడనెడిపేరు రఘువిడె ♦ నాత్మజునకు॥ ౩౬

అదియెరూపంబు బలమును ♦ నదియెతేజ । మదియెస్వాభావికౌన్నత్య ♦ మదియెగుణము
కారణమునుండియింతయు ♦ మాఱఁడతఁడు । వరప్రదీపానఁబుట్టు దీ♦పంబు పగిది॥ ౩౭

విధివిహితరీతిగురులచే ♦ విద్యగాంచి । పూర్ణయౌవనకాంతిచేఁ ♦ బొలుచునజుని
జేరఁగోరియు రా లచ్చి ♦ ధీరయైన । కన్యవలెఁదండ్రియాజ్ఞకై ♦ కాచియుండె॥ ౩౮

భోజుఁడనుక్రథకైశిక ♦ రాజరత్న । మతనితోఁబుట్టువౌ యిందు ♦ మతికిజరగు
సుస్వయంవరమునరఘు ♦ సూనుదేఁగ । నంపెనొకదూతనాప్తుఁడై ♦ యలరువాని॥ ౩౯

ఆతనిసంబంధమెంతయు ♦ నర్హమంచుఁ । గొమరుఁడుద్వాహమున కను♦కూలుఁడంచు
నమితసైన్యంబుతోరఘు ♦ వంపెనజునిఁ । దద్విదర్భాధిపతిరాజ♦ధాని కపుడు॥ ౪౦

అతఁడువెడుచోట్ల నిర్మిత ♦ మైనయట్టి । పటకుటీరాదికమ్ములు ♦ పరికరములు
పరిజలకాన్కల వన్యభా♦వమును వీడ । నజునికారామకేళిగా ♦ నలరెఁబథము॥ ౪౧

దుమ్ముగవిసిన ధ్వజముల ♦ తోడఁగూడి । బడలియున్నట్టి సేనల ♦ విడియఁజేసె
నతఁడుచల్లనిగాలికి ♦ నల్లలాడు । కానుకగనొప్పునర్మదా ♦ క్రాంతతటిని॥ ౪౨

ఏఁచినదినుండిలేచె వ♦న్యేభమొకటి । మున్గుటనుమీఁదితుమ్మెదల్ ♦ ముందెతెలుప
మదజలముపోయిశుభ్రమై ♦ పొదలు గండయుగము మజ్జనమొనరించి ♦ యుంటఁజూప॥ ౪౩

ధాతువులుపోయి శుభ్రమై ♦ దంతయుగము । చిత్రనీలోర్ధ్వరేఖలఁ ♦ జెలఁగుచుంట
ఋక్షవంతముతటుల ను♦త్క్రీడసల్ప । శిలలచేమొక్కవోయిన ♦ చెలువుఁదెలిపె॥ ౪౪

తుంగరవమునఁబొంగు త♦రంగములను । సారెసారెకుముడుచుచుఁ ♦ జాచుచుండు
తొండమునఁద్రచ్చితటిఁజేరు ♦ చుండుదంతి । బంధములుద్రెంచుకొనివచ్చు ♦ పగిదిఁదోఁచె॥ ౪౫

పర్వతముఁబోలు నక్కరి ♦ పాచినాచు । నురముచేనూడ్చికొనివచ్చి ♦ యొడ్డుఁజేరె
నందుచేతనుగల్గిన ♦ యట్టివరద । ముందుగావచ్చితీరము ♦ నందుఁజేర॥ ౪౬

అప్పటికినీటఁదోఁగుట ♦ సాగియున్న । గండమదధార లావన♦గంధకరికిఁ
దత్పరగజాళిఁజూచిన ♦ తత్క్షణంబ । వర్షలక్ష్మిగ వృద్ధియై ♦ పాఱఁజొచ్చె॥ ౪౭

సప్తపర్ణపుఁబాల ట్ల♦సహ్యమైన । దానిమదజలగంధంబు ♦ సేనలోని
కరులుమూర్కొని మాఱుమొ♦గమ్ముపెట్టి । పరువులిడె మావటీలకు ♦ వశముగాక॥ ౪౮

సచ్ఛిన్నబంధద్రుతయుగ్యశూన్యం । భగ్నాక్షపర్యస్తరథం క్షణేన
రామాపరిత్రాణవిహస్తయోధం । సేనానివేశం తుములం చకార। ౪౯

తమాపతంతం నృపతేరవధ్యో । వన్యః కరీతి శ్రుతవాన్కుమారః
నివర్తయిష్యన్విశిఖేన కుంభే । జఘాన నాత్యాయతకృష్టశార్ఙ్గః॥ ౫౦

సవిద్ధమాత్రః కిల నాగరూప । ముత్సృజ్య తద్విస్మితసైన్యదృష్టః
స్ఫురత్ప్రభామండలమధ్యవర్తి । కాంతం వపుర్వ్యోమచరం ప్రపేదే॥ ౫౧

అథప్రభావోపనతైః కుమారం । కల్పద్రుమోత్థైరవకీర్య పుష్పైః
ఉవాచ వాగ్మీ దశనప్రభాభిః । సంవర్ధితోరస్థలతారహారః॥ ౫౨

మతంగశాపాదవలేపమూలా । దవాప్తవానస్మి మతంగజత్వం
అవేహి గంధర్వపతేస్తనూజం । ప్రియంవదం మాం ప్రియదర్శనస్య॥ ౫౩

సచానునీతః ప్రణతేన పశ్చా । న్మయా మహర్షిర్మృదుతామగచ్ఛత్
ఉష్ణత్వమగ్న్యాతపసంప్రయోగా । చ్ఛైత్యం హి యత్సా ప్రకృతిర్జలస్య॥ ౫౪

ఇక్ష్వాకువంశప్రభవో యదా తే । భేత్స్యత్యజః కుంభమయోముఖేన
సంయోక్ష్యసే స్వేన వపుర్మహిమ్నా । తదేత్యవోచత్స తపోనిధిర్మాం॥ ౫౫

సంమోచితః సత్త్వవతా త్వయాహం । శాపాచ్చిరప్రార్థితదర్శనేన
ప్రతిప్రియం చేద్భవతో న కుర్యాం । వృథా హి మే స్యాత్స్వపదోపలబ్ధిః॥ ౫౬

సంమోహనం నామ సఖే మమాస్త్రం । ప్రయోగసంహారవిభక్తమంత్రం
గాంధర్వమాదత్స్వ యతః ప్రయోక్తు । ర్న చారిహింసా విజయశ్చ హస్తే॥ ౫౭

అలం హ్రియా మాం ప్రతి యన్ముహూర్తం । దయాపరోఽభూః ప్రహరన్నపి త్వం
తస్మాదుపచ్ఛందయతి ప్రయోజ్యం । మయి త్వయా న ప్రతిషేధరౌక్ష్యం॥ ౫౮

తథేత్యుపస్పృశ్య పయః పవిత్రం । సోమోద్భవాయాః సరితో నృసోమః
ఉదఙ్ముఖః సోఽస్త్రవిదస్త్రమంత్రం । జగ్రాహ తస్మాన్నిగృహీతశాపాత్॥ ౫౯

ఏవం తయోరధ్వని దైవయోగా । దాసేదుషోః సఖ్యమచింత్యహేతు
ఏకో యయౌ చైత్రరథప్రదేశా । న్సౌరాజ్యరమ్యానపరో విదర్భాన్॥ ౬౦

తం తస్థివాంసం నగరోపకంఠే । తదాగమారూఢగురుప్రహర్షః
ప్రత్యుజ్జగామ క్రథకైశికేంద్ర । శ్చంద్రం ప్రవృద్ధోర్మిరివోర్మిమాలీ॥ ౬౧

బంధములు ద్రెంచుకొని హయముల్ ♦ పరువులెత్తె । నిరుసులెడలి రథమ్ములు ♦ ధరణిఁ గూలె
సైనికులు దత్తరిల్లిరి ♦ సతులఁ గావ । క్షణములో శిబిరంబెల్ల ♦ సంచలించె॥ ౪౯

వనగజమ్ము నృపావధ్య ♦ మనుచు నెఱుఁగు । రాఘవుండేచు కరిని మ♦రల్చుటకును
గుణము కొంచెమ్ముగా లాగి ♦ గురినిఁ జూచి । బాణమునఁ గొట్టె దానికుం♦భమ్ముదాఁక॥ ౫౦

తాఁకినంతన వన్య దం♦తావళంబు । రూపమును బాసి ఖేచర ♦ రూపమొందెఁ
జుట్టు ధగధగ దీప్తులు ♦ ముట్టి వెలుఁగ । శిబిరమునఁ జూచువారి క♦చ్చెరువు గాఁగ॥ ౫౧

స్వప్రభావంబుచేత సం♦ప్రాప్తమైన । సురతరుసుమాళిఁ జల్లి రా♦ట్సుతుని మీఁద
దంతకాంతులఁ దదురస్థ♦తారహార । దీప్తి వర్ధిల్లఁ జేయుచుఁ ♦ దెలిపెనిట్లు॥ ౫౨

ఈ మతంగజమైతి నే ♦ నా మతంగు । శాపమున గర్వకారణ♦పాపమునను
దనరు ప్రియదర్శనాఖ్య గం♦ధర్వనాథుఁ । డతని సుతుఁడఁ బ్రియంవదుఁ ♦ డనెడువాఁడ॥ ౫౩

అంతఁ బతిమాలి నే మ్రొక్క ♦ నమ్మహర్షి । చిత్తమెంతయు దయచేత ♦ మెత్తనయ్యె
నుష్ణమంతయు నగ్నిసం♦యోగమున నె । జలమునకుఁ జల్లఁదనము గా ♦ సహజగుణము॥ ౫౪

ఎన్నఁడిక్ష్వాకుకులసము♦త్పన్నుఁ డజుఁడు । చీఱు నీ కుంభమును వాఁడి♦నారసమున
నాఁడు నీ దివ్యతనువుతోఁ ♦ గూడఁగలవు । పొమ్మనియె నత్తపోనిధి ♦ పుణ్యజలధి॥ ౫౫

చిరముగాఁ గోరితిని నీదు ♦ దరిసెనమును । సత్త్వశాలివి నీ చేత ♦ శాపమెడలె
నీకుఁ బ్రతికృతి చేయంగ ♦ నేరనేని । వ్యర్థము గాదె యీ పద ♦ ప్రాప్తి నాకు॥ ౫౬

స్నేహితుఁడ! చూడు నాదు సం♦మోహనాస్త్ర । మిది ప్రయోగింపనరి నొవ్వఁ♦డొదవు జయము
విడువ మరలింప మంత్రముల్ ♦ వేఱు వేఱు । దనరు గాంధర్వమిది గయి♦కొనుము దయను॥ ౫౭

చాలు నను గూర్చి లజ్జింప ♦ నేల నీకుఁ । గొట్టినప్పుడె దయను జూ♦పెట్టితీవు
గాన నా కోరికెను ద్రోసి ♦ కఠినవృత్తిఁ । జూపఁబోకుము నాయందు ♦ శుద్ధచరిత॥ ౫౮

అనిన నౌఁగాక యని రాజ♦తనయుఁ డంత । నిర్మలంబగు నర్మదా ♦ నీరమునను
వారిచి యుదఙ్ముఖుండయి ♦ భక్తిఁ గొనియె । నస్త్రవిదుఁ డస్త్రమంత్రమ్ము ♦ లతని నుండి॥ ౫౯

ఇట్టులిర్వురు దారి ని♦ర్హేతుకముగ । దైవయోగమ్ముచే మైత్రిఁ ♦ దనరి యంత
నొకరు చైత్రరథంబున ♦ కొకరు మంచి । రాజుచే రమ్యమగు విద♦ర్భకును జనిరి। ౬౦

అంత నగరోపకంఠమ్ము ♦ నజుఁడు సేరె । నని తెలిసి హర్షభరమున ♦ నవ్విదర్భ
నేత క్రథకైశికేశ్వరుఁ ♦ డెదురుకొనియె । సంద్రముప్పొంగు నలలచేఁ ♦ జంద్రు నట్లు॥ ౬౧

ప్రవేశ్య చైనం పురమగ్రయాయీ । నీచైస్తథోపాచరదర్పితశ్రీః
మేనే యథా తత్ర జనః సమేతో । వైదర్భమాగంతుమజం గృహేశం॥ ౬౨

తస్యాధికారపురుషైః ప్రణతైః ప్రదిష్టాం
ప్రాగ్ద్వారవేదివినివేశితపూర్ణకుంభాం
రమ్యాం రఘుప్రతినిధిః స నవోపకార్యాం
బాల్యాత్పరామివ దశాం మదనోఽధ్యువాస॥ ౬౩

తత్ర స్వయంవరసమాహృతరాజలోకం
కన్యాలలామ కమనీయమజస్య లిప్సోః
భావావబోధకలుషా దయితేవ రాత్రౌ
నిద్రా చిరేణ నయనాభిముఖీ బభూవ॥ ౬౪

తం కర్ణభూషణనిపీడితపీవరాంసం
శయ్యోత్తరచ్ఛదవిమర్దకృశాంగరాగం
సూతాత్మజాః సవయసః ప్రథితప్రబోధం
ప్రాబోధయన్నుషసి వాగ్భిరుదారవాచః॥ ౬౫

రాత్రిర్గతా మతిమతాం వర ముంచ శయ్యాం
ధాత్రా ద్విధైవ నను ధూర్జగతో విభక్తా
తామేకతస్తవ బిభర్తి గురుర్వినిద్ర
స్తస్యా భవానపరధుర్యపదావలంబీ॥ ౬౬

నిద్రావశేన భవతాప్యనవేక్ష్యమాణా
పర్యుత్సుకత్వమబలా నిశి ఖండితేవ
లక్ష్మీర్వినోదయతి యేన దిగంతలంబీ
సోఽపి త్వదాననరుచిం విజహాతి చంద్రః॥ ౬౭

తద్వల్గునా యుగపదున్మిషితేన తావత్
సద్యః పరస్పరతులామధిరోహతాం ద్వే
ప్రస్పందమానపరుషేతరతారమంత
శ్చక్షుస్తవ ప్రచలితభ్రమరం చ పద్మం॥ ౬౮

వృంతాచ్ఛ్లథం హరతి పుష్పమనోకహానాం
సంసృజ్యతే సరసిజైరరుణాంశుభిన్నైః

నమ్రుఁడై ముందునరుగుచు ♦ నగరమందుఁ । బ్రీతి రఘుపుత్త్రునజునిఁ బ్ర♦వేశపెట్టి
సిరులనర్పించు భోజునిఁ ♦ బురమువార । లెంచి రతిథిగ నజుని గృ♦హేశుఁగాఁగ॥ ౬౨

ఉ॥ మంగళపూర్ణకుంభచయ ♦ మండితవేదిని నొప్పుమోసలన్
రంగుదలిర్చు నూత్నభవ♦నంబును రాజనియుక్తపూరుషుల్
వంగి నమస్కరించి తెలు♦పన్ రఘుకల్పుఁడు సొచ్చి బాల్యమే
గంగను వచ్చుప్రాయమునఁ ♦ గంతుఁడువోలె వసించె వేడుకన్॥ ౬౩

చ॥ ధరణిపులన్ స్వయంవర వి♦ధానము చేనటు చేర్చినట్టి యా
సురుచిరకన్యకామణిని ♦ శుద్ధమతిన్ గనుకోర్కినున్న యా
నరవరు కన్నులన్ నిదుర ♦ నాటి నిశన్ గడుఁ బ్రొద్దుపోవఁగాఁ
దటిసెను భావమున్ గనక ♦ తాఁగలుషించిన కాంతకైవడిన్॥ ౬౪

ధృవకోకిల. అగలిపానుపుమీఁదరాలిన ♦ యంగరాగమువానిఁ బే
రెగుభుజంబులు పోగులంటు నృ♦పేంద్రసూను మహాత్మునిన్
దగువయస్కులు సూతపుత్త్రు లు♦దారవాఙ్నిచయంబులన్
నుగతినిట్టులు మేలుకొల్పిరి ♦ శుభ్రమైనయుషస్సునన్॥ ౬౫

మత్తకోకిల. రాత్రిపోయెను శయ్యవీడుము ♦ రాజపూజ్యమహామతీ
ధాత్రిభారము రెండుసేసెను ♦ ధాత వింటె శ్రియఃపతీ
చిత్రిమఁదుభరించెనిద్రిఁ ద్య♦జించినీగురుఁ డొక్కటిన్
బాత్రిఁ డీవు మఱొండుదాల్పఁగ ♦ భవ్యరూపరఘూపమా॥ ౬౬

ఉ॥ భద్రుఁడవైననీవయిని ♦ బద్మకు నెంతటి మోహముండినన్
నిద్రకువశ్యుఁడై నిశిని ♦ నీవటులున్న నుపేక్ష చేసి తా
రాద్రిముఁ దాల్చి ఖండిత తె♦అంగున నెవ్వనితో వినోదమున్
దద్రిమసల్పె నాశశియుఁ ♦ దన్ముఖకాంతిని వీడిజారెడిన్॥ ౬౭

ఉత్సాహము. రెండునొక్కసారె రమ్య ♦ రీతి విచ్చి యిప్పుడే
నిండుగాసమానమౌచు ♦ నింపుగాతమింపులన్
ఒండులోన మెదలుపాప ♦ యొండునీదుకన్ను వే
ఱొండులోఁజలించుభృంగ ♦ ముండునట్టిపద్మమున్॥ ౬౮

మ॥ భవదీయాననవాయువందలి స్వభా♦వంబైన సౌరభ్యమున్
వివిధాన్యైకగుణంబులంగలిపి గ♦ల్పింపంగ వాంఛించి యి

స్వాభావికం పరగుణేన విభాతవాయుః
సౌరభ్యమీప్సురివ తే ముఖమారుతస్య॥ ౧౯

తామ్రోదరేషు పతితం తరుపల్లవేషు
నిర్ధౌతహారగుళికావిశదం హిమాంభః
ఆభాతి లబ్ధపరభాగతయాధరోష్ఠే
లీలాస్మితం సదశనార్చిరివ త్వదీయం॥ ౨౦

యావత్ప్రతాపనిధిరాక్రమతే న భాను
రహ్నాయ తావదరుణేన తమో నిరస్తం
ఆయోధనాగ్రసరతాం త్వయి వీర యాతే
కిం వారిపూంస్తవ గురుః స్వయముచ్ఛినత్తి॥ ౨౧

శయ్యాం జహత్యుభయపక్షవినీతనిద్రాః
స్తంబేరమా ముఖరశృంఖలకర్షిణస్తే
యేషాం విభాంతి తరుణారుణరాగయోగా
ద్భిన్నాద్రిగైరికతటా ఇవ దంతకోశాః॥ ౨౨

దీర్ఘేష్వమీ నియమితాః పటమండపేషు
నిద్రాం విహాయ వనజాక్ష వనాయుదేశ్యాః
వక్త్రోష్మణా మలినయంతి పురోగతాని
లేహ్యాని సైంధవశిలాశకలాని వాహాః॥ ౨౩

భవతి విరళభక్తిర్మ్లానపుష్పోపహారః
స్వకిరణపరివేషోద్భేదశూన్యాః ప్రదీపాః
అయమపి చ గిరం నస్త్వత్ప్రబోధప్రయుక్తా
మనువదతి శుకస్తే మంజువాక్పంజరస్థః॥ ౨౪

ఇతి విరచితవాగ్భిర్వందిపుత్రైః కుమారః
సపది విగతనిద్రస్తల్పముజ్ఝాంచకార
మదపటునినదద్భిర్బోధితో రాజహంసైః
సురగజ ఇవ గాంగం సైకతం సుప్రతీకః॥ ౨౫

అథ విధిమవసాయ్య శాస్త్రదృష్టం
దివసముఖోచితమంచితాక్షిపక్ష్మా

బ్బువి వృక్షంబులనుండి జారిపడు నా ♦ పూలం బ్రభాతానిలం
బవధానంబున బాలసూర్యకరభి♦న్నాబ్జాళితోఁ గూర్చెడిన్॥ ౧౯

ఉ॥ క్రొంజిగియాణిముత్తెముల♦కున్ సరిమించెడు మంచుబిందువుల్
కెంజిగురాకులం బోలుచు ♦ లీలలు చూడఁగఁ గ్రిందివాతెఱన్
రంజిలుదంతకాంతులప♦రంపరఁ గూడి వెలుంగుచుండు నీ
మంజుతరస్మితంబులను ♦ మానక తెల్పు నరేంద్రనందనా॥ ౨౦

ఉ॥ ఆకసమున్ బ్రతాపనిధి ♦ యర్కుఁడు చేరకమున్నె చీఁకటిన్
వీఁక ననూరుఁ డెంతయును ♦ వే యెగఁజిమ్మెను వీరకోటిలోఁ
బ్రాకటనాయకుండవయి ♦ భాసిలుచుండఁగ నీవు వైరులన్
దాఁకి వధించు నేలొకో ర♦ణస్థలి నీజనకుండు రాఘవా॥ ౨౧

చ॥ ఇరుగడ నిద్ర దీరి కరు ♦ లెంతయు మ్రోగుచునుండ సంకిలుల్
తొలఁగెను సెజ్జ నంత నటఁ ♦ దోఁచిన సూర్యుని రక్తరశ్మిచే
నరుణతరప్రభాతతుల ♦ నందిన యగ్గజదంతకోశముల్
వఱలెను గైరికాద్రితటి ♦ వ్రచ్చినకైవడి నింపునించుచున్॥ ౨౨

చ॥ నిడుపుగఁ గట్టినట్టి పట♦నిర్మితమండపపాళియందుఁ బెం
పడరెడు పారసీకతుర♦గావళి నిద్రను బాపి ముందు సా
పడనిడినట్టి సైంధవపుఁ ♦ బల్కుల నెల్లను నోటియావిరిన్
గడుమలినంబు సేసెడిని ♦ గన్గొను మో యరవిందలోచనా॥ ౨౩

ఉ॥ పాడుటచేఁ గడున్ శిథిల♦భావముఁ గాంచె సుమోపహారముల్
వీడెను దీప్తిమండలము ♦ వెగ్గెడు దివ్వెల నీవు మేలుకో
నాడెడు మానువాక్యముల ♦ కందముగాఁ బ్రతిఁ బల్కి ముద్దుమా
ట్లాడుచుఁ బంజరమ్మున వి♦హారము సల్పెడు నీదు కీరమున్॥ ౨౪

ఉ॥ వందికుమారు లిప్పగిది ♦ వాగ్విభవంబులు చూపి లేపఁ గాఁ
జెందిన వేడ్కనంచలు ర♦చించెడు శబ్దముచేత లేచి యా
నందముతోడ గాంగపులి♦నంబుల వీడెడు సుప్రతీక మ
ట్లొందిన ప్రీతి మేల్కొని న♦రోత్తమసూతి తొలంగెఁ దల్పమున్॥ ౨౫

ఉ॥ అంతఁ బ్రభాతకృత్యముల ♦ నన్నియుఁ దీర్చి యథావిధిజ్ఞతన్
గాంతములైన రెప్పలను ♦ గ్రాలుకనుంగవ యొప్పు నయ్యజుం

కుశలవిరచితానుకూలవేషః
క్షితిపసమాజమగాత్స్వయంవరస్థం॥ ౭౬

ఇతి శ్రీరఘువంశే మహాకావ్యే కాళిదాసకృతౌ వజస్వయంవరాభి
గమనో నామ పంచమస్సర్గః.

డెంతయు దక్షు లర్థిరచి ♦ యించిన వేషముఁబూనిచేరె భూ
కాంతులు దత్స్వయంవరపుఁ ♦ గాంతుఁ నుగూడిన యాసభాస్థలిన్॥ ౭౬

గద్య.

ఇది శ్రీపరమేశ్వరకరుణాఫలిత లలితకవితాకలిత శ్రీరామలక్ష్మాంబా
బుచ్చివేంకయామాత్యతనూజాత సకలసజ్జనవిధేయ ఆదిపూడి
సోమనాధనామధేయప్రణీతంబయిన యాంధ్రరఘువం
శంబునందు నజస్వయంవరాభిగమనంబను
పంచమాశ్వాసము సంపూర్ణము.

శ్రీ

రఘువంశమ్

షష్ఠః సర్గః

సతత్రమంచేషు మనోజ్ఞ వేషాన్ । సింహాసనస్థా నుపచారవత్సు
వైమానికానాం మరుతా మపశ్య । దాకృష్టలీలా న్నరలోక పాలాన్॥ ౧

రతే ర్గృహీతానునయేన కామం । ప్రత్యర్పిత స్వాంగ మివేశ్వరేణ
కాకుత్స్థ మాలోకయతాం నృపాణాం । మనో బభూవేందుమతీ నిరాశం॥ ౨

వైదర్భ నిర్దిష్ట మసౌ కుమారః । క్లృప్తేనసోపాన పథేన మంచం
శిలావిభంగై ర్మృగరాజ శాబ । స్తుంగం నగోత్సంగ మివారురోహ॥ ౩

పరార్ధ్యవర్ణా స్తరణోపపన్న । మాసేదివాన్ రత్నవదాసనం సః
భూయిష్ఠమాసీ దుపమేయకాంతి । ర్మయూర పృష్ఠాశ్రయిణా గుహేన॥ ౪

తాసుశ్రియా రాజపరంపరాసు । ప్రభావిశేషోదయదుర్నిరీక్ష్యః
సహస్రధాత్మా వ్యరుచద్విభక్తః । పయోముచాం పంక్తిషు విద్యుతేవ॥ ౫

తేషాం మహార్హాసన సంస్థితానా । ముదార నేపథ్య భృతాం సమధ్యే
రరాజధామ్నా రఘుసూను రేవ । కల్పద్రుమాణా మివ పారిజాతః॥ ౬

నేత్రవ్రజాః పౌరజనస్య తస్మిన్ । విహాయ సర్వా న్నృపతీ న్నిపేతుః
మదోత్కటే రేచిత పుష్పవృక్షా । గంధద్విపే వన్యఇవ ద్విరేఫాః॥ ౭

అథస్తుతే వందిభి రన్వయజ్ఞైః । సోమార్కవంశ్యే నరదేవలోకే
సంచారితే చాగరుసారయోనౌ । ధూపే సముత్సర్పతి వైజయంతీః॥ ౮

పురోపకంఠోపవనా శ్రయాణాం । కలాపినా ముద్ధతనృత్యహేతౌ
ప్రధ్మాతశంఖే పరితో దిగంతాం । స్తూర్యస్వనే మూర్ఛతి మంగళార్థే॥ ౯

శ్రీ

రఘువంశము.

షష్ఠాశ్వాసము.

గీతములు.

దివి విమానాళి విహరించు ♦ దివిజవరుల । లీలలను గ్రాలి పర్యంక ♦ పాళిమీఁద
సింహపీఠములందుండి ♦ చెలఁగునృపుల । రమ్యవేషుల నటఁ గాంచె ♦ రఘుని సుతుఁడు॥ ౧

హరుని రతికాంత వేఁడఁగా ♦ నతనికరుణ । మరల దేహంబు దాల్చిన ♦ మరుఁడనంగ
నొప్పు కాకుత్స్థమణిఁ గాంచి ♦ యుర్విపాలు । రిందుమతిఁ గూరిచి నిరాశఁ ♦ జెందిరంత॥ ౨

ఱాళ్ళపై ఱాళ్లమీఁదుగా ♦ రమ్యశిఖరి । శిఖర మెక్కెడు సింహంపు ♦ శిశువువోలె
నవ్విదర్భాధిపతి చూప ♦ నక్కుమార । విభుఁడు మెట్టులమీఁదుగాఁ ♦ బీఠమెక్కె॥ ౩

రత్నకంబళరాజిచేఁ ♦ బ్రభదలిర్చు । నాసనంబునఁ గూర్చున్న ♦ యయ్యజుండు
చిత్రకాంతుల నెమ్మిపైఁ ♦ జెలఁగుచుండు । స్కందుతోఁ బోల్పనెంతయుఁ ♦ జాలియుండె॥ ౪

అంబుదాళిని వేరూపు ♦ లంది మెఱపు । చెలఁగి కనులకు మిఱుమిట్లు ♦ గొలుపునట్లు
రాజపంక్తుల రాజిల్లు ♦ రాజ్యలక్ష్మి । యధికకాంతిని దుస్సహ ♦ మయ్యెఁ జూడ॥ ౫

శ్రేష్ఠ సింహాసనంబులఁ ♦ జెన్నుమీఱి । యుజ్జ్వలంబగు వేషాల ♦ నొప్పియున్న
రాజులందఱిలో రఘు ♦ రాజసుతుఁడె । సురతరులఁ బారిజాతంబు ♦ కరణి మెఱసె॥ ౬

భృంగముల్ పుష్పవృక్షమ్ము ♦ లెల్లఁ బాసి । వచ్చి మదగంధ గజముపై ♦ వ్రాలినట్లు
పౌరజనముల సకలదృగ్ ♦ వ్రాతములును । బాసి రాజుల నజునిపై ♦ వచ్చివ్రాలె॥ ౭

సోమసూర్యకులంబుల ♦ భూమిపతుల । వంశచరితలు దెలిసిన ♦ వందితతులు
పాఠములు సల్ప నగరుధూ ♦ పమ్ములడరి । పర్వి చుట్టును ధ్వజముల ♦ పయికి నెగసె॥ ౮

శంఖమంగళతూర్య ని ♦ స్వానచయము । కడలకును ముట్టియంతటఁ ♦ గలసి నెఱయ
నగర కంఠోపవనముల ♦ నెగడుచుండు । నెమళులకు నృత్యహేతువై ♦ యమరె నపుడు॥ ౯

మనుష్యవాహ్యం చతురస్రయాన । మధ్యాస్య కన్యా పరివారశోభి
వివేశ మంచాంతర రాజమార్గం । పతింవరా క్లృప్త వివాహవేషా॥ ౧౦

తస్మి న్విధానాతిశయే విధాతుః । కన్యామయే నేత్రశతైక లక్ష్యే
నిపేతు రంతఃకరణై ర్నరేంద్రా । దేహైః స్థితాః కేవలమాసనేషు॥ ౧౧

తాంప్రత్యభివ్యక్త మనోరథానాం । మహీపతీనాం ప్రణయాగ్రదూత్యః
ప్రవాళశోభా ఇవపాదపానాం । శృంగారచేష్టా వివిధా బభూవుః॥ ౧౨

కశ్చిత్కరాభ్యా ముపగూఢనాళ । మాలోల పత్రాభి హతద్విరేఫం
రజోభిరంతః పరివేషబంధి । లీలారవిందం భ్రమయాం చకార॥ ౧౩

విస్రస్త మంసా దపరో విలాసీ । రత్నానువిద్ధాం గదకోటిలగ్నం
ప్రాలంబ ముత్కృష్య యథావకాశం । నినాయ సాచీకృత చారువక్త్రః॥ ౧౪

ఆకుంచితాగ్రాంగులినా తతోన్యః । కించిత్స మావర్జిత నేత్రశోభః
తిర్యగ్విసంసర్పి నఖప్రభేణ । పాదేన హైమం విలిలేఖ పీఠం॥ ౧౫

నివేశ్య వామం భుజమాసనార్ధే । తస్మి న్నివేశాదధికోన్నతాం సః
కశ్చిద్వివృత్త త్రికభిన్నహారః । సుహృత్సమాభాషణతత్పరోభూత్॥ ౧౬

విలాసినీ విభ్రమదంతపత్ర । మాపాండురం కేతకబర్హ మన్యః
ప్రియానితంబోచిత సంనివేశై । ర్విపాటయామాస యువానఖాగ్రైః॥ ౧౭

కుశేశయా తామ్రతలేన కశ్చిత్ । కరేణరేఖా ధ్వజలాంఛనేన
రత్నాంగుళీయ ప్రభయానువిద్ధా । నుదీరయామాస సలీలమక్షాన్॥ ౧౮

కశ్చిద్యథాభాగ మవస్థితేపి । స్వసంనివేశా ద్వ్యతిలంఘినీవ
వజ్రాంశుగర్భాంగులి రంధ్రమేకం । వ్యాపారయామాస కరం కిరీటే॥ ౧౯

తతోనృపాణాం శ్రుతవృత్తవంశా । పుంవత్ప్రగల్భా ప్రతిహార రక్షీ
ప్రాక్సన్నికర్షం మగధేశ్వరస్య । నీత్వా కుమారీ మవదత్సునందా॥ ౨౦

అసౌశరణ్యః శరణోన్ముఖానా । మగాధసత్త్వో మగధప్రతిష్ఠః
రాజాప్రజా రంజనలబ్ధవర్ణః । పరంతపో నామ యథార్థనామా॥ ౨౧

కామం నృపాః సంతు సహస్రశోన్యే । రాజన్వతీ మాహు రనేన భూమిం
నక్షత్రతారా గ్రహసంకులాపి । జ్యోతిష్మతీ చంద్రమసైవ రాత్రిః॥ ౨౨

పరిచరులతోడ నొప్పి వి♦వాహవేష । కలితయైన పతింవర ♦ కన్య నరులు
మోయుపల్లకినెక్కి ప్ర♦మోదమతిని । రాజపర్యంకమధ్యమా ♦ ర్గమునుజొచ్చె॥ ౧౦

వందలకొలంది వీక్షణ ♦ వ్రాతములకు । గుఱియగుచు బ్రహ్మసృష్టి న ♦ బ్బురమునగుచు
నెసఁగునాకన్నెపైవ్రాలె ♦ నృపులమనము । లంగములుమాత్రముండె సిం♦హాసనముల॥ ౧౧

ఆమెయందలి తమప్రేమ ♦ వ్యక్తపఱుచు । భూతలేంద్రుల ప్రణయాగ్ర ♦ దూతలనఁగ
వివిధ శృంగార చేష్టలు ♦ వెలసెనపుడు । వృక్షములయందుఁ బల్లవ ♦ శ్రీలువోలె॥ ౧౨

కదలిరేకులు తేంట్లను ♦ గడకునెట్ట । పరపరాగంబు లోపలఁ ♦ బరిధిగట్ట
నాళమును జేతఁబట్టి భూ ♦ నాథుఁడొక్కఁ । డందముగఁ ద్రిప్పె లీలార♦విందమపుడు॥

వేఱొకవిలాసి భూదండ ♦ జారిభుజము । రత్నఖచితవరాంగదా ♦ గ్రమునఁ దగులు
కొనిన సుందరముఖమును ♦ గొంతతిప్పి । దానిసవరించి యిడె యథా ♦ స్థానమందు॥

మఱియొకఁడు గొంతవెనుకకుఁ ♦ బఱపిదృష్టి । కాళ్లమునివ్రేళ్లువంచి బం ♦ గారుపాద
పీఠమును వ్రాయుచుండెను ♦ విమలనఖర । వక్రకాంతులు దానిపైఁ ♦ బర్వుచుండ॥ ౧౫

మించియెత్తుగ మూపు గా ♦ న్పించురీతి । వామభుజముంచి పీఠార్ధ ♦ భాగమందు
విరిసరముజారనొకయింత ♦ వెన్నుద్రిప్పి । యొకఁడుమాట్లాడఁగడఁగెను ♦ సఖునితోడ॥

మఱియొకఁడు స్వప్రియాంగన ♦ పిఱుఁదుమీఁద । నునుచుకొనగోటఁ గామినీ♦జనవిలాస
మునకునౌ దంతపత్రాళి ♦ కనువుగాఁగఁ । బచ్చగేదంగిరేకును ♦ బట్టిచీల్చె॥ ౧౭

ధ్వజము మొదలగు రేఖలఁ ♦ దనరుచుండి । పద్మమ ల్లెఱ్ఱగానుండు ♦ పాణితోడ
రత్నముల యుంగరమ్ముల ♦ ప్రభలుగ్రమ్మ । పాచికలు వైచె నొక్కఁడు♦పార్థివుండు॥

తలనుయుక్తస్థలంబునఁ ♦ దనరుచున్న । మకుట మొక్కఁడు దలఁగిన ♦ మాడ్కిదాని
నంటఁజొచ్చెను గరమున ♦ నక్కిరీట । వజ్రరుచి వ్రేళ్ళసందులఁ ♦ బడివెలుంగ॥ ౧౯

అంత రాడ్వంశచరితంబు ♦ లన్నివెలసి ♦ పురుషులంతటిప్రౌఢయై ♦ వఱలుచుఁ సు
ద్వారపాలననంద త♦త్కన్యనపుడు । తొలుతమగధేశుకడనిల్పి ♦ పలికెనిట్లు॥ ౨౦

అమితసత్త్వుఁడు మగధర♦క్షాస్పదుండు । శరణుజొచ్చినవారికి ♦ శరణమగుచుఁ
బ్రజలరంజింపఁజేసెడు ♦ భవ్యయశుఁడు । సార్థకపరంతపాఖ్యుఁ డీ♦క్ష్మావరుండు॥ ౨౧

పృథ్వివరులన్యులున్నను ♦ వేలకొలఁది । నితఁడురాజన్వతినిజేసె ♦ క్షితితలమును
లెక్కలేనన్నిగ్రహములు ♦ చుక్కలున్న । నిశనిజ్యోతిష్మతినిజేయు ♦ శశివిధమున॥ ౨౨

క్రియాప్రబంధా దయమధ్వరాణా । మజస్రమాహూత సహస్రనేత్రః
శచ్యాశ్చిరం పాండుకపోలలంబాన్ । మందారశూన్యా నలకాం శ్చకార॥ ౨౩

అనేన చేదిచ్ఛసి గృహ్యమాణం । పాణిం వరేణ్యేన కురుప్రవేశే
ప్రాసాదవాతాయన సంశ్రితానాం । నేత్రోత్సవం పుష్పపురాంగనానాం॥ ౨౪

ఏవంతయోక్తే తమవేక్ష్యకించిత్ । విస్రంసి దూర్వాంక మధూకమాలా
ఋజుప్రణామ క్రియయైవతన్వీ । ప్రత్యాదిదేశైన మభాషమాణా॥ ౨౫

తాంసైవవేత్ర గ్రహణే నియుక్తా । రాజాంతరం రాజసుతాం నినాయ
సమీరణోత్థేవ తరంగరేఖా । పద్మాంతరం మానసరాజహంసీం॥ ౨౬

జగాదచైనా మయమంగనాథః । సురాంగనా ప్రార్థిత యౌవనశ్రీః
వినీతనాగః కిలసూత్రకారై । రైంద్రం పదం భూమిగతోపి భుంక్తే॥ ౨౭

అనేనపర్యాస యతాశ్రు బిందూన్ । ముక్తాఫలస్థూల తమాన్స్తనేషు
ప్రత్యర్పితాః శత్రువిలాసినీనా । మున్ముచ్యసూత్రేణ వినైవహారాః॥ ౨౮

నిసర్గభిన్నాస్పద మేకసంస్థ । మస్మిన్ద్వయం శ్రీశ్చ సరస్వతీచ
కాంత్యాగిరా సూనృతయాచ యోగ్యా । త్వమేవకల్యాణి తయోస్తృతీయా॥ ౨౯

అథాంగరాజా దవతార్యచక్షు । ర్యాహీతి జన్యా మవదత్కుమారీ
నాసౌనకామ్యో నచవేదసమ్య । గ్ద్రష్టుంనసా భిన్నరుచిర్హిలోకః॥ ౩౦

తతఃపరం దుఃప్రసహం ద్విషద్భి । ర్నృపం నియుక్తా ప్రతిహారభూమౌ
నిదర్శయామాస విశేషదృశ్య । మిందుం నవోత్థాన మివేందుమత్యై॥ ౩౧

అవంతినాథోయ ముదగ్రబాహు । ర్విశాలవక్షా స్తనువృత్తమధ్యః
ఆరోప్యచక్ర భ్రమ ముష్ణతేజా । స్త్వష్ట్రేవ యత్నోల్లిఖితో విభాతి॥ ౩౨

అస్యప్రయాణేషు సమగ్రశక్తే । రగ్రేసరై ర్వాజిభి రుత్థితాని
కుర్వంతిసామంత శిఖామణీనాం । ప్రభాప్రరోహా స్తమయం రజాంసి॥ ౩౩

అసౌమహాకాల నికేతనస్య । వసన్నదూరే కిల చంద్రమౌళేః
తమిస్రపక్షేపి సహప్రియాభి । ర్జ్యోత్స్నావతో నిర్విశతిప్రదోషాన్॥ ౩౪

అనేనయూనా సహపార్థివేన । రంభోరుకచ్చి న్మనసోరుచిస్తే
సిప్రాతరంగానిల కంపితాసు । విహర్తుముద్యాన పరంపరాసు॥ ౩౫

ఎడతెగక జన్నములు సేసి ♦ యెపుడు నింద్రుఁ । బిల్చి శచివెల్ల చెక్కుల ♦ వ్రేలునట్టి
ముంగురులయందు మందార ♦ పుష్పచయము । చేరకుండఁగఁ జేసెను ♦ జిరమితండు॥

ఈవరేణ్యుని చేపట్టు ♦ దేని నీవు । బుష్పపురమును జొచ్చి యా ♦ పురములోని
యువులప్రాసాదవాతాయ ♦ నములఁ జూచు । చానలకు నేత్రపర్వంబు ♦ సలుపఁగలవు॥

అనుచుఁ జెప్పినవాలించి ♦ యతనిఁ గాంచి । గరికతో నొప్పు నిప్పపూ ♦ సరముగదల
ఋజుగతిని ప్రాలుమతి నమ ♦ స్కృతి నొనర్చి । తన్వి మానముతోడ నా ♦ తనిఁ దొలఁగె॥

మానసమరాళి నొండు ప♦ద్మమును జేర్చు । గాలిచేఁ గల్గు తరఁగల ♦ పోలిపగిది
రాజపుత్రిని మఱియొక ♦ రాజుఁ జేర్చె । యనియె వేత్రమ్ము దాల్చిన ♦ యాసునంద॥ ౨౬

అంగనాథుఁ డితండు సు♦రాంగనాళి । కోరుయౌవనకాంతిఁ జె♦న్నారువాఁడు
గజములకు శిక్ష ఋషులచేఁ ♦ గఱపినాఁడు । ధరణిపై నింద్రవిభవంబు ♦ దాల్చినాఁడు॥

అశ్రుబిందులు ముత్తెమ్ము ♦ లంతలేసి । వైరికాంతల చనులపైఁ ♦ బ్రస్తరించి
యితఁడు ముగ్గొన్న సరులకుఁ ♦ బ్రతిగ నిడిన । దారములు లేని దండల ♦ తీరుగొలిపె॥ ౨౮

భిన్నవాసస్వభావలై ♦ యున్న నిటను । శ్రీసరస్వతు లిద్దరుఁ ♦ జేరి రొకట
సత్యవాక్పూతసౌందర్య ♦ శాలివీవు । గూడియుంటకు యోగ్యవు ♦ మూఁడవదిగ॥ ౨౯

అనుడు నాతనిపై దృష్టి ♦ నట్టిదింపి । పదయనుచుఁ జెప్పెఁ జెలికి న ♦ ప్రభుకుమారి
తానెఱుంగఁగఁ జాలదా? ♦ తగఁడ యతఁడు । అవని నభిరుచి భిన్నమౌ ♦ నంతెగాక॥ ౩౦

అంత దౌవారిక సునంద ♦ యరితతులకు । దుష్ప్రసహ్యుని నూత్న చం♦ద్రుండువోలెఁ
జూడ నెంతయు యోగ్యుని ♦ సుభగు నృపుని । నింకొకనిఁ జూపి యిట్లనె♦ నిందుమతికి॥ ౩౧

నిడుదలైనట్టి బాహువుల్ ♦ వెడఁద రొమ్ము । గుండ్రమౌ సన్న నడుమును ♦ గొమరు మిగులఁ
ద్వష్ట్రి చక్రభ్రమంబుపైఁ ♦ దవిలి రాయ । బఱలు రవిఁబోలు నీతఁ డ♦వంతివిభుఁడు॥ ౩౨

శక్తిసంపూర్ణుఁ డీతని ♦ జైత్రయాత్ర । ముందు నడిచెడు హరితతిఁ ♦ బొడము రజము
లఖిలసామంతరాజ తే♦జాంకురముల । కస్తమానంబు గల్పించు ♦ నద్భుతముగ॥ ౩౩

అమ్మహాకాలనిలయు శ♦శాంకమౌళి । కెలన వసియించుఁ గావునఁ ♦ గృష్ణపక్ష
మందుఁ గూడను దనప్రియ ♦ రాండ్రతోడ । ననుభవించును జంద్రికా ♦ యామినులను॥

ఈపడుచు వీనితోఁ గూడి ♦ యింపుమీఱ । విమలసిప్రాతరంగాళి ♦ వెడలుగాలి
వలనఁ గంపించు నుద్యాన ♦ పాళియందుఁ । జెలఁగఁ గోరునె రంభోరు ♦ తెలుపుమనిన॥ ౩౫

తస్మిన్నభిద్యోతిత బంధుపద్మే । ప్రతాపసంశోషిత శత్రుపంకే
బబంధసానోత్తమ సౌకుమార్యా । కుముద్వతీ భానుమతీవ భావమ్॥ ౩౬

తామగ్రతస్తామర స్సాంతరాభా । మనూపరాజస్య గుణైరనూనామ్
విధాయసృష్టిం లలితాం విధాతు । ర్జగాద భూయః సుదతీం సునందా॥ ౩౭

సంగ్రామనిర్విష్ట సహస్రబాహు । రష్టాదశద్వీప నిఖాత యూపః
అనన్యసాధారణ రాజశబ్దో । బభూవయోగీ కిల కార్త వీర్యః॥ ౩౮

అకార్యచింతా సమకాలమేవ । ప్రాదుర్భవం శ్చాపధరః పురస్తాత్
అంతః శరీరేష్వపియః ప్రజానాం । ప్రత్యాదిదేశా వినయం వినేతా॥ ౩౯

జ్యాబంధ నిష్పంద భుజేనయస్య । వినిఃశ్వసద్వక్త్ర పరంపరేణ
కారాగృహే నిర్జితవాసవేన । లంకేశ్వరే ణోషిత మాప్రసాదాత్॥ ౪౦

తస్యాన్వయే భూపతిరేష జాతః । ప్రతీప ఇత్యాగమ వృద్ధసేవీ
యేనశ్రియః సంశ్రయదోషరూఢం । స్వభావలోలేత్యయశః ప్రమృష్టం॥ ౪౧

ఆయోధనే కృష్ణగతిం సహాయ । మవాప్యయః క్షత్రియ కాలరాత్రిం
ధారాంశితాం రామపరశ్వధస్య । సంభావయ త్యుత్పలపత్రసారాం॥ ౪౨

అస్యాంకలక్ష్మీ ర్భవ దీర్ఘబాహో । ర్మాహిష్మతీ వప్రనితంబకాంచీం
ప్రాసాదజాలై ర్జలవేణిరమ్యాం । రేవాంయది ప్రేక్షితు మస్తికామః॥ ౪౩

తస్యాః ప్రకామం ప్రియదర్శనోపి । నసక్షితీశో రుచయే బభూవ
శరత్ప్రమృష్టాంబుధరోపరోధః । శశీవపర్యాప్త కలోనలిన్యాః॥ ౪౪

సాశూరసేనాధిపతిం సుషేణ । ముద్దిశ్యలోకాం తరగీతకీర్తిం
ఆచారశుద్ధో భయవంశదీపం । శుద్ధాంతరక్ష్యా జగదేకుమారీ॥ ౪౫

నీపాన్వయః పార్థివ ఏషయజ్వా । గుణైర్యమాశ్రిత్య పరస్పరేణ
సిద్ధాశ్రమం శాంత మివైత్యసత్త్వై । ర్నైసర్గికో ప్యుత్ససృజే విరోధః॥ ౪౬

యస్యాత్మగేహే నయనాభిరామా । కాంతి ర్హిమాంశో రివసన్నివిష్టా
హర్మ్యాగ్ర సంరూఢ తృణాంకురేషు । తేజోవిషహ్యం రిపుమందిరేషు॥ ౪౭

యస్యావరోధ స్తనచందనానాం । ప్రక్షాళనా ద్వారివిహారకాలే
కళిందకన్యా మధురాంగతాపి । గంగోర్మిసంసక్త జలేవభాతి॥ ౪౮

బంధుపద్మమ్ములలరించి ♦ వైరిపంక । మింకఁజేసిప్రతాపాన ♦ నెసఁగునతని
యందు మృదుల కుముద్వతి ♦ యాత్మభావ । బంధమునుభానుమతివలెఁ ♦ బఱుపదయ్యె॥ ౩౬

అంతఁగంజాతగర్భంపుఁ ♦ గాంతికలిగి । వనజగర్భునిసృష్టికి ♦ వన్నెయిడెడు
రూపనుగుణాఢ్యసుదతి న ♦ నూపనృపతి । యెదుటఁజేర్చిసునంద దా ♦ నిట్లుపలికె॥ ౩౭

యూపములఁబదునెన్మిది ♦ ద్వీపములను । నిల్పివేయిభుజమ్ములఁ ♦ గొల్పియాజిఁ
బరులుగనఁగాని రాజశ ♦ బ్దంబుఁబడసి । యుండెఁగాకార్తవీర్యుఁడ ♦ యోగియొకఁడు॥

సలుపఁదగనివి సలుపంగఁ ♦ దలఁచునంత । నెక్కిడినచాపముఁదాల్చి ♦ యెదుటనిల్చి
చెడుతలంపులుమనములఁ ♦ జెందకుండఁ । బ్రజలశిక్షించిరక్షించు ♦ వాఁడతండు॥ ౩౯

అల్లెత్రాటనుభుజము ల ♦ ల్లాడకుండఁ । గట్టనిట్టూర్పువెట్టి వ ♦ క్త్రములయందు
నతనిచెఱనుండెఁగరుణించి ♦ యనుపుదాఁక । నింద్రుగెల్చినయట్టి లం ♦ కేశ్వరుండు॥ ౪౦

అతనికులమున నీప్రతీ ♦ పాఖ్యనృపతి । జ్ఞానవృద్ధులఁగొల్చు సు ♦ జ్ఞానికలిగి
సిరికినాశ్రితదోషాళి ♦ చేతఁబొడమ । ప్రకృతి చంచలయనునిందఁ ♦ బాపివైచె॥ ౪౧

వహ్నిసాయంబుయుద్ధానఁ ♦ బడసియితఁడు । క్షత్రియులకాలరాత్రియై ♦ చన్నయట్టి
పరశురామునివాఁడియౌ ♦ పరశుధారఁ । గలువరేకులసారంబు ♦ గాఁగనెంచె॥ ౪౨

మించిమాహిష్మతీవప్ర ♦ కాంచియైన । విమలరేవానదీపూర ♦ విభవములను
హర్మ్యములనుండిచూడఁగా ♦ నాసయున్న । నగుము నీవీమహాభుజు ♦ నంకలక్ష్మి॥ ౪౩

ఎంతప్రియదర్శనుండైన ♦ నిందుమతికి । నన్నృపాలుఁడురుచియింపఁ ♦ డయ్యెఁ గోర
మొగిలువీడి శరత్కళా ♦ పూర్ణుఁడయ్యు । నిందుఁ డబ్జంబులకు రుచి ♦ యింపనట్లు॥ ౪౪

అంత నక్కన్యకిట్లనె ♦ నాసునంద । యుభయకులదీపమును మఱి ♦ శుభచరిత్రుఁ
డగుచు లోకాంతరములను ♦ యశముగాంచి । చెలఁగునాశూరసేను సు ♦ షేణుఁజూపి॥ ౪౫

ఇతఁడునీపాన్వయుఁడుయాజి ♦ యితనిఁబొంది । గుణములన్యోన్యవైరంబు ♦ గొనకపోదలు
శాంతసిద్ధాశ్రమముఁబొంది ♦ సత్త్వచయము । ప్రకృతివైరమ్ములనుమాని ♦ పరఁగురీతి॥ ౪౬

కనులకభిరామమౌచంద్ర ♦ కాంతివంటి । కాంతితనమందిరమ్మునఁ ♦ గ్రాలఁజేసె
భూరిహర్మ్యాగ్రములగడ్డి ♦ మొలచియున్న । శత్రుగృహములదుస్సహ ♦ శౌర్యముంచె॥ ౪౭

ఇతఁడు జలకేళిశుద్ధాంత ♦ సతులఁగూడి । సలుపఁదత్కుచచందన ♦ ములనుగలసి
యమునమధురాపురప్రాంత ♦ మందునున్న । గంగతరఁగలఁగూడిన ♦ కరణినొప్పు॥ ౪౮

త్రస్తేన తార్క్ష్యాత్కిల కాలియేన । మణింవిసృష్టం యమునౌకసా యః
వక్షస్స్థల వ్యాపి రుచందధానః । సకౌస్తుభం హ్రేపయతీవకృష్ణం॥ ౪౯

సంభావ్య భర్తారమమూం యువానం । మృదుప్రవాళో త్తర పుష్పశయ్యే
బృందావనే చైత్రరథా దనూనే । నిర్విశ్యతాం సుందరి యౌవనశ్రీః॥ ౫౦

అధ్యాస్య చాంభః పృషతోక్షితాని । శైలేయగంధీని శిలాతలాని
కలాపినాంప్రావృషి పశ్యనృత్యం । కాంతాసు గోవర్ధన కందరాసు॥ ౫౧

నృపంతమావర్త । మనోజ్ఞనాభిః । సావ్యత్యగా దన్యతః ఘూర్భవితీ౹
మహీధరం మార్గవశాదుపేతం । స్రోతోవహా సాగరగామినీవ॥ ౫౨

అథాంగదాశ్లిష్టభుజం భుజిష్యా । హేమాంగదం నామకళింగ నాథమ్
ఆసేదుషీం సాదితశత్రుపక్షం । బాలామబాలేందుముఖీం బభాషే॥ ౫౩

అసౌమహేంద్రాద్రి సమానసారః । పతిర్మహేంద్రస్య మహోదధేశ్చ
యస్యక్షర త్సైన్య గజచ్ఛలేన । యాత్రాసుయాతీవ పురోమహేంద్రః॥ ౫౪

జ్యాఘాతరేఖే సుభుజో భుజాభ్యాం । బిభర్తి యశ్చాపభృతాం పురోగః
రిపుశ్రియాం సాంజన బాష్పసేకే । బందీకృతానా మివ పద్ధతీద్వే॥ ౫౫

యమాత్మనః సద్మని సన్నికృష్టో । మంద్రధ్వని త్యాజిత యామతూర్యః
ప్రాసాదవాతాయన దృశ్యవీచిః । ప్రబోధయ త్యర్ణవ ఏవసుప్తం॥ ౫౬

అనేనసార్ధం విహరాంబురాశే । స్తీరేషు తాళీవనమర్మరేషు
ద్వీపాంతరానీత లవంగపుష్పై । రపాకృత స్వేదలవామరుద్భిః॥ ౫౭

ప్రలోభితా ప్యాకృతి లోభనీయా । విదర్భరాజావర జాతయైవం
తస్మాదపావర్తత దూరకృష్టా । నిత్యేవలక్ష్మీః ప్రతికూలదైవాత్॥ ౫౮

అథోరగాఖ్యస్య పురస్యనాథం । దౌవారికీ దేవసరూప మేత్య
ఇతశ్చకోరాక్షి విలోకయేతి । పూర్వానుశిష్టాం నిజగాదభోజ్యాం॥ ౫౯

పాండ్యోయమంసార్పిత లంబహారః । క్లృప్తాంగరాగో హరిచందనేన
ఆభాతిబాలాతప రక్తసానుః । సనిర్ఝరోద్గార ఇవాద్రిరాజః॥ ౬౦

వింధ్యస్య సంస్తంభయితామహాద్రే । ర్నిశ్శేషపీతోజ్ఝిత సింధురాజః
ప్రీత్యాశ్వ మేధావభృథార్ద్రమూర్తేః । సౌస్నాతికో యస్య భవత్యగస్త్యః॥ ౬౧

గరుడునకునోడి యమునలోఁ ♦ గాఁపురంబు।సలుపు కాళియుఁ డిచ్చిన ♦ వెలుఁగుమణిని
వక్షమునఁదాల్చుఁగౌస్తుభ ♦ వజ్రమూను । కృష్ణునకులజ్జగొల్పెడు ♦ క్రియనితండు॥౪౯

ఈపడుచు వీని భర్తగా ♦ నెంచినీవు । చిగురు లునిచిన మెత్తపూ ♦ సెజ్జమీఁద
యౌవనశ్రీలసుందరీ ♦ యనుభవింపు । చైత్రరథతుల్యబృందావి ♦ చిత్రవనిని॥ ౫౦

రాతిపూపరిమళముల ♦ రమ్యమగుచుఁ । జినుకులనుగాంచి తడిసిన ♦ శిలలనుండి
కనుము గోవర్ధనాచింత ♦ కందరములఁ । గలుగుశిఖినృత్యముల వాన ♦ కాలునందు॥ ౫౧

అన్య పతినిఁగఁదెలిసి త♦న్నక్కుమారి । సుడిపగిదినాభిచెన్నారు ♦ సుందరాంగి
యబ్ధిఁజనుచున్ననడ్డమై ♦ యదిరిరాఁగఁ । దప్పునదివలెఁ దన్నృపుఁ ♦ దప్పిచనియె॥౫౨

అంత రిపుపక్షభంగు హే♦మాంగదాఖ్యు । నంగదాంచితబాహు క♦ళింగనాథు
నెదుటిబాలకుఁబూర్ణేందు ♦ వదనకనియె । నమలదౌవారికామణి ♦ యా సునంద॥ ౫౩

ఇతఁడు బలమునఁబోలు మ♦హేంద్రగిరిని । నేలుచుండుమహాబ్ధి మ♦హేంద్రములను
ఇతనియాత్రలముందు మ♦హేంద్రశైల । మరుగుమదగజతతి మిష ♦ ననఁగఁదోఁచు॥ ౫౪

కార్ముకధరాగ్రగణ్యుఁడై ♦ శ్రీలునితఁడు । గలనఁగొనిచనురిపులక్ష్మి ♦ కజ్జలాశ్రు
ధారఁదడిసినరెండు ప♦థమ్ములనఁగ । భుజములఁగిణాంక రేఖలు ♦ పూనినాఁడు॥ ౫౫

అబ్ధియీతనినిలయంబు ♦ నంటియుంట । నతులరవముల యామతూ♦ర్యములమించి
సౌధజాలాళివీచి ద♦ర్శనమొసంగి । మేలుకొలుపును సుప్తు న్నృ♦పాలునితని॥ ౫౬

పడసిద్వీపాంతరలవంగ ♦ పరిమళమును । జెమటలార్చెడువాతపో ♦ తములఁజెలఁగి
తాళవనములమర్మర ♦ ధ్వనులమించు । జలధితటములనితనితో ♦ సలుపుకేళి॥ ౫౭

అనుచు లోభమ్మునెంతఁ గొ♦ల్పినను వినక । రూపవతిభోజుచెల్లె లా ♦ భూపుఁదొలఁగెఁ
దన్నుదూరాననుండి య♦త్నమునదేఁగ । సిరితలంపక దురదృష్టుఁ ♦ దొలఁగుకరణి॥ ౫౮

అంతభోజాన్వయనుగూడి ♦ యమరరూపు । నాగపురనృపుఁజేరి సు♦నందపలికె
నిందుమతితోడనెప్పటి ♦ చందమునను । గాంచుమిటును జకోరాక్షి ♦ యంచుఁజూపి॥ ౫౯

పాండ్యుఁడీతఁడుచందన ♦ పంకములఁది । మూఁపుననుహారములువ్రేలఁ ♦ బొదలుచుండు
నెట్టినెసానువొప్ప లే ♦ యెండచేత । నేళ్లుదిగఁబాఱఁగ్రాలు న♦గేంద్రుపగిది॥ ౬౦

అశ్వమేధావభృథముచే ♦ నంగమెల్ల । దడిసియున్నతనికి సౌస్నాత♦కుఁడును బ్రియుఁడు
వింధ్యము నణంచి సంద్రమ్ము♦ పీల్చిదానిఁ । గ్రమ్మఱఁద్యజించినట్టి య♦గస్త్యమౌని॥౬౧

అస్త్రం హరాదాప్తవతా దురాపం । యేనేంద్రలోకావజయాయ దృప్తః
పురా జనస్థానవిమర్దశంకీ । సంధాయ లంకాధిపతిః ప్రతస్థే॥ ౬౨

అనేన పాణౌ విధివద్గృహీతే । మహాకులీనేన మహీవ గుర్వీ
రత్నానువిద్ధార్ణవమేఖలాయా । దిశః సపత్నీ భవ దక్షిణస్యాః॥ ౬౩

తాంబూలవల్లీపరిణద్ధపూగా । స్వేలాలతాలింగితచందనాసు
తమాలపత్రాస్తరణాసు రంతుం । ప్రసీద శశ్వన్మలయస్థలీషు॥ ౬౪

ఇందీవరశ్యామతనుర్నృపోఽసౌ । త్వం రోచనాగౌరశరీరయష్టిః
అన్యోన్యశోభాపరివృద్ధయే వాం । యోగస్తటిత్తోయదయోరివాస్తు॥ ౬౫

స్వసుర్విదర్భాధిపతేస్తదీయో । లేభేఽంతరం చేతసి నోపదేశః
దివాకరాదర్శనబద్ధకోశే । నక్షత్రనాథాంశురివారవిందే॥ ౬౬

సంచారిణీ దీపశిఖేవ రాత్రౌ । యం యం వ్యతీయాయ పతింవరా సా
నరేంద్రమార్గాట్ట ఇవ ప్రపేదే । వివర్ణభావం స స భూమిపాలః॥ ౬౭

తస్యాం రఘోః సూనురుపస్థితాయాం । వృణీత మాం నేతి సమాకులోఽభూత్
వామేతరః సంశయమస్య బాహుః । కేయూరబంధోచ్ఛ్వసితైర్నునోద॥ ౬౮

తం ప్రాప్య సర్వావయవానవద్యం । వ్యావర్తతాన్యోపగమాత్కుమారీ
న హి ప్రఫుల్లం సహకారమేత్య । వృక్షాంతరం కాంక్షతి షట్పదాలీ॥ ౬౯

తస్మిన్సమావేశితచిత్తవృత్తి । మిందుప్రభామిందుమతీమవేక్ష్య
ప్రచక్రమే వక్తుమనుక్రమజ్ఞా । సవిస్తరం వాక్యమిదం సునందా॥ ౭౦

ఇక్ష్వాకువంశ్యః కకుదం నృపాణాం । కకుత్స్థ ఇత్యాహితలక్షణోఽభూత్
కాకుత్స్థశబ్దం యత ఉన్నతేచ్ఛాః । శ్లాఘ్యం దధత్యుత్తరకోసలేంద్రాః॥ ౭౧

మహేంద్రమాస్థాయ మహోక్షరూపం । యః సంయతి ప్రాప్తపినాకిలీలః
చకార బాణైరసురాంగనానాం । గండస్థలీః ప్రోషితపత్రలేఖాః॥ ౭౨

ఐరావతాస్ఫాలనవిశ్లథం యః । సంఘట్టయన్నంగదమంగదేన
ఉపేయుషః స్వామపి మూర్తిమగ్ర్యా । మర్ధాసనం గోత్రభిదోఽధితస్థౌ॥ ౭౩

జాతః కులే తస్య కిలోరుకీర్తిః । కులప్రదీపో నృపతిర్దిలీపః
అతిష్ఠదేకోనశతక్రతుత్వే । శక్రాభ్యసూయావినివృత్తయే యః॥ ౭౪

హరునిచేనస్త్రమంది దు♦రాపుఁడైన । యీతఁడోర్చు జనస్థాన♦మేచియంచుఁ
దొలుత సంధినినీతని ♦ తోడసలిపి । యింద్రుపైనేగెఁ బేర్చి లం♦కేశ్వరుండు॥ ౬౨

విధివిహితమైనయట్టి స♦ద్విధులతోడ । నిమ్మహాకులుకరము గ్ర♦హించినీవు
మణియుతార్ణవమేఖలా ♦ మండితయగు । వసుధవలె దక్షిణాశాస ♦ పత్నివగుము॥ ౬౩

ఏలకులుబ్రాకుచందన ♦ వృక్షములను । నాగవల్లులుపెనగొన్న ♦ పూగములను
బైఁబయినిరాలిన తమాల ♦ పత్రములను । జెలఁగుమలయస్థలులకేళి ♦ సలుపుమీవు॥ ౬౪

ఎసఁగునీలోత్పలశ్యామ ♦ మితనిమేను । నెగడుగోరోజనపుఁజాయ ♦ నీదుతనువు
మీసమాగమ మాతటి ♦ న్మేఘములను । మించి యన్యోన్యశోభను ♦ బెంచుఁగాత॥ ౬౫

ఆనెడుచెలిబోధయవకాశ ♦ మందదయ్యె । నావిదర్భేశుచెలియలి ♦ యాత్మయందు
నర్కుఁ గానమిమోడ్చిన ♦ యబ్జమందు । నిందుకిరణాళి యవకాశ ♦ మందనట్లు॥ ౬౬

ఆపతింవరయొక్కొక్క ♦ భూపుదాఁటి । పోవవైవర్ణ్యమాతనిఁ ♦ బొందుచుండె
రాత్రిదివ్వటిఁగొనిచన ♦ రాజవీథిఁ । గడచినగృహంబుచీఁకటిఁ ♦ బడయుపగిది॥ ౬౭

అంతరఘుసూతితినుడాయ ♦ నామెఁజూచి । వలచునో లేదొయనిమదిఁ ♦ గలఁగఁజొచ్చె
సడలభుజకీర్తియాతని ♦ కుడిభుజమ్ము । వడిగఁగంపించి సంశయ ♦ మెడలఁజేసె॥ ౬౮

అతనిసర్వాంగసుందరు ♦ నక్కుమారి । చేరియన్యులడాయంగఁ ♦ గోరదయ్యెఁ
బుష్పితరసాలభూజంబు ♦ పొంతఁజేరి । యన్యవృక్షంబుఁగోరునే ♦ యళికులంబు॥ ౬౯

మానసప్రవృత్తినాతని ♦ లోనఁజేర్చి । యిందుకాంతినిజెన్నారు ♦ నిందుమతిని
గాంచి పల్కులక్రమముఁ జ♦క్కఁగనెఱుంగు । నాసునంద సవిస్తృతి♦ననియెనిట్లు॥ ౭౦

తిలకమైయుండనిక్ష్వాకు ♦ కులమునందు । ఖ్యాతగుణుఁడు కకుత్స్థుఁడు ♦ గలిగెఁగాన
నుత్తరపుఁగోసలేశ్వరు ♦ లున్నతేచ్ఛ । లందికాకుత్స్థపూజ్యాంక ♦ మలరుచుండ్రి॥ ౭౧

వృషభరూపంబుదాల్చిన ♦ యింద్రునెక్కి । యాలమున నాపినాకిని ♦ లీలఁబోలిచి
రాక్షసస్త్రీలచెక్కిళ్ళ ♦ వ్రాసియున్న । చిత్రములబాణములచేతఁ♦జెఱిచెనతఁడు॥ ౭౨

అగ్గిరిభేదితనపూజ్య ♦ మైనరూప । మందినపుడును నతని పీ♦ఠార్థమందు
నమరకరిఁదట్టసడలిన ♦ యంగదమ్ము । నంగదము రాయఁగూర్చుండి ♦ యలరఁగలిగె॥ ౭౩

అతనికులమునఁగులదీపుఁ ♦ డౌదిలీప । నృపతియురుకీర్తి జన్మించి ♦ యొలమినించి
శక్రునియసూయమాన్పఁగా ♦ సలిపెనొకటి । దక్కువగ నూఱుజన్నముల్ ♦ధరణిమీఁద॥

యస్మిన్మహీం శాసతి వాణినీనాం । నిద్రాంవిహారార్ధపథే గతానాం
వాతోపినాస్రంసయదంశుకాని । కోలంబయే దాహరణాయ హస్తం॥ ౭౫

పుత్రోరఘుస్తస్య పదంప్రశాస్తి । మహాక్రతోర్విశ్వజితఃప్రయోక్తా
చతుర్దిగావర్జిత సంభృతాంయో । మృత్పాత్రశేషా మకరోద్విభూతిం॥ ౭౬

ఆరూఢమద్రీనుదధీన్వితీర్ణం । భుజంగమానాంవ సతింప్రవిష్టం
ఊర్ధ్వంగతంయస్య నచానుబంధ । యశః పరిచ్ఛేత్తుమియత్తయాలం॥ ౭౭

అసౌకుమారస్త మజోనుజాత । స్త్రివిష్టపస్యేవ పతింజయంతః
గుర్వీం ధురం యోభువనస్యపిత్రా । ధుర్యేణదమ్యః సదృశం బిభర్తి॥ ౭౮

కులేనకాంత్యా వయసానవేన । గుణైశ్చతై స్తైర్వినయ ప్రధానైః
త్వమాత్మనస్తుల్య మముంవృణీష్వ । రత్నంసమాగచ్ఛతు కాంచనేన॥ ౭౯

తతఃసునందా వచనావసానే । లజ్జాంతనూకృత్య నరేంద్రకన్యా
దృష్ట్యాప్రసాదామలయా కుమారం । ప్రత్యగ్రహీ త్సంవరణస్రజేవ॥ ౮౦

సాయూని తస్మిన్నభిలాష బంధం । శశాకశాలీనతయా నవక్తుం
రోమాంచలక్ష్యే ణచ గాత్రయష్టిః । భిత్త్వానిరాక్రామ దరాలకేశ్యాః॥ ౮౧

తథాగతాయాం పరిహాసపూర్వం । సఖ్యాంసఖీ వేత్రభృదా బభాషే
ఆర్యేవ్రజామోన్యత ఇత్యథైనాం । వధూరసూయాకుటిలం దదర్శ॥ ౮౨

సాచూర్ణగౌరం రఘునందనస్య । ధాత్రీకరాభ్యాం కరభోపమోరూః
ఆసంజయామాస యథాప్రవేశం । కంఠేగుణంమూర్త మివానురాగం॥ ౮౩

తయా స్రజామంగళపుష్పమయ్యా । విశాలవక్షఃస్థల లంబయాసః
అమంస్త కంఠార్పితబాహుపాశాం । విదరరాజావరజాం వరేణ్యాః॥ ౮౪

శశినముపగతేయం కౌముదీమేఘముక్తం
జలనిధిమనురూపం జహ్నుకన్యావతీర్ణా
ఇతిసమగుణయోగ ప్రీతయస్తత్రపౌరాః
శ్రవణకటునృపాణా మేకవాక్యంవివవ్రుః॥ ౮౫

ప్రముదితవరపక్ష మేకతస్తత్
క్షితిపతిమండల మన్యతోవితానం

అతఁడుధర నేలచుండ విహారభూమి । కరుగుదారిని నిద్రించు ♦ నట్టిమత్తు
రాలివల్వలుముట్టఁడు ♦ గాలికూడఁ । బరుఁడెవఁడు చూచుహస్తంబు ♦ వానిగొనఁగ॥

విశ్వజిద్యాగ మొనరించి ♦ వెలయుచుండు । నతనిపుత్రుండు రఘువేల్పు ♦ నతనిపదము
నలుదెసలనార్చికొన్నట్టి ♦ కలిమినెల్ల । నొక్కమృత్పాత్రగామార్చి ♦ యొప్పువాఁడు॥

అచలములనెక్కెఁదాఁటె మహార్ణవముల । నురగులనివాసమునుజొచ్చె ♦ నూర్ధ్వమరిగె
నడ్డులేకయె విహరించె ♦ నతనియశము । దానిఁగొల్వంగ శక్యమే ♦ దేనసైన॥ ౭౭

స్వర్గపతికిజయంతుని ♦ చందమందు । నతనికిఁగుమారుఁ డితఁ డజుఁ ♦ డవతరించి
తండ్రితోఁదుల్యముగఁదాల్చె ♦ ధరణిభరము । మత్తనృషభముసరిమోచు ♦ గిత్తవోలె॥

వినయముప్రధానమైయొప్పు ♦ విమలకాంతి । కులగుణప్రాయములనీకుఁ ♦ దులయితండు
గోరివరియింపుమీతనిఁ ♦ గూర్మిమీఱఁ । గనకమునుగూడి రత్నమ్ము ♦ క్రాలుఁ గాత॥ ౭౯

అనుమసఖిపల్కఁ గావిని ♦ యంతమందు । నించుకతొలంగిలజ్జ నరేంద్రకన్య
ప్రవిమలామోదదృష్టితో ♦ రాకొమారు । స్రజముతోవలె వరియించి ♦ సంతసించె॥ ౮౦

రఘుసుతునిమీఁదితన యను ♦ రాగమువుడు। బాలసిగ్గునఁబ్రకటింపఁ ♦ జాలదయ్యెఁ
గాననావక్రకుంతల ♦ గాత్రయష్టి । ప్ర[illegible]బులకల[illegible] ♦ వ్యాజమునను॥ ౮౧

ఇప్పగిదినుండు నెచ్చెలి ♦ కిందుమతికిఁ । బలికెనవ్వుల[illegible] వేత్ర ♦ పాణియిట్లు
పోదమాయన్యుఁగూరిచి ♦ పూజ్యరాల । [illegible]వక యబ్బాల ♦ యలిగిచూచె॥ ౮౨

అంతఁ గరభోరువక్కన్య ♦ యానరేంద్ర । నందనునికంఠమందు సునందచేత
నర్హదేశానఁబెట్టించె ♦ నమలచూర్ణ । గౌరమును రాగమూర్తినాఁ ♦ గ్రాలుస్రజము॥ ౮౩

మంగళముఁదెల్పు పుష్పదా ♦ మమ్మజుండు । విపులవక్షస్థలంబున ♦ వ్రేలఁగాంచి
యవ్విదర్భేశునను జాతి ♦ యాత్మకంఠ । మందిడినబాహుపాశమ్మ ♦ టంచుఁదలఁచె॥ ౮౪

ధృవకోకిల. సుగుణతుల్యులయోగమచ్చటఁ ♦ జూచిపౌరులు ప్రీతులై
మొగిలువీడిన చంద్రుఁగూడిన ♦ పూర్ణచంద్రిక యెంతయుం
దగినవార్నిధిఁజొచ్చిపొల్చెడు ♦ ధన్యజాహ్నవి యీమెగా
జగతిలోననిపల్కిరొక్కట ♦ క్ష్మాచరుల్ వినఁజేదుగాఁ॥ ౮౫

ధృవకోకిల. వరునిపక్షము వారుదామొక ♦ వంకసంతసమందఁగాఁ
బరనృపాలగణంబువేఱొక ♦ వంకదైన్యముఁజెందఁగా

ఉషసి సర ఇవ ప్రఫుల్లపద్మం
కుముదవనప్రతిపన్ననిద్రమాసీత్ ॥ ౮౬

ఇతి శ్రీరఘువంశే మహాకావ్యే కాళిదాసకృతౌ
స్వయంవరవర్ణనో నామ షష్ఠః సర్గః.

సరసిజంబులువిచ్చఁ గల్వలు ♦ సర్వము౯ ముకుళింపఁగా
సర ముషస్సమయానఁ గాంచెడు ♦ చందమా సభ యొందెఁగా॥ ౮౬

గద్యము.

ఇది శ్రీ పరమేశ్వర కరుణాకలిత లలితకవితాకలిత శ్రీరామలక్ష్మాంబా బుచ్చి
వేంకయామాత్య తనూభవ సుకవిజనవిధేయ ఆదిపూడి సోమనాథ
నామధేయ ప్రణీతంబయిన యాంధ్రరఘువంశంబునందు స్వ
యంవరవర్ణనమనెడు షష్ఠాశ్వాసము
సంపూర్ణము.

శ్రీ

రఘువంశమ్

సప్తమః సర్గః

—:o:—

అథోపయంత్రా సదృశేన యుక్తాం । స్కందేన సాక్షాదివ దేవసేనాం
స్వసారమాదాయ విదర్భనాథః । పురప్రవేశాభిముఖో బభూవ॥ ౧

సేనానివేశాన్పృథివీక్షితోఽపి । జగ్ముర్విభాతగ్రహ మందభాసః
భోజ్యాంప్రతి వ్యర్థమనోరథత్వా । ద్రూపేషు వేషేషు చ సాభ్యసూయాః॥ ౨

సాన్నిధ్యయోగాత్కిల తత్రశచ్యాః । స్వయంవరక్షోభకృతా మభావః
కాకుత్స్థముద్దిశ్య సమత్సరోఽపి । శశామ తేనక్షితిపాల లోకః॥ ౩

తావత్ప్రకీర్ణాభి నవోపచార । మింద్రాయుధద్యోతిత తోరణాంకం
వరస్సవధ్వా సహరాజమార్గం । ప్రాపధ్వజచ్ఛాయ నివారితోష్ణం॥ ౪

తతస్తదాలోకన తత్పరాణాం । సౌధేషుచామీకర జాలవత్సు
బభూవురిత్థం పురసుందరీణాం । త్యక్తాన్యకార్యాణి విచేష్టితాని॥ ౫

ఆలోకమార్గంసహసా వ్రజంత్యా । కయాచిదుద్వేష్టనవాంత మాల్యః
బంధుంనసంభావిత ఏవతావత్ । కరేణరుద్ధోఽపిచ కేశపాశః॥ ౬

ప్రసాధికాలంబిత మగ్రపాద । మాక్షిప్యకాచిద్ద్రవ రాగమేవ
ఉత్సృష్టలీలాగతి రాగవాక్షా । దలక్తకాంకాం పదవీం తతాన॥ ౭

విలోచనం దక్షిణమంజనేన । సంభావ్య తద్వంచిత వామనేత్రా
తథైవవాతాయన సన్నికర్షం । యయౌశలాకా మపరా వహంతీ॥ ౮

జాలాంతరప్రేషిత దృష్టిరన్యా । ప్రస్థానభిన్నాం నబబంధనీవీం
నాభిప్రవిష్టా భరణప్రభేణ । హస్తేన తస్థావవలంబ్య వాసః॥ ౯

శ్రీ

రఘువంశము.

సప్తమాశ్వాసము.

—:o:—

గీతములు.

దేవసేనానితోడనున్న ♦ దేవసేన । పగిదినిస్వతుల్యుఁడైనట్టి ♦ పతినిగూడి
పొలుచుచెల్లెలిఁదోకొని ♦ పురముగూర్చి । వెడలెను విదర్భనాథుండు ♦ వేడ్కమీఱ॥ ౧

భోజకులజాతయాశలఁ ♦ బోనడంప । రూపవేషములనుగూర్చి ♦ రోతపడుచు
వేఁకువనుజుక్కలట్టులు ♦ వెల్లఁబోయి । శిబిరములఁజేరెనప్పు డా ♦ క్షితిపచయము॥ ౨

అప్పు డట శచిసన్నిధి ♦ యమరియుంట । నాస్వయంవరమును విఘ్న ♦ మంటదయ్యె
నక్కకుత్స్థకులోత్పన్ను ♦ నందునృపుల । కెంతపగయున్ననా మెచే ♦ శాంతమయ్యె॥ ౩

క్రొన్ననలచేతినెలకట్టు ♦ కొమరునింపఁ । దోరణము లింద్రచాపమ్ము ♦ సొరుఁబెంపఁ
డెక్కెములనీడవేఁడిమి ♦ యుక్కడంప । దంపతులు రాజమార్గానఁ ♦ దరలిరపుడు॥ ౪

అంతసౌధాళిఁబైడి గ♦వాక్షములను । వారిఁగాంచెడువేడ్కతోఁ ♦ బౌరనారు
లిట్లు తమతమ పనిపాటు ♦ లెల్లవీడి । మూఁకలుగవచ్చిమూఁగిరి ♦ మోదమిడుచు॥ ౫

వీడిముడి దారిపొడుగున ♦ విరులురాల । వడిగనొక్కతెజాలమ్ము ♦ వంకఁబాఱెఁ
జేతఁగురులున్నవచ్చోటుఁ ♦ జేరుదాఁక । వేయఁదలఁపదుముడిని న♦వ్వేలఁదిమిన్న॥ ౬

ఓర్తు లత్తుక కైచాచి ♦ యున్నకాలు । దీసి వడిగను జాలమ్ము ♦ కేసిపఱచె
లలితగతిమాని యారని ♦ లక్కరసపు । టడుగుజాడలనించుచు ♦ నంతవఱకు॥ ౭

కాటుకనుబెట్టితనకుడి ♦ కంటికంత । నెడమకంటికినిడకయే ♦ యింతియొకతె
పుడకచేతనుబట్టి తాఁ ♦ బోయిచేరెఁ । దద్దయునువేడ్కతోడ వా♦తాయనమ్ము॥ ౮

జాలమునదృష్టిపఱచుచుఁ ♦ జానయోర్తు । పోవుచుండఁగ వీడిన ♦ పోకముడిని
గట్టకయెః జారుచీరెను ♦ బట్టిచేత । భూషణప్రభనాభిపైఁ ♦ బొదలనిలిచె॥ ౯

అర్ధాచితా సత్వరముత్థితాయాః । పదేపదే దుర్నిమితే గలంతీ
కస్యాశ్చిదాసీద్రసనా తదానీ । మంగుష్ఠమూలార్పిత సూత్రశేషా॥ ౧౦

తాసాంముఖై రాసవగంధగర్భై । ర్వ్యాప్తాంతరాః సాంద్రకుతూహలానామ్
విలోలనేత్రభ్రమరై ర్గవాక్షాః । సహస్రపత్రాభరణా ఇవాసన్॥ ౧౧

తా రాఘవం దృష్టిభిరాపిబంత్యో । నార్యో నజగ్ము ర్విషయాంతరాణి
తథాహి శేషేంద్రియ వృత్తి రాసాం । సర్వాత్మనా చక్షురివ ప్రవిష్టా॥ ౧౨

స్థానే వృతా భూపతిభిః పరోక్షైః । స్వయంవరం సాధుమమంస్త భోజ్యా
పద్మేవ నారాయణ మన్యథాసౌ । లభేతకాంతం కథమాత్మతుల్యం॥ ౧౩

పరస్పరేణస్పృహణీయ శోభం । నచేదిదం ద్వంద్వ మయోజయిష్యత్
అస్మిన్ద్వయే రూపవిధాన యత్నః । పత్యుః ప్రజానాం వితథోభవిష్యత్॥ ౧౪

రతిస్మరౌ నూనమిమావభూతాం । రాజ్ఞాంసహస్రేషు తథాహిబాలా
గతేయమాత్మ ప్రతిరూపమేవ । మనోహి జన్మాంతర సంగతిజ్ఞం॥ ౧౫

ఇత్యుద్గతాః పౌరవధూముఖేభ్యః । శృణ్వన్ కథాః శ్రోత్రసుఖాః కుమారః
ఉద్భాసితం మంగళసంవిధాభిః । సంబంధినః సద్మసమాససాద॥ ౧౬

తతోవతీర్యాశుకరేణుకాయాః । సకామరూపేశ్వర దత్తహస్తః
వైదర్భనిర్దిష్ట మథోవివేశ । నారీమనాంసీవ చతుష్కమంతః॥ ౧౭

మహార్హసింహాసన సంస్థితోసౌ । సరత్నమర్ఘ్యం మధుపర్కమిశ్రం
భోజోపనీతంచ దుకూలయుగ్మం । జగ్రాహసార్ధం వనితాకటాక్షైః॥ ౧౮

దుకూలవాసాః సవధూసమీపం । నిన్యేవినీతై రవరోధరక్షైః
వేలాసకాశంస్ఫుట ఫేనరాజి । ర్నవైరుదన్వా నివచంద్రపాదైః॥ ౧౯

తత్రార్చితో భోజపతేః పురోధా । హుత్వాగ్నిమాజ్యాదిభి రగ్నికల్పః
తమేవచాధాయ వివాహసాక్ష్యే । వధూవరౌ సంగమయాం చకార॥ ౨౦

హస్తేనహస్తం పరిగృహ్య వధ్వాః । సరాజసూనుః సుతరాం చకాసే
అనంతరాశోకలతా ప్రవాళం । ప్రాప్యేవచూతః ప్రతిపల్లవేన॥ ౨౧

ఆసీద్వరః కంటకితప్రకోష్ఠః । స్విన్నాంగులిః సంవవృతే కుమారీ
వృత్తిస్తయోః పాణిసమాగమేన । సమంవిభక్తేవ మనోభవస్య॥ ౨౨

సతియొకర్తుక మొలనూలు ♦ పగమ్మగ్రుచ్చి । సత్వరమ్ముగ లేచి పరిసంభ్రమమున
బోవఁబడుగడ్గునకు జారి ♦ పోయె మణులు । దారిబోటచ్చొలిచె దారకంబె ♦ కడకు మిగిలె॥

మధువుగంధము చేనొప్పి ♦ మంజులగతిని । దక్షినిజలియించు కన్నులనె ♦ భ్రమరతతులల
నలరుచుమండెడు సుదతుల ♦ యాననములు । పద్మభూషితమై తోఁచె గవాక్షములను॥ ౧౧

చూపులను రాఘవుని దాగి ♦ సుందరులట । తక్కినింద్రియంబులు కుతూహలుబరువగదయ్యెఁ
దక్కుటింద్రియవృత్తులు ♦ దనరుచుండెఁ । గంటిలోపల కే స్థితిఁ ♦ గాంచినట్లు॥ ౧౨

ఎందఱో పరోక్షమునఁ దన్ను ♦ కోరినృపతు । లున్న సంవరణంబు యత్నో చితముగ
నిందుమాకున్న శ్రీదేవి ♦ హరినిబోలె । సమగుణుని గాంచియు హ్మె భోజానుజాత॥ ౧౩

ఇట్టులన్యోన్యమును మించు ♦ చట్టిశోభ । గాంచు మిథునంబును ♦ దలుపకున్న
వీరిపట్టిరూపంబు ♦ [illegible] । విధిరచనచెయ్ని యత్నంబు ♦ వృథయె కాదె॥ ౧౪

వీరు రతిమన్మథులై యుండ్రు ♦ వెలకిశోరు । భూపకోటిని దవ్వుప్రతి ♦ రూపుఁడైన
నిమ్మహాత్ముని వరియించె ♦ నిక్కుమారి । మనము జన్మాంతర ప్రగతిఁ ♦ గనును గాదె॥ ౧౫

అనుచుఁ జెవికింపుగాఁ గఁ బౌరాంగనాళి । యాడు మాటలనాలించు ♦ చటఁ జుఁ జేరె
రమ్యమంగళ శోభా వి♦ రాజితమ్ము । పూతనిలయము కన్యాప్రదాతగృహము॥ ౧౬

కరిణిపైనుండి యటు డిగ్గి ♦ సరభసముగఁ । గామరూపాధినాథుని ♦ కరము పట్టి
చొచ్చెలోపలిచవికె భో♦జుండు చూప । సుందరుల మానసంబుల ♦ జొచ్చినట్లు॥ ౧౭

అర్హసింహాసనంబున ♦ నధివసించి । పట్టువుట్టములతో మధుపర్క మొప్ప
మణియుతార్ఘ్యంబుగొనె భోజ♦ మహీపుఁ డిడఁగ । నంగనారత్నములకటాక్షాళితోడ॥ ౧౮

శ్వేతవస్త్రిని రఘుసుతుఁ ♦ జేర్చిరపుడు । [illegible] అంతఃపురముకావలివారు ♦ వధువుకడకు
నూత్నచంద్రునికిరణాళి ♦ [illegible] తోడి । సింధువును దీరమునకున్ ♦ జేర్చునట్లు॥ ౧౯

భోజగృహమునఁ బూజ్యుఁడై [illegible] । యగ్నిసముఁడు పురోహితుఁ [illegible]
[illegible] యాజ్యాదిహవ్యాళి ♦ [illegible] । సాక్షిగ వధూవరుల [illegible]॥ ౨౦

అంత నారాజసుతుఁడు [illegible] । [illegible] ♦ చేతఁబట్టి
ప్రబ్బి అశోకలతలో ♦ పల్లవముఁ [illegible] పల్లవముఁ జేర్చి [illegible] ♦ [illegible]॥ ౨౧

చెలఁగెఁ బులకలు వరునిముంజేతికడను । [illegible] కన్నియ ♦ ప్రేళ్ళకడను
[illegible] నిట్లు పాణిసంపర్కమునను । నిద్దరకుఁ బ్రేమ సమమయి ♦ [illegible]॥ ౨౨

తయోరపాంగప్రతి సారితాని । క్రియాసమాపత్తి నివర్తితాని
హ్రీయంత్రణామానశిరే మనోజ్ఞా । మన్యోన్యలోలాని విలోచనాని॥ ౨౩

ప్రదక్షిణప్రక్రమణా త్కృశానో । రుదర్చిషస్త న్మిథునం చకాసే
మేరోరుపాంతేష్వివ వర్తమాన । మన్యోన్యసంసక్త మహస్త్రియామం॥ ౨౪

నితంబగుర్వీ గురుణాప్రయుక్తా । వధూర్విధాతృ ప్రతిమేన తేన
చకోరసా మత్త చకోరనేత్రా । లజ్జావతీ లాజవిసర్గమగ్నౌ॥ ౨౫

హవిఃశమీపల్లవ లాజగంధీ । పుణ్యఃకృశానో రుదియాయధూమః
కపోలసంసర్పిశిఖః సతస్యా । ముహూర్తకర్ణోత్పల తాంప్రపేదే॥ ౨౬

తదంజనక్లేద సమాకులాక్షం । ప్రమ్లానబీజాంకుర కర్ణపూరం
వధూముఖంపాటల గండలేఖ । మాచారధూమ గ్రహణా ద్బభూవ॥ ౨౭

తౌస్నాతకై ర్బంధుమతాచ రాజ్ఞా । పురంధ్రిభిశ్చక్రమశః ప్రయుక్తం
కన్యాకుమారౌ కనకాసనస్థా । వార్ద్రాక్షతా రోపణమన్వభూతాం॥ ౨౮

ఇతిస్వసు ర్భోజకులప్రదీపః । సంపాద్యపాణిగ్రహణం సరాజా
మహీపతీనాం పృథగర్హణార్థం । సమాదిదేశాధికృతా నధిశ్రీః॥ ౨౯

లింగైర్ముదఃసంవృత విక్రియాస్తే । హ్రదాఃప్రసన్నా ఇవ గూఢ నక్రాః
వైదర్భమామంత్ర్య యయుస్తదీయాం । ప్రత్యర్ప్యపూజా ముపదాచ్ఛలేన॥ ౩౦

సరాజలోకః కృతపూర్వసంవి । దారంభసిద్ధౌ సమయోపలభ్యం
అత్రాభిషేకాయ తపోధనానాం । సప్తర్షిహస్తోద్ధృతహేమపద్మాం
ప్రవర్తయామాసకిలానసూయా । త్రిస్రోతసంత్ర్యంబకమౌళిమాలాం॥ ౫౧

వీరాసనైర్ధ్యానజుషామృషీణా । మమీసమధ్యాసితవేదిమధ్యాః
నివాతనిష్కంపతయా విభాంతి । యోగాధిరూఢా ఇవశాఖినోఽపి॥ ౫౨

త్వయాపురస్తాదుపయాచితోయః । సోయంవటః శ్యామఇతిప్రతీతః
రాశిర్మణీనామివగారుడానాం । సపద్మరాగః ఫలితోవిభాతి॥ ౫౩

క్వచిత్ప్రభాలేపిభిరింద్రనీలై । ర్ముక్తామయీ యష్టిరివానువిద్ధా
అన్యత్రమాలాసిత పంకజానా । మిందీవరైరుత్ఖచితాంతరేవ॥ ౫౪

క్వచిత్ఖగానాం ప్రియమానసానాం । కాదంబ సంసర్గవతీవ పంక్తిః
అన్యత్రకాలాగరుదత్తపత్రా । భక్తిర్భువశ్చందన కల్పితేవ॥ ౫౫

క్వచిత్ప్రభాచాంద్రమసీతమోభి । శ్ఛాయావిలీనైః శబలీకృతేవ
అన్యత్రశుభ్రాశరదభ్రలేఖా । రంధ్రేష్వివాలక్ష్యనభః ప్రదేశా॥ ౫౬

క్వచిచ్చకృష్ణోరగభూషణేవ । భస్మాంగరాగా తనురీశ్వరస్య
పశ్యానవద్యాంగి విభాతిగంగా । భిన్నప్రవాహాయమునాతరంగైః॥ ౫౭

సముద్రపత్న్యోర్జలసంనిపాతే । పూతాత్మనామత్ర కిలాభిషేకాత్
తత్త్వావబోధేన వినాపిభూయ । స్తనుత్యజాం నాస్తి శరీరబంధః॥ ౫౮

పురం నిషాదాధిపతేరిదంత । ద్యస్మిన్ మయామౌళి మణింవిహాయ
జటాసుబద్ధాస్వరుదత్సుమంత్రః । కైకేయి కామాః ఫలితాస్తవేతి॥ ౫౯

పయోధరైః పుణ్యజనాంగనానాం । నిర్విష్టహేమాంబుజరేణు యస్యాః
బ్రాహ్మం సరః కారణమాప్తవాచో । బుద్ధేరివావ్యక్త ముదాహరంతి॥ ౬౦

జలానియాతీర నిఖాతయూపా । వహత్యయోధ్యా మనురాజధానీం
తురంగమేధావభృథావతీర్ణై । రిక్ష్వాకుభిః పుణ్యతరీకృతాని॥ ౬౧

పర్వతమునచెంత నెంతయుఁ ♦ బరిమళించు । నీ తమాలంపుఁదలిరుచే ♦ నింతనీకు
భూషగల్పించితిని వెల్ల ♦ బుగ్గమీఁద । నెసఁగెడు యవాంకురంబట్టు ♦ లింపునింప॥ ౪౯

అత్రితపమునకిది సాధ ♦ నాశ్రమంబు । భయములేకయె మచ్చిక ♦ పడిమృగాళి
పూలులేకయె పండ్లిడి ♦ భూజపాళి । యతనిమహిమాతిశయమిందు ♦ వ్యక్తపఱచు॥ ౫౦

శూలియౌదలముత్యాల ♦ మాలయగుచు । హేమపద్మమ్ములను సప్త ♦ ఋషులు గోయ
నిచ్చునీగంగ ననసూయ ♦ యిచట మునుల । కలమిస్నానార్థమై ప్రవ ♦ హింపఁజేసె॥ ౫౧

గాలిలేమి నొకింతయుఁ ♦ గదలకుండ । వేదిమధ్యము జెన్నారు ♦ వృక్షగణము
లచలవీరాసనమున యో ♦ గాధిరూఢు । లైనమునిశతులను బోలె ♦ నతివ చూడు॥ ౫౨

మున్ను నీచేత సేవను ♦ గన్నవటము । శ్యామనామముసత్ఫల ♦ సహితమగుచుఁ
బద్మరాగాలఁగూడిన ♦ పచ్చరాళ్ల । రాశియో యన రాజిల్లె ♦ రమణి కంటె॥ ౫౩

నిర్మలప్రభలీనెడు ♦ నీలమణుల । నొనరు ముత్యాలసరమట్టు ♦ లొక్కచోట
నుత్పలమ్ములతోఁగూడి ♦ యుల్లసిల్లు । చుండు వెలిదమ్మిదండయ ♦ ట్లొక్కచోట॥ ౫౪

కృష్ణహంసలతోడ సం ♦ కీర్ణమైన । యుత్తమమరాళపంక్తియ ♦ ట్లొక్కచోటఁ
బత్రముల్ నల్లయగరుచే ♦ వ్రాయఁబడిన । నొప్పుచందనభూమియ ♦ ట్లొక్కచోట॥ ౫౫

నీడలందలిచీఁకటుల్ ♦ నెఱయ మెఱయు । చుండు చంద్రికపంబట్టు ♦ లొక్కచోట
నడిమిసందులనింగి క ♦ న్పడఁగనగు । చున్నశరదంబుదాళి య ♦ ట్లొక్కచోట॥ ౫౬

వెల్లబూడిదె పూఁతపై ♦ నల్లత్రాఁచు । లున్నశంకరుతనువట్టు ♦ లొక్కచోట
నీలయమునానదీ తరం ♦ గాళిఁగలసి । పాఱుగంగానదినిజూడు ♦ పావనాంగి॥ ౫౭

గంగయమునయుఁగలియు నీ ♦ సంగమమునఁ । గ్రుంకులిడునట్టి పుణ్యాత్మ ♦ కోటులకును
దనువు లెడలిన దేహబం ♦ ధములుమరలఁ । గలుగనేరవు తత్త్వంబు ♦ తెలియకున్న॥ ౫౮

ఇది నిషాదాధిపతిపురం ♦ బింతి నేను । దీనిమకుటంబు జడల బం ♦ ధింపఁజూచి
కైకనీకోర్కిసఫలతఁ ♦ గాంచెనంచు । సచివుఁడు సుమంత్రుఁడేడ్చిన ♦ స్థలము నుమ్ము॥ ౫౯

సరయువిది పూతదీనికి ♦ జన్మభూమి । యక్షకాంతలకుచములు ♦ హాటకాబ్జ
రజమనుభవించు బ్రాహ్మస ♦ రంబటంచు । నాప్తవరులంద్రు బుద్ధిక ♦ వ్యక్తమట్లు॥ ౬౦

తటులనాటిన యూప సం ♦ తతుల నొప్పి । వాజిమేధావభృథము ని ♦ క్ష్వాకుకులుల
సలుపఁగాఁ బావనంబైన ♦ జలముతోడఁ । దనరి ప్రవహించె నిది రాజ ♦ ధానినంటి॥ ౬౧

యాం సైకతోత్సంగ సుఖోచితానాం । ప్రాజ్యైః పయోభిః పరివర్ధితానాం
సామాన్యధాత్రీమివమానసం మే । సంభావయత్యుత్తరకోసలానాం॥ ౬౨

సేయంమదీయా జననీవ తేన । మాన్యేనరాజ్ఞా సరయూర్వియుక్తా
దూరేవసంతం శిశిరానిలైర్మాం । తరంగహస్తైరుపగూహతీవ॥ ౬౩

విరక్తసంధ్యాకపిశంపురస్తా । ద్యతోరజః పార్థివముజ్జిహీతే
శంకేహనూమత్కథితప్రవృత్తిః । ప్రత్యుద్గతోమాం భరతః ససైన్యః॥ ౬౪

అద్ధాశ్రియం పాలితసంగరాయ । ప్రత్యర్పయిష్యత్యనఘాం ససాధుః
హత్వానివృత్తాయమృధేఖరాదీ౯ । సంరక్షితాంత్వామివలక్ష్మణోమే॥ ౬౫

అసౌపురస్కృత్యగురుంపదాతిః । పశ్చాదవస్థాపితవాహినీకః
వృద్ధైరమాత్యైఃసహచీరవాసా । మామర్ఘ్యపాణిర్భరతోభ్యుపైతి॥ ౬౬

పిత్రానిసృష్టాంమదపేక్షయాయః । శ్రియంయువాప్యంకగతామభోక్త్వా
ఇయంతివర్షాణితయాసహోగ్రం । మభ్యస్యతీవవ్రతమాసిధారం॥ ౬౭

ఏతావదుక్తవతిదాశరథౌతదీయా । మిచ్ఛాంవిమానమధిదేవతయావిదిత్వా
జ్యోతిష్పథాదవతతారసవిస్మయాభి । రుద్వీక్షితంప్రకృతిభిర్భరతానుగాభిః॥ ౬౮

తస్మాత్పురస్సరవిభీషణదర్శితేన । సేవావిచక్షణహరీశ్వరదత్తహస్తః
యానాదవాతరదదూరమహీతలేన । మార్గేణభంగిరచితస్ఫటికేనరామః॥ ౬౯

ఇక్ష్వాకువంశగురవేప్రయతఃప్రణమ్య । సభ్రాతరంభరతమర్ఘ్యపరిగ్రహాంతే
పర్యశ్రురస్వజతమూర్ధనిచోపజఘ్రౌ । తద్భక్త్యపోఢపితృరాజ్యమహాభిషేకే॥ ౭౦

శ్మశ్రుప్రవృద్ధిజనితాకృతివిక్రియాంశ్చ । ప్లక్షా౯ప్రరోహజటిలానివమంత్రివృద్ధా౯
అన్వగ్రహీత్ప్రణమతఃశుభదృష్టిపాతై । ర్వార్తానుయోగమధురాక్షరయాచవాచా॥

దుర్జాతబంధురయమృక్షహరీశ్వరోమే । పౌలస్త్యఏషసమరేషుపురఃప్రహర్తా
ఇత్యాదృతేనకథితౌరఘునందనేన । వ్యుత్క్రమ్యలక్ష్మణముఖౌభరతోవవందే॥ ౭౨

సౌమిత్రిణాతదనుసంససృజేసచైన । ముత్థాప్యనమ్రశిరసంభృశమాలిలింగ
రూఢేంద్రజిత్ప్రహరణవ్రణకర్కశేన । క్లిశ్యన్నివాస్యభుజమధ్యమురఃస్థలేన॥ ౭౩

రామాజ్ఞయాహరిచమూపతయస్తదానీం । కృత్వామనుష్యవపురారురుహుర్గజేంద్రా౯
తేషుక్షరత్సుబహుధామదవారిధారాః । శైలాధిరోహణసుఖాన్యుపలేభిరేతే॥ ౭౪

సైకతోత్సంగమునసౌఖ్య ♦ చయముగాంచి । యతిశయంబుగఁబెరిగి ప♦యస్సమృద్ధి
వఱలునుత్కలకోసల ♦ ప్రభులకెల్ల । నెంతయుసమానధాత్రిగా ♦ నెంతుదీని॥ ౬౨

మాన్యన్నృపుఁబాపినట్టి మ♦న్మాతవోలె । నురుకృపనునన్ను దూరమం♦దుండఁగాని
సరయువిడిచల్లగాలితో ♦ నరతరంగ । హస్తములఁగౌఁగిలించిన ♦ యట్లుతోఁచె॥ ౬౩

ఎదుటలేచెడుభూరజం ♦ బెట్టిగాను । సంజకెంజాయవలెనుంట ♦ నాంజనేయుఁ
డెఱుఁగఁదెల్పిన విని నన్ను ♦ నెదురుకొనఁగ । వచ్చెననియెంతు భరతుండు ♦ బలముఁగూడి॥

దురమునఖరాదులనుజంపి ♦ మరలునాకు । నెలమినినుఁగాచిలక్ష్మణుం ♦ డిచ్చినట్లు
ప్రతినదీర్చిననాకు ని♦ర్మలపుసిరిని । సాధువౌభరతుండిడు ♦ సత్యముగను॥ ౬౫

వెంటవృద్ధులసచివుల ♦ వెనుకసేన । ముందుగురునిడియర్ఘ్యంబుఁ ♦ బూనిచేత
వల్కలంబులుదాలిచి ♦ భరతుఁడడిగొ । యెదురుకొనఁబాదచారియై ♦ యేగుదెంచె॥ ౬౬

ననుఁదలంచియెతోడనున్న ♦ జనకుఁడిడిన । ననుభవింపఁడు పడుచువాఁ♦డయ్యుసిరిని
నతికఠినమైనయసిధార ♦ యనెడువ్రతము । నిన్నియేండ్లాయెతోసల్పు ♦ చున్నయట్లు॥

ఇట్లువచియించురాముని ♦ యిచ్చనెఱిఁగి । భరతువెంబడిలోకు ల♦బ్బురముతోడఁ
గనుఁగొనుచునుండ దివినుండి ♦ గగనయాన । మునువిమానాధిదేవత ♦ భువికిదింపె॥ ౬౮

ముందటవిభీషణుఁడునిల్చి ♦ భూమిఁదటిపు । పటికరాతెట్లమార్గంబు ♦ భక్తిఁజూప
సేవమెప్పించుసుగ్రీవు ♦ చేయిపట్టి । రాఘవుఁడుడిగ్గెను విమాన ♦ రాజమపుడు॥ ౬౯

సలిపెవందనమిక్ష్వాకు ♦ కులగురునకుఁ । బడసియర్ఘ్యంబుఁగౌఁగిట ♦ భరతుఁజేర్చి
కనులనీరొల్కమూర్కొనెఁ ♦ దనకుఁగాను । జనకరాజ్యాభిషేకంబుఁ ♦ గొననిశిరము॥

కరముఁబెరిగినశ్మశ్రులఁ ♦ గాంచివికృతి । వ్రేలునూడలప్లక్ష వృ♦క్షాలఁబోలు
వృద్ధసచివులుభక్తితో ♦ వినతులైనఁ । గూర్మిఁగని మంజువాక్కులఁ ♦ గుశలమరసె॥ ౭౧

ఈతఁడాప్తుండు ఋక్షక♦పీశ్వరుండు । ఇతఁడుపౌలస్త్యుఁ డనిమొన ♦ నేఁచువీరుఁ
డనుచురఘునందనుఁడు గొని♦యాడ భరతుఁ । డెరఁగెవారికిలక్ష్మణుఁ♦ డొలఁగియపుడు॥

భరతుఁడావల లక్ష్మణుఁ ♦ దతిసిశిరము । వాల్చనతఁడెత్తి యింద్రజి♦త్ప్రహరణములఁ
గఠినమైనట్టియురమునఁ ♦ గౌఁగిలించె । నతనివక్షమునొప్పించు ♦ నట్లుతోఁప॥ ౭౩

కపిచమూపతితతులు రా♦ఘవునియాజ్ఞ । నెక్కెగజముల మానవా♦కృతులతోడ
వానిపైనుండిమదధార ♦ పడుచునుండ । ఘననగారోహణసుఖంబు ♦ ననుభవించె॥ ౭౪

సానుప్లవః ప్రభురపి క్షణదాచరాణాం । భేజేరథాన్ దశరథప్రభవానుశిష్టః
మాయావికల్పరచితైరపియేతదీయై । ర్న స్యందనైస్తులితకృత్రిమభక్తిశోభాః॥ ౭౫

భూయస్తతో రఘుపతిర్విలసత్పతాక । మధ్యాస్త కామగతిసావరజో విమానం
దోషాతనంబుధబృహస్పతియోగదృశ్య । స్తారాపతిస్తరలవిద్యుదివాభ్రబృందం॥ ౭౬

తత్రేశ్వరేణజగతాం ప్రళయాదివోర్వీం । వర్షాత్యయేనరుచమభ్రఘనాదివేందోః
రామేణమైథిలసుతాందశకంఠకృచ్ఛ్రాత్ । ప్రత్యుద్ధృతాంధృతిమతీంభరతో వవందే॥

లంకేశ్వరప్రణతిభంగదృఢవ్రతంత
ద్వంద్యంయుగంచరణయోర్జనకాత్మజాయాః
జ్యేష్ఠానువృత్తిజటిలంచశిరోస్యసాధో
రన్యోన్యపావనమభూదుభయంసమేత్య॥ ౭౭

క్రోశార్ధంప్రకృతిపురఃసరేణగత్వా
కాకుత్స్థః స్తిమితజవేనపుష్పకేణ
శత్రుఘ్నప్రతివిహితోపకార్యమార్యః
సాకేతోపవనముదారమధ్యువాస॥ ౭౮

ఇతి శ్రీరఘువంశే మహాకావ్యే కవి శ్రీ కాళిదాసకృతౌ దండక
ప్రత్యాగమనోనామ త్రయోదశస్సర్గః

రాముపనుపున రాక్షస♦రాజుగూడ । ననుచరులతోడ రథముల ♦ నధివసించె
నెంతమాయాకళలచేత ♦ నెసఁగుచున్నఁ । దాశరథ్యాను వీనికిఁ ♦ దనరథములు॥ ౭౫

గంజమించుల మించెడు ♦ జలదతతిని । బుధగురులతోడి చంద్రుండు ♦ వోలెమరలఁ
గామగతినొప్పు ధ్వజముల♦గ్రాలునభిని । యానమెక్కెను రాముఁడు ♦ సానుజుండు॥ ౭౬

ప్రళయమందుండి ధరను వ♦రాహమూర్తి । శరదృతువు మేఘములనుండి♦ చంద్రకాంతిఁ
గాచుగతిరాముఁ డద్దశ♦కంఠునుండి । కాచిన నధీరకరఁగెను ♦ కైకకొడుకు॥ ౭౭

చ॥ ప్రణతులుసేయ రావణుని ♦ భంగమొనర్చు దృఢవ్రతంబుతో
జనులకువంద్యమైచెలఁగు ♦ జానకి పాదయుగంబు శ్రేష్ఠ జ్యే
ష్ఠునిగతి దట్టమై తనరు♦చుండు జడల్ ధరియించియున్న య
య్యనఘు శిరంబునుంగలసి ♦ యయ్యెఁ బరస్పరముల్ పవిత్రముల్ ॥ ౭౮

సీ॥ భూమిపై నుండఁ ♦ మోదంబుతోఁ బొంగి । జనులు గుంపులుగూడి ♦ చనుచునుండ
మీఁదనభంబుపై ♦ మిసిమికాంతులతోడఁ । గ్రాలుచుండెడు పుష్ప♦కంబునందు
సానంద మునమంద ♦ యానమొప్పారఁగాఁ । దానఱకోసెడు ♦ దారిఁగడచి
శత్రుఘ్నరచితమై ♦ చాల నొప్పుచునుండు । పటమండపమ్ముల ♦ భవ్యమైన
గీ॥ యతులసాకేత పురవరో♦ద్యానసీమ
వచ్చివిడిసెను గాకుత్స్థ♦వంశదీప
మై వెలింగెడునట్టి స♦త్యానువర్తి
సర్వనుతకీర్తి శ్రీరామ ♦ చంద్రమూర్తి॥ ౭౯

గద్య.

ఇది శ్రీపరమేశ్వర కరుణాకలిత లలితకవితాకలిత శ్రీరామలక్ష్మాంబా
బుచ్చివేంకయామాత్యతనూజాత సకలసజ్జనవిధేయ ఆదిపూడి
సోమనాథనామధేయప్రణీతంబయిన యాంధ్రరఘువంశ
ంబునందు దండకప్రత్యాగమనంబను త్రయో
దశాశ్వాసము సంపూర్ణము.

శ్రీ

రఘువంశమ్

చతుర్దశః సర్గః

—:o:—

భర్తుః ప్రణాశాదథ శోచనీయం । దశాంతరం తత్ర సమం ప్రపన్నే
అపశ్యతాం దాశరథీ జనన్యౌ । ఛేదాదివోపఘ్నతరోర్వ్రతత్యౌ॥ ౧

ఉభావుభాభ్యాం ప్రణతౌ హతారీ । యథాక్రమం విక్రమశోభినౌ తౌ
విస్పష్టమస్రాంధతయా న దృష్టౌ । జ్ఞాతౌ సుతస్పర్శసుఖోపలంభాత్॥ ౨

ఆనందజః శోకజమశ్రుబాష్ప । స్తయోరశీతం శిశిరో బిభేద
గంగాసరయ్వోర్జలముష్ణతప్తం । హిమాద్రినిష్యంద ఇవావతీర్ణః॥ ౩

తే పుత్రయోర్నైరృతశస్త్రమార్గా । నార్ద్రానివాంగే సదయం స్పృశంత్యౌ
అపీప్సితం క్షత్రకులాంగనానాం । న వీరసూశబ్దమకామయేతాం॥ ౪

క్లేశావహా భర్తురలక్షణాహం । సీతేతి నామ స్వముదీరయంతీ
స్వర్గప్రతిష్ఠస్య గురోర్మహిష్యా । వభక్తిభేదేన వధూర్వవందే॥ ౫

ఉత్తిష్ఠ వత్సే నను సానుజోసౌ । వృత్తేన భర్తా శుచినా తవైవ
కృచ్ఛ్రం మహత్తీర్ణ ఇతి ప్రియార్హాం । తామూచతుస్తే ప్రియమప్యమిథ్యా॥ ౬

అథాభిషేకం రఘువంశకేతోః । ప్రారబ్ధమానందజలైర్జనన్యోః
నివర్తయామాసురమాత్యవృద్ధా । స్తీర్థాహృతైః కాంచనకుంభతోయైః॥ ౭

సరిత్సముద్రాన్ సరసీశ్చ గత్వా । రక్షఃకపీంద్రైరుపపాదితాని
తస్యాపతన్మూర్ధ్ని జలాని జిష్ణో । ర్వింధ్యస్య మేఘప్రభవా ఇవాపః॥ ౮

తపస్వివేషక్రియయాపి తావ । ద్యః ప్రేక్షణీయః సుతరాం బభూవ
రాజేంద్రనేపథ్యవిధానశోభా । తస్యోదితాసీత్పునరుక్తదోషా॥ ౯

శ్రీ

రఘువంశము.

చతుర్దశాశ్వాసము.

—:o:—

గీతములు.

పాఁపుగా నున్న వృక్షంబుఁ ♦ బాసినట్టి । తీఁగెలనుబోలె భర్తృవి♦యోగజనిత
శోకమున నున్న తల్లులఁ ♦ జూచిరొకట । రామలక్ష్మణు లంత సా♦రామమందు॥ ౧

అరులఁ దెగటార్చి శౌర్యాన ♦ నలరుపుత్రు । లిర్వురును మ్రొక్కి తల్లుల ♦ కిర్వురకును
గరము నీరొల్కు కనులకుఁ ♦ గానరాక । తనుజసంస్పర్శసుఖముచేఁ ♦ గనఁగనైరి॥ ౨

హిమగిరిఁ గరంగి పాఱెడు ♦ హిమఝరంబు । లుష్ణగంగానదీ సర♦యూజలములఁ
బాపుగతి వారి శోకోష్ణ ♦ బాష్పములను । హర్షశీతాశ్రువులు వాపె ♦ నద్భుతముగ॥ ౩

దనుజశస్త్రవ్రణంబు లా♦త్మజులనంటు । తల్లులకుఁ బచ్చిపుండ్లుగాఁ ♦ దాఁకుటయును
క్షత్రసతులెల్లఁ గాంక్షించు ♦ శబ్దమైన । వీరసూపదమునఁ గోర్కె ♦ వారికడలె॥ ౪

పతికిఁ గష్టంబు గూర్చెడు ♦ పాపచరిత । సీత నేనని పేరును ♦ జెప్పికొనుచు
దివిఁ జనిన మామ పట్టపు ♦ దేవులకును । సమశివలభక్తిఁ గోడలు ♦ సలిపె నతి॥ ౫

లెమ్ము కోడల నీనువ్వృ♦త్తమ్మెకాదె । తమ్మతోఁ గూడఁ బతిని దుః♦ఖమ్మునుండి
దాఁటఁజేసినదనుచుఁ ద♦థ్యంపుఁ బ్రియము । వారు ప్రియార్హురాలితోఁ ♦ బలికిరంత॥ ౬

ఆదితల్లుల హర్షబా♦ష్పాళిగాఁగ । స్వర్ణఘటములఁ దీర్థంపు ♦ సలిలములను
వృద్ధసచివులు రఘువంశ ♦ వీరమణికి । సల్పిరభిషేక మెంతయు ♦ సంతసమున॥ ౭

కపిదనుజనాయకుల్ చని ♦ కడలనుండి । తెచ్చిన సముద్రసరసీన♦దీజలములు
గురిసె జయశీలు రాముని ♦ శిరము మీఁద । శరదములు నీరు వింధ్యపైఁ ♦ గురియునట్లు॥ ౮

తాపసుల వేషము నుదాను ♦ దాల్చినపుడె । యెంతయో చూడ నందమై ♦ యొసఁగినట్టి
శ్రీరామచంద్రున కెన్నఁగా ♦ రాజచంద్ర । వేషమంతయుఁ బునరుక్తి ♦ దోషమయ్యె॥ ౯

సమౌలరక్షోహరిభిః ససైన్య । స్తూర్యస్వనానందితపౌరవర్గః
వివేశ సౌధోద్గతలాజవర్షా । ముత్తోరణామన్వయరాజధానీమ్॥ ౧౦

సౌమిత్రిణా సావరజేన మంద । మాధూతవాలవ్యజనో రథస్థః
ధృతాతపత్రో భరతేన సాక్షా । దుపాయసంఘాత ఇవ ప్రవృద్ధః॥ ౧౧

ప్రాసాదకాలాగరుధూమరాజి । స్తస్యాః పురో వాయువశేన భిన్నా
వనాన్నివృత్తేన రఘూద్వహేన । ముక్తా స్వయం వేణిరివాబభాసే॥ ౧౨

శ్వశ్రూజనానుష్ఠితచారువేషాం । కర్ణీరథస్థాం రఘువీరపత్నీం
ప్రాసాదవాతాయనదృశ్యబంధైః । సాకేతనార్యోంజలిభిః ప్రణేముః॥ ౧౩

స్ఫురత్ప్రభామండలమానసూయం । సా బిభ్రతీ శాశ్వతమంగరాగం
రరాజ శుద్ధేతి పునః స్వపుర్యై । సందర్శితా వహ్నిగతేవ భర్త్రా॥ ౧౪

వేశ్మాని రామః పరిబర్హవంతి । విశ్రాణ్య సౌహార్దనిధిః సుహృద్భ్యః
బాష్పాయమాణో బలిమన్నికేత । మాలేఖ్యశేషస్య పితుర్వివేశ॥ ౧౫

కృతాంజలిస్తత్ర యదంబ సత్యా । న్నాభ్రశ్యత స్వర్గఫలాద్గురుర్నః
తచ్చింత్యమానం సుకృతం తవేతి । జహార లజ్జాం భరతస్య మాతుః॥ ౧౬

తథైవ సుగ్రీవవిభీషణాది । నుపాచరత్కృత్రిమసంవిధాభిః
సంకల్పమాత్రోదితసిద్ధయస్తే । క్రాంతా యథా చేతసి విస్మయేన॥ ౧౭

సభాజనాయోపగతాన్స దివ్యా । న్మునీన్పురస్కృత్య హతస్య శత్రోః
శుశ్రావ తేభ్యః ప్రభవాదివృత్తం । స్వవిక్రమే గౌరవమాదధానం॥ ౧౮

ప్రతిప్రయాతేషు తపోధనేషు । సుఖాదవిజ్ఞాతగతార్ధమాసా
న్సీతాస్వహస్తోపహృతాగ్ర్యపూజా । న్రక్షఃకపీంద్రాన్విససర్జ రామః॥ ౧౯

తచ్చాత్మచింతాసులభం విమానం । హృతం సురారేః సహ జీవితేన
కైలాసనాథోద్వహనాయ భూయః । పుష్పం దివః పుష్పకమన్వమంస్త॥ ౨౦

పితుర్నియోగాద్వనవాసమేవం । నిస్తీర్య రామః ప్రతిపన్నరాజ్యః
ధర్మార్థకామేషు సమాం ప్రపేదే । యథా తథైవావరజేషు వృత్తిం॥ ౨౧

సర్వాసు మాతృష్వపి వత్సలత్వాత్ । స నిర్విశేషప్రతిపత్తిరాసీత్
షడాననాపీతపయోధరాసు । నేతా చమూనామివ కృత్తికాసు॥ ౨౨

సచివరాక్షసకపిసైన్య ◆ చయమ్ములతోడఁ । బ్రజలు తూర్యధ్వనుల నల◆రాఁగఁ జొచ్చె
రాఘవుఁడు తోరణోపేత ◆ రాజధాని । సౌధమ్ములనుండి లాజవ◆ర్షములు గురియ॥ ౧౦

సానుజుఁడు లక్ష్మణుఁడు వైవ ◆ చామరమ్ములు । గొడుగు భరతుండు పట్టఁగాఁ ◆ గూడి పొదలు
చతురుపాయసమంచిత ◆ సంఘమట్లు । పరిజ్వరిల్లె రథస్థుఁడౌ ◆ రాఘవుండు॥ ౧౧

భూరిసౌధమ్ములందుండి ◆ పొడమి వెడలు । నగరుధూమము చెదరి మం◆దానిలమున
వనమునందుండి మరలిరా ◆ స్వయము రాముఁ । డెడలిచిన పట్టి వేనలి ◆ ముడిగఁ దోఁచె॥ ౧౨

ప్రీతి శ్వశ్రువులు గూర్చిన ◆ వేషమూని । యలరు కర్ణీరథంబున ◆ నధివసించి
యున్నగు సీతకు సౌధవా ◆ తాయనముల । మోడ్పుల గపద్మ మొక్కిరి ◆ పురవధూసతులు॥ ౧౩

తనకు ననసూయ నిత్యమై ◆ తనర నిడిన । యంగరాగప్రభావళి ◆ నవనిజాత
మెఱసెఁ దా శుద్ధ యనుచును ◆ మఱల బ్రజకుఁ । దెలుపఁ బతి కోరఁ గ వహ్నిలో ◆ నిలిచినట్లు॥

అంత సౌజన్యనిధి రాముఁ ◆ డాత్మసఖుల । సర్వపరికరయుక్త వే◆శ్మములను నిచ్చి
తండ్రి పటమున్న పూజకౌ ◆ ద్రవ్యమున్న । నిలయమును జొచ్చెఁ గన్నుల ◆ నీరు గార॥ ౧౫

అంజలిని గూర్చి కైకేయి ◆ నమ్మఁ జూచి । స్వర్గఫలమిదు సత్యంబు ◆ వల్లనయ్యాదు
తండ్రి జారమి నీ సుకృ◆తమునఁ గాదె । యనుచు రాముఁడు పోఁగొట్టె ◆ నామె లజ్జ॥ ౧౬

సిద్ధిసంకల్పమాత్రనఁ ◆ జెందఁగలుగు । నట్టి సుగ్రీవ దానవే◆ంద్రాదు లెల్ల
విస్మయాక్రాంతమతులగు ◆ విధమునందు । సలిపె నుపచారములు వస్తు◆సమితిఁ గూర్చి॥

తన్నుఁ గొనియాడ నరుదెంచి ◆ యున్న దివ్య । మునివరులనుండి శత్రుశౌర్య ◆ ఘనతను మహిమఁ
గొలుపు దానిని దాఁ బోరి ◆ గొన్నతైరి । జననమాదిచరిత్రను ◆ వినియె నతఁడు॥ ౧౮

అత్తపోధను లరుగ సౌ◆ఖ్యముల మున్గి । యర్థమాసము నెఱుఁగని ◆ యట్లు గడపి
భూమిజ యొయిడ్డరయ త్తను ◆ పూజలంది । వెలఁగు కపిదానవేంద్రుల ◆ వీడ్కొలిపె॥

తలఁపఁగనె వచ్చునట్టి త◆ద్దైత్యవిభుని । ప్రాణములతోడఁ గొన్నట్టి ◆ పుష్పకమును
దివి వెలింగెడునట్టి య◆ద్దివ్యయాన । మంపె మరలఁ గుబేరు వా◆హనము గాఁగ॥ ౨౦

సలిపి వనవాస మిట్టులు ◆ జనకు నాజ్ఞ । రాజ్యభారము నవహించి ◆ రాఘవుండు
యమలధర్మార్థకామమ్ము ◆ లందు వలెనె । తమ్ములందును సమముగాఁ ◆ దాను మెలఁగె॥ ౨౧

ఆఱు మోములఁ జనుఁబాలు ◆ నానుగుహుఁడు । కృత్తికల సమముగ సత్క◆రించునటుల
తల్లులందఱఁ బేర్మిమించు ◆ తనయుఁడగుట । సమముగా వారి రాముఁడు ◆ సత్కరించె॥ ౨౨

తేనార్థవాన్లోభపరాఙ్ముఖేన । తేనఘ్నతా విఘ్నభయంక్రియావా౯
తేనాసలోకఃపితృమాన్వినేత్రా । తేనైవశోకాపనుదేనపుత్రీ॥ ౨౩

సపౌరకార్యాణిసమీక్ష్యకాలే । రేమేవిదేహాధిపతేర్దుహిత్రా
ఉపస్థితశ్చారువపుస్తదీయం । కృత్వోపభోగోత్సుకయేవలక్ష్మ్యా॥ ౨౪

తయోర్యథాప్రార్థితమింద్రియార్థా । నాసేదుషోఃసద్మసుచిత్రవత్సు
ప్రాప్తానిదుఃఖాన్యపిదండకేషు । సంచింత్యమానానిసుఖాన్యభూవ౯॥ ౨౫

అథాధికస్నిగ్ధవిలోచనేన । ముఖేనసీతాశరపాండురేణ
ఆనందయిత్రీపరిణేతురాసీ । దనక్షరవ్యంజితదోహదేన॥ ౨౬

తామంకమారోప్యకృశాంగయష్టిం । వర్ణాంతరాక్రాంతపయోధరాగ్రాం
విలజ్జమానాంరహసిప్రతీతః । పప్రచ్ఛరామాంరమణోభిలాషం॥ ౨౭

సాదృష్టనీవారబలీనిహింస్రైః । సంబద్ధవైఖానసకన్యకాని
ఇయేషభూయఃకుశవంతిగంతుం । భాగీరథీతీరతపోవనాని॥ ౨౮

తస్యైప్రతిశ్రుత్యరఘుప్రవీర । స్తదీప్సితంపార్శ్వచరానుయాతః
ఆలోకయిష్య౯ ముదితామయోధ్యాం । ప్రాసాదమభ్రంలిహమారురోహ॥ ౨౯

ఋద్ధాపణంరాజపథంసపశ్య౯ । విగాహ్యమానాంసరయూంచనౌభిః
విలాసిభిశ్చాధ్యుషితానిపౌరైః । పురోపకంఠోపవనానిరేమే॥ ౩౦

సకింవదంతీంవదతాంపురోగః । స్వవృత్తముద్దిశ్యవిశుద్ధవృత్తః
సర్పాధిరాజోరుభుజోపసర్పం । పప్రచ్ఛభద్రంవిజితారిభద్రః॥ ౩౧

నిర్బంధపృష్టఃసజగాదసర్వం । స్తువంతిపౌరాశ్చరితంత్వదీయం
అన్యత్రరక్షోభవనోషితాయాః । పరిగ్రహాన్మానవదేవదేవ్యాః॥ ౩౨

కళత్రనిందాగురుణాకిలైవ । మభ్యాహతంకీర్తివిపర్యయేణ
అయోఘనేనాయఇవాభితప్తం । వైదేహిబంధోర్హృదయంవిదద్రే॥ ౩౩

కిమాత్మనిర్వాదకథాముపేక్షే । జాయామదోషాముతసంత్యజాని
ఇత్యేకపక్షాశ్రయవిక్లబత్వా । దాసీత్సదోలాచలచిత్తవృత్తిః॥ ౩౪

నిశ్చిత్యచానన్యనివృత్తివాచ్యం । త్యాగేనపత్న్యాఃపరిమార్ష్టుమైచ్ఛత్
అపిస్వదేహాత్కిముతేంద్రియార్థా । ద్యశోధనానాంహియశోగరీయః॥ ౩౫

దాతయతఁడౌటఁబ్రజలెల్ల ♦ ధనికులైరి । విఘ్నహరుఁడౌట సత్కార్య ♦ విహితులైరి
మనుమవాఁడౌటచేఁబిత్ర ♦ మంతులైరి । చింతఁబాపుటచేఁ బుత్ర ♦ వంతులైరి॥ ౨౩

జనులపనులనుదఱిఁగని ♦ జక్కఁదీర్చి । యతఁడుతనతోడఁగ్రీడింప ♦ నందమైన
తనువుదాల్చినలక్ష్మియో ♦ యనఁగనొప్పు । జానకినిగూడివిహరించు ♦ సంతసమున॥ ౨౪

ఇంద్రియార్థములందు య♦థేచ్ఛముగను । జిత్రపటములగృహములఁ ♦ జెలఁగునపుడు
దండకారణ్యదుఃఖమ్ముఁ ♦ దలఁచుకొన్నఁ । దోఁచెసుఖముగ నాదంప ♦ తులకుమదిని॥ ౨౫

జనకసుతనిగ్గులీనెడు ♦ కనులతోడ । రెల్లువలెఁజూడనెంతయుఁ ♦ దెల్లనగుచుఁ
జెప్పకయెచెప్పుగర్భంపుఁ ♦ జిహ్నమైన । మోముతో భర్తకానంద ♦ మూర్తియయ్యె॥

సిగ్గుగొన్నట్టిమిక్కిలి ♦ చిక్కినట్టి । చను మొనలువల్లఁబడినట్టి ♦ యనుఁగుఁజెలువ
నెలమిఁదొడఁజేర్చి యేమికా♦వలెనటంచు । నడిగెరమణుండు రాముఁడే♦కాంతమందు॥ ౨౭

ఇడినబలిఁగ్రూరమృగములు ♦ గుడువనట్టి । చెలిమి మునికన్యకలతోడఁ ♦ గలుగునట్టి
గంగయొడ్డునదర్భలఁ ♦ గ్రాలునట్టి । మునివనములకేగమదిఁగోరె ♦ జనకుపట్టి॥ ౨౮

ఆమెకోరికదీర్పంగ ♦ ననుమతించి । యనుచరులతోడ నాకస ♦ మంటు మేడ
నెక్కెరఘుకులమణితన ♦ యేలుబడిని । బ్రమదమందునయోధ్య వై♦భవముఁజూడ॥ ౨౯

విపణిసంవృద్ధిగలరాజ ♦ వీధిఁజూచి । పఱచునోడల సరయువుఁ ♦ బాఱఁజూచి
ప్రియులుప్రియురాండ్రుపౌరులు♦వేడ్కఁదిరుగు । పురవనోద్యానములఁజూచి ♦ పొంగెనృపతి॥

చారుశేషోరుభుజుఁడు జి♦తారినరుఁడు । వాగ్మిలకునగ్రగామియై ♦ పఱలువాఁడు
భద్రచరితుండురాముఁడు ♦ భద్రునడిగెఁ । దననడతఁగూర్చిజనులేమి ♦యనుదురనుచు॥

ఒత్తియడిగిననెనిట్లు ♦ ఉర్వీపాల । రాక్షసునియింటనుండిన ♦ రాణినీవు
స్వీకరించినయదితప్ప ♦ వీటిజనులు । నీచరితలెల్లవినుతింత్రు ♦ నిక్కముగను॥ ౩౨

అతివకొదవిననిందాప ♦ యశమువినుట । వలన సీతేశుహృదయంబు ♦ వ్రయ్యలయ్యె
గట్టిగాఁబడ్డసమ్మెట ♦ పెట్టుచేతఁ । దప్తలోహంబువ్రయ్యువి ♦ ధమ్ముదోఁప॥ ౩౩

నాదునిందనుపేక్షింప ♦ న్యాయమగునొ । శుచినిగాంతనువిడుచుట ♦ యుచితమగునొ
యంచురామునిమనము చ♦లించుచుండె । నుయ్యెలంబోలెస్థిరగతి ♦ నొందకుండ॥ ౩౪

ఇంతివదలకయపవాద ♦ మెడలదంచు । నవ్విధినిఱేఁడునిందఁ బా♦యంగఁగోరె
ఖ్యాతిధనులకుదేహంబు ♦ కంటెఁగీర్తి । గొప్పదనినింద్రియార్థముల్ ♦ చెప్పవలెనె॥ ౩౫

స సన్నిపాత్యావరజాన్ హతౌజా । స్తద్విక్రియాదర్శనలుప్తహర్షాన్
కౌలీనమాత్మాశ్రయమాచచక్షే । తేభ్యః పునశ్చేదమువాచ వాక్యమ్॥ ౩౬

రాజర్షివంశస్య రవిప్రసూతే । రుపస్థితః పశ్యత కీదృశోఽయం
మత్తః సదాచారశుచేః కలంకః । పయోదవాతాదివ దర్పణస్య॥ ౩౭

పౌరేషు సోఽహం బహులీభవంత । మపాం తరంగేష్వివ తైలబిందుం
సోఢుం న తత్పూర్వమవర్ణమీశే । ఆలానికం స్థాణుమివ ద్విపేంద్రః॥ ౩౮

తస్యాపనోదాయ ఫలప్రవృత్తా । వుపస్థితాయామపి నిర్వ్యపేక్షః
త్యక్ష్యామి వైదేహసుతాం పురస్తాత్ । సముద్రనేమిం పితురాజ్ఞయేవ॥ ౩౯

అవైమి చైనామనఘేతి కింతు । లోకాపవాదో బలవాన్మతో మే
ఛాయా హి భూమేః శశినో మలత్వే । నారోపితా శుద్ధిమతః ప్రజాభిః॥ ౪౦

రక్షోవధాంతో న చ మే ప్రయాసో । వ్యర్థః స వైరప్రతిమోచనాయ
అమర్షణః శోణితకాంక్షయా కిం । పదా స్పృశంతం దశతి ద్విజిహ్వః॥ ౪౧

తదేష సర్గః కరుణార్ద్రచిత్తై । ర్న మే భవద్భిః ప్రతిషేధనీయః
యద్యర్థితా నిర్హృతవాచ్యశల్యాన్ । ప్రాణాన్మయా ధారయితుం చిరం వః॥ ౪౨

ఇత్యుక్తవంతం జనకాత్మజాయాం । నితాంతరూక్షాభినివేశమీశం
న కశ్చన భ్రాతృషు తేషు శక్తో । నిషేద్ధుమాసీదనువర్తితుం వా॥ ౪౩

స లక్ష్మణం లక్ష్మణపూర్వజన్మా । విలోక్య లోకత్రయగీతకీర్తిః
సౌమ్యేతి చాభాష్య యథార్థభాషీ । స్థితం నిదేశే పృథగాదిదేశ॥ ౪౪

ప్రజావతీ దోహదశంసినీ తే । తపోవనేషు స్పృహయాలురేవ
స త్వం రథీ తద్వ్యపదేశనేయాం । ప్రాపయ్య వాల్మీకిపదం త్యజైనామ్॥ ౪౫

స శుశ్రువాన్ మాతరి భార్గవేణ । పితుర్నియోగాత్ప్రహృతం ద్విషద్వత్
ప్రత్యగ్రహీదగ్రజశాసనం త । దాజ్ఞా గురూణాం హ్యవిచారణీయా॥ ౪౬

అథానుకూలశ్రవణప్రతీతా । మత్రిస్నుభిర్యుక్తధురం తురంగైః
రథం సుమంత్రప్రతిపన్నరశ్మి । మారోప్య వైదేహసుతాం ప్రతస్థే॥ ౪౭

సా నీయమానా రుచిరాన్ప్రదేశాన్ । ప్రియంకరో మే ప్రియ ఇత్యనందత్
నాబుద్ధ కల్పద్రుమతాం విహాయ । జాతం తమాత్మన్యసిపత్రవృక్షమ్॥ ౪౮

కుఱిఁగి రాముఁడు దనుఁజూచి ♦ కుందునట్టి । తమ్ములను గూర్చి వారికిఁ ♦ దనకుఁ గల్గి
నట్టి నిందను దెల్లమా ♦ నట్లు తెలిపి । మఱియు నీట్లని వారితో ♦ మనుజవిభుఁడు॥ ౩౬

ప్రవిమలాచారవంతు పై ♦ రవికిఁ బుట్టి । యొసఁగు నీ రాజఋషికుల ♦ మెట్టి కందు
పొందె నాచేతఁ గంటిరే ♦ యూపిగాలి । చేత నుగళంకమద్దంబు ♦ చెందినట్లు॥ ౩౭

నీటితరఁగలపైఁ బడి ♦ నెఱయునట్టి । తైలబిందువు పగిదిఁ బౌర♦జాలమందుఁ
బర్వు నాత్మాపవాదంబు ♦ నోర్వఁజాల । నుద్గజము కట్టుకంబంబు ♦ నోర్వనట్లు॥ ౩౮

పూర్ణగర్భంబుతోడను ♦ బొల్చుచున్న । వీడఁగా నిందవైదేహి ♦ నీడువాఁడ
నన్న సంద్రంబుచుట్టిన ♦ భూమినెల్ల । జనకు నానతి వీడిన ♦ చందమునను॥ ౩౯

భూమినీడను బరిశుద్ధు ♦ సోమునిఁది । మైలగాఁ బ్రజవాడుట ♦ మనమునిన మె
దేవి పావని రాలని ♦ తెలిసియున్నఁ । దలఁతు గొప్పగ లోక నిం♦దను ధరిత్రి॥ ౪౦

రావణునివధ పగను దీ♦ర్పఁగ నెయొకాట । వ్యర్థమై చనలేదు ప్ర♦యాస మెన్నఁ
గాముకోపించి తొక్కిన ♦ వానిఁ బట్టి । కఱచునే రక్తమును దాఁపు♦ కాంక్ష చేత॥ ౪౧

పాసి యపవాదశల్యంబు ♦ ప్రాణములను । దాల్చి నేను జిరంబుండఁ ♦ దలఁతు రేని
మీదు నిశ్చయమును దీని ♦ మీఁదయార్ద్రి । భావములఁ జేసి యాటంక ♦ పఱుపఁ జనదు॥ ౪౨

ఇట్లు జనకాత్మజను గూర్చి ♦ యొన్నఁగాని । పరుషమును దాల్చియున్నట్టి ♦ ప్రభువునకును
భ్రాతలందెవ్వరును మాఱు ♦ పల్కఁగాని । చనియనుసరింపఁగాఁ గాని ♦ చాలరైరి॥ ౪౩

అఖిలజగములు కీర్తించు ♦ యశము వాఁడు । సత్యసంధుఁడు రాముఁడు ♦ సౌమ్య యనుచు
నాజ్ఞ మన్నించు లక్ష్మణు ♦ నపలఁ బిలిచి । యితని శాసించె నిట్లు లే♦కాంతమందు॥ ౪౪

దేవి గర్భిణియై యాటఁ ద♦పోవనమ్ము । చూడ వాంఛించె నామిష ♦ తోడ నాపె
రథమునందుంచి కొనిపోయి ♦ రమ్ము విడిచి । యమ్మహాముని వాల్మీకి ♦ యాశ్రమమున॥ ౪౫

పరశురాముఁడు జనకుని ♦ పనుపుఁ జేసి । శత్రువును బోలె దల్లిని ♦ జంపెననుచు
విన్న సౌమిత్రి తలఁ దాల్చె ♦ నన్న యాజ్ఞ । గురుల యానతి శంకింపఁ ♦ గూడదుగద॥ ౪౬

విని సువార్తను బొంగెడు ♦ జనకసుతను । బెదురులేనట్టి గుఱ్ఱాలఁ ♦ బూదలునట్టి
వాఁగెల సుమంతుఁడను పూఁగఁ ♦ బట్టినట్టి । యరదమున నుంచి సౌమిత్రి ♦ యరిగె వెంట॥ ౪౭

చనుచు మార్గాన రమ్యదృ♦శ్యములఁ జూచి । కాంతుఁ డెంతయుఁ బ్రియుఁడని ♦ కాంత తలఁచెఁ
గల్పవృక్షత్వమును మాని ♦ ఖడ్గపత్రి । వృక్షభావముఁ గొనియుంట ♦ నెఱుఁగదయ్యె॥ ౪౮

జుగూహతుస్తస్యాః పథిలక్ష్మణో యత్ । సవ్యేతరేణస్ఫురతా తదక్ష్ణా
ఆఖ్యాతమస్యై గురుభావిదుఃఖ । మత్యంతలుప్తప్రియదర్శనేన॥ ౪౯

సాదుర్నిమిత్తోపగతాద్విషాదాత్ । సద్యఃపరిమ్లానముఖారవిందా
రాజ్ఞఃశివంసావరజస్యభూయా । దిత్యాశశంసేకరణైరబాహ్యైః॥ ౫౦

గురోర్నియోగాద్వనితాంవనాంతే । సాధ్వీంసుమిత్రాతనయోవిహాస్యన్
అవార్యతేవోత్థితవీచిహస్తై । ర్జహ్నోర్దుహిత్రాస్థితయాపురస్తాత్॥ ౫౧

రథాత్సయంత్రానిగృహీతవాహా । త్తాం భ్రాతృజాయాం పులినేపతార్య
గంగాం నిషాదాహృతనౌవిశేష । స్తతార సంధామివ సత్యసంధః॥ ౫౨

అథవ్యవస్థాపిత వాక్కథంచిత్ । సౌమిత్రిరంతర్గత బాష్పకంఠః
ఔత్పాతికోమేఘ ఇవాశ్మవర్షం । మహీపతేః శాసనముజ్జగార॥ ౫౩

తతోభిషంగానిల విప్రవిద్ధా । ప్రభ్రశ్యమానాభరణప్రసూనా
స్వమూర్తిలాభ ప్రకృతిం ధరిత్రీం । లతేవ సీతా సహసాజగామ॥ ౫౪

ఇక్ష్వాకువంశప్రభవః కథంత్వాం । త్యజేదకస్మాత్ పతిరార్యవృత్తః
ఇతిక్షితిః సంశయితేవ తస్యై । దదౌప్రవేశం జననీనతావత్॥ ౫౫

సాలుప్త సంజ్ఞాన వివేదదుఃఖం । ప్రత్యాగతాసుః సమతప్యతాంతః
తస్యాః సుమిత్రాత్మజ యత్నలబ్ధో । మోహాదభూత్ కష్టతరః ప్రబోధః॥ ౫౬

నచావదద్భర్తురవర్ణమార్యా । నిరాకరిష్ణో ర్వృజినాదృతేపి
ఆత్మానమేవస్థిరదుఃఖభాజం । పునఃపునర్దుష్కృతినం నినింద॥ ౫౭

ఆశ్వాస్యరామావరజఃసతీంతా । మాఖ్యాతవాల్మీకినికేతమార్గః
నిఘ్నస్యమేభర్తృనిదేశరౌక్ష్యం । దేవిక్షమస్వేతిబభూవనమ్రః॥ ౫౮

సీతాసముత్థాప్యజగాదవాక్యం । ప్రీతాస్మితేసౌమ్యచిరాయజీవ
బిడౌజసావిష్ణురివాగ్రజేన । భ్రాత్రాయదిత్థంపరవానసిత్వం॥ ౫౯

శ్వశ్రూజనంసర్వమనుక్రమేణ । విజ్ఞాపయప్రాపితమత్ప్రణామః
ప్రజానిషేకంమయివర్తమానం । సూనోరనుధ్యాయతచేతసేతి॥ ౬౦

వాచ్యస్త్వయామద్వచనాత్సరాజా । వహ్నౌవిశుద్ధామపియత్సమక్షం
మాంలోకవాదశ్రవణాదహాసీః । శ్రుతస్యకింతత్సదృశంకులస్య॥ ౬౧

దారినిమఱింది దెల్పక ♦ దాఁచియున్న । విభునిప్రియదర్శనంబిఁక ♦ వీడెననెడు
ముందురాఁబోవుకీడును ♦ మొదలెతెలిపె । నదరికుడికన్నుసీతకు ♦ నమలగుణకు॥ ౪౯

దుర్నిమిత్తంబుచేఁగన్న ♦ దుఃఖమునను । వాడియున్నట్టియాననా ♦ బ్జంబుతోడ
సీతప్రార్థించెననుజస ♦ మేతముగను । నృపతిసుఖముగనుండంగ ♦ హృదయమందు॥ ౫౦

అన్నయానతి లక్ష్మణుం♦డడవిలోన । విమలసాధ్విని జానకి ♦ విడువనున్న
నలలనెడుహస్తములనెత్తి ♦ యడ్డుపడెనొ । యనఁగఁదోఁచెను జాహ్నవి♦ యతనిముందు॥ ౫౧

రథ్యములనిల్పసారథి ♦ రథమునుండి । సత్యసంధుఁడు సౌమిత్రి ♦ సైకతమున
వదినెడింపి నిషాదుని ♦ పడవనెక్కి । గంగను బ్రతిజ్ఞదీర్చిన ♦ గతినిదాఁటె॥ ౫౨

బాష్పరోధంబుచేతను ♦ బల్కుచెడిన । కంఠమును సద్దుకొని కడుఁ♦గష్టమునను
ఘనశిలావృష్టి నుత్పాత ♦ ఘనముగురియు । నట్లువెలిఁబుచ్చె లక్ష్మణుం♦డధిపునాజ్ఞ॥ ౫౩

పరిభవానిలమునఁగొట్టఁ ♦ బడినసీత । రత్నభూషణపుష్పముల్ ♦ రాలుచుండఁ
దనశరీరంపుమూలమై ♦ తనరుచుండు । ధాత్రిపైఁదీఁగవలెఁ బడెఁ ♦ దత్క్షణంబ॥ ౫౪

పుట్టెనిక్ష్వాకుకులమునఁ ♦ బుణ్యమూర్తి । యేలవిడుచును నిన్ను ని♦ర్హేతుకముగ
ననుచుశంకించినట్టులు ♦ జననిధరణి । చేరనీలేదులోనికి ♦ సీతనపుడు॥ ౫౫

మూర్ఛలోఁజింతయామెను ♦ ముట్టలేదు । లేచినంతనె హృదయంబు ♦ నేచఁజొచ్చె
మూర్ఛలోకంటె సౌమిత్రి ♦ తేర్చినపుడె । దుఃఖమెంతయు నధికమై ♦ తోఁచెసతికి॥ ౫౬

ఆర్యురాలామెనిర్దోషి♦యైన తన్నుఁ । దొఱఁగినను భర్తనెప్పుడు ♦ దూఱలేదు
దుఃఖములకైజనించిన ♦ దుష్టురాల । ననుచుఁ దనుఁదానె నిందించు ♦ కొనును సతము॥ ౫౭

సాధ్వినోదార్చి వాల్మీకి ♦ సదనమునకు । నరుగుమార్గముఁజూపి రా♦మానుజుండు
తల్లి పతియాజ్ఞనేఁ బర♦తంత్రుఁడగుట । క్రౌర్యముక్షమింపవేయని ♦ కాళ్లకెఱఁగె॥ ౫౮

సీతయాతనినెత్తి యీ♦రీతిఁబలికెఁ । బ్రీతనైతిని చిరము జీ♦వింపుమయ్య
జిష్ణునకు విష్ణువట్లు నీ♦జ్యేష్ఠునకును । నీవు పరతంత్రగతినుంట ♦ నిక్కమయ్య॥ ౫౯

అత్తలందఱకెఱఁగితి ♦ ననుచుఁదెలిపి । నాదుగర్భాన వారినం♦దనునిచేతఁ
బొదలుచుండెడుబిడ్డకు ♦ ముదముతోడఁ । బెంపుమదిఁగోరఁగా విన్న♦వింపుమయ్య॥ ౬౦

నాదుమాటలననుమిట్లు ♦ నాథుకడను । నీయెదుట నగ్నినిల్వనే♦ నిర్మలనని
యఱిఁగిన లోకులనుమాటఁ ♦ బట్టివిడువ । నీకులప్రజ్ఞలకుఁ దగ్గ ♦ నీతియగునె॥ ౬౧

కల్యాణబుద్ధేరథవా తవాయం । న కామచారో మయి శంకనీయః
మమైవ జన్మాంతరపాతకానాం । విపాకవిస్ఫూర్జథురప్రసహ్యః॥ ౬౨

ఉపస్థితాం పూర్వమపాస్య లక్ష్మీం । వనం మయా సార్ధమసి ప్రపన్నః
తదాస్పదం ప్రాప్య తయాతిరోషాత్ । సోఢాస్మి న త్వద్భవనే వసంతీ॥ ౬౩

నిశాచరోపప్లుతభర్తృకాణాం । తపస్వినీనాం భవతః ప్రసాదాత్
భూత్వా శరణ్యా శరణార్థమన్యం । కథం ప్రపత్స్యే త్వయి దీప్యమానే॥ ౬౪

కింవా తవాత్యంతవియోగమోఘే । కుర్యాముపేక్షాం హతజీవితేస్మిన్
స్యాద్రక్షణీయం యది మే న తేజ । స్త్వదీయమంతర్గతమంతరాయః॥ ౬౫

సాహం తపఃసూర్యనివిష్టదృష్టి । రూర్ధ్వం ప్రసూతేశ్చరితుం యతిష్యే
భూయో యథా మే జననాంతరేపి । త్వమేవ భర్తా న చ విప్రయోగః॥ ౬౬

నృపస్య వర్ణాశ్రమపాలనం యత్ । స ఏవ ధర్మో మనునా ప్రణీతః
నిర్వాసితాప్యేవమతస్త్వయాహం । తపస్విసామాన్య మవేక్షణీయా॥ ౬౭

తథేతి తస్యాః ప్రతిగృహ్య వాచం । రామానుజే దృష్టిపథం వ్యతీతే
సా ముక్తకంఠం వ్యసనాతిభారా । చ్చక్రంద విగ్నా కురరీవ భూయః॥ ౬౮

నృత్యం మయూరాః కుసుమాని వృక్షా । దర్భానుపాత్తాన్విజహుర్హరిణ్యః
తస్యాః ప్రపన్నే సమదుఃఖభావ । మత్యంతమాసీద్రుదితం వనేపి॥ ౬౯

తామభ్యగచ్ఛద్రుదితానుసారీ । కవిః కుశేధ్మాహరణాయ యాతః
నిషాదవిద్ధాండజదర్శనోత్థః । శ్లోకత్వమాపద్యత యస్య శోకః॥ ౭౦

తమశ్రు నేత్రావరణం ప్రమృజ్య । సీతా విలాపాద్విరతా వవందే
తస్యై మునిర్దోహదలింగదర్శీ । దాశ్వాన్సుపుత్రాశిషమిత్యువాచ॥ ౭౧

జానే విసృష్టాం ప్రణిధానతస్త్వాం । మిథ్యాపవాదక్షుభితేన భర్త్రా
తన్మా వ్యథిష్ఠా విషయాంతరస్థం । ప్రాప్తాసి వైదేహి పితుర్నికేతం॥ ౭౨

ఉత్ఖాతలోకత్రయకంటకేపి । సత్యప్రతిజ్ఞేప్యవికత్థనేపి
త్వాం ప్రత్యకస్మాత్ కలుషప్రవృత్తా । వస్త్యేవ మన్యుర్భరతాగ్రజే మే॥ ౭౩

తవోరుకీర్తిః శ్వశురః సఖా మే । సతాం భవోచ్ఛేదకరః పితా తే
ధురి స్థితా త్వం పతిదేవతానాం । కింతన్న యేనాసి మమానుకంప్యా॥ ౭౪

మేలెఱయొనరించుబుద్ధితో ♦ మెలఁగునీవు । కోరి యిటుసల్పితని యను♦కొనఁగఁజాల
నాపురాకృతపాపమ్మె ♦ సైఁపరాని । వజ్రిపాతమ్మువలెనిట్లు ♦ పరిణమించె॥ ౬౨

నిన్నుఁ బొందిన లక్ష్మిని ♦ మున్ను వదలి । నన్నుఁగూడి వనంబు ♦ చన్న కతన
నతికుపితయామె నీయాల♦యంబునందు । నేను వసియించియుంట స♦హింపదయ్యె॥

దనుజపీడితపతులగు ♦ మునిసతులకు । శరణమొసంగి భవదీయ ♦ కరుణచేతఁ
బెరల నే నెట్టు లభయంబు ♦ వేఁడఁబోదు । నీవు దేదీప్యమానుఁడై ♦ నెగడుచుండ॥ ౬౪

గత్యముగ నీవు నాదు గ♦ర్భమ్మునందు । నుంచిన సుతేజమడ్డమై ♦ యుండదేని
యీనవఱకె విడిచియుండనే ♦ జీవితంబు । నీకు వేఱుగా నెంతయు ♦ నిష్ఫలంబు॥ ౬౫

ప్రసవమగుడును దృష్టిని ♦ రవిని జేర్చి । యొంటియును ఘోరతప మొన♦రింతు నేను
మఱుజన్మమునను గూడ ♦ మరల నీవె । భర్తయౌనట్లు నెడబాటు ♦ వడకనట్లు॥ ౬౬

వర్ణములయాశ్రమమ్ముల ♦ పాలనంబు । నృపతులకు ధర్మమని విధి♦యించె మనువు
గాన విడనాడినను గూడఁ ♦ గరుణతోడ । మునులతోఁబాటు నన్నును ♦ మనుపవలయు॥

అనినవిని యామె పలుకుల ♦ కనుమతించి । తొలఁగి సౌమిత్రి కంటికి ♦ దూరమగుడుఁ
బట్టరానట్టి శోకాన ♦ భయముగొన్న । కురరివలె సీత కంఠంబు ♦ దెఱచి యేడ్చె॥ ౬౮

వృక్షములు పూల నెమళులు ♦ నృత్యములను । లేడు లాస్యంపుదర్భల ♦ వీడియుండె
నామెతో సమముగ దుఃఖ♦మంది యున్న । వనమునందును రోదన ♦ ధ్వనులు నిండె॥ ౬౯

సమిధలను దర్భలను గూర్పఁ ♦ జనెడునట్టి । బోయ చంపినపక్షికిఁ ♦ బొగులు నుడులు
పద్యమైనట్టి వాల్మీకి ♦ ప్రథమకవి । వచ్చె నాక్రందనధ్వనిఁ ♦ బట్టియటకు॥ ౭౦

తుడిచికొని కన్ను నేడుపు ♦ నుడిగి సీత । యమ్మహర్షికి వందన ♦ మాచరించె
నామె గర్భిణి గానుంట ♦ నతఁడు దెలిసి । కాంచుము సుపుత్రునను చు దీ♦వించి పలికె॥

కల్లయపవాదమున మది ♦ కలఁగి భర్త । తొలఁగె నిను ధ్యానమహిమచే ♦ నెఱిఁగినాఁడ
వడలఁబోకుము పరదేశ ♦ మందునుండు । జనకుని యిలు చేరితివి నీవు ♦ జనకతనయ॥ ౭౨

ముజ్జగత్కంటకునిఁ బోలి ♦ యణఁగఁజేసి । పూనిసత్యంబు దంభంబు ♦ మాని యున్నఁ
గారణము లేక నీయందు ♦ గర్హ్యవృత్తిఁ । జూపుటను నాకు రాముపైఁ ♦ గోప మొదవె॥

సర్వనుతకీర్తి మీమామ ♦ సఖుఁడు నాకు । సజ్జనభవాళిఁ దోలఁచు నీ♦జనకుఁ డరయ
గరితలందెల్ల నీవగ ♦ గణ్యురాల । వింక నాదయ నీమీఁద ♦ నేలరాదు॥ ౭౪

తపస్వి సంసర్గవినీత సత్త్వే । తపోవనే వీతభయావసాస్మిన్
ఇతో భవిష్యత్యనఘప్రసూతే । రపత్యసంస్కారమయో విధిస్తే॥ ౭౫

అశూన్యతీరాం మునిసన్నివేశై । స్తమోపహంత్రీం తమసావగాహ్య
తత్సైకతోత్సంగ బలిక్రియాభిః । సంపత్స్యతే తే మనసః ప్రసాదః॥ ౭౬

పుష్పం ఫలం చార్తవమాహరంత్యో । బీజంచ బాలేయమకృష్టరోహి
వినోదయిష్యంతి నవాభిషంగా । ముదారవాచో మునికన్యకాస్త్వాం॥ ౭౭

పయోఘటైరాశ్రమబాలవృక్షా । న్సంవర్ధయంతీ స్వబలానురూపైః
అసంశయం ప్రాక్తనయోపపత్తేః । స్తనంధయప్రీతి మవాప్స్యసిత్వం॥ ౭౮

అనుగ్రహప్రత్యభినందినీంతాం । వాల్మీకిరాదాయ దయార్ద్రచేతాః
సాయంమృగాధ్యాసితవేదిపార్శ్వం । స్వమాశ్రమం శాంతమృగం నినాయ॥ ౭౯

తామర్పయామాసచశోకదీనాం । తదాగమ ప్రీతిషు తాపసీషు
నిర్విష్టసారాం పితృభిర్హిమాంశో । రంత్యాంకలాందర్శ ఇవౌషధీషు॥

తా ఇంగుదీస్నేహకృతప్రదీప । మాస్తీర్ణమేధ్యాజిన తల్పమంతః
తస్యైసపర్యానుపదం దినాంతే । నివాసహేతో రుటజం వితేరుః॥ ౮౧

తత్రాభిషేకప్రయతా వసంతీ । ప్రయుక్త పూజా విధినాతిథిభ్యః
వన్యేనసా వల్కలినీశరీరం । పత్యుః ప్రజాసంతతయే బభార॥ ౮౨

అపిప్రభుః సానుశయోధునాస్యా । దిత్యుత్సుకః శక్రజితోపిహంతా
శశంసపీతా పరివేదనాంత । మనుష్ఠితం శాసనమగ్రజాయ॥ ౮౩

బభూవరామః సహసాసబాష్ప । స్తుషారవర్షీవ సహస్యచంద్రః
కౌలీనభీతేన గృహాన్నిరస్తా । నతేనవైదేహ సుతామనస్తః॥ ౮౪

నిగృహ్యశోకం స్వయమేవధీమా । న్వర్ణాశ్రమావేక్షణ జాగరూకః
సభ్రాతృసాధారణభోగమృద్ధం । రాజ్యం రజోరిక్తమనాః శశాస॥ ౮౫

తామేకభార్యాం పరివాదభీరోః । సాధ్వీమపిత్యక్తవతో నృపస్య
వక్షస్య సంఘట్టసుఖం వసంతీ । రేజేసపత్నీరహితేవలక్ష్మీః॥ ౮౬

సీతాంహిత్వా దశముఖరిపుర్నోపయేమేయదన్యాం
తస్యాఏవప్రతికృతిసఖో యత్క్రతూనాజహార

మునులసంగతిమాలిమి ♦ గనెమృగాళి । భయమెుడలిరుండు నీతపో♦వనమునందు
సుఖముగా నీవు ప్రసవింప ♦ శుభగుణులొసఁగు । జాతకర్మాదివిధులిట ♦ జరగఁగలవు॥

తాపసకుటీరపూర్ణమౌ ♦ తటులుగల్గి । తమముఁబోఁగొట్టుతమసను ♦ దానమాడి
దేవతలపూజ నినుకపైఁ ♦ దీర్పనిచట । హర్షమున నీదుసుస్వాంత ♦ మలరఁగలదు॥ ౭౬

క్రొత్త దుఃఖంబుచేతను ♦ గుందునీకుఁ । దఱినిగల్గెడుఫలపుష్ప♦తతులఁగూర్చి
యవిరియెబండెడుధాన్యమ్ము ♦ లర్చఁగొసఁగి । మునిసుతలుమాట నేర్పరుల్ ♦ ముదమునింత్రు॥

బలముకొలఁదిపయోఘట ♦ ములనుబ్రీతి । నాశ్రమపుబాలవృక్షమ్ము ♦ లరయుకతన
శిశువుగాంచుటకుమున్నె ♦ శిశువుప్రేమ । ననుభవింతువు నిస్సంశ♦యముగననుమ॥

మౌనివాల్మీకికరుణార్ద్ర ♦ మానసుండు । తనదయనుతించుసీతను ♦ గొనుమనరిగె
శాంతమృగమయి వేదిపా♦ర్శ్వమున సంజఁ । దనరుజింకలుగల తన ♦ వనమునకును॥ ౭౯

శోకదీనను మునియామె ♦ రాకకలరు । నచటి తాపసవనితల ♦ కప్పగించెఁ
బితరులానంగ మిగిలిన ♦ విధునికళను । గడకునోషధులకువర్శ ♦ యిడెడునట్లు॥ ౮౦

అర్హ సత్కృతి గాంచిన ♦ యామెకంతఁ । బడకకై వేయఁబడినట్టి ♦ పావనంపుఁ
జర్మమింగుదీతైలంపుఁ ♦ జారుదీప । మెసఁగెడు కుటీరమీఁబడె ♦ నిసివసింప॥ ౮౧

జలకమొనరించి నారచీ ♦ రెలనుగట్టి । యతిథులను సత్కరించుచు ♦ నర్హాగ్నులఁ
దనువుఁబోషించుకొనుచుండె ♦ వనఫలముల । నచటఁ బతి సంతువర్ధిల్ల♦ నానుశీల॥ ౮౨

ఇంద్రజిద్ధంతలక్ష్మణుం♦డిప్పుడైన । నన్నచిత్తముకరగుఁనం ♦ చనెడునాశ
సీతపరివేదనము తుదిఁ♦ జేసితెల్పె । నాతనికినాజ్ఞఁజెల్లించి ♦ నట్టివిధము॥ ౮౩

మననుచేఁగాక యపవాద ♦ మునకు వెఱచి । రాముసెడఁబాసెఁగావున ♦ రాముఁడపుడు
తొఱఁగెబాష్పంబులను గన్ను ♦ దోయియుండి । మంచు శశిపుష్యమందు వ♦ర్షించునట్లు॥

అప్రమత్తతసకల వ♦ర్ణాశ్రమముల । నరయుధీమంతుఁడు రజంబు ♦ పొరయకుండు
మనములో శోకమునణచి ♦ ఘనసమృద్ధ । మనుజసామాన్యభోగ్యరా ♦ జ్యంబునేలె॥

లోకనిందకు భయపడి♦ యేకపత్ని । సాధ్వినెడఁబాసియున్నట్టి ♦ స్వామిదైన
వక్షమున సౌఖ్యముగను స♦పత్నిలేని । దానివలె లక్ష్మికాంతితోఁ ♦ దనరుచుండె॥ ౮౬

ఉత్సాహము॥ సీతఁబాసి మాఱుపెండ్లి ♦ చేసికొనక రాముఁడా
సీతిప్రతిమతోన్క్రతువుఁ ♦ జేసెనెనువార్త నా

వృత్తాంతేనశ్రవణ విషయప్రాపిణా తేనభర్తుః
సాదుర్వారంకథమపి పరిత్యాగదుఃఖం విషేహే॥ ౮౭

గద్య.

ఇతి శ్రీరఘువంశే మహాకావ్యే కవి శ్రీకాళిదాసకృతౌ సీతాపరి
త్యాగో నామ చతుర్దశః సర్గః

సీతవిన్న నావియోగ ♦ చింత యొంతకష్టమా
రీతినోర్వఁగల్గెనో యి ♦ టింగితెల్పశక్యమే॥

గద్య.

ఇది శ్రీ పరమేశ్వర కరుణాఫలిత లలితకవితాకలిత శ్రీరామలక్ష్మాంబా
బుచ్చివేంకయామాత్యతనూజాత సకలసజ్జనవిధేయ ఆదిపూడి
సోమనాథనామధేయప్రణీతంబయిన యాంధ్రరఘువం
శంబునందు సీతాపరిత్యాగమను చతుర్దశా
శ్వాసము సంపూర్ణము.

శ్రీ

రఘువంశమ్

పంచదశః సర్గః

—:o:—

కృతసీతాపరిత్యాగః । సరత్నాకరమేఖలాం
బుభుజే పృథివీపాలః । పృథివీమేవకేవలాం॥ ౧

లవణేన విలుప్తేజ్యా । స్తామిస్రేణ తమభ్యయుః
మునయో యమునాభాజః । శరణ్యం శరణార్థినః॥ ౨

అవేక్ష్యరామం తే తస్మిన్ । నప్రజహ్రుః స్వతేజసా
త్రాణాభావే హి శాపాస్త్రాః । కుర్వంతి తపసో వ్యయం॥ ౩

ప్రతిశుశ్రావకాకుత్స్థ । స్తేభ్యో విఘ్నప్రతిక్రియాం
ధర్మసంరక్షణార్థైవ । ప్రవృత్తిర్భువిశార్ఙ్గిణః॥ ౪

తే రామాయ వధోపాయ । మాచఖ్యుర్విబుధద్విషః
దుర్జయో లవణః శూలీ । విశూలః ప్రార్థ్యతామితి॥ ౫

ఆదిదేశాథ శత్రుఘ్నం । తేషాం క్షేమాయ రాఘవః
కరిష్యన్నివనామాస్య । యథార్థమరి నిగ్రహాత్॥ ౬

యః కశ్చనరఘూణాంహి । పరమేకః పరంతపః
అపవాద ఇవోత్సర్గం । వ్యావర్తయితుమీశ్వరః॥ ౭

అగ్రజేనప్రయుక్తాశీ । స్తతో దాశరథీరథీ
యయౌ వనస్థలీః పశ్యన్ । పుష్పితాః సురభీరభీః॥ ౮

రామాదేశాదనుగతా । సేనాతస్యార్థసిద్ధయే
పశ్చాదధ్యయనార్థస్య । ధాతోరధిరివాభవత్॥ ౯

శ్రీ

రఘువంశము.

పంచదశాశ్వాసము.

—:o:—

గీతములు.

విమలచరితను సీతను ♦ వీడినట్లు । రామభూపతి రత్నాక♦రంబె తనకు
నొప్పు మొలనూలుగాఁ గ్రాలు ♦ చుండునట్టి । యవనిమాత్రమె కేవల ♦ మనుభవించె॥ ౧

లవణదనుజుఁడు చెఱుపఁగా ♦ సవనములను । యమునయొడ్డున వసియించు ♦ నట్టి మునులు
రాముఁ డర్థులపాలి శ♦రణ్యమంచు । వచ్చి యాతని శరణంబు ♦ సొచ్చిరపుడు॥ ౨

రక్షకుండంచు వారలు ♦ రామునెఱిఁగి । తమ తపశ్శక్తిచే దైత్యుఁ ♦ దఱుగలేదు
శాపమె శరమ్ముగాఁ గల ♦ సాధులెపుడు । ప్రాపు లేకున్నఁ గద తపో ♦ వ్యయమొనర్తు॥ ౩

అక్కకుత్స్థకులోద్భవుఁ ♦ డైనవాఁడు । వా పెదను విఘ్నమని ప్రతి ♦ వచనమిచ్చె
శార్ఙ్గమును దాల్చిపొల్చెడు ♦ స్వామియరయ । ధర్మమును గాచుటకెగద ♦ ధరకుడిగియె॥ ౪

ఆసురారివధోపాయ ♦ మమ్మహర్షు । లిట్లు దెల్పిరి రామ మ♦హీంద్రునకును
గేలశూలముగొనవాని ♦ గెలువఁగాదు । గానఁ గవియంగవలె నది♦లేనియపుడె॥ ౫

మునితతికి సేమమును గూర్చ ♦ పనికిగాను । బనిచె శత్రుఘ్ను రాఘవుం♦డనఘుఁడంత
నరినిజంపుటవలన నా♦యనుజు పేరు । సార్థకము చేయ నెంచెనో ♦ యనెడునట్లు॥ ౬

అమలమైనట్టి రఘుకుల ♦ మందుఁబుట్టి తనరు నొక్కొక్కఁడును బరం♦తపుఁడుగాన
విధివిశేషంబు సామాన్య ♦ విధిని బోలెఁ । బరుని బాధింపశక్తుఁడై ♦ పరఁగుచుండు॥ ౭

అన్నదీవెననంది ప్ర♦సన్నమతిని । స్యందనము నెక్కి దశరథ ♦ నందనుండు
పూతగంధంబులీనెడు ♦ పుష్పతరుల । నలరువనమును జూచుచు ♦ నరిగెముందు॥ ౮

అధ్యయనమర్థమిచ్చెడు ♦ నట్టిధాతు । వునకు నధియను నుపసర్గ ♦ వోలెనయ్యె
వెన్కరామునియాజ్ఞను ♦ వెడలివచ్చు । సేన శత్రుఘ్నునకు నర్థ♦సిద్ధియందు॥ ౯

ఆదిష్టవర్త్మా మునిభిః । సగచ్ఛం స్తపతాం వరః
వీరరాజరథపృష్ఠే । ర్వాలఖిల్యైరివాంశుమాన్॥ ౧౦

తస్యమార్గవశాదేకాం । బభూవవసతి ర్యతః
రథస్వనోత్కంఠమృగే । వాల్మీకీయేతపోవనే॥ ౧౧

తమృషిః పూజయామాస । కుమారం క్లాంతవాహనం
తపః ప్రభావ సిద్ధాభి । ర్విశేషప్రతిపత్తిభిః॥ ౧౨

తస్యామేవాస్యయామిన్యా । మంతర్వత్నీ ప్రజావతీ
సుతావసూత సంపన్నౌ । కోశదండావివక్షితిః॥ ౧౩

సంతానశ్రవణాద్భ్రాతుః । సౌమిత్రిః సౌమనస్యవాన్
ప్రాంజలిర్మునిమామంత్ర్య । ప్రాతర్యుక్తరథోయయౌ॥ ౧౪

సచప్రాపమధూపఘ్నం । కుంభీనస్యాశ్చకుక్షిజః
వనాదుత్క్రాంత మివాదాయ । సత్త్వరాశి ముపస్థితః॥ ౧౫

ధూమధూమ్రోవసాగంధీ । జ్వాలాబభ్రు శిరోరుహః
క్రవ్యాద్గణపరీవార । శ్చితాగ్నిరివ జంగమః॥ ౧౬

అపశూలం తమాసాద్య । లవణంలక్ష్మణానుజః
రురోధ సంముఖీనోహి । జయోరంధ్రప్రహారిణాం॥ ౧౭

నాతిపర్యాప్తమాలక్ష్య । మత్కుక్షేరద్యభోజనం
దిష్ట్యాత్వమసి మేధాత్రా । భీతేనేవోపపాదితః॥ ౧౮

ఇతిసంతర్జ్య శత్రుఘ్నం । రాక్షసస్తజ్జిఘాంసయా
ప్రాంశుముత్పాటయామాస । ముస్తాస్తంబ మివద్రుమం॥ ౧౯

సౌమిత్రేర్నిశితై ర్బాణై । రంతరాశకలీకృతః
గాత్రం పుష్పరజః ప్రాప । నశాఖీనైఋతేరితః॥ ౨౦

వినాశాత్తస్య వృక్షస్య । రక్షస్తస్మైమహోపలం
ప్రజిఘాయకృతాంతస్య । ముష్టిం పృథగివస్థితం॥ ౨౧

ఐంద్రమస్త్రముపాదాయ । శత్రుఘ్నేన సతాడితః
సికతాత్వాదపిపరాం । ప్రపేదే పరమాణుతాం॥ ౨౨

ముంగు నవ్వాలఖిల్యులు ♦ పోవుచుండ । వెనుకరథమునవెల్గు నేత♦ వెలుఁగుకరణి
మునులుమార్గంబు చూపఁగా♦ వెనుకఁజనెను । ఘనుఁ తేజుండు శత్రుఘ్నుఁ♦ డీసఁగుణుఁడు॥

తరలిపోవుచుఁబోవుచు ♦ దారియందు । వరవనమునఁగల్గువనమున ♦ కట్టులెత్తి
గనెడుమృగముల వాల్మీకి♦వనముఁగాంచి । యచట నొకరాత్రిగడపె రా♦జ్యనూనుఁడుండు॥

అలసినట్టిహయాల్ గల ♦ యక్కుమారు । నమ్మహామునియెంతయు ♦ నాదరించెఁ
దనతపోమహిమంబునఁ ♦ దనరినట్టి । సకలసామగ్రితో నుప♦చారమొప్పఁగ॥ ౧౨

గర్భిణిగనున్న యగ్రజు ♦ కాంతసీత । కాంచెనారాత్రియందె యటఁ ♦ గవలసుతుల
నవనిసర్వవిధంబుల ♦ నలరునట్టి । సైన్యకోశమ్ములఁబోలు ♦ చందమునను॥ ౧౩

అన్నకబ్బెను సంతాన ♦ మనెడువార్త । నాలకించిన సౌమిత్రి ♦ హర్షమొంది
ప్రాంజలిఘటించి మునికిఁ బ్ర♦భాతమందుఁ । బడసి యనుమతి రథమెక్కి♦ పయనమయ్యె॥

అమ్మధూపఘ్నమునుజేర ♦ నచటనుండెఁ । దన్నుజ కుంభీనసకుఁబుట్టి ♦ తనరువాఁడు
అడవియందుండి కొన్నట్టి ♦ యరియువంగ । నొప్పుమృగములతోఁగూడి ♦ యున్నవాఁడు॥

కొవ్వుకంపును బొగవల్పుఁ♦ గొన్నదేహంబు । నిప్పుగామంటలనుబోలి♦ దీపించుజుట్టుఁ
గల్గిపలలాశనులుచుట్టు ♦ బలిసియుండ । నడచువాఁడు చితామంట ♦ పగిదినుండె॥

శూలమెయిలేని యాతనిఁ ♦ గాంచిలక్ష్మ । ణానుజుండు లవణుమీఁద ♦ నలుకతోడ
నెదిరించె యుద్ధమునకు ♦ నెడరులేని । వీరుఁడౌ జయమునుగాంచు ♦ వీరుఁడనుచు॥

నేఁడు నాయొద్దనుండెడు ♦ కూడునాకుఁ । బొట్టనిండఁగఁజాలకపోవుచుండ
భయముఁపడినయట్లు నాభాగ్య ♦ వశమువలన । బాగుగానిన్ను బ్రహ్మయే ♦ పంపెనిటకు॥

అనుచు జడిపించి శత్రుఘ్ను♦నసురయప్పుడు । కొట్టఁగాఁగోరి పొడుగైన♦ చెట్టునొకటి
యూఁచఁబెరికెను వేళ్లతోఁ ♦ గూడరాఁగఁ । దుంగఁబెకలించునట్లు ల♦త్తుంగశ్రీ॥ ౧౯

దాని నడుమనె యానుమి ♦ త్రానుజుండు । తునుకలుగ మ్రానుముక్కలు ♦ గాఁగఁగొట్టి
దమ్ముజూఁ డడరుచు వైచిన ♦ తరువుగాక । దాని పుష్పరజమే దాఁకె ♦ దనుజుమేను॥

పృథుమగు వృక్షము నశియింప ♦ రాక్షసుండు । యముని హస్తమునుండి వే ♦ ఱైనయట్టి
పిడికిలిని బోలుచుండెడు ♦ పెద్దశిలను । బట్టి చేతను శత్రుఘ్ను ♦ పయికివిసరె॥ ౨౧

తటిని సౌమిత్రి వాసవా ♦ స్త్రముచేకొని । దానిఁగొట్టె శిల ♦ యది పొడి పొడియై
నిసుక కంటెను సూక్ష్మమై ♦ యెసఁగుచుండు । చిన్న పరమాణువుల గతిఁ ♦ జెందునట్లు॥

తముపాద్రవ దుద్యమ్య । దక్షిణం దోర్నిశాచరః
ఏకతాల ఇవోత్పాత । పవనప్రేరితో గిరిః॥ ౨౩

కార్ష్ణేనపత్రిణా శత్రుః । సభిన్నహృదయః పతన్
ఆనినాయభువః కంపం । జహారాశ్రమవాసినాం॥ ౨౪

వయసాం పంక్తయః పేతు । ర్హతస్యోపరి విద్విషః
తత్ప్రతిద్వంద్వినో మూర్ధ్ని । దివ్యాః కుసుమవృష్టయః॥ ౨౫

సహత్వా లవణంవీర । స్తదా మేనే మహౌజసః
భ్రాతుః సోదర్యమాత్మాన । మింద్రజిద్వధశోభినః॥ ౨౬

తస్యసంస్తూయమానస్య । చరితార్థై స్తపస్విభిః
శుశుభే విక్రమోదగ్రం వ్రీడయావనతం శిరః॥ ౨౭

ఉపకూలం సకాళింద్యాః । పురీం పౌరుషభూషణః
నిర్మమే నిర్మమోర్థేషు । మథురాంమధురాకృతిః॥ ౨౮

యాసౌరాజ్య ప్రకాశాభి । ర్బభౌపౌరవిభూతిభిః
స్వర్గాభిష్యందవమనం । కృత్వేవోపనివేశితా॥ ౨౯

తత్రసౌధగతః పశ్యన్ । యమునాంచక్రవాకినీం
హేమభక్తిమతీం భూమేః । ప్రవేణీమివపి ప్రియే॥ ౩౦

సఖా దశరథస్యాపి । జనకస్యచ మంత్రకృత్
సంచస్కారోభయప్రీత్యా । మైథిలేయౌ యథావిధి॥ ౩౧

సతౌ కుశలవోన్మృష్ట । గర్భక్లేదౌ తదాఖ్యయా
కవిః కుశలవావేవ । చకారకిలనామతః॥ ౩౨

సాంగంచవేద మధ్యాప్య । కించిదుత్క్రాంతశైశవౌ
స్వకృతింగాపయామాస । కవిప్రథమపద్ధతిం॥ ౩౩

రామస్య మధురం వృత్తం । గాయంతౌ మాతురగ్రతః
తద్వియోగవ్యథాం కించి । చ్ఛిథిలీచక్రతుః సుతౌ॥ ౩౪

ఇతరేపి రఘోర్వంశ్యా । స్త్రయస్త్రేతాగ్ని తేజసః
తద్యోగాత్పతివత్నీషు । పత్నీష్వాసన్ ద్విసూనవః॥ ౩౫

తాళవృక్షమ్ము దొక్కటే ♦ తనరుచుండు । శిఖరియుత్పాతవాతమ్ము ♦ చేతఁగదలి
పఱచు కైవడి శత్రుఘ్ను ♦ పైకిఁబఱచె । వడిగ దనుజుఁడు దక్షిణ ♦ పాణినెత్తి ॥ ౨౩

వైష్ణవాస్త్రంబుచేతను ♦ వక్షమగలి । వైరియైనట్టి లవణుఁడు ♦ పడియెఁబడిన
వసుధకంపించె నాశ్రమ ♦ వాసతతికి । నంతతోఁ గంపమంతయు ♦ నంతరించె॥ ౨౪

అట్లు హతుఁడైన యట్టియా ♦ యసురమీఁదఁ । బక్షిగణములు పైఁబయి ♦ వచ్చినెఱసె
నద్దనుజవైరి శిరముపై ♦ నమరతతుల । విరుల వానలు పైఁబయి ♦ విరివిఁగురిసె॥ ౨౫

త్రుంచి లవణుని నిట్లు శ ♦ త్రుఘ్నుఁ డెంచె । నింద్రజిద్వధశోభచే ♦ నెసఁగుచుండు
భ్రాతయగు లక్ష్మణునకుఁ బ్ర ♦ భావనిధికిఁ । దాను సోదరుఁడౌట త♦థ్యంబటంచు॥ ౨౬

ఎంతయుఁ గృతార్థులైనట్టి ♦ ఋషులచేత । వినుతిగాంచుచు నుండెడు♦విమలయశుఁడు
విక్రమముచేత నెత్తియు ♦ వ్రీడచేత । వంచిన శిరంబుచేఁ జాల ♦ వఱలుచుండె॥ ౨౭

విషయముల నిస్పృహుండును ♦ వీరమణియు । సుందరుండైన లక్ష్మణ ♦ సోదరుండు
శౌరి యమునాతరంగిణీ ♦ తీరమందుఁ । బ్రీతినిర్మించె మథురాపు ♦ రీమతల్లి॥ ౨౮

అతనిసుఖరాజ్య మహిమచే ♦ నచటి ప్రజలు । గన్నవైభవములఁ బురి ♦ గ్రాలుచుండె
స్వర్గమునఁ జోటు లేమి దే♦వతలువచ్చి । వలసగొనినట్టి సుందర ♦ నిలయమనఁగ॥ ౨౯

అచట సౌమిత్రి సౌధాగ్ర ♦ మందునుండి । కనక భూషలనొప్పు భూ ♦ వనితజడయొ
యనఁగఁ గోకాళిఁ దనరెడు♦యమునఁ గాంచి । యెంతయును సంతసిల్లెను♦స్వాంతమందు॥

జనక దశరథ నృపులకు ♦ సఖుఁడు మఱియు । మంత్రవేత్తయునై యొప్పు♦ మౌనిరత్న
మిరువురకు సీతసుతులకు ♦ నెలమితోడ । జాతకర్మాదు లొనరించె ♦ శాస్త్రవిధిని॥ ౩౧

కుశలవమ్ముల చేతను ♦ గుశలముగను । గర్భమందలి క్లేదంబు ♦ గడపఁబడుట
నాదికవియైన వాల్మీకి ♦ హర్షమునను । గుశలవాఖ్యల నొసఁగె నా♦ శిశువులకును॥ ౩౨

శైశవము కొంతకడచిన ♦ సాంగముగను । వేదమును నేర్పి కవితకు ♦ నాదియగుచు
వఱలు స్వకృతిని వారిచేఁ ♦ బాడఁజేసె । లోకపూజితుఁడైనవా ♦ ల్మీకిమౌని॥ ౩౩

రమ్యమైనట్టి శ్రీరఘు ♦ రామచరిత । మాతముందటఁ బాడుచుఁ ♦ బ్రీతితోడఁ
దనయులైనట్టి కుశలవుల్ ♦ తద్వియోగ । చింతఁబాపుచునుండిరి ♦ కొంతవఱకు॥ ౩౪

ధరణిఁ ద్రేతాగ్ని తేజులై ♦ తనరువారు । తక్కుమువ్వురు రఘుకులుల్ ♦ తమ్ముఁగూడి
ధన్యులైనట్టి సతులలోఁ ♦ దలకు నిర్వు । రేసి పుత్త్రులఁ బడసిరి ♦ వాసిమీఱ॥ ౩౫

శత్రుఘాతిని శత్రుఘ్నః । సుబాహౌ చ బహుశ్రుతే
మథురావిదిశే సూన్వో । ర్నిదధే పూర్వజోత్సుకః॥ ౩౬

భూయస్తపోవ్యయో మా భూ । ద్వాల్మీకేరితి సోఽత్యగాత్
మైథిలీతనయోద్గీత । నిఃస్పందమృగమాశ్రమం॥ ౩౭

వశీ వివేశ చాయోధ్యాం । రథ్యాసంస్కారశోభినీం
లవణస్య వధాత్పౌరై । రీక్షితోఽత్యంతగౌరవం॥ ౩౮

స దదర్శ సభామధ్యే । సభాసద్భిరుపస్థితం
రామం సీతాపరిత్యాగా । దసామాన్యపతిం భువః॥ ౩౯

తమభ్యనందత్ప్రణతం । లవణాంతకమగ్రజః
కాలనేమివధాత్ప్రీత । స్తురాషాడివ శార్ఙ్గిణం॥ ౪౦

స పృష్టః సర్వతో వార్త । మాఖ్యద్రాజ్ఞే న సంతతిం
ప్రత్యర్పయిష్యతః కాలే । కవేరాద్యస్య శాసనాత్॥ ౪౧

అథ జానపదో విప్రః । శిశుమప్రాప్తయౌవనం
అవతార్యాంకశయ్యాస్థం । ద్వారి చక్రంద భూపతేః॥ ౪౨

శోచనీయాసి వసుధే । యా త్వం దశరథాచ్చ్యుతా
రామహస్తమనుప్రాప్య । కష్టాత్కష్టతరం గతా॥ ౪౩

శ్రుత్వా తస్య శుచో హేతుం । గోప్తా జిహ్రాయ రాఘవః
న హ్యకాలభవో మృత్యు । రిక్ష్వాకుపదమస్పృశత్॥ ౪౪

స ముహూర్తం సహస్వేతి । ద్విజమాశ్వాస్య దుఃఖితం
యానం సస్మార కౌబేరం । వైవస్వతజిగీషయా॥ ౪౫

ఆత్తశస్త్రస్తదధ్యాస్య । ప్రస్థితః స రఘూద్వహః
ఉచ్చచార పురస్తస్య । గూఢరూపా సరస్వతీ॥ ౪౬

రాజన్ప్రజాసు తే కశ్చి । దపచారః ప్రవర్తతే
తమన్విష్య ప్రశమయే । ర్భవితాసి తతః కృతీ॥ ౪౭

ఇత్యాప్తవచనాద్రామో । వినేష్యన్వర్ణవిక్రియాం
దిశః పపాత పత్రేణ । వేగనిష్కంపకేతునా॥ ౪౮

అన్నఁ గనువేడ్క శత్రుఘ్నుఁ ♦ డాత్మజులను । బండితులు నౌచుఁ దనరెడు ♦ వారియంద
శత్రుఘాతిని మథుర రా♦జ్యమున నునిచి । విదిశకు సుబాహువును నిల్పె ♦ విభునిఁ గాఁగ॥

సీతపుత్త్రులు పాడెడు ♦ గీతములను । గదలకుండెడు వినుచు మృ♦గంబులుండు
నట్టి వాల్మీకి యాశ్రమం ♦ బంటిచనియె । మునితపం బింక వెచ్చింపఁ ♦ జనదటంచు॥

వివిధసంస్కారశోభిత ♦ వీథులమరు । నయ్యయోధ్య జితేంద్రియుం ♦ డైనయతఁడు
లవణుఁ జంపిన తన్నుఁ గౌ♦రవముతోడఁ । బౌరులీక్షింపఁ జొచ్చె వై♦భవము మీఱ॥

సీత నెడబాసియుండుట ♦ చేత భువికిఁ । దాను కేవలభర్తయై ♦ తనరువానిఁ
గొల్చుచుండ సభాసదుల్ ♦ గొలువు నడుమఁ । జెలఁగుచుండెడు రాము నీ♦క్షించె నంత॥

దనుజు లవణునిఁ జంపిన ♦ యనుజుఁ డెరఁగ । నతనిఁ గొనియాడె రాఘవుం♦డగ్రజుండు
కాలనేమి వధకు దాను ♦ గన్నప్రీతి । విష్ణువును వజ్రి గొనియాడు ♦ విధము దోఁప॥ ౪౦

క్షితిపుఁ డడిగిన సర్వంబు ♦ సేమమంచు । వినిచి యాతనితనయుల ♦ విషయమేమి
చెప్పకుండెను దగువారి ♦ నొప్పఁజెప్ప । నాదికవి పల్కియుంట రా♦మానుజుండు॥

అంత గ్రామనివాసి బ్రా♦హ్మణుఁ డొకండు । బాల్యమందే గతించిన ♦ బాలుఁ దెచ్చి
రేని ద్వారమ్మున డించి ♦ దీనుఁడగుచు । నంకమందుంచికొని యిట్టు ♦ లడలఁ జొచ్చె॥

వసుమతీ నీకు నెంతటి ♦ వంతగలిగె । దశరథనృపేంద్రు విమలహ♦స్తముల వీడి
రాముకరములఁ బడినీవు ♦ సేమముడిగి । చెప్పరానట్టి కష్టాలఁ ♦ జిక్కితకట॥ ౪౩

విమలు లిక్ష్వాకులేలు ♦ విపులభూమి । పడయరెన్నఁడు నపమృత్యు ♦ భయము గానఁ
జింతకారణమాలించి ♦ సిగ్గుపడియె । రక్షకుండైనయట్టి యా♦రాఘవుండు॥ ౪౪

ఒక్క క్షణమోర్చుకొమ్మని ♦ వెక్కియేడ్చు । విప్రునోదార్చి యమునిపై ♦ వెడలనెంచి
తలఁచె మదిలోన రాముఁ డు♦దారచరితుఁ । డక్కుబేరుని పుష్పక ♦ యానమపుడు॥ ౪౫

పూనిశస్త్రాస్త్రములనెక్కి ♦ పుష్పకంబు । రఘుకులోద్వహుఁడైనట్టి ♦ రామనృపతి
వెడలిపోవంగ నెదుటను ♦ వింతగదురఁ । బల్కె బిగ్గఱ నశరీర ♦ వాణి యిట్లు॥ ౪౬

రాజచంద్రమ వినుము నీ♦ప్రజలయందుఁ । గలిగె నపచారమంతటఁ ♦ గలయ వెదకి
దానిఁగని పెట్టి పోఁగొట్టి ♦ తేని నీవు । కార్యసాఫల్యమును బొంది ♦ క్రాలఁగలవు॥ ౪౭

అట్లు వినఁబడ్డ యాప్తవా♦క్యమును నమ్మి । జానకీపతి వర్ణాప♦చారమరయ
దిక్కులెల్ల విమానంబు ♦ నెక్కి తిరిగె । జవముచేత ధ్వజమ్ము ని♦శ్చలతఁ దాల్ప॥ ౪౮

అథ ధూమాభితామ్రాక్షం । వృక్షశాఖావలంబినం
దదర్శకంచిదైక్ష్వాక । స్తపస్యంతమధోముఖం॥ ౪౯

పృష్టశ్చాన్వయోరాజ్ఞా । సకిలాచష్టధూమపః
ఆత్మానం శంబుకం నామ । శూద్రంసురపదార్థినం॥ ౫౦

తపస్యనధికారిత్వాత్ । ప్రజానాం తమఘావహం
శీర్షచ్ఛేద్యం పరిచ్ఛిద్య । నియంతా శస్త్రమాదదే॥ ౫౧

సతద్వక్త్రం హిమక్లిష్ట । కింజల్కమివపంకజం
జ్యోతిష్కణాహతశ్మశ్రు । కంఠనాళాదపాతయత్॥ ౫౨

కృతదండః స్వయంరాజ్ఞా । లేభేశూద్రః సతాంగతిం
తపసాదుశ్చరేణాపి । నస్వమార్గవిలంఘినా॥ ౫౩

రఘునాథోప్యగస్త్యేన । మార్గసందర్శితాత్మనా
మహౌజసాసంయుయుజే । శరత్కాల ఇవేందునా॥ ౫౪

కుంభయోనిరలంకారం । తస్మై దివ్యపరిగ్రహం
దదౌదత్తంసముద్రేణ । పీతేనేవాత్మనిష్క్రయం॥ ౫౫

తందధన్మైథిలీకంఠ । నిర్వ్యాపారేణబాహునా
పశ్చాన్నివవృతేరామః । ప్రాక్పరాసుర్ద్విజాత్మజః॥ ౫౬

తస్యపూర్వోదితాంనిందాం । ద్విజఃపుత్రసమాగతః
స్తుత్యానివర్తయామాస । త్రాతుర్వైవస్వతాదపి॥ ౫౭

తమధ్వరాయముక్తాశ్వం । రక్షఃకపినరేశ్వరాః
మేఘాఃసస్యమివాంభోభి । రభ్యవర్షన్నుపాయనైః॥ ౫౮

దిగ్భ్యోనిమంత్రితాశ్చైన । మభిజగ్ముర్మహర్షయః
నభౌమాన్యేవధిష్ణ్యాని । హిత్వాజ్యోతిర్మయాన్యపి॥ ౫౯

ఉపశల్యనివిష్టైస్తై । శ్చతుర్ద్వారముఖీబభౌ
అయోధ్యా సృష్టలోకేవ । సద్యఃపైతామహీతనుః॥ ౬౦

శ్లాఘ్యస్త్యాగోపివైదేహ్యాః । పత్యుఃప్రాగ్వంశవాసినః
అనన్యజానేస్సైవాసీ । ద్యస్మాజ్జాయా హిరణ్మయీ॥ ౬౧

పొగకుఁగందోయిమొత్తనై ♦ పొదలుచుండఁ । దపసితలక్రిందుగా నొక♦తరువుశాఖ
వ్రేలుచుండుటవీక్షించె ♦ వీరవరుఁడు । పావనేక్ష్వాకుకుల నభో ♦ భాస్కరుండు॥

నామకులములనడిగిన ♦ రామునకును । బొగనుబీల్చెడుయోగి యి♦ప్పగిదిఁదెలిపె
శూద్రుఁడను శంబుకాఖ్యుఁడ ♦ సురపదమ్ముఁ । బ్రీతితోఁగోరి తపమాచ♦రించువాఁడ॥

తపమున కనర్హుఁడును మఱి ♦ ధరణిప్రజకు । దుఃఖకారణుఁడౌట శూ♦ద్రుండు వీఁడు
దలనఱకవేయఁబడుటకుఁ ♦ దగునటంచు । రాజు రాముఁడుచేత శ♦స్త్రంబుదాల్చె॥

మిడుఁగురులచేత మ్రిందిన ♦ మీసలుంట । మంచుచేఁ గేసరాలు న♦శించినట్టి
పంకజముబోలుచుండెడు ♦ వానితలను । ద్రెంచెఁ దత్కంఠనాళంబు♦నుండిపడఁగ॥ ౫౨

స్వయముగా రాజుశిక్షింప ♦ శంబుకుండు । శూద్రకులజుఁడు దాఁ బరి♦శుద్ధుఁడగుచుఁ
దనకు మాలినదుష్కర ♦ తపముచేతఁ । గాంచఁగా నట్టిసద్గతిఁ ♦ గాంచెనంత॥ ౫౩

కడుమెఱయు చంద్రునా శర♦త్కాలమట్టు । లమితతేజంబుతో నొప్పు ♦ నయ్యగస్త్య
దారిలోపలఁ గాంచె సు♦దారకీర్తి । రఘుకులోద్ధారుఁడైన శ్రీ♦రామమూర్తి॥ ౫౪

తాను బీల్చిన సంద్రంబు ♦ తనకునిడిన । దేవతలుదాల్పఁ దగినట్టి ♦ దీప్తిగన్న
భూషణంబును శ్రీరామ ♦ భూమిపతికిఁ । గుంభసంభవుఁడొసఁగెను ♦ గూర్మితోడ॥

అటుల నదిదాల్పజానకి ♦ సరసలేమి । భుజమునకు మండనంబుగఁ ♦ బూనిదాని
మరలె రాముఁడు ధారుణీ ♦ సురతనూజు । ప్రాణమంతకుఁ బూర్వమే ♦ వచ్చియుండ॥

తన సుతుఁడు ప్రాణయుతుఁడైనఁ♦ దద్ద్విజుండు । జమునినుండియుఁ గావంగ♦శక్తుఁడైన
నృపమణికి మున్నుదా నిడ్డ♦నిందలెల్లఁ । దొలఁచివైచెను దాను బ్ర♦స్తుతులనంత॥ ౫౭

యజ్ఞమున కశ్వమును వీడి♦నట్టి రాము । పైని గాన్కలఁ గురిసిరి ♦ మానవేంద్ర
దానవేంద్ర కపీంద్రులు ♦ దత్క్షణంబ । శరదములు పైరుపైనీరు ♦ గురియునట్లు॥ ౫౮

పిలువనంపిన వెంటనే ♦ వడలిమౌను । లెల్లదిక్కులనుండియు ♦ నుల్లమలర
నాశ్రమమ్ములెగాక ది♦వ్యాశ్రమముల । వదలివచ్చిరి రాముని ♦ సదనమునకు॥ ౫౯

అవలఁ జుట్టువిడిసి మ♦హర్షులుండ । ద్వారములునాల్గుగల యయో♦ధ్యాపురంబు
పుట్టఁజేసిన ప్రాణులు ♦ చుట్టునుండ । నలరు బ్రహ్మస్వరూపమో ♦ యనఁగనొప్పె॥

మరలఁ బెండ్లాడనట్టియా ♦ ధరణిపతికి । సవనశాలను వసియించు ♦ సమయమందు
జనకసుతపైడిప్రతిమయై ♦ సతిగనుంట । నామెవీడియు నతఁడు శ్లా♦ఘార్హుఁడయ్యె॥

విధేరధికసంభారః । స్తతః ప్రవవృతే మఖః
ఆసన్యత్ర క్రియావిఘ్నా । రాక్షసా ఏవరక్షిణః॥ ౬౨

అథప్రాచేతసోపజ్ఞం । రామాయణ మితస్తతః
మైథిలేయౌ కుశలవౌ । జగతుర్గురు చోదితౌ॥ ౬౩

వృత్తం రామస్య వాల్మీకేః । కృతిస్తౌ కిన్నరస్వనౌ
కింతద్యేన మనోహర్తు । మలంస్యాతాం నశృణ్వతాం॥ ౬౪

రూపేగీతేచమాధుర్యం । తయోస్తద్జ్ఞైర్నివేదితం
దదర్శసానుజో రామః । శుశ్రావచ కుతూహలీ॥ ౬౫

తద్గీత శ్రవణైకాగ్రా । సంసదశ్రుముఖీబభౌ
హిమనిష్యందినీప్రాత । ర్నిర్వాతేవ వనస్థలీ॥ ౬౬

వయోవేష విసంవాది । రామస్యచ తయోస్తదా
జనతా ప్రేక్ష్యసాదృశ్యం । నాక్షికంపం వ్యతిష్ఠత॥ ౬౭

ఉభయోర్నతథాలోకః । ప్రావీణ్యేన విసిష్మియే
నృపతేః ప్రీతిదానేషు । వీతస్పృహతయా యథా॥ ౬౮

గేయేకేనవినీతౌవాం । కస్యచేయం కృతిః కవేః
ఇతిరాజ్ఞా స్వయంపృష్టౌ । తౌ వాల్మీకి మశంసతాం॥ ౬౯

అథసావరజో రామః । ప్రాచేతసముపేయివాన్
ఊరీకృత్యాత్మనో దేహం । రాజ్యమస్మైన్యవేదయత్॥ ౭౦

సతావాఖ్యాయ రామాయ । మైథిలేయౌ తదాత్మజౌ
కవిః కారుణికో వవ్రే । సీతాయాః సంపరిగ్రహం॥ ౭౧

తాతశుద్ధా సమక్షం నః । స్నుషాతే జాతవేదసి
దౌరాత్మ్యా ద్రక్షసస్తాంతు । నాత్రత్యాః శ్రద్దధుః ప్రజాః॥ ౭౨

తాః స్వచారిత్రముద్దిశ్య । ప్రత్యాయయతు మైథిలీ
తతః పుత్రవతీ మేనాం ప్రతిపత్స్యే త్వదాజ్ఞయా॥ ౭౩

ఇతి ప్రతిశ్రుతే రాజ్ఞా । జానకీమాశ్రమాన్మునిః
శిష్యైరానాయయామాస । స్వసిద్ధిం నియమైరివ॥ ౭౪

విధికిమించిన సంభార ♦ వితతియజ్ఞంట । సవనమెంతయు శివితో ♦ జరగఁదొడఁగె
విఘ్నకారకమని యని♦పించుకొన్న । రాక్షసాళియె యదానికి ♦ రక్షయయ్యె॥ ౬౨

మొదట వాల్మీకిమౌనిచే ♦ భూమియందు । నచటనచ్చటఁ బ్రచలిత ♦ మైనయట్టి
రామచరితను మైథిలీ♦రామసుతులు । కుశలవులు పాడిరచ్చోట ♦ గురునియాజ్ఞ॥ ౬౩

చరితయన్ననో శ్రీరామ♦చంద్రచరిత । కవితయన్ననో వాల్మీకి♦కవిసుకవిత
గాయకరవంబో కిన్నర ♦ కలరవంబు । ఇంక వినఁగ మనోహారం♦బేలకాదు॥ ౬౪

తద్జ్ఞులౌవారు దెల్పఁగ ♦ దమనివారి । రూపగానములందలి ♦ రూఢమైన
యమల మాధుర్యమునుగాంచి ♦ యాలకించెఁ । దమ్ములనుగూడి శ్రీరామ♦ధరణిధవుఁడు॥

గానమాలించి యేకాగ్ర♦మానసముల । నశ్రుముఖముల నొప్పారు ♦ నట్టికొలువు
గాలిఁగదలక మంచును ♦ గార్చుచుండు । భానురంబైన ప్రాభాత♦వనముఁబోలె॥ ౬౬

వయసువేషంబులనుదప్ప ♦ వారలిర్వు । రన్నిటను రామచంద్రుని ♦ యట్టులున్న
గుంపుగుంపులుగా జనుల్ ♦ కూడికూడి । వచ్చిచూచిరి ఱెప్పల ♦ వాల్పకుండ॥ ౬౭

జనులు రాముఁడొసంగెడు ♦ సకలవస్తు । జాలమునఁ గొంచెమేనియు ♦ సక్తిలేని
వారినిస్పృహతకువింత ♦ పడినయట్లు । వింతపడలేదు వారిప్రా♦వీణ్యమునకు॥ ౬౮

మీకు గానంబునేర్పిన ♦ మేటియెవ్వఁ । డీకృతిరచించినట్టి క♦వీంద్రుఁడెవ్వఁ
డనుచు రాజుస్వయమ్ముగా ♦ నడుగవారు । మాన్యుఁడైనట్టి వాల్మీకి♦మౌనియనిరి॥ ౬౯

తమ్ములందఱితోఁగూడి ♦ ధరణిధవుఁడు । చేరివాల్మీకి భక్తితో ♦ శిరమువంచి
యొక్కతనదేహమునుదప్పఁ ♦ దక్కినట్టి । రాజ్యమంతయు నతనికర్పణము సేసె॥ ౭౦

మైథిలీపుత్రులగు వీరు ♦ మానవేంద్ర । తనయులేనీకటంచు రా♦మునికిఁదెలిపి
కరుణనిండినమదివాఁడు ♦ కవివరుండు । సీతఁగైకొనవేయని ♦ చేరివేఁడె॥ ౭౧

అయ్యమీకోడలానాఁడె ♦ యగ్నినిల్చి । శుద్ధయనినాదుసన్నిధిఁ ♦ జాటెఁగాని
రాక్షసుఁడుదుష్టుఁడౌట నీ♦రాజధాని । ప్రజలునమ్మరుపావను ♦ రాలటంచు॥ ౭౨

తానుదనచరితనుగూర్చి ♦ ధరణిపుత్రిక । నమ్మఁగొల్పినమీయాజ్ఞ ♦ సవిమ్మమీఁద
సుతులతోఁగూడ జానకీ♦సతినిమరల । స్వీకరింతునవినుము లో♦కైకవినుత॥ ౭౩

నమ్మఁజెప్పఁగ ఱేఁడిట్లు ♦ లమ్మహర్షి । శిష్యులనుబంపిరప్పించె ♦ సీతఁగరితఁ
దనతపోవనమందుండి ♦ తత్క్షణంబ । సిద్ధిఁదపమునరప్పించు ♦ చెన్నుదోఁప॥ ౭౪

అన్యేద్యు రథకాకుత్స్థః । సన్నిపాత్యపురౌకసః
కవిమాహ్వాయయామాస । ప్రస్తుతప్రతిపత్తయే॥ ౭౫

స్వరసంస్కారవత్యాసౌ । పుత్రాభ్యామథసీతయా
ఋచేవోదర్చిషం సూర్యం । రామం మునిరుపస్థితః॥ ౭౬

కాషాయపరివీతేన । స్వపదార్పితచక్షుషా
అన్వమీయతశుద్ధేతి । శాంతేనవపుషైవసా॥ ౭౭

జనాస్తదాలోకపథాత్ । ప్రతిసంహృత చక్షుషః
తస్థుస్తేఽవాఙ్ముఖాః సర్వే । ఫలితా ఇవశాలయః॥ ౭౮

తాందృష్టి విషయేభర్తు । ర్మునిరాస్థిత విష్టరః
కురునిస్సంశయం వత్సే । స్వవృత్తే లోకమిత్యశాత్॥ ౭౯

అథ వాల్మీకి శిష్యేణ । పుణ్యమావర్జితం పయః
ఆచమ్యోదీరయామాస । సీతా సత్యాం సరస్వతీం॥ ౮౦

వాఙ్మనః కర్మభిః పత్యౌ । వ్యభిచారో యథానమే
తథావిశ్వంభరేదేవి । మామంతర్ధాతు మర్హసి॥ ౮౧

ఏవముక్తే తయాసాధ్వ్యా । రంధ్రాత్సద్యో భవాద్భువః
శాతహ్రద మివజ్యోతిః । ప్రభామండల ముద్యయౌ॥ ౮౨

తత్రనాగఫణోత్క్షిప్త । సింహాసన నిషేదుషీ
సముద్రరశనా సాక్షాత్ । ప్రాదురాసీ ద్వసుంధరా॥ ౮౩

సాసీతామంకమారోప్య । భర్తృప్రణిహితేక్షణాం
మామేతివ్యాహరత్యేవ । తస్మిన్ పాతాళ మభ్యగాత్॥ ౮౪

ధరాయాం తస్య సంరంభం । సీతాప్రత్యర్పణైషిణః
గురుర్విధిబలాపేక్షీ । శమయామాస ధన్వినః॥ ౮౫

ఋషీన్విసృజ్యయజ్ఞాంతే । సుహృదశ్చ పురస్కృతాన్
రామః సీతాగతం స్నేహం । నిదధేతదపత్యయోః॥ ౮౬

యుధాజితశ్చ సందేశాత్ । సదేశం సింధునామకం
దదౌదత్తప్రభావాయ । భరతాయధృతప్రజః॥ ౮౭

పౌరపాళినిఁగాకుత్స్థ వంశతిలకుఁ । డంతమఖవాఁడుఁగూరిచి యమ్మహర్షిఁ
బిలువనంపెనుబ్రస్తుత విషయమెల్లఁ । దెల్లమొనరింపనెంచితా నల్లమందు॥ ౭౫

విమలశబ్దస్వరముల సావిత్రితోడ । సూర్యుఁజేరెడునట్టులు సుతులతోడ
సీతఁదోకొని వాల్మీకి చేరవచ్చె । రాముఁ బ్రకటతేజో విరాజమాను॥ ౭౬

శాంతమొప్పెడుతనువుతోఁ జరణములను । బెట్టియున్నట్టిదృష్టితోఁ గట్టుకొన్న
కావివస్త్రంబుతో నామె కాంచువారి । తలఁపునను శుద్ధయనుమాట గొలుపుచుండె॥ ౭౭

పౌరులామెనుజూచెడు పదమునుండి । దృష్టులనుదత్క్షణంబునఁ ద్రిప్పివైచి
వాల్చిమోములఁగదలక నిల్చిరపుడు । ఫలముచేవంగివరినిల్వఁ బడినయట్లు॥ ౭౮

కొల్వులో కలఁబీఠానఁ గూరుచుండి । మౌనివాల్మీకియిట్లనె మగువఁజూచి
యమ్మనీయందుఁగలసంశ యమ్మునెల్లఁ । బాపుమీ లోకులకునీదు భర్తయెదుట॥ ౭౯

అనినవాల్మీకిశిష్యుల యందొకండు । చేతఁబోసిన యట్టియా పూతజలము
చేత నాచమనముఁజేసి సీతసాధ్వి । పలికెనిట్టులుసత్యంబు దొలఁకుచుండ॥ ౮౦

వాఙ్మనఃకర్మములచేతఁ బతికినేను । దప్పకుండుట సత్యమై తనరునేని
విశ్వమంతయుఁదాలిచి వెలుఁగుదేవి । ధాత్రినీగర్భముననన్ను దాచికొనుమ॥ ౮౧

పరమపావనసతియిట్లు పల్కఁగానె । పగిలెభువి ; దానిలోనుండి బయలువెడలె
విద్యుదగ్నినిబోలుచు వెలుఁగుచుండు । కాంతిమండలమొక్కటి వింతగదుర॥ ౮౨

దానిలోశేషఫణులపైఁ దనరుచుండు । చారుసింహాసనంబునఁ గూరుచుండి
రమ్యరత్నాకరమె తన రశనయగుచుఁ । దేజరిల్లువసుంధరా దేవిదోఁచె॥ ౮౩

భర్తపైఁదనచూపులఁ బఱపుచుండు । సీతనాదేవి తనతోడఁ జేరఁదీసి
వలదుకొంపోకుమనిపతి పలుకులోన । మరలెఁబాతాళలోకపుఁ దెరువుఁబట్టి॥ ౮౪

సీతమరలింపధనువును జేతఁబూని । భూమిపయినదరఁగనుండు రామచంద్రు
కోపమునుశాంతిపఱచెను గురువుబ్రహ్మ । ప్రబలమైనట్టియవ్విధి బలమెఱింగి॥ ౮౫

యజ్ఞమంతయుముగిసిన నంతమందు । సఖులఋషివర్యులను బోఁడు సత్కరించి
నెలవులకునేగవారికి సెలవొసంగి । సతిపయినిప్రేమఁబెట్టెఁ దత్సుతులమీఁద॥ ౮౬

సిరులఁదామున్నెయొసఁగిన భరతునకును । సింధురాజ్యంబు నాయుధాజిత్తుకోర్కె
నెఱయనుజ్ఞవతోసిచ్చె నేలుటకును । ప్రజలఁబాలింపనేర్చిన ప్రభువరుండు॥ ౮౭

భరతస్తత్ర గంధర్వాన్ । యుధి నిర్జిత్య కేవలం
ఆతోద్యం గ్రాహయామాస । సమత్యాజయదాయుధం॥ ౮౮

స తక్షపుష్కలౌ పుత్రౌ । రాజధాన్యోస్తదాఖ్యయోః
అభిషిచ్యాభిషేకార్హౌ । రామాంతిక మగాత్పునః॥ ౮౯

అంగదం చంద్రకేతుంచ । లక్ష్మణోప్యాత్మ సంభవౌ
శాసనా ద్రఘునాథస్య । చక్రే కారాపథేశ్వరౌ॥ ౯౦

ఇత్యారోపిత పుత్రాస్తే । జననీనాం జనేశ్వరాః
భర్తృలోక ప్రపన్నానాం । నివాపాన్ విదధుః క్రమాత్॥ ౯౧

ఉపేత్య మునివేషోథ । కాలః ప్రోవాచ రాఘవం
రహః సంవాదినౌ పశ్యే । దావాంయస్తం త్యజేరితి॥ ౯౨

తథేతి ప్రతిపన్నాయ । వివృతాత్మా నృపాయసః
ఆచఖ్యౌ దివమధ్యాస్వ । శాసనాత్ పరమేష్ఠినః॥ ౯౩

విద్వానపి తయోర్ద్వాఃస్థః । సమయం లక్ష్మణోభినత్
భీతో దుర్వాససః శాపా । ద్రామ సందర్శనార్థినః॥ ౯౪

సగత్వా సరయూతీరం । దేహత్యాగేన యోగవిత్
చకారావితథాం భ్రాతుః । ప్రతిజ్ఞాం పూర్వజన్మనః॥ ౯౫

తస్మిన్నాత్మ చతుర్భాగే । ప్రాఙ్నాక మధితస్థుషి
రాఘవః శిథిలం తస్థౌ । భువిధర్మస్త్రిపాదివ॥ ౯౬

సనివేశ్య కుశావత్యాం । రిపునాగాంకుశం కుశం
శరావత్యాం సతాంసూక్తై । ర్జనితాశ్రులవం లవం॥ ౯౭

ఉదక్ప్రతస్థే స్థిరధీః । సానుజోగ్నిపురః సరః
అన్వితః పతివాత్సల్యా । ద్గృహవర్జమయోధ్యయా॥ ౯౮

జగృహుస్తస్య చిత్తజ్ఞాః । పదవీం హరిరాక్షసాః
కదంబ ముకుళస్థూలై । రభివృష్టాం ప్రజాశ్రుభిః॥ ౯౯

ఉపస్థిత విమానేన । తేనభక్తానుకంపినా
చక్రే త్రిదివనిఃశ్రేణిః । సరయూరనుయాయినాం॥ ౧౦౦

అచటిగంధర్వులజయించి ♦ యాజియందు । వివిధశస్త్రాస్త్రములనెల్ల ♦ విడిచివారు
పాటలనువీణెమాత్రమె ♦ పట్టఁజేసె । భరతుఁడత్యంతశౌర్య ప్రభావయుతుఁడు॥ ౮౮

తక్షపుష్కలులనియెడు ♦ తనకొమరులఁ । దత్తదభిధానముల రాజధానులందుఁ
బట్టభద్రులఁగాఁజేసి ♦ భరతుఁడంత । మరలనారామచంద్రుని ♦ సరసఁజేరె॥ ౮౯

అంగదుఁడుచంద్రకేతువు ♦ ననెడినుతులఁ । దండ్రిసౌమిత్రికారా పథంబునకును
నాథులుగఁజేసె రామభూనాథమౌళి । పనుపునసుజేసి యత్యంత ♦ వైభవమున॥ ౯౦

ఇట్లుసుతులనురాజ్యాల ♦ నేలనిల్పి । ప్రజలఁగావ సమర్థుండు ♦ రాఘవుండు
క్రమముగాభర్తృలోకంబుఁ ♦ గాంచినట్టి । తల్లులకును తర్పణక్రియల్ ♦ సనరఁజేసె॥ ౯౧

యముఁడుమునివేషమును దాల్చి ♦ యరుగుదెంచి । రాఘవునిఁజేరియిట్లనె ♦ రాజవర్య
మనలనేకాంతముననుండి ♦ మాటలాడు । వారిఁగనువానిఁద్యజియింప ♦ వలయు నీవు॥ ౯౨

అనిననౌఁగాకయనియొప్పె ♦ నతఁడు వినియె । నతఁడునిజరూపమును జూపి ♦ యవనిపాల
బ్రహ్మశాసించెఁగావున ♦ స్వర్గమునకు । నింకనీవేగుమని ప్రచురించుచుండె॥ ౯౩

ప్రభువుదర్శనమునకయి ♦ వచ్చియున్న । యట్టిదూర్వాసుశాప భయంబుచేత
ద్వారముననున్న సౌమిత్రి ♦ ప్రతినఁగనియు । భంగమొనరించె వారిసంవాదమునకు॥ ౯౪

యోగమెఱిఁగిన లక్ష్మణుండేగియపుడు । విమలసరయూతటంబున ♦ విడిచితనువు
నగ్రజానిరామచంద్రుని ♦ దైనప్రతిన । సత్యమైపొల్చునట్లుగా ♦ సలిపెనంత॥ ౯౫

తానుజనుటకుముందె స్వర్గధామమునకుఁ । దనచతుర్థాంశమరిగిన ♦ ధరణిమీఁది
మూఁడుపాదాలధర్మముక్ ♦ బోలియుండె । శిథిలుఁడైరామచంద్రుఁడు ♦ చిట్టచివర॥ ౯౬

అరిమదేభాంకుశంబయి ♦ యలరుకుశునిఁ । గుశవతిఁగొల్పెఁగుశావతిఁ ♦ గూర్మిమీఱ
లలితసూక్తులసుజనాశ్రు ♦ లవముగొల్పు । లవుశరావతినేల రాఘవుఁడునిలిపె॥ ౯౭

ప్రేమచేతనుగృహముల ♦ వీడికన్న । విడకసాకేతపురజనుల్ ♦ వెంబడింప
ననుజులనుగూడిముందగ్ని ♦ తనరవెడలె । స్థిరమతినివెల్లురాముఁడుత్తరపుదిశకు॥ ౯౮

కడుసగజ్జాబ్రిజగార్చెదు ♦ కడిమిమొగ్గ । లంతకన్నీటిబొట్లచే ♦ నవిరళముగఁ
దడిసియున్నట్టి రాముపథానఁజనిరి । వానరుల్ దైత్యులాతని ♦ భావమెఱిఁగి॥ ౯౯

అభ్రయానంబుసిద్ధమై ♦ యలరుచుండ । భక్తవత్సలుఁడౌటఁదక్ ♦ బట్టివచ్చు
ప్రజలుదివికెక్క సరయూస్రవంతినొక్క । నిచ్చెనఁగరామచంద్రుఁడు ♦ నిల్పెభువిని॥

యద్గోప్రతరకల్పోభూ । త్సంమర్దస్తత్రమజ్జతాం
అతస్తదాఖ్యయాతీర్థం । పావనం భువి పప్రథే॥ ౧౦౧

సవిభుర్విబుధాంశేషు । ప్రతిపన్నాత్మమూర్తిషు
త్రిదశీభూత పౌరాణాం । స్వర్గాంతర మకల్పయత్॥ ౧౦౨

నిర్వర్త్యైవం దశముఖశిరశ్ఛేద కార్యం సురాణాం
విష్వక్సేనః స్వతనుమవిశ త్సర్వ లోకప్రతిష్ఠాం
లంకానాథం పవనతనయం చోభయం స్థాపయిత్వా
కీర్తిస్తంభద్వయమివగిరౌ దక్షిణే చోత్తరేచ॥ ౧౦౩

గద్యం

ఇతి శ్రీరఘువంశే మహాకావ్యే కవి శ్రీకాళిదాసకృతౌ శ్రీరామ
స్వర్గారోహణో నామ పంచదశః సర్గః

ఆతరంగిణిఁ గ్రుంకెడు ♦ నట్టిప్రజల । యధికసమ్మర్దమునుజూడ ♦ నాలయూఁతఁ
బోలుటనుగోప్రతారాఖ్య ♦ పుణ్యతీర్థ । మైప్రసిద్ధినినదివొందె ♦ నవనియందు॥ ౧౦౧

సురలయంశముచేఁబుట్టి ♦ మరలనైజ । రూపమొందినసురత్వంబు ♦ దోఁపమెఱఁగు
వారలువసింపనూతన ♦ స్వర్గమొకటి । విభుఁడుగల్పించె నంతయు ♦ వింతగొల్ప॥ ౧౦౨

చ॥ హరియిటు లాదశాస్యవధ ♦ యన్ సురకార్యము దీర్చి దక్షిణో
త్తరగిరులన్ విభీషణుని ♦ ధైర్యనిధిన్ బవనాత్మజాతును
స్థిరమగువన్నెవాసులను ♦ దెల్పెడుకంబములట్లు నిల్పి యం
దఱికిశరణ్యమైతనరు ♦ నైజశరీరముఁ జొచ్చెనయ్యెడన్॥ ౧౦౩

గద్య.

ఇది శ్రీపరమేశ్వర కరుణాకలిత లలితకవితాకలిత శ్రీరామలక్ష్మాంబా
బుచ్చివేంకయామాత్యతనూజాత సకలసజ్జనవిధేయ ఆదిపూడి
సోమనాథనామధేయప్రణీతంబయిన యాంధ్రరఘువం
శంబునందు శ్రీరామస్వర్గారోహణంబను పంచద
శాశ్వాసము సంపూర్ణము.

శ్రీ

రఘువంశమ్

షోడశః సర్గః

—:o:—

అథేతరే సప్తరఘుప్రవీరా । జ్యేష్ఠం పురోజన్మతయా గుణైశ్చ
చక్రుః కుశం రత్నవిశేషభాజం । సౌభ్రాత్రమేషాం హి కులానుసారి॥ ౧

తే సేతువార్తా గజబంధముఖ్యై । రభ్యుచ్ఛ్రితాః కర్మభిరప్యవంధ్యైః
అన్యోన్యదేశ ప్రవిభాగ సీమాం । వేలాం సముద్రా ఇవనవ్యతీయుః॥ ౨

చతుర్భుజాంశప్రభవః స తేషాం । దానప్రవృత్తే రనుపారతానాం
సురద్విపానా మివసామయోని । ర్భిన్నోఽష్టధా విప్రససారవంశః॥ ౩

అథార్ధరాత్రే స్తిమితప్రదీపే । శయ్యాగృహే సుప్తజనే ప్రబుద్ధః
కుశః ప్రవాసస్థ కళత్రవేషా । మదృష్టపూర్వాం వనితామపశ్యత్॥ ౪

సా సాధుసాధారణ పార్థివర్ధేః । స్థిత్వా పురస్తాత్పురుహూతభాసః
జేతుః పరేషాం జయశబ్దపూర్వం । తస్యాంజలిం బంధుమతో బబంధ॥ ౫

అథానపోఢార్గళ మప్యగారం । ఛాయామివాదర్శతలం ప్రవిష్టాం
సవిస్మయో దాశరథేస్తనూజః । ప్రోవాచ పూర్వార్ధ విసృష్టతల్పః॥ ౬

లబ్ధాంతరా సావరణేఽపి గేహే । యోగప్రభావో న చ లక్ష్యతే తే
బిభర్షి చాకార మనిర్వృతానాం । మృణాలినీ హైమమివోపరాగం॥ ౭

కా త్వం శుభే కస్య పరిగ్రహో వా । కింవా మదభ్యాగమకారణం తే
ఆచక్ష్వ మత్వా వశినాం రఘూణాం । మనః పరస్త్రీ విముఖప్రవృత్తి॥ ౮

తమబ్రవీత్సా గురుణాఽనవద్యా । యా నీతపౌరా స్వపదోన్ముఖేన
తస్యాః పురః సంప్రతి వీతనాథాం । జానీహి రాజన్నధిదేవతాం మాం॥ ౯

శ్రీ

రఘువంశము.

షోడశాశ్వాసము.

—:o:—

గీతములు.

జన్మగుణములఁ బెద్దయై • దన్నకుశుని । నితరరఘువీరసప్తకం • బెలమితోడ
శ్రేష్ఠభోగ్యాళిభాగస్థుఁ • జేసికొల్చె । నక్కులంబున సౌభ్రాత్ర • మక్కజంబె॥ ౧

సేతుబంధనకృషిగజ • శిక్షణాది । కార్యములవారు పేరును • గాంచికూడఁ
దాము నముపాలిసీమను • దాఁటలేదు । జలధి నవతీరమును దాఁటి • చననియట్లు॥ ౨

సర్వసామజసురగజ • వంశమట్లు । తెగనిదానప్రవృత్తిచేఁ • దేజరిల్లి
యుచ్చతుర్భుజాంశాన • నైనవారి । యన్వయం బష్టశాఖల • నవనిఁ బర్వె॥ ౩

పడకటింటను నడురేయి • పరిజనంబు । నిద్రనుండఁగ దీపంబు • నిలిచియుండఁ
గుశుఁడు గనె మేలుకని యొక్క • క్రొత్తయింతి । నూరఁ బతిలేని పతివలె • నొప్పుదాని॥ ౪

సాధులు భుజించు సిరులు సౌ • జన్యమూర్తి । దేవభర్తను వజ్రి మ • హానుభావు
ముప్పునకు నెదుట నా • యువతి నిలిచి । జయముగుత గాకయని మ • హస్తములు మోడ్చె॥ ౫

తల్పమునుండి పూర్వార్ధ • తను వెత్తి । విస్మయముతోడ రాముని • ప్రియసుతుండు
ముకురమున ఛాయయట్టులు • మూసియున్న । గృహము సొచ్చిన యామెను • నిట్టులనియె॥ ౬

చుట్టుమూసిన నగరెట్లు • చొచ్చినావు । చూడ యోగప్రభావంపు • జాడ లేదు
హిమముచేఁ గీడునొందిన • కమలమట్లు । తగని దుఃఖాకృతిని నీవు • దాల్చినావు॥ ౭

ఎవ్వతెవు నీవు కల్యాణి • యెవని సతివి । రఘుకులంబునఁ బుట్టిన • రాజులెల్ల
విజితవిషయులు పరసతీ • విముఖులనుట । యెఱిఁగి వచ్చిన కారణం • బెఱుఁగనిమ్ము॥ ౮

అనుచు నిర్దోషురాలామె • యనియె నిట్లు । ప్రజలతో నీగురుం డాత్మ • పదముఁ జేరిన
విగతపతి యయ్యె సాకేత • నగరి యిపుడు । దానికే నధిదేవత • ధరణినాథ॥ ౯

వస్వౌకసారా మభిభూయసాహం । సౌరాజ్యబద్ధోత్సవయా విభూత్యా
సమగ్రశక్తౌ త్వయిసూర్యవంశ్యే । సతిప్రపన్నా కరుణామవస్థాం॥ ౧౦

విశీర్ణతల్పా ద్దృశతో నివేశః । సర్యస్తశాలః ప్రభుణావినా మే
విడంబయత్యస్త నిమగ్నసూర్యం । దినాంతముగ్రా నిల భిన్నమేఘం॥ ౧౧

నిశాసుభాస్వత్కలనూ పురాణాం । యః సంచరో౽భూ దభిసారికాణాం
తదన్ముఖోల్కా విచితామిషాభిః । సబాహ్యతే రాజపథః శివాభిః॥ ౧౨

ఆస్ఫాలితం యత్ప్రమదాకరాగ్రై । ర్మృదంగ ధీరధ్వని మన్వగచ్ఛత్
వన్యైరిదానీంమహిషైస్తదంభః । శృంగాహతం క్రోశతి దీర్ఘికాణాం॥ ౧౩

వృక్షేశయా యష్టినివాసభంగా । న్మృదంగశబ్దాపగమాదలాస్యాః
ప్రాప్తాదవోల్కాహతశేషబర్హాః । క్రీడామయూరా వనబర్హిణత్వం॥ ౧౪

సోపానమార్గేషుచయేషు రామా । నిక్షిప్తవత్యశ్చరణాన్సరాగా
సద్యోహతన్యంకుభిరస్రదిగ్ధం । వ్యాఘ్రైః పదం తేషు నిధీయతేద్య॥ ౧౫

చిత్రద్విపాః పద్మవనావతీర్ణాః । కరేణుభిర్దత్తమృణాళభంగాః
నఖాంకుశాఘాత విభిన్నకుంభాః । సంరబ్ధసింహప్రహృతం వహంతి॥ ౧౬

స్తంభేషుయోషిత్ప్రతియాతనానా । ముత్క్రాంతవర్ణక్రమధూసరాణాం
స్తనోత్తరీయాణిభవంతిసంగా । న్నిర్మోకపట్టాః ఫణిభిర్విముక్తాః॥ ౧౭

కాలాంతరశ్యామ సుధేషునక్తం । మితస్తతోరూఢ తృణాంకురేషు
తయేవముక్తా గుణశుద్ధయోపి । హర్మ్యేషుమూర్ఛంతిన చంద్రపాదాః॥ ౧౮

ఆవర్జ్యశాఖాః సదయంచయాసాం । పుష్పాణ్యుపాత్తాని విలాసినీభిః
వన్యైః పులిందైరివవానరైస్తాః । క్లిశ్యంత ఉద్యానలతా మదీయాః॥ ౧౯

రాత్రావనావిష్కృతదీపభాసః । కాంతాముఖశ్రీవియుతా దివాపి
తిరస్క్రియంతే క్రమితంతుజాలై । ర్విచ్ఛిన్నధూమప్రసరా గవాక్షాః॥ ౨౦

బలిక్రియావర్జితసైకతాని । స్నానీయసంసర్గమనాప్నువంతి
ఉపాంతవానీరగృహాణిదృష్ట్వా । శూన్యానిదూయే సరయూజలాని॥ ౨౧

తదర్హసీమాం వసతిం విసృజ్య । మామభ్యుపైతుం కులరాజధానీం
హిత్వాతనుం కారణమానుషీంతాం । యథాగురుస్తే పరమాత్మమూర్తిం॥ ౨౨

 ౧౧౮

అమలసుఖరాజ్యసౌభాగ్య ♦ మబ్బియుండ । సంతతోత్సవవైభవా ♦ త్యంతశోభఁ
దివిదివమును మించి నేఁడిట్లు ♦ దీననైతి । సురబలుఁడు సూర్యకులుఁడు నీ ♦ వుండికూడ॥ ౧౦

విభుఁడు వీడిన నావీడు ♦ విఱిగిపడిన । వందలకొలంది సౌధప ♦ ఙ్క్తులచేతఁ
గ్రుంకసూర్యుఁడు ఘోరమా ♦ రుతమువలన । జలదసంతతి చెదరిన ♦ సంజఁబోలె॥ ౧౧

గల్లుమన నందె లభిసారి ♦ కాగణమ్ము । రాత్రిఁ దిరుగాడుచుండిన ♦ రాజవీధి
నఱచుమోముల యుల్కల ♦ నెరసు వెదకు । నాఁడు నక్కలు దిరుగాడె ♦ నేఁడు నిశిని॥ ౧౨

చేడెలాడుచు మునివ్రేళ్ల ♦ చేతఁదట్ట । ఘనదధిమధ్వానమిడుదీర్ఘి ♦ కాజలమ్ము
వన్యమహిషీగణంబులు ♦ ప్రబలి నేఁడు । కొమ్ములను జిమ్మ నీసెనా ♦ క్రోశరవము॥ ౧౩

దాపనిలయమ్ము లిలఁగూలఁ ♦ దరులఁజేరి । మద్దెలరవంబు వోనాట ♦ మానివైచి
నెరగలిని గాలమిగిలిన ♦ పురులుగలిగి । గ్రామబర్హులు వనమయూ ♦ రమ్ములయ్యె॥ ౧౪

కాళ్లలత్తుకఁబూసిన ♦ కలికిమిన్న । లడుగు లెప్పుడు నిడుచున్న ♦ యట్టిమెట్లఁ
జంపి జింకల రక్తంబుఁ ♦ జమురినట్టి । యంఘ్రులను బెట్టి వ్యాఘ్రమ్ము ♦ లకట నేఁడు॥ ౧౫

సరసిదిగి తూండ్లతునకలు ♦ కరిణులిడినఁ । బడయుచున్నట్టు చిత్రింపఁ ♦ బడిన కరులు
కుంభములనంకుశము వంటి ♦ గోళ్ళఁజీల్చు । కుపితహరులప్రహారంబు ♦ లిపుడు గాంచె॥ ౧౬

వీటికంబాలవెలఁదుల ♦ విగ్రహముల । వన్నెమాసిన కుచముల ♦ పైనిగప్పఁ
బడిన పయ్యెదలనఁగఁ గ ♦ న్పట్టునచట । సర్పములు వీడియున్నట్టి ♦ కుప్పసములు॥ ౧౭

కాలవశమునఁ బ్రాసాద ♦ పాళిమీఁద । గచ్చు నలుపెక్కియటనట ♦ గడ్డిమొలవఁ
బ్రతిఫలింపవు మునుపటి ♦ పగిదినచటఁ । దారగుణశుభ్రశశికళల్ ♦ మాఱుకున్న॥ ౧౮

మెల్లఁగా వంచి కొమ్మల ♦ మీఁదిపూల । నాసమీఱఁగ వచ్చి వి ♦ లాసవతులు
పూనికోసెడు పూఁదోఁట ♦ లోనిలతలఁ । జెంచులట్టులు కోఁతులు ♦ నొంచె నేఁడు॥ ౧౯

రాత్రి వెలిఁగెడు దీపాల ♦ ప్రభలు ముగిసెఁ । బగలు కాంతల మోముల ♦ సొగసు వాసెఁ
జందనాగరుధూమంపు ♦ జాడమాసె । సాలెడులు జాలముల నేసె ♦ జాలకముల॥ ౨౦

స్నానపరిమళవర్జిత ♦ మైనయట్టి । యినుకబలిపూజ లెవ్వియు ♦ నెసఁగనట్టి
యొడ్డుపై నుత్తప్రబ్బయిం ♦ డ్లుండునట్టి । సరయువును జూడ నాకుం గ ♦ జల్లుమనును॥

కారణంబగు మానుష ♦ కాయ మెడలి । పూర్ణఁబరమాత్మ నీతండ్రి ♦ పొందినట్లు
దీనిఁద్యజియించి కులరాజ ♦ ధానియైన । నన్నుఁబొందుట యెంతయు ♦ న్యాయమయ్య॥

తథేతి తస్యాః ప్రణయం ప్రతీతః । ప్రత్యగ్రహీత్ప్రాగ్రహరో రఘూణాం
పూరప్యభివ్యక్తముఖప్రసాదా । శరీరబంధేన తిరోబభూవ॥ ౨౩

తదద్భుతం సంసది రాత్రివృత్తం । ప్రాతర్ద్విజేభ్యో నృపతిః శశంస
శ్రుత్వా త ఏనం కులరాజధాన్యా । సాక్షాత్పతిత్వే వృతమభ్యనందత్॥ ౨౪

కుశావతీం శ్రోత్రియసాత్స కృత్వా । యాత్రానుకూలేఽహని సావరోధః
అనుద్రుతో వాయురివాభ్రబృందైః । సైన్యైరయోధ్యాభిముఖః ప్రతస్థే॥ ౨౫

సాకేతుమాలోపవనా బృహద్భి । ర్విహారశైలానుగతేవ నాగైః
సేనా రథోదారగృహా ప్రయాణే । తస్యాభవజ్జంగమరాజధానీ॥ ౨౬

తేనాతపత్రామలమండలేన । ప్రస్థాపితః పూర్వనివాసభూమిం
బభౌ బలౌఘః శశినోదితేన । వేలాముదన్వానివ నీయమానః॥ ౨౭

తస్య ప్రయాతస్య వరూథినీనాం । పీడామపర్యాప్తవతీవ సోఢుం
వసుంధరా విష్ణుపదం ద్వితీయ । మధ్యారురోహేవ రజశ్ఛలేన॥ ౨౮

ఉద్యచ్ఛమానా గమనాయ పశ్చాత్ । పురో నివేశే పథి చ వ్రజంతీ
సా యత్ర సేనా దదృశే నృపస్య । తత్రైవ సామగ్ర్యమతిం చకార॥ ౨౯

తస్య ద్విపానాం మదవారిసేకాత్ । ఖురాభిఘాతాచ్చ తురంగమాణాం
రేణుః ప్రపేదే పథి పంకభావం । పంకోఽపి రేణుత్వమియాయ నేతుః॥ ౩౦

మార్గైషిణీ సా కటకాంతరేషు । వైంధ్యేషు సేనా బహుధా విభిన్నా
చకార రేవేవ మహావిరావా । బద్ధప్రతిశ్రుంతి గుహాముఖాని॥ ౩౧

సధాతుభేదారుణయాననేమిః । ప్రభుః ప్రయాణధ్వనిమిశ్రతూర్యః
వ్యలంఘయద్వింధ్యముపాయనాని । పశ్యన్ పులిందైరుపపాదితాని॥ ౩౨

తీర్థే తదీయే గజసేతుబంధాత్ । ప్రతీపగాముత్తరతోఽస్య గంగాం
అయత్నబాలవ్యజనీ బభూవు । ర్హంసా నభోలంఘనలోలపక్షాః॥ ౩౩

స పూర్వజానాం కపిలేన రోషా । ద్భస్మావశేషీకృతవిగ్రహాణాం
సురాలయప్రాప్తినిమిత్తమంభ । స్త్రైస్రోతసం నౌలులితం వవందే॥ ౩౪

ఇత్యధ్వనః కైశ్చిదహోభిరంతే । కూలం సమాసాద్య కుశః సరయ్వాః
వేదిప్రతిష్ఠాన్వితతాధ్వరాణాం । యూపానపశ్యచ్ఛతశో రఘూణాం॥ ౩౫

ఆమెకోర్కికి హర్షించి ♦ యట్లెయంచు । సమ్మతించెను రఘువంశ ♦ జనపమౌళి
యంతనగరాధిదేవత ♦ యాననాబ్జ । మలరదేహంబుతో నదృ♦శ్యతను గాంచె॥ ౨౩

రాత్రిజరిగినవింతను ♦ రాజమౌళి । వేకువను దెల్పెఁ గొల్వులో ♦ విప్రులకును
దానినాలించి కులరాజ♦ధాని స్వయము । వలచుటను తేనిఁ బొగడిరి ♦ వారలెలమి॥ ౨౪

అక్కుశావతి వేదవి♦ద్వాళికొసఁగి । జలదతతితోడి గాలినా ♦ బలముతోడ
యోగ్యదినమున వెడలె స♦యోధ్యఁ గూర్చి । రాణివాసంబుఁ గొనివెంట ♦ రామసుతుఁడు॥

ధ్వజములుద్యానవనములై ♦ తనరుచుండఁ । గరులు క్రీడించుగిరులయి ♦ క్రాలుచుండ
నరదములు మేడలై మించ ♦ నరుగుసేన । నృపుని నడయాడు రాజధా♦నిగఁ జెలంగె॥ ౨౬

వెలిగొడుగ మించఁగాఁ ద్రొంటి ♦ నెలవునకును । రాజు నడిపెడు తచ్చమూ♦రాజి చూడ
నుదితుఁడైన కళానిధి ♦ యొడ్డునకును । నడపు జలరాశి పగిదిఁ గ♦న్పడుచునుండె॥ ౨౭

అరుగుచుండెడు నత్తని సై♦న్యముల ద్రొక్కి । ఘుసఁగుచుండెడు బాధకు ♦ నోర్వలేక
విష్ణు రెండవపదమయి ♦ వెలయుదిక్కికిఁ । ధరరజో మిష నెక్కుడు ♦ కరణిఁ దోఁచె॥ ౨౮

అనలవరగఁ గసిద్ధమౌ ♦ నపుడు గాని । యరిగి విడియంగనుండెడు ♦ నపుడు గాని
యధ్వమున మధ్యనడచెడు ♦ నపుడు గాని । యెపుడు చూచినఁ బూర్ణమా ♦ నృపుని సేన॥ ౨౯

ధరణిపతి సేన నడుపుచో ♦ దారియందుఁ । గరుల మదవారిధారగాఁ ♦ గార్చుచుండ
గుఱ్ఱములు డెక్కలను బెట్టి ♦ కొట్టుచుండ । ధూళి యడుసయ్యె నడుసుదా ♦ ధూళియయ్యె॥

వింధ్యకనుమల నడుమను ♦ విడిగి విడిగి । దారిగనఁగొను సేనలు ♦ తరలి తరలి
గుహలయందుఁ బ్రతిధ్వనుల్ ♦ కొలిపి కొలిపి । రేవయన మ్రోయఁజేసె వి♦రావములను॥ ౩౧

ధాతురజమున నెఱ్ఱనై ♦ తనరనేమి । కలకలము తూర్యరవములఁ ♦ గలయుచుండఁ
గరుణఁ జూచి పుళిందుల ♦ కానుకలను । వింధ్యపర్వతమును దాఁటి ♦ విభుఁడు సనియె॥ ౩౨

వంతెనగ దంతులనుఁ గొల్పఁ ♦ బడమరకును । బాఱు గంగను దాఁటుచోఁ ♦ బైకి నెగయు
రాజహంసల ఱెక్కలు ♦ రాజమణికి । నయ్యెఁ బోచామరమ్ము ల♦యత్నముగను॥ ౩౩

కపిలముని కోపమున దగ్ధ ♦ కాయులైన । తనదు పితరుల కెల్ల స్వ♦ర్ధామమునకుఁ
గారణంబైన యోడలఁ ♦ గదలుచున్న । త్రిపథగానదికిడె నమ♦స్కృతిని నృపతి॥ ౩౪

ఈవిధంబునఁ గొన్నాళ్ళు ♦ త్రోవఁ గడపి । కుశుఁడు సరయూతటముఁ జేరి ♦ కూర్మి మీఱ
రఘుకులులనేకు లేదుఁ ♦ గాలమందు । [illegible] యజ్ఞయూ♦పములఁ గాంచె॥

ఆఘ్రాయశాఖాః కుసుమద్రుమాణాం । స్పృష్ట్వాచశీతాన్ సరయూతరంగాన్
తం క్లాంతసైన్యం కులరాజధాన్యాః । ప్రత్యుజ్జగామోపవనాంతవాయుః॥ ౩౬

అథోపశల్యే రిపుమగ్నశల్యః । తస్యాః పురః పౌరసఖః సరాజా
కులధ్వజస్తాని చలధ్వజాని । నివేశయామాస బలీబలాని॥ ౩౭

తాం శిల్పిసంఘాః ప్రభుణానియుక్తాః । తథాగతాం సంభృతసాధనత్వాత్
పురంనవీచక్రురపాంవిసర్గాత్ । మేఘానిదాఘగ్లపితామివోర్వీం॥ ౩౮

తతః సపర్యాం సపశూపహారాం । పురః పరార్ధ్యప్రతిమాగృహాయాః
ఉపోషితైర్వాస్తువిధానవిద్భిః । ర్నిర్వర్తయామాస రఘుప్రవీరః॥ ౩౯

తస్యాః సరాజోపపదం నిశాంతం । కామీవకాంతాహృదయం ప్రవిశ్య
యథార్హమన్యైరనుజీవిలోకం । సంభావయామాస యథాప్రధానం॥ ౪౦

సామందురాసంశ్రయిభిస్తురంగైః । శాలావిధిస్తంభగతైశ్చనాగైః
పూరాబభాసే విపణిస్థపణ్యా । సర్వాంగనద్ధాభరణేవనారీ॥ ౪౧

వసన్సతస్యాం వసతౌ రఘూణాం । పురాణశోభామధిరోపితాయాం
నమైథిలేయః స్పృహయాంబభూవ । భర్త్రేదివోనాప్యలకేశ్వరాయ॥ ౪౨

అథాస్యరత్నగ్రథితోత్తరీయం । ఏకాంతపాండుస్తనలంబిహారం
నిఃశ్వాసహార్యాంశుకమాజగామ । ఘర్మః ప్రియావేషమివోపదేష్టుం॥ ౪౩

అగస్త్యచిహ్నాదయనాత్సమీపం । దిగుత్తరాభాస్వతి సన్నివృత్తే
ఆనందశీతామివబాష్పవృష్టిం । హిమస్రుతిం హైమవతీం ససర్జ॥ ౪౪

ప్రవృద్ధతాపోదివసోతిమాత్రం । మత్యర్థమేవక్షణదాచతన్వీ
ఉభౌవిరోధక్రియయా విభిన్నౌ । జాయాపతీ సానుశయావివాస్తాం॥ ౪౫

దినేదినే శైవలవంత్యధస్తాత్ । సోపానపర్వాణి విముంచదంభః
ఉద్దండపద్మం గృహదీర్ఘికాణాం । నారీనితంబద్వయసంబభూవ॥ ౪౬

వనేషు సాయంతనమల్లికానాం । విజృంభణోద్గంధిషు కుట్మలేషు
ప్రత్యేకనిక్షిప్తపదః సశబ్దం । సంఖ్యామివైషాం భ్రమరశ్చకార॥ ౪౭

స్వేదానువిద్ధార్ద్రనఖక్షతాంకే । భూయిష్ఠసందష్టశిఖంకపోలే
చ్యుతం నకర్ణాదపికామినీనాం । శిరీషపుష్పం సహసాపపాత॥ ౪౮

తోలుతఁ గులరాజధానిపూఁ ♦ దోఁటగాలి । పెల్లఁ గాఁగొమ్మలల్లార్చి ♦ చల్లనైన
సరయువుతరంగములనంటి ♦ స్వాగతంబు । నొసఁగెబడలినబలముల ♦ యుర్విపతికి॥ ౩౬

పురినికటభూమిఁ బడియించె ♦ భూరిబలుఁడు । ప్రియుఁడు ప్రజకరికుఫలకు ♦ హృదయశల్య
మన్వయపుఁగేతనంబునై ♦ యలరువాఁడు । ధ్వజపటములల్లలాడెడు ♦ తనబలంబు॥ ౩౭

పరికరములొప్పశిల్పులు ♦ పురికినెల్ల । విభునపుసొంపు గొలిపిరి ♦ విభునియాజ్ఞ
వేసవినిరూపుమాసిన ♦ పృథ్వికెల్ల । జలదములునూత్నసంపదఁ ♦ గొలుపునట్లు॥ ౩౮

దేవతాయతనాళి ప్రదీప్తపురికి । నర్చలనొసర్చెను పశూప ♦ హారమొసఁగి
వాస్తువిదులుపవసియుప ♦ వాసమున్న । వారితోఁగూడి రఘుకుల ♦ వీరమౌళి॥ ౩౯

కాంతహృదయంబుఁజొచ్చెడు ♦ కామివోలె । రాజభవనంబుఁజొచ్చి యా ♦ రామపుత్రుఁ
డనుచరులకెల్ల వారియోగ్యతకుఁదగిన । చారునిలయంబులనొసఁగి ♦ సత్కరించె॥ ౪౦

పాగలనుజేరి గుఱ్ఱముల్ ♦ వఱలుచుండఁ । గంబములఁగట్టఁబడి కరుల్ ♦ గ్రాలుచుండఁ
నంగడులదీరియుండఁగా ♦ నాపురంబు । తనువునిండ నగలిడ్డ ♦ తరుణిఁబోలె॥ ౪౧

అమలరఘుకులనిలయమై ♦ యలరుమరల । బూర్వవైభవముఁగన్న ♦ యప్పురమునందు
వాసమొనరించు జానకీసుతుండు । వడయఁగోరఁడు ధనదేంద్ర ♦ పదవులేని॥ ౪౨

వచ్చెగ్రీష్మంబు మణులొప్పు ♦ నల్లివాటు । వెల్లనౌకుచములహారు ♦ వేఁడిదడ
యూపిరికినూగునంశుక ♦ మూనువేప । మతని ప్రియలకుఁ నేర్పునో ♦ యనఁగనప్డు॥ ౪౩

అయ్యగస్త్యాంక దక్షిణాయనమునుండి । రవిసమీపింపఁగా నుత్తరంపుదిక్కు
హిమనగమునుండి కరిగించె ♦ హిమజలమ్ము । హర్షితాశ్రువృష్టియో ♦ యనెడునట్లు॥

అధికతాపమునొందు నహస్సుపజెయు । నతిశయంబుగఁగృశియించు ♦ నట్టిరాత్రి
ప్రణయకలహాంతములఁజాలఁ ♦ బరితపించు । దంపతులఁబోలెనా గ్రీష్మ ♦ సమయమందు।

ఇండ్లడిగ్గియలను నీరమింకియుంకి । పాచిగట్టినయడుగు సోపానములకు
నంటి యంగనలకు మొలబంటియయ్యెఁ । గమలములతూఁడ్లతోఁగూడఁ ♦ గాసరెయ్యి॥

వనులసంజమొకసించి ♦ పరిమళమ్ము । గ్రమ్మనొక్కొక్క మల్లెమొగ్గనుజడమ్ము
నిలిపిభృంగమ్ము శబ్దమ్ము ♦ సలుపుచుండఁ । గనినదివానిలెక్కచనో ♦ యనఁగఁదోఁచె॥ ౪౭

కాంతఁజెమటగోటినొక్కులు ♦ గూడియుండు । చెలులచెక్కుటఁ గేసరాల్ ♦ చిక్కియుండఁ
గన్నమందుండి జారిన ♦ తెలియనందె । వడకయుండెడు శిరీష పుష్పంబు ఘనని॥ ౪౮

యంత్రప్రవాహైః శిశిరైః పరీతాన్ । రసేన ధౌతాన్ మలయోద్భవస్య
శిలావిశేషానధిశయ్య నిన్యుః । ర్ధారాగృహేష్వాతపమృద్ధిమంతః॥ ౪౯

స్నానార్ద్రముక్తేష్వనుధూపవాసం । విన్యస్తసాయంతనమల్లికేషు
కామో వసంతాత్యయమందవీర్యః । కేశేషు లేభే బలమంగనానాం॥ ౫౦

ఆపింజరా బద్ధరజః కణత్వా । న్మంజర్యుదారా శుశుభేర్జునస్య
దగ్ధ్వాపి దేహం గిరిశేన రోషాత్ । ఖండీకృతా జ్యేవ మనోభవస్య॥ ౫౧

మనోజ్ఞగంధం సహకారభంగం । పురాణశీధుం నవపాటలంచ
సంబధ్నతా కామిజనేషు దోషాః । సర్వే నిదాఘావధినా ప్రమృష్టాః॥ ౫౨

జనస్య తస్మిన్ సమయే విగాఢే । బభూవతుర్ద్వౌ సవిశేషకాంతౌ
తాపాపనోదక్షమ పాదసేవౌ । సచోదయస్థౌ నృపతిః శశీచ॥ ౫౩

అథోర్మిలోలోన్మదరాజహంసే । రోధోలతాపుష్పవహే సరయ్వాః
విహర్తుమిచ్ఛా వనితాసఖస్య । తస్యాంభసి గ్రీష్మసుఖే బభూవ॥ ౫౪

సతీరభూమౌ విహితోపకార్యా । మానాయిభిస్తా మపకృష్టనక్రాం
విగాహితుం శ్రీమహిమానురూపం । ప్రచక్రమే చక్రధరప్రభావః॥ ౫౫

సా తీరసోపాన పథావతారా । దన్యోన్యకేయూర విఘట్టినీభిః
సనూపురక్షోభపదాభిరాసీ । దుద్విగ్నహంసా సరిదంగనాభిః॥ ౫౬

పరస్పరాభ్యుక్షణ తత్పరాణాం । తాసాం నృపో మజ్జనరాగదర్శీ
నౌసంశ్రయః పార్శ్వగతాం కిరాతీ । ముపాత్తవాల వ్యజనాం బభాషే॥ ౫౭

పశ్యావరోధైః శతశో మదీయై । ర్విగాహ్యమానో గలితాంగరాగైః
సంధ్యోదయః సాభ్ర ఇవైష వర్ణం । పుష్యత్యనేకం సరయూప్రవాహః॥ ౫౮

విలుప్తమంతః పురసుందరీణాం । యదంజనం నౌలలితాభిరద్భిః
తద్బధ్నతీభిర్మదరాగ శోభాం । విలోచనేషు ప్రతిముక్తమాసాం॥ ౫౯

ఏతా గురుశ్రోణిపయోధరత్వా । దాత్మానముద్వోఢుమశక్నువంత్యః
గాఢాంగదైర్బాహుభిరప్సు బాలాః । క్లేశోత్తరం రాగవశాత్ప్లవంతే॥ ౬౦

అమీ శిరీష ప్రసవావతంసాః । ప్రభ్రంశినో వారి విహారిణీనాం
పారిప్లవాః స్రోతసి నిమ్నగాయాః । శైవాలలోలాం శ్ఛలయంతి మీనాన్॥ ౬౧

ఆపుడు ధనికులు ధారాగృహమ్ములందుఁ । జల్లతుంపురు యంత్రముల్ ♦ చల్లఁ జొట్టుఁ
జందనపు పేటఁ గడఁగిన ♦ చలువరాళ్ళఁ । గడపిరి నిదాఘతాపంబుఁ ♦ గడుముదమున॥ ౪౯

స్నానమున నైన తడి యూర ♦ జారవిడిచి । ధూపమిడి సంజమల్లెల ♦ తోడఁ దురుము
నంగనలు వెట్టుకొనుచే ♦ ననంగుఁ డంత । మను వృతోఁ జన్న బలమును ♦ మరలఁ బడసె॥ ౫౦

పుప్పొడిని గూడి యొప్పినై ♦ పొదలు పొసఁగు । మద్దిపూఁ గొమ్మ మాపఁగా ♦ మదికిఁ దోఁచె
హరుఁడు మారుని గాల్చిన ♦ నపుడుఁ గూడఁ । గోపమునఁ ద్రుంచివైచిన ♦ గుణమువంగ॥ ౫౧

మావి ననలందుఁ బ్రోఁకడొ ♦ మద్యమందుఁ । గ్రొత్త పాదిరి పువులందుఁ ♦ జిత్తమలరు
గంధము జూర్చి గ్రీష్మంబు ♦ కాముకులకు । సలిపిన సమస్త దోషముల్ ♦ దులిపికొనియె॥

మండు నా వేసవిని బోడ ♦ రెండె ప్రజకు । నెంతయును గాంతియుతములై ♦ యొసఁగుచుండెఁ
బాదములఁ గొల్చు వారి తా ♦ పములనార్చు । నుదయమందున్న నృపతియు ♦ నుడుపతియును॥

లలిని దరఁగల మదమరా ♦ ళమ్ములూఁగు । తటములను బువ్వుఁదీఁగెలు ♦ దనరుచుండు
సరయూ ప్రజలమ్ములను గ్రీడ ♦ సలుపఁ గోరె । సఖులతో నా నృపుఁడు గ్రీష్మ ♦ సమయమందు॥

తీరములఁ బటగృహములు ♦ దీర్చినట్టి । ధీవరులు నక్రములఁ బట్టి ♦ తెచ్చినట్టి
నదిని విహరింపఁ దొడఁగె భూ ♦ నాథమౌళి । చక్రితేజుండు దగు మహో ♦ త్సాహగతిని॥ ౫౫

గట్టు మెట్టులు దిగి యొండు ♦ కాంతలప్పు । డొండొరుల నండ కడియాల ♦ రొయికలను
నందెలను జేయు శబ్దమ్ము ♦ లదటు మంచు । హంసలను భీతిఁ జెదరెను ♦ నట్లు చేసె॥ ౫౬

చల్లులాడంగ నొండొరుల్ ♦ సంభ్రమించు । చేడియల కేళిఁ జూడఁగ ♦ నోడ నుండు
ధరణిపతి తన ప్రక్కఁ జా ♦ మరము వైచు । నక్కిరాతకులోద్భవ ♦ కనియె నిట్లు॥ ౫౭

అంగరాగంబు కరఁగి పో ♦ నంతిపురపు । సతులు వందలు క్రీడింప ♦ సరయు నదిగొ
యభ్రముల తోడి సంధ్యోద ♦ యంబు కరణి । నెన్నఁ గాఁ గాని యెన్నియో ♦ వన్నెలీనె॥

నగరి వనితాజనంబుల ♦ నయనములను । జెలఁగు కాటుక నోడలు ♦ గలఁచు నీరు
మాపినను గూడ దానికి ♦ మాఱుగాను । గూర్చె మదరాగము ప్పొందు ♦ గొప్పశోభ॥ ౫౯

కుచనితంబము లెంతయు ♦ గొప్పవౌట । భారమోర్వని యట్టి యీ ♦ పడుచువారు
బాహుపురిబంధ మిడి పవిన ♦ బాహువులను । గష్టమున నీదిరాటలోఁ ♦ గలుగుతమిని॥ ౬౦

క్రీడసల్పెడు వీరి శిరీషకుసుమ । భూషణంబులు పడి నదీ ♦ పూరమందుఁ
దేలియటు నిటుఁ బాచిని ♦ దినెడు యాస । వచ్చు మీనమ్ములకు నది ♦ భ్రాంతిఁ గొలిపె॥ ౬౧

ఆసాంజలాస్ఫాలనతత్పరాణాం । ముక్తాఫలస్పర్ధిషు శీకరేషు
పయోధరోత్సర్పిషు శీర్యమాణః । సంలక్ష్యతే నచ్ఛిదురోఽపిహారః॥ ౬౨

ఆవర్తశోభానతనాభికాంతే । ర్భంగ్యోభ్రువాం ద్వంద్వచరాః స్తనానాం
జాతానిరూపావయవోపమానా । న్యదూరవర్తీని విలాసినీనాం॥ ౬౩

తీరస్థలీ బర్హిభిరుత్కలాపైః । ప్రస్నిగ్ధకేకై రభినంద్యమానం
శ్రోత్రేషు సంమూర్ఛతిరక్తమాసాం । గీతానుగం వారిమృదంగవాద్యం॥ ౬౪

సందష్టవస్త్రే ష్వబలానితంబే । ష్విందుప్రకాశాం తరితోడుతుల్యాః
అమీజలాపూరిత సూత్రమార్గా । మౌనంభజంతే రశనాకలాపాః॥ ౬౫

ఏతాః కరోత్పీడితవారిధారా । దర్పాత్సఖీభిర్వదనేషు సిక్తాః
వక్రేతరాగ్రై రలకై స్తరుణ్య । శ్చూర్ణారుణాన్ వారిలవాన్ వమంతి॥ ౬౬

ఉద్బంధకేశశ్చ్యుత పత్త్రలేఖో । విశ్లేషిముక్తా ఫలపత్త్రవేష్టః
మనోజ్ఞఏవ ప్రమదాముఖానా । మంభోవిహారాకులితోఽపివేషః॥ ౬౭

సనౌవిమానా దవతీర్య రేమే । విలోలహారః సహతాభిరప్సు
స్కంధావలగ్నో ద్ధృతపద్మినీకః । కరేణుభిర్వన్య ఇవద్విపేంద్రః॥ ౬౮

తతోనృపేణానుగతాః స్త్రియస్తా । భ్రాజిష్ణునాసాతిశయం విరేజుః
ప్రాగేవముక్తానయనాభిరామాః । ప్రాప్యేంద్రనీలం కిముతోన్మయూఖం॥ ౬౯

వర్ణోదకైః కాంచనశృంగముక్తై । స్తమాయతాక్ష్యః ప్రణయాదసించన్
తథాగతః సోఽతితరాం బభాసే । సధాతునిష్యంద ఇవాద్రిరాజః॥ ౭౦

తేనావరోధప్రమదాసఖేన । విగాహమానేన సరిద్వరాంతాం
ఆకాశగంగా రతిరప్సరోభి । ర్వృతోమరుత్వా ననుయాత లీలః॥ ౭౧

యత్కుంభయోనే రధిగమ్య రామః । కుశాయరాజ్యేన సమందిదేశ
తదస్య జైత్రాభరణం విహర్తు । రజ్ఞాతపాతం సలిలేమమజ్జ॥ ౭౨

స్నాత్వా యథాకామ మసౌసదార । స్తీరోపకార్యాం గతమాత్రఏవ
దివ్యేనశూన్యం వలయేనబాహు । మపోఢనేపథ్య విధిర్దదర్శ॥ ౭౩

జయశ్రియః సంవననం యతస్త । దాముక్తపూర్వం గురుణాచయస్మాత్
సేహేఽస్య నభ్రంశ మతోనలోభాత్ । సతుల్యపుష్పాభరణోహి ధీరః॥

జలముఁజిమ్ముటలోన నాసక్తలౌట । ముత్యపుఁబొలుమించిశీకరాల్ ♦ పొదలుచుంట
హారములు తెగి కుచముల ♦ జాఱుచున్నఁ । దెలివలోకయింత సేనిరుచుఁ ♦ దెలియరైరి॥ ౬౨

బొడ్డునుశిఁబోలఁదరఁగలఁ ♦ బోలబొమలు । జక్కవలఁబోలఁగుచములు ♦ పొయనంచు
నంగములఁబోల్పవిఖ్యాతి ♦ మైనవెల్ల । వింతగావీరిచెంతనే ♦ వెలసెనిచట॥ ౬౩

జలములనుబుట్టుధింధిమి ♦ శబ్దమదిగో । స్త్రీలగీతములనుగూడి ♦ తీరమందుఁ
బురులువిచ్చినమధురమా ♦ స్వరముగన్న । శిఖులుగొనియాడఁ శ్రావ్యమై ♦ చెవినిబడియె॥

అతివలనితంబములనీట ♦ నంటికొన్న । వస్త్రములమీఁదిమొలనూళ్ళు ♦ వఱలుచంద్ర
కాంతినడఁగినచుక్కల ♦ కరణినుండి । బెజ్జములనీరుసొచ్చిన ♦ వీడెరవము॥ ౬౫

కాంతలుజలమ్ముగర్వానఁ ♦ గరములెత్తి । చిమ్ముఁగామోముచిమ్మెడు ♦ చెలులజలము
గ్రిమ్మమోములసరళాల ♦ కములకొనలఁ । గుంగుమపురక్తబిందులఁ ♦ గురిసెనవిగో॥ ౬౬

జలవిహారముచేసెంత ♦ కలఁగియున్నఁ । గురులువుడిపీడిపత్త్రముల్ ♦ గరఁగియుంట
వెలయుముత్యాలజాముకాలు ♦ వ్రేలుచుంట । నింతులమొగమ్ములొప్పారె ♦ నెంతయేని॥

ఓడదిగివారితోనీటఁ ♦ గ్రీడసలిపె । నిటునటుఁజలింపహారమ్ము ♦ నృపతిమూరి
వనగజేంద్రంబుత్రెంచిన ♦ వనజలతను । మెడనిడికరేణులనుగూడి ♦ మెలఁగుకరణి॥ ౬౮

అట్టులొప్పెడునృపునితో ♦ ననుగమించి । యతివలెంతయునలరిరి ♦ యందముగను
మొదటముత్తెములేచూడ ♦ ముదముఁగొల్పు । నీలమునుగూడిమెఱయ వర్ణింపఁదరమె॥

పైఁడిచిమ్మనక్రోవులఁ ♦ బడఁతులప్డు । రంగులజలమ్ములతనిపైఁ ♦ బొంగికురియ
నెంతయును గైరికప్రవాహకు ♦ లెసఁగుచుండు । నద్రిరాజంబువలెఁబొల్చె ♦ నవనిధవుఁడు॥

ఆనదీరాజమునఁ దన ♦ యంతిపురపు । సతులతోడవిహారంబు ♦ సలుపునృపుఁడు
దివిజగంగను దేవతా ♦ స్త్రీలతోడఁ । గేళిసలిపెడుసురపతి ♦ లీలనొప్పె॥ ౭౧

కుంభభవదత్తమైగెల్పుఁ ♦ గొల్పునట్టి । భూమిరాజ్యముతోరామ ♦ భూధవుండు
పొదలికుశునకునిడినట్టి ♦ భూషసడలి । యేటఁబడెఁగ్రుంకుతఱితఁ ♦ డెఱుఁగకుండ॥ ౭౨

తృప్తిగాస్నానమొనరించి ♦ దేవితోడఁ । దీరపటభవనంబును ♦ జేరినంతఁను
వస్త్రములుదాల్పుచోఁగాంచె ♦ బాహువందు । దివ్యవలయంబులేకుంట ♦ దీనుఁడగుచు॥

జయకరమగుచుగూర్చుదివ్యమౌ ♦ సాధనంబు । మున్నుజనకుఁడుదాల్చిన ♦ భూషణంబు
గావనతఁడోర్వఁడెపుడు లోభానఁగాదు । ధీరవరుఁబూలువగలొక్క ♦ తీరుగాదె॥ ౭౪

తతః సమాజ్ఞాపయదాశు సర్వా । నానాయినస్తద్విచయేనదీష్ణాన్
వంధ్యశ్రమాస్తే సరయూంవిగాహ్య । తమూచురమ్లానముఖప్రసాదాః॥ ౭౫

కృతః ప్రయత్నో నచదేవలబ్ధం । మగ్నం పయస్యాభరణోత్తమంతే
నాగేనలౌల్యాత్కుముదేననూన । ముపాత్త మంతర్హ్రదవాసినాతత్॥ ౭౬

తతః సకృత్వాధనురాత తజ్యం । ధనుర్ధరః కోప విలోహితాక్షః
గారుత్మతం తీరగతస్తరస్వీ । భుజంగనాశాయ సమాదదేస్త్రం॥ ౭౭

తస్మిన్ హ్రదః సంహితమాత్రఏవ । క్షోభాత్సమావిద్ధ తరంగహస్తః
రోధాంసి నిఘ్నన్నవపాతమగ్నః । కరీవవన్యః పరుషం రరాస॥ ౭౮

తస్మాత్సముద్రాదివమథ్యమానా । దుద్వృత్తనక్రాత్సహసోన్మమజ్జ
లక్ష్మ్యేవసార్థం సురరాజవృక్షం । కన్యాం పురస్కృత్య భుజంగరాజః॥ ౭౯

విభూషణప్రత్యుపహారహస్త । ముపస్థితం వీక్ష్యవిశాంపతిస్తం
సౌపర్ణమస్త్రం ప్రతిసంజహార । ప్రహ్వేష్వనిర్బంధరుషోహిసంతః॥ ౮౦

త్రైలోక్యనాథప్రభవం ప్రభావాత్ । కుశం ద్విషామంకుశమస్త్రవిద్వాన్
మానోన్నతేనాప్యభివంద్యమూర్ధ్నా । మూర్ధాభిషిక్తం కుముదోబభాషే॥ ౮౧

అవైమికార్యాంతర మానుషస్య । విష్ణోః సుతాఖ్యామపరాంతనుం త్వాం
సోహంకథంనామతవాచరేయ । మారాధనీయస్య ధృతేర్విఘాతం॥ ౮౨

కరాభిఘాతోత్థిత కందుకేయ । మాలోక్యబాలాతికుతూహలేన
జవాత్పతజ్జ్యోతి రివాంతరిక్షా । దాదత్త జైత్రాభరణం త్వదీయం॥ ౮౩

తదేతదాజాను విలంబినాతే । జ్యాఘాతరేఖా స్థిరలాంఛనేన
భుజేనరక్షా పరిఘేణభూమే । రుపైతుయోగం పునరంసలేన॥ ౮౪

ఇమాంస్వసారంచ యవీయసీంమే । కుముద్వతీం నార్హసినానుమంతుం
ఆత్మాపరాధం నుదతీంచిరాయ । శుశ్రూషయాపార్థివ పాదయోస్తే॥ ౮౫

ఇత్యూచివానుపహృతాభరణః క్షితీశం । శ్లాఘ్యోభవాన్స్వజన ఇత్యనుభాషితారం
సంయోజయాం విధివదాస సమేతబంధుః । కన్యామయేన కుముదః కులభూషణేన॥

తస్యాః స్పృష్టే మనుజపతినా సాహచర్యాయహస్తే
మాంగల్యోర్ణావలయిని పురః పావకస్యోచ్ఛిఖస్య

దానివెదుకంగనదినీఁద ♦ దక్షులైన । జాలరులనెల్లఁబంచిన ♦ సరయువందు
వెదకివేసారివారలు ♦ విఫలులగుచు । వచ్చితెల్పిరిముఖకాంతి ♦ వాడకిట్లు॥ ౭౫

చేసితివియత్నములు గాని ♦ చిక్కలేదు । మునిఁగిపోయినభవదీయ ♦ భూషణంబు
పొదలుఁగుముదాఖ్యనాగుఁడీ♦హ్రదముక్రిందఁ । వాఁడుహరియించియుండులో♦భమునదీని॥

అనఁద గోపారుణాక్షుఁడై ♦ యానధన్వి । ప్రాకటబలాఢ్యుఁడౌ సర♦పాలమాళి
చేరితీరంబుఁజాపానఁ ♦ జేర్చినారి । సర్పమునఁజంప గారుడా♦స్త్రమునుదీసె॥ ౭౭

అలుఁగుఁగూర్చినమాత్రాన ♦ నా హ్రదంబు । తద్దయుఁగలఁగివీచి హ♦స్తములవీచి
తటులుడిగఁబాఱిగోతిలోఁ ♦ దగులఁబడిన । వన్యగజమట్లు ఘోర ర♦వంబొనర్చె॥ ౭౮

అప్పుడుమకరాళిఁగలఁగుచా ♦ హ్రదమునుండి । పాదపెఁగన్యసమేతుఁడై ♦ భుజగరాజు
తరఁబడినట్టి పాలసం♦ద్రమ్మునుండి । పొడమినరమాయుతావర ♦ భూజమట్లు॥ ౭౯

మరలఁదనకియ్యఁదెచ్చిన ♦ మండనంబు । నతనికరమునవీక్షించి ♦ యానృపాలుఁ
డట్టెదించెను వైనతే♦యాస్త్రమపుడు । నతులెఱుఁగఁగోపదీక్షఁ దా♦లుతురెఘనులు॥ ౮౦

ఎఱిఁగమనోన్నతినిగని ♦ యౌనఁగఁచన్న । వైనతేయాస్త్రవిదుఁడౌట ♦ వంచిశిరము
సజ్జగన్నాథపుత్రున ♦ కవనిపతికిఁ । గుశునకుఁబరాంకుశునకు స♦క్కుముదుఁడనియె॥ ౮౧

వేఱుపనికయి మానవ ♦ వేషమూని । నట్టివిష్ణునితనుఁడను ♦ నంకమునను
మాఱురూపంబునెత్తిన ♦ మాన్యుఁడీవు । నేనునీప్రీతిఁజెఱుపఁగా ♦ నెంతవాఁడ॥ ౮౨

చేతనెగయఁగఁగొట్టిన ♦ చెండు కొఱకు । మిడికిఁజూచుచుబాల ♦ మింటనుండి
చుక్కవలెవేగమునజార♦చున్ననీదు । భూషఁగనుఁగొనివేడ్కమైఁ♦ బుచ్చికొనియె॥ ౮౩

స్థిరగుణకిణాంకములచేతఁ ♦ దేజరిల్లి । జానువులదాఁకవ్రేలాడి ♦ జగతిగాచు
పరిఘయగునీదుబలమైన ♦ బాహువునను । మఱలనిదిగూర్పఁబడుఁగాక ♦ మానవేంద్ర॥ ౮౪

చిరముగానీపదమ్ముల ♦ సేవఁజేసి । తాను నీకనొనర్చిన ♦ తప్పిదమ్ముఁ
దొలఁచికొననెంచెనాదగు ♦ చెలియలీమె । తగదుగ్రహియింప నీకుము♦ద్వతినినృపమణి॥ ౮౫

అంచు భూషణమొసఁగినఁ ♦ గాంచితన్న । శ్లాఘ్యబంధుఁడవీవను ♦ తన్మ్రరుసకు
బంధువులఁగూడివిధ్యుక్త ♦ ఫణితిఁగూర్చెఁ । గులమణినిగన్యఁగుముదుఁడు ♦ కూర్మిమీఱ॥

ఉ॥ మంగళకంకణంబమరు ♦ మానినిహస్తము సాహచర్యకై
మంగళమూర్తిభూవిభుఁడు ♦ మండెడునగ్నికి ముందుఁబట్టినన్

దివ్యస్తూర్యధ్వని రుదచరద్వ్యశ్నువానో దిగంతాన్
గంధోదగ్రింత దనువవృషుః పుష్పమాశ్చర్యమేఘాః॥ ౮౭

ఇత్థంనాగస్త్రిభువనగురోరౌరసం మైథిలేయం
లబ్ధ్వాబంధుం తమపిచకుశః పంచమం తక్షకస్య
ఏకః శంకాం పితృవధరిపోరత్యజద్వైనతేయా
చ్ఛాంతవ్యాళా మవనిమపరః పౌరకాంతః శశాస॥ ౮౮

ఇతి శ్రీరఘువంశే మహాకావ్యే కవి శ్రీకాళిదాసకృతౌ
కుముద్వతీపరిణయో నామ షోడశః సర్గః

మంగళదేవతూర్యములు ♦ మానక మ్రోసె దిగంతమంటుచున్
మంగళమేఘముల్ గురిసె ♦ మంజులగంధసుమప్రవర్షముల్॥ ౮౭

సీ॥ ముజ్జగంబులకును ♦ మూలమై గురువయి । రహి వహించినయట్టి ♦ రామునకును
బ్రవిమలగుణములఁ ♦ బావనమైనట్టి । చరితనొప్పారిన ♦ జానకికిని
బుత్రుఁడై పొల్చిన ♦ భూపశిరోమణి । యొప్పుచుట్టంబయ్యె ♦ నురగపతికిఁ
దక్షకు కేనవ ♦ తరమువాఁడయినట్టి । కుముదుండు బంధువు ♦ కుశునకయ్యె
గీ॥ నొకఁడు పితృవధశత్రువై ♦ యుండినట్టి
వైనతేయునిభయమును ♦ వదలి మనియె
మఱియొకఁడు సర్పములుశాంతిఁ ♦ బరఁగఁ బ్రజకు
మిత్రుఁడై భూరిమహిమతో ♦ ధాత్రి నేలె॥ ౮౮

గద్య

ఇది శ్రీ పరమేశ్వర కరుణాకలిత లలితకవితాకలిత శ్రీరామలక్ష్మాంబా బుచ్చి
వేంకయామాత్య తనూజాత సకలసజ్జనవిధేయ ఆదిపూడి సోమనాథ
నామధేయ ప్రణీతంబయిన యాంధ్రరఘువంశంబునందుఁ
గుముద్వతీ పరిణయంబను షోడశాశ్వాసము
సంపూర్ణము.

శ్రీ

రఘువంశమ్

సప్తదశః సర్గః

—:o:—

అతిథిం నామకాకుత్స్థా । త్పుత్రం ప్రాప కుముద్వతీ
పశ్చిమాద్యామినీయామాత్ । ప్రసాదమివచేతనా॥ ౧

సపితుః పితృమాన్వంశం । మాతుశ్చానుపమద్యుతిః
అపునాత్సవితేవోభౌ । మార్గావుత్తరదక్షిణౌ॥ ౨

తమాదౌ కులవిద్యానా । మర్థమర్థవిదాంవరః
పశ్చాత్పార్థివ కన్యానాం । పాణిమగ్రాహయత్పితా॥ ౩

జాత్యస్తేనాభిజాతేన । శూరః శౌర్యవతా కుశః
అమన్యతైక మాత్మాన । మనేకం వశినావశీ॥ ౪

సకులోచిత మింద్రస్య । సాహాయ్యకముపేయివాన్
జఘానసమరే దైత్యం । దుర్జయంతేనచావధి॥ ౫

తం స్వసానాగరాజస్య । కుముదస్య కుముద్వతీ
అన్వగాత్కుముదానందం । శశాంకమివకౌముదీ॥ ౬

తయోర్దివస్పతేరాసీ । దేకః సింహాసనార్ధభాక్
ద్వితీయాపి సఖీశచ్యాః । పారిజాతాంశభాగినీ॥ ౭

తదాత్మసంభవం రాజ్యే । మంత్రివృద్ధాః సమాదధుః
స్మరంతః పశ్చిమామాజ్ఞాం । భర్తుః సంగ్రామయాయినః॥ ౮

తేతస్య కల్పయామాసు । రభిషేకాయశిల్పిభిః
విమానం నవముద్వేది । చతుఃస్తంభ ప్రతిష్ఠితం॥ ౯

శ్రీ

రఘువంశము.

సప్తదశాశ్వాసము.

—:o:—

గీతములు.

విశద కాకుత్స్థ మణియైన ♦ కుశునివలనఁ । గనెఁ గుముద్వతి యతిథినాఁ ♦ దనరుసుతుని
యామినికిఁ దుదనొప్పెడు ♦ జాముపలన । స్వాంత మెంతయుఁ దెలివిని ♦ బడయునట్లు॥

దక్షిణోత్తర మార్గముల్ ♦ తరణిద్యుమణి । వెలయఁజేసెడుకరణిఁ దా ♦ వెలయఁజేసెఁ
దల్లిదండ్రుల కులములఁ ♦ దండ్రికంటె । యతుల తేజోనిధాన మ♦య్యతిథిసుమతి॥ ౨

అర్థవిదులందు నగ్రణి ♦ యైనతండ్రి । యాత్మజాతునిఁగులవిద్య ♦ లందుఁదొలుతఁ
గుశలునిగఁజేసి యావలఁ ♦ గూర్మిఁగొలిపె । రాచకన్నెలఁజేపట్టి ♦ రహిఁవహింప॥ ౩

నిర్మలాన్వయశౌర్యాత్మ ♦ నిగ్రహములఁ । బొందియులరారుచుండెడు ♦ పుత్త్రుఁగాంచి
నిర్మలాన్వయశౌర్యాత్మ ♦ నిగ్రహములఁ । గన్నకుశుఁడెంచెఁదా నొంటి♦గా నటంచు॥ ౪

తనకులోచితమైనట్టి ♦ ధర్మమునను । వజ్రికిసహాయమొనరించు ♦ పనికిఁబోయి
దుర్జయాసురుసమరానఁ ♦ ద్రుంచివైచి । వానిచేఁబడె నప్పుడే ♦ తానుగూడ॥ ౫

కువలయానందుఁజంద్రుని ♦ గూడిచనెడు । వెన్నెలనుబోలెఁగుముదుఁడకా ♦ పన్నగేంద్రు
ననుజయైనకుముద్వతి ♦ యనుగమించె । నవనిహర్షానహర్షమ్ము ♦ నందువిభుని॥ ౬

వారిలోనొకఁడయ్యెను ♦ వజ్రిదైన । యర్ధసింహాసనంబున ♦ కర్హభాగి
యొకతయయ్యెను శచికిఁదా ♦ నుచితసఖియుఁ । బారిజాతంబునందలి ♦ పాలికాఁపు॥ ౭

అంతసమరానకేగుచో ♦ నవనివిభుఁడు । దమకునిడినట్టియాజ్ఞను ♦ దలఁచి యప్పు
డతనిసుతరత్నమైకాప్రిలు ♦ నతిథినిడిరి । రాజ్యమునవృద్ధసచివులు ♦ రాజభక్తి॥ ౮

చెలఁగివారలుపట్టాభి♦షేకమునకు । శిల్పులనుగొల్పినిర్మింపఁ ♦ జేసిరంత
నున్నతంబైనవేదియుఁ ♦ జెన్నుమీఱు । నాల్గుకంబాలుగల విమా♦నంబునొకటి॥ ౯

తత్రైనం హేమకుంభేషు । సంభృతైస్తీర్థవారిభిః
ఉపతస్థుః ప్రకృతయో । భద్రపీఠోపవేశితమ్॥ ౧౦

నదద్భిః స్నిగ్ధగంభీరం । తూర్యైరాహతపుష్కరైః
అన్వమీయత కల్యాణం । తస్యావిచ్ఛిన్నసంతతి॥ ౧౧

దూర్వాయవాంకుర ప్లక్ష । త్వగభిన్న పుటోత్తరాన్
జ్ఞాతివృద్ధైః ప్రయుక్తాన్స । భేజే నీరాజనావిధీన్॥ ౧౨

పురోహిత పురోగాస్తం । జిష్ణుం జైత్రైరథర్వభిః
ఉపచక్రమిరే పూర్వ । మభిషేక్తుం ద్విజాతయః॥ ౧౩

తస్యౌఘ మహతీమూర్ధ్ని । నిపతంతీ వ్యరోచత
సశబ్ద మభిషేక శ్రీ । ర్గంగేవ త్రిపురద్విషః॥ ౧౪

స్తూయమానః క్షణే తస్మి । న్నలక్ష్యత సబందిభిః
ప్రవృద్ధ ఇవపర్జన్యః । సారంగై రభినందితః॥ ౧౫

తస్యసన్మంత్రపూతాభిః । స్నానమద్భిః ప్రతీచ్ఛతః
వవృధే వైద్యుతస్యాగ్నే । ర్వృష్టిసేకాదివద్యుతిః॥ ౧౬

సతావదభిషేకాంతే । స్నాతకేభ్యోదదౌవసు
యావతైషాంసమాప్యేరన్ । యజ్ఞాః పర్యాప్తదక్షిణాః॥ ౧౭

తే ప్రీతమనసస్తస్మై । యామాశిషముదైరయః
సాతస్యకర్మనిర్వృత్తై । ర్దూరంపశ్చాత్కృతాఫలైః॥ ౧౮

బంధచ్ఛేదంసబద్ధానాం । వధార్హాణామవధ్యతాం
ధుర్యాణాంచధురోమోక్ష । మదోహంచాదిశద్గవాం॥ ౧౯

క్రీడాపతత్రిణోప్యస్య । పంజరస్థాః శుకాదయః
లబ్ధమోక్షాస్తదాదేశా । ద్యథేష్టగతయోభవన్॥ ౨౦

తతః కక్ష్యాంతరన్యస్త । గజదంతాసనంశుచి
సోత్తరచ్ఛదమధ్యాస్త । నేపథ్యగ్రహణాయసః॥ ౨౧

తంధూపాశ్యానకేశాంతం । తోయనిర్ణిక్తపాణయః
ఆకల్ప సాధనైస్తైస్తై । రుపసేదుః ప్రసాధకాః॥ ౨౨

భద్రపీఠాననచ్చట ♦ నతఁడుమన్న । యతని చెంగటనుండిరి ♦ యమలతీర్థ
వారిపూరిత హేమకుంభములతోడ । సంభ్రమముమీఱభక్తితో ♦ సచివులెల్ల॥ ౧౦

తెఱవఁబడినట్టిముఖముల ♦ దీర్ఘమధుర । రవములీనుచునుండు తూర్యములు తెల్ప
నతఁడువిచ్ఛేదమెప్పుడు ♦ నందనట్టి । నిత్యకల్యాణములచేత ♦ సొగసునందు॥ ౧౧

గరికయుయవాంకురమ్ములు ♦ గలిసినట్టి । దుంచనౌమత్తిపట్టలు ♦ పల్లవములు
ప్రీతితో జ్ఞాతివృద్ధు లర్పించుచుండ । నతఁడునీరాజనముఁ గాంచె ♦ నర్హవిధిని॥ ౧౨

విప్రవరులుపురోహితుఁ ♦ బెట్టియుందు । విజయమునుగొల్పుశక్తిచే ♦ వెలయుచుండు
నంచితాథర్వ వేదమంత్రాళిచేత । దొరకునభిషేక మొనరింపఁ ♦ దొడఁగిరపుడు॥ ౧౩

అతనితలమీఁదనభిషేక ♦ మంచుమ్రోగి । పడుచునుండెడుజలధార ♦ భవ్యముగుచుఁ
ద్రిపురవైరిశిరంబున ♦ దివమునుండి । పడెడువిమలాంబుపులగంగ ♦ పగిదిమెఱసె॥ ౧౪

చాతకమ్ములుపొగడఁ బర్జన్యమూర్తి । యంతకంతకుఁబొదలెడు ♦ నట్టులపుడు
వందిజనములుపొగడంగఁ ♦ బ్రభుపుకూడ । నంతకంతకుఁబొదలెను ♦ హర్షమునను॥ ౧౫

వృష్టిజలములచేతను ♦ విద్యుదగ్ని । ప్రజ్వరిల్లెడుకరణి నా ♦ ప్రభువరుండు
మంత్రపూతజలమ్ముల ♦ మజ్జనంబు । చేత దేదీప్యమానుఁడై ♦ చెలఁగుచుండె॥ ౧౬

అంతనభిషేక కార్యంబు ♦ సాంతమైన । వారియజ్ఞసమాప్తికి ♦ వలసినంత
సిరులనేగాక దక్షిణఁ ♦ జేర్చియిచ్చె । స్నాతకులకెల్ల నద్ధరా ♦ స్వామివరుఁడు॥ ౧౭

ప్రీతిస్నాతకులిడ్డ దీవెనలఫలము । లప్పుడేగా కొదవఁగనుండె ♦ నెప్పుడోముందు
భూపచంద్రుపురాకృత ♦ పుణ్యమెల్ల । వెంటవెంట సెఫలియించు ♦ చుంటఁజేసి॥ ౧౮

బద్ధులగువారిబంధముల్ ♦ పాపివేయు । వధ్యులగువారిఁజంపక ♦ వదలివేయు
బరువుపశువులపైమోపఁ ♦ బడకయుండ । పాలఁబిదుకకయుండంగ ♦ నాజ్ఞయొసఁగె॥ ౧౯

పంజరమ్ములఁబెట్టంగఁ ♦ బడినయట్టి । కీరములు మొదలుగఁగల్గు ♦ కేళికొఱకు
నైనపక్షులుకూడ నయ్యతిథియాజ్ఞ । విడివడివిహారములనల్పె ♦ విచ్చలవిడి॥ ౨౦

అవ్వలపాలయమందు హర్మ్యాంగణమున । నమలతరవస్త్రశోభిత ♦ మయినయట్టి
శుభ్రగజదంతపీఠిపై ♦ సొగసుమీఱ । నధివసించె నలంకృతి ♦ నందుకొఱకు॥ ౨౧

కడిగికొని చక్కఁగానీటఁ ♦ గరతలముల । నతనికోసవెంట్రుకలనున్న ♦ యట్టితడిని
ధూపమున వాప్పిభూషలఁ ♦ దొడుగువారు । నరవరుని చెంతనుండిరి ♦ నగలఁదాల్చి॥ ౨౨

తేస్యముక్తా గుణోన్నద్ధం । మౌళిమంతర్గతస్రజం
ప్రత్యూపుః పద్మరాగేణ । ప్రభామండల శోభినా॥ ౨౩

చందనే నాంగరాగంచ । మృగనాభి సుగంధినా
సమాపయ్య తతశ్చక్రుః । పత్త్రం విన్యస్త రోచనం॥ ౨౪

ఆముక్తాభరణః స్రగ్వీ । హంసచిహ్న దుకూలవాన్
ఆసీదతిశయప్రేక్ష్యః । సరాజ్యశ్రీ వధూవరః॥ ౨౫

నేపథ్య దర్శినశ్ఛాయా । తస్యాదర్శే హిరణ్మయే
విరరాజోదితే సూర్యే । మేరౌకల్పతరోరివ॥ ౨౬

సరాజ కకుదవ్యగ్ర । పాణిభిః పార్శ్వ వర్తిభిః
యయావుదీరితాలోకః । సుధర్మానవమాం సభాం॥ ౨౭

వితానసహితం తత్ర । భేజే పైతృక మాసనం
చూడామణిభిరుద్ఘృష్ట । పాదపీఠం మహీక్షితాం॥ ౨౮

శుశుభే తేన చాక్రాంతం । మంగళాయతనం మహత్
శ్రీవత్సలక్షణం వక్షః । కౌస్తుభే సేవకైశవం॥ ౨౯

బభౌభూయః కుమారత్వా । దధిరాజ్యమవాప్యసః
రేఖాభావాదుపారూఢః । సామగ్ర్యమివ చంద్రమాః॥ ౩౦

ప్రసన్న ముఖరాగంతం । స్మితపూర్వాభిభాషిణం
మూర్తిమంత మమన్యంత । విశ్వాసమనుజీవినః॥ ౩౧

సపురం పురుహూతశ్రీః । కల్పద్రుమ నిభధ్వజాం
క్రమమాణ శ్చకారద్యాం । నాగేనై రావతౌ జసా॥ ౩౨

తస్యైకస్యోచ్ఛ్రితం ఛత్రం । మూర్ధ్ని తేనా మలత్విషా
పూర్వరాజవియోగౌష్మ్యం । కృత్స్నస్య జగతో హృతం॥ ౩౩

ధూమాదగ్నేః శిఖాః పశ్చా । దుదయాదంశవో రవేః
సోతీత్య తేజసాం వృత్తిం । సమమేవోత్థితో గుణైః॥ ౩౪

తంప్రీతివిశదైర్నేత్రై । రన్వయుః పౌరయోషితః
శరత్ప్రసన్నైర్జ్యోతిర్భి । ర్విభావర్య ఇవధ్రువం॥ ౩౫

నిరులదండలుముత్తెంపు ♦ సరులుగూడి । యున్నయాతనిమౌళిలో ♦ నుంచిరపుడు
పద్మరాగమణిప్రభల్ ♦ పర్వుచుండు । భూరిశోభాకరంబులు ♦ భూషణములు॥ ౨౩

చారుమృగమదపరిమళ ♦ చందనమున । నంగరాగంబుఁగూర్చి స♦మంచితముగ
మంచిగోరోజనముచేత ♦ మించునట్లు । చిత్రపత్త్రంబులిడిరి వి♦చిత్రముగను॥ ౨౪

తొడవులిడిమేనవిరిదండ ♦ మెడనుబెట్టి । హంసచిత్రంబులంతట ♦ నమరునట్టి
దంబుమీఱిన వరదుకూ♦లంబు గట్టి । మెఱసెనెంతయు రాజ్యల♦క్ష్మీవరుఁడు॥ ౨౫

తనదుసింగారమునుహేమ ♦ దర్పణమున । వేడ్కఁగనునట్టినృపు ప్రతి♦బింబమొప్పె
భాస్కరోదయమునమేరు ♦ పర్వతమున । వెలయుకల్పతరుప్రతి ♦ బింబమట్లు॥ ౨౬

పాణులనురాజచిహ్నముల్ ♦ పట్టికొలుచు । పార్శ్వవర్తులుజయజయ ♦ ధ్వనులుసేయ
దేవసభయౌసుధర్మకుఁ ♦ దీసిపోని । సభకువేంచేసె నారాజ ♦ చంద్రుఁడపుడు॥ ౨౭

రాజమౌళిభూషణ ♦ రాజినొరసి । క్రాలుపదపీఠమునుమేలు ♦ మేలుకట్టు
గలిగి పైతృకమైకడుఁ ♦ జెలఁగునట్టి । చారుసింహాసనంబునఁ ♦ గూరుచుండె॥ ౨౮

అతనితోఁగూడిశ్రీవత్స ♦ మనఁగఁబరఁగు । నాసభ చెలంగెమంగళా ♦ యతనమగుచు
నమలశ్రీవత్సచిహ్నిత ♦ మైతనర్చు । కౌస్తుభముతోడివిష్ణు వ♦క్షంబుకరణి॥ ౨౯

బాల్యమునువీడివెంటనే ♦ భవ్యమైన । పూర్ణరాజ్యంబుదాల్చిన ♦ భూధవుండు
రేఖరేఖగఁగాకొక్క ♦ రేఖతోనె । పూర్ణతనుగన్నశశివలెఁ ♦ బొల్చుచుండె॥ ౩౦

ఎప్పుడునుమోముకళకళ ♦ లీనుచుండఁ । గూడిచిఱునవ్వుతోమాట ♦ లాడుచుంట
నిట్లువిశ్వాసమేరూప ♦ మెత్తెనంచు । నెంచుచుండురుపరిజను ♦ లెల్లనతని॥ ౩౧

కల్పతరువులఁబోల్ప తా♦కంబులుండు । పురినిఁజౌదంతిబలమొప్ప ♦ కరినినెక్కి
సిరులశక్రోపముఁడువాఁడు ♦ తిరుగుచుండి । దానిస్వర్గపురమ్ముగాఁ ♦ దనరఁజేసె॥ ౩౨

నరసితచ్ఛత్రమాతని ♦ శిరముమీఁద । దివ్యమైనట్టికాంతితోఁ ♦ దేజరిల్లి
పూర్వరాజవియోగానఁ ♦ బొడమినట్టి । జనులలోపలితాపముఁ ♦ జల్లపఱిచె॥ ౩౩

పొగకునావలనగ్నిలోఁ ♦ బొడముమంట । పొద్దుపొడిచినపిమ్మటఁ ♦ బొడుచురశ్మి
యిట్టితేజమ్ములందలి ♦ వృత్తిమించి । యతఁడుదయమందె సర్వగు♦ణాళితోనె॥ ౩౪

పౌరసుందరులానర ♦ పాలచంద్రు । ననుగమించిరిప్రేమచే ♦ నలరుకనుల
ధ్రువునిశారదరాత్రులు ♦ తొలఁగకుండ । మించుచుక్కలతో వెంబ♦డించునట్లు॥ ౩౫

అయోధ్యాదేవతాశ్చైనం । ప్రశస్తాయతనార్చితాః
అనుదధ్యురనుధ్యేయం । సాన్నిధ్యైః ప్రతిమాగతైః॥ ౩౬

యావన్నాశ్యాయతే వేది । రభిషేకజలాప్లుతా
తావదేవాస్య వేలాంతం । ప్రతాపః ప్రాపదుస్సహః॥ ౩౭

వసిష్ఠస్య గురోర్మంత్రాః । సాయకాస్తస్య ధన్వినః
కింతత్సాధ్యం యదుభయే । సాధయేయుర్న సంగతాః॥ ౩౮

సధర్మస్థసఖః శశ్వ । దర్థిప్రత్యర్థినాం స్వయం
దదర్శ సంశయచ్ఛేద్యాన్ । వ్యవహారానతంద్రితః॥ ౩౯

తతః పరమభివ్యక్త । సౌమనస్య నివేదితైః
యుయోజపాకాభిముఖై । ర్భృత్యాన్విజ్ఞాపనాఫలైః॥ ౪౦

ప్రజాస్తద్గురుణా నద్యో । నభసేవ వివర్ధితాః
తస్మింస్తుభూయసీం వృద్ధిం । నభస్యే తా ఇవాయయుః॥ ౪౧

యదువాచ న తన్మిథ్యా । యద్దదౌ న జహార తత్
సోభూద్భగ్నవ్రతః శత్రూ । నుద్ధృత్య ప్రతిరోపయత్॥ ౪౨

వయోరూపవిభూతీనా । మేకైకం మదకారణం
తాని తస్మిన్సమస్తాని । న తస్యోత్సిషిచే మనః॥ ౪౩

ఇత్థం జనితరాగాసు । ప్రకృతిష్వనువాసరం
అక్షోభ్యః స నవోప్యాసీ । ద్దృఢమూల ఇవ ద్రుమః॥ ౪౪

అనిత్యాః శత్రవో బాహ్యా । విప్రకృష్టాశ్చ తే యతః
అతః సోభ్యంతరాన్నిత్యాన్ । షట్పూర్వమజయద్రిపూన్॥ ౪౫

ప్రసాదాభిముఖే తస్మిం । శ్చపలాపి స్వభావతః
నికషే హేమరేఖేవ । శ్రీరాసీదనపాయినీ॥ ౪౬

కాతర్యం కేవలా నీతిః । శౌర్యం శ్వాపదచేష్టితం
అతః సిద్ధిం సమేతాభ్యా । ముభాభ్యామన్వియేష సః॥ ౪౭

నతస్య మండలే రాజ్ఞో । న్యస్తప్రణిధిదీధితేః
అదృష్టమభవత్కించి । ద్వ్యభ్రస్యేవ వివస్వతః॥ ౪౭

అయ్యయోధ్యను దేవాలయంబులందు । నర్చనొందిన దేవత ♦ లాత్మఁబోంగి
విగ్రహమ్ములస్వయముగా ♦ వెలసియుండి । యన్నృపునను గ్రహించిరి ♦ యర్హుఁడగుట॥

ప్రిభువరేణ్యుని యభిషేక ♦ వారిచేత । నైవతడ్డివేది పైనారు ♦ నంతలోనె
యమ్మహామహు దుస్సహ♦మైన శౌర్య । మబ్ధితీరమ్మునం బెం మహోద్భుతముగ॥ ౩౭

మాన్యుఁడైన వసిష్ఠుని ♦ మంత్రములును । నృపుధనుర్ధారి సాయక ♦ నిచయములును
గలిసియుండఁగ నీధరా ♦ తలమునందు । నొందఁగ నసాధ్యమైనది ♦ యుండునెద్ది॥ ౩౮

ధర్మచరులకు సఖుఁడైన ♦ ధరణిధవుఁడు । వాదిప్రతివాది వాద వి♦వాదములను
సంశయముదీర్చుకొనుటకై ♦ స్వయమునోర్చి । యప్రమత్తతఁబ్రతిదిన ♦ మరయుచుండు॥

మంచిమానసముల చేత ♦ మనవి చేయు । నాత్మపరిజనముల కోర్కె ♦ లన్నిగూడ
సలిపెన్నృపుఁడు ఫలోన్ముఖ♦ములుగ నంతఁ । గూర్మితోఁ బ్రజ మేలు నే ♦ కోరువాఁడు॥

శ్రావణములోని నదులట్లు ♦ జనకు చేతఁ । బ్రబలియున్నట్టి ప్రజలీ నృ♦పాలుపాల
నాతిశయమునఁ బ్రబలిరి ♦ యంతకంటె । భాద్రపదమున వానదుల్ ♦ ప్రబలునట్లు॥ ౪౧

పల్కనేకాని కల్లఁ ♦ బల్కఁడతఁడు । ఇచ్చునేకాని మరలఁదాఁ ♦ బుచ్చుకొనఁడు
వైరులఁ బెకల్చి క్రమ్మఱఁ ♦ బాదుకొల్పు । నతనివ్రతభంగమంతయు ♦ నందియుండు॥ ౪౨

రూపయౌవనసంపదల్ ♦ రూఢిధరణి । నొక్కటొకటియె గర్వంబు ♦ నొందఁజేయు
నన్నియును బూర్ణముగఁ గూడి ♦ యున్నఁగూడ । నతనిమదికింతయును గర్వ♦మంటదయ్యె॥

క్రొత్తవాఁడయ్యు నానాటఁ ♦ గూర్మిఁజూచు । ప్రజలలోపల నెలకొని ♦ పరనృపులకు
నచలుఁడై క్రాలుచుండెఁదా ♦ నతిదృఢముగ । వేరు బారిన యట్టియా ♦ వృక్షమట్లు॥ ౪౪

బాహ్యవైరులు సతముండు ♦ వారుగాక । దూరముగనుండ్రుగావునఁ ♦ దూరదృష్టి
యతఁడు నిత్యముఁ దనయాత్మ ♦ యందెయుండు । రిపుల నార్వుర మొదట ని♦ర్జించి మించె॥

సిరి స్వభావమ్ము చేత న♦స్థిరయైయయ్యు । దానగుణను ప్రసన్నుఁడై ♦ తనరుచుండు
నతనియందుఁ దిరమ్ముగా ♦ నలరుచుండెఁ । బైఁడిగీఱ యొరగల్లున ♦ వఱలునట్లు॥ ౪౫

విక్రమము లేని యానీతి ♦ పిఱికితనము । శౌర్యమే నీతి లేకున్నఁ ♦ గ్రౌర్యవగును
గానని రెంటిని గూర్చి ♦ కాంచనెంచె । విజయసంసిద్ధిపరిపక్వ ♦ విమలబుద్ధి॥ ౪౬

అభ్రములు లేక వెల్గు న♦హస్కరుండు । గనని దెద్దియు నుండని ♦ కరణి జగతి
నొక్కటియు నృపుఁడెఱుఁగని ♦ దుండదయ్యెఁ । జరులనెడు దీప్తులంతటఁ ♦ బఱపియుంట॥

రాత్రిందివవిభాగేషు । యదాదిష్టంమహీక్షితాం
తత్సిషేవేనియోగేన । సవికల్పపరాఙ్ముఖః॥ ౪౯

మంత్రాఃప్రతిదినంతస్య । బభూవసహమంత్రిభిః
సజాతుసేవ్యమానోపి । గుప్తద్వారోనసూచ్యతే॥ ౫౦

పరేషుస్వేషుచక్షిప్తై । రవిజ్ఞాతపరస్పరైః
సోపసర్పైర్జజాగార । యథాకాలంస్వపన్నపి॥ ౫౧

దుర్గాణిదుర్గ్రహాణ్యాసం । స్తస్యారోద్ధురపిద్విషాం
నహిసింహోగజాస్కందీ । భయాద్గిరిగుహాశయః॥ ౫౨

భవ్యముఖ్యాఃసమారంభాః । ప్రత్యవేక్ష్యానిరత్యయాః
గర్భశాలిసధర్మాణ । స్తస్యగూఢంవిపేచిరే॥ ౫౩

అపథేనప్రవవృతే । నజాతూపచితోపిసః
వృద్ధౌనదీముఖేనైవ । ప్రస్థానంలవణాంభసః॥ ౫౪

కామంప్రకృతివైరాగ్యం । సద్యఃశమయితుంక్షమః
యస్యకార్యఃప్రతీకారః । సతన్నైవోదపాదయత్॥ ౫౫

శక్యేష్వేవాభవద్యాత్రా । తస్యశక్తిమతఃసతః
సమీరణసహాయోపి । నాంభఃప్రార్థీదవానలః॥ ౫౬

నధర్మమర్థకామాభ్యాం । బబాధే నచతేనతౌ
నార్థంకామేనకామంవా । సోర్థేనసదృశస్త్రిషు॥ ౫౭

హీనాన్యనుపకర్తౄణి । ప్రవృద్ధానివికుర్వతే
తేనమధ్యమశక్తీని । మిత్రాణిస్థాపితాన్యతః॥ ౫౮

